ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
7-7-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 157, పేజీలు : 10+6 వెల : 6.50

## అసెంబ్లీ ఎన్నికలపై ఖర్గే రాజస్థాన్ నేతలతో భేటీ

## గెహ్లాట్‌పై కేంద్రమంత్రి పరువునష్టం దావా

5లో

# 16 రాష్ట్రాల్లో భారీ వర్షాలు

### వాతావరణ శాఖ హెచ్చరిక



**న్యూఢిల్లీ, జులై 6:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. రుతుపవనాల రాక ఈసారి కాస్త ఆలశ్యం అయినప్పటికీ క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించాయి. దీనితో పలు రాష్ట్రాల్లో భారీనుంచి కుంభవృష్టి వర్షాలు పడుతున్నాయి. రానున్న 24 గంటల్లో గోవా, మధ్యమహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. వీటితోపాటు ఒడిశా, గుజరాత్, చత్తీస్‌ఘర్, కోస్తా, కర్ణాటక, కేరళలోకూడా పలుజిల్లాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇక బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, ఛండీఘర్, ఢిల్లీ, రాజ

≫2



గురువారం భోపాల్‌లో బాధితుడి కాళ్లు కడుగుతున్న మధ్యప్రదేశ్ సిఎం చౌహాన్

### ఆదివాసీపై మూత్ర విసర్జన ఘటన..

## బాధితుడి కాళ్లు కడిగి.. క్షమాపణలు చెప్పిన సిఎం చౌహాన్

2లో



ధీరజ్‌సింగ్ ఠాకూర్



అలోక్ అరాధే

### ఎపి, తెలంగాణకు

# కొత్త సిజెలు

## కొలీజియం సిఫారసు

## రాష్ట్ర హైకోర్టుకు ధీరజ్ సింగ్ ఠాకూర్, తెలంగాణకు అలోక్ అరధే

## మరో ఐదు రాష్ట్రాలకూ కొత్త సిజెలు

**నూఢిల్లీ /విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల హైకోర్టుకు పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తుల నియామకంఖరారైంది. కొలీజియం నూతనంగా ఆంధ్ర,తెలంగాణా హైకోర్టులకు చీఫ్ జస్టిస్‌లను కొలిజియం సిఫార్సు చేసింది. ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ధీరజ్ సింగ్ ఠాకూర్, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా అలోక్ అరాధేలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజీయం సిఫారుసు చేసింది.బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను ఎపి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమించాలని సూచించింది. ఎపి హైకోర్ట సిజెగా ఉన్న జస్టిస్ పికె మిశ్రా మే నెలలో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమితులవ్వడంతో రాష్ట్రంలో ఖాళీ ఏర్పడింది.

ప్రస్తుతం ఎపి తాత్కాలిక న్యాయమూర్తిగా ఆకుల వెంకట శేష సాయి వ్యవహరిస్తున్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేను తెలంగాణ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని కొలీజీయం సూచించింది. మధ్య ప్రదేశ్‌కు చెందిన జస్టిస్ అలోక్ 2009 డిసెంబరులో అదే రాష్ట్ర హైకోర్టుకు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018 నుంచి కర్ణాటక హైకోర్టులో న్యాయ మూర్తిగా పని

≫2

## కోర్టు కేసులతో ఆగిన వారికి

# ప్రత్యామ్నాయ స్థలాలు



### రాష్ట్రంలో ఆగస్టు నాటికి 5 లక్షల మంది పేదలకు ఇళ్లు అప్పగింత

### ఇప్పటిదాకా 71,542 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు: సిఎం జగన్

**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదలకు కోర్టు కేసుల కారణంగా ఇళ్ల స్థలాల పంపిణీ నిలిచిపోయిన చోట ప్రత్నామయ ఏర్పాట్లు యుద్ధప్రతిపాదికన చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.వారికి నివేశన స్థలాలకోసం ప్రత్యేకంగా భూములు గుర్తించాలన్నారు. వారికి పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్లు రానివ్వకూడదని కొన్ని దుష్ట శక్తులు జట్టు కట్టి అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు.ఈ విషయంలోనే కాదు పేదల సంక్షేమాన్ని అందించే పథకాలకు ఇబ్బందులుకలిగించాలని చూస్తున్నారు. పేదలు కడుపు కొట్టడానికి అందరు ఏకమవుతున్నారు, పేదలకు సొంత ఇళ్లు రాకూడదని వారి ప్రయత్నం అన్నారు. గట్టి సంకల్పంతో ఇళ్ల నిర్మాణం చేద్దామన్నారు. దీని కోసం న్యాయ పోరాటం విషయంలో వెనుకడుగు వేయకూడదన్నారు. అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి ఇప్పటికి 4,2,220 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. ఆగస్టు 1 నాటికి 5లక్షల ఇళ్లు పూర్తవుతాయన్నారు.ఇప్పటి వరకు 71,452 టీడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించామని తెలిపారు.ఈ నెలలో మరో 29,496 ఇళ్లను లబ్దిదారులకు అప్పగిస్తామన్నారు. గృహ నిర్మాణం శాఖ, టిడ్కో ఇళ్ల నిర్మాణంపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం సమీక్షను నిర్వహించారు.

ఇళ్ల నిర్మాణంపై, టీడ్కో ఇళ్లపైన ఆయన అధికారుల నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిఎం జగన్‌మాట్లాడుతూ పూర్తయిన ఇళ్లను వెంటనే పేదలకు నిర్దిష్ట సమయానికి అప్పగించాలన్నారు. వాటిలో గృహప్రవేశాలు జరగాలన్నారు. అధికారులు అందించిన నివేదికను అనుసరించి ఈ ఆర్థిక సంవత్సరంలో ఇళ్ల నిర్మాణాకి ఇప్పటికి రూ.2201 కోట్లు ఖర్చుచేయడం సంతోషించదగ్గ పరిణామన్నారు. రూఫ్‌లెవెల్ స్థాయిలో, ఆపై స్థాయిలో 5,68,517 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని అధికారుల నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. ఇవికాక వివిధ స్థాయిల్లో

≫2



సిఎం జగన్‌తో తెలంగాణ కాంగ్రెస్ నేత పొంగులేటి

# సిఎం జగన్‌తో పొంగులేటి భేటీ

### ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన తెలంగాణ నేత

**విజయవాడ,జులై 6, ,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో తెలంగాణా కాంగ్రెస్ నేత, కాంట్రాక్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం బేటీ అయ్యారు.ఇటీవలే ఖమ్మంలో ఎఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు.ఇప్పుడాయన సిఎం జగన్‌తో తాడేపల్లిలోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో భేటీ కావడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. పొంగులేటి కాంగ్రెస్‌లో చేరడంతో పాటు బీఆర్ఎస్,బిజెపిల నుంచి పలువురు నాయకులను కాంగ్రెస్‌లోకి రప్పించే యత్నాల్లో ఉన్నారన్నది కీలకాంశంగా తెలంగాణా రాజకీయ కబురుల్లో ధ్వనిస్తోంది.ఈ క్రమంలో సిఎం జగన్ సోదరి వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తారనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఆమె ఈ విషయమై కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్‌ను కలిసిన పరిస్థితి. ఆమెకు మద్దతుగా ఉంటారనుకున్న పొంగులేటి కాంగ్రెస్‌లో చేరారు. ఆయనను అనుసరించి షర్మిల కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం విస్తృతమవుతున్న దశలో సిఎం జగన్ స్వయంగా ఆమెను వారించినట్లు చెబుతున్నారు.ఇది వైఎస్సార్ కుటుంబ ప్రతిష్టకు సంబంధించిన విషయంగా ఆయన షర్మిలతో వ్యాఖ్యానించారంటున్నారు.

ఈ నేపథ్యంలో ఎపిలో పలు కాంట్రాక్టులు చేసిన పొంగులేటికి వ్యక్తిగతంగా జగన్‌తో సన్నిహిత సంబంధాలున్నాయి.2014లో వైకాంగ్రెస్ తరుపున ఆయన ఎకైక ఎంపీగా గెలిచారు.తరువాత క్రమంలో కెసిఆర్ పక్షాన చేరారు.అయితే జగన్‌తో ఉన్న సంబంధాల రీత్యా షర్మిల విషయంలో అభ్యంతరం చెప్పవద్దని జగన్ వద్దకు పొంగులేటి వచ్చినట్లు రాజకీయంగా ప్రచారం జరుగుతుంది, అయితే తన నూతన రాజకీయ ప్రయాణం, ఎపి ప్రభుత్వం నుంచి తనకు రావాల్సిన బిల్లుల విషయం మాట్లాడేందుకు వచ్చారనే కథనం కుడా ప్రచారంలోకి వచ్చింది.



# 'ముందస్తు' రాదు..

### ప్రభుత్వ సలహాదారు సజ్జల

**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ముందస్తు ఎన్నికల గురించి చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముఠా చేస్తున్న ప్రచారమంతా ఒట్టిదేనన్నారు. అలిపిరి సంఘటనను అడ్డుపెట్టుకుని ముందస్తు ఎన్నికలకు చంద్రబాబు వెళ్లారన్నారు. ఆయన మాదిరిగా సానుభూతిని ఓట్లుతో గెలవచ్చననే ఆలోచన తమకు లేదన్నారు. చిన్న అవకాశం దొరికినా దానికి కొండంత ప్రచారం చేసుకుని ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టుకోవాలనే ఆరాటం ఆయనదన్నారు.తాము ముందస్తు ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటామన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లోను మళ్ళీ సిఎంగా జగనే వస్తారన్నారు. గురువారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ ముందస్తు ఎన్నికల ప్రచారం చేస్తున్న విపక్షాలు,వాటి అనుకూల మాధ్యమాలపై విరుచుకుని పడ్డారు.జగనన్న సురక్ష కార్యక్రమానికి అనుహ్య స్పందన వస్తోంన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి జగన్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రతి ఎంఎల్ఏకు ప్రజలు ఈ విషయాన్నే నేరుగా చెబుతున్నారన్నారు.ఏ ప్రభుత్వంలోను సీఎంతో సహా ప్రజలతో కలిసి నడిసిన పరిస్థితులు లేవన్నారు. ఇంటి ముంగిటకే ప్రభుత్వం సేవలు వస్తున్నా

≫2





ప్రీమియం SUV ఫీచర్స్ ₹7.99 లక్షలకే* లభ్యం



DRLsతో LED హెడ్‌ల్యాంప్స్



40.64 cm డైమండ్ కట్ అలోయ్స్



4 ఎయిర్‌బాగ్స్ (ముందు మరియు పక్క రెండు వైపులా డ్రైవర్ మరియు ప్యాసెంజర్)



ఎలక్ట్రోనిక్ స్టబిలిటీ ప్రోగ్రామ్ (ESP)


for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com
for further details, connect on renault.co.in

terms and conditions apply. *price mentioned is for RXT(O) variant ex-showroom Delhi and is exclusive of all local taxes. corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on Kiger model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. finance at the sole discretion of Renault Finance. Price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 31st July 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

SHOWROOM: ANDHRA PRADESH: VISAKHAPATNAM: RENAULT Visakhapatnam Mob: +91 8527240397.

07-07Pg2exHMNWJQE:Layout 1 7/7/23 12:02 AM Page 1





ఫ్రాన్స్ అధ్యక్షుని సలహాదారు ఇమ్మాన్యుయెల్ బాన్ గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన దృశ్యం

# కొత్త సిజెలు

≫ చేస్తున్నారు. సుప్రీంకోర్టు కొలీజియం ఎపి, తెలంగాణాతో సహా ఏడు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త చీఫ్ జస్టిస్‌లను సిఫార్సు చేసింది. గుజరాత్‌కు సునీతా అగర్వాల్, బాంబేకి దేవేంద్రకుమార్, మణిపూర్‌కు సిద్ధార్థ్ మృదుల్, కేరళకు ఆశిష్ దేశాయ్, ఒరిస్సాకు సుభాసిస్ తల్‌పాత్ర నియమితులయ్యారు.

**మరో ఐదు రాష్ట్రాలకూ సిజెలు**

సుప్రీంకోర్టు కొలీజియం ఏడు రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తుల నియామకానికి సిఫారసులు చేసింది. వీటినికేంద్ర న్యాయమంత్రిత్వశాఖ ఆమోదించి నోటిఫై చేసింది. డాక్టర్ డివై చంద్రచూడ్, జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్, సంజీవ్‌ఖన్నాలతో కూడిన కొలీజియం ఈ మేరకు సిఫారసులు చేసింది. బాంబే, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మణిపూర్, ఒడిశా, కేరళ రాష్ట్రాల హైకోర్టులకు న్యాయమూర్తులను నియమించింది. గుజరాత్ హైకోర్టుకు మొట్టమొదటి మహిళా చీఫ్ జస్టిస్‌గా సునీత అగర్వాల్ నియమితులవుతున్నారు. అంతేకాకుండా అలహాబాద్ న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయను బాంబే హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గాను, జస్టిస్ అలోక్ అరాధేను కర్ణాటక హైకోర్టులో ఉన్న న్యాయమూర్తిని తెలంగాణ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గాను నియమించింది. ఇక ఆంధ్రప్రదేశ్‌కు బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను నియమించింది. ఢిల్లీహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిద్ధార్థ్ మృధుల్‌ను మణిపూర్ చీఫ్ జస్టిస్‌గాను, ఒడిశా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుభాసిస్ తల్‌పాత్రను అదే కోర్టు చీఫ్ జస్టిస్‌గాను నియమించింది.

జస్టిస్ ఆశీస్ జెదేశాయి ప్రస్తుతం గుజరాత్ హైకోర్టులో ఉన్నారు. ఆయన్ను కేరళ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గా నియమించారు. జస్టిస్ సునీత అగర్వాల్ అలహాబాద్ హైకోర్టులో న్యాయమూర్తిగా 2011 నవంబరులో నియమితులయానయరు. ఆమె ఇప్పటివరకూ సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. 11ఏళ్లకుపైబడి న్యాయశాఖలో ఉన్నందున ఆమెను గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సిఫారసుచేసారు.

# భారీ వర్షాలు

≫ స్థాన్‌లలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణశాఖ హెచ్చరించింది. దీనితో సముద్రతీరప్రాంతాలప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఢిల్లీలోకనిష్ట ఉష్ణోగ్రతలు ఇప్పటికే 26.5 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. ఈ సీజన్‌లో సగటు ఉష్ణోగ్రతల కంటే తక్కువగా ఉంది. కాగా వర్షాల కారణంగా ఢిల్లీలోని పలుప్రాంతాల్లోట్రాఫిక్‌జామ్‌లు ఏర్పడ్డాయి. ఇక ముంబయిలో రాత్రినుంచి వర్షాల తీవ్రతపెరిగింది. దాదర్, మహిమ్, ఖార్, మాతుంగా, కుర్లా వంటిపలుప్రాంతాల్లో గడచిన 12 గంటల్లో 40 నుంచి 70 మిల్లీమీటర్లమేర వర్షం కురిసింది.

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కేరళలోని కొట్టాయంలో ఇళ్లలోకి నీరుచేరింది. మరోవైపు కక్కాడ్‌నది పొంగి పొర్లడంతో కన్నూర్‌కు వరద పోటెత్తింది. మరో 24 గంటలపాటు హెచ్చరికలు జారీచేయడంతో లోతట్టు ప్రాంతాలన్నింటినీ అధికారులు ఖాళీచేయిస్తున్నారు.

# ప్రత్యామ్నాయ స్థలాలు

≫ 9,56,369 ఇళ్లు ఉన్నాయన్నారు. తగిన గురి పెడితే డిసెంబరు నాటి 10లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి స్థాయిలో జరుగుతుందన్నారు. అందుకు అధికారులు లబ్దిదారులకు అండగా నిలవాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి 45,101 మంది ఆప్షన్-3ని ఎన్నుకున్నారని అధికారులు ఈ సమావేశంలో వివరించారు. ఆ దిశలోనే తక్షణం ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ ఆదేశించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి కాంట్రాక్టర్ల ఎంపిక పూర్తయినట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత లోపించకూడదని సిఎం జగన్ ఆదేశించారు. పేదలకు ఇళ్లస్థలాలను, సొంత ఇళ్ళను అందించడంతో ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. జగనన్న కాలనీల్లో కేవలం మౌలిక సదుపాయాల కోసం రూ.32.909 కోట్లుకుపైగా ఖర్చు చేసామన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల కింద 28,554.64 ఎకరాలు కేటాయించామని, వాటి విలువరూ.17,132.8 కోట్లు అని తెలిపారు. పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను, అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, పారిశుద్ధ్యంకోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిఎం జగన్ అన్నారు. ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు, కాలనీలంటే ఇళ్ల సుముహంగా ఉండటం కాదన్నారు, అవసరాన్ని బట్టి వీటిని ఊళ్లగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు. ఇవి మున్ముందు గ్రామాలు, నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందే దిశలో చర్యలుండాలన్నారు. ప్రతి కాలనీలో విద్యాసంస్థ, విలేజీ క్లినిక్, బస్‌బేలు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు. ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాససింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ప్రతి వీధి చివరల్లో తడి, పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. దాదాపు 63 లే అవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్లు వివరించారు. విశాఖలో ఇచ్చిన 1.24 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. అక్టోబరు చివరి నాటికి ఈ ఇళ్ల నిర్మాణాన్ని అధికారులు చెప్పినట్లుగా ప్రారంభించాలని సీఎం జగన్ ఆదేశించారు. అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. ల్యాండ్ సర్వేని పూర్తి చేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు. సర్వేకు సంబంధించి డేటా భద్రతపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు, సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఈ మాసాంతానికి కల్లా కోర్టు కేసుల వివాదాల్లోని ఇళ్లపట్టాలపై స్పష్టతకోసం ప్రయత్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారుసమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలాజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు కీలకంగా మురుగునీటి పారుదల వ్యవస్థ, మంచినీటి సదుపాయం. అందుబాటులో విద్యా, వైద్యవంటి సౌకర్యాలు అత్యావసరం ఏర్పాటు కావాలన్నారు. ఇటుకల తయారీ యూనిట్లు కాలనీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లును వ్యయమవుతుందన్నారు, ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు. మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు విశాఖలో 1.43 లక్షల మందికి పట్టాలు ఇచ్చేందుకు సర్వం సిద్ధమన్నారు. విశాఖలో మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా జరగాల్సివుందన్నారు, ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.

ఈ సమావేశంలో గృహనిరా ్మణ శాఖామంత్రి జోగిరమేష్,, ఏపీ స్టేట్ హౌసింగ్ బోర్డు కార్పోరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ ఎస్పీసీఎస్ అజయ్‌జైన్, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ మైదిన్, గృహనిర్మాణ సంస్థ ఎండి లక్ష్మీషా, టిడ్కో ఎండి సిహెచ్ శ్రీధర్, గనులు భూగర్భశాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



స్పార్క్-2022 అవార్డును సిఎం జగన్‌కు చూపిస్తున్న అధికారులు

## రాష్ట్ర పట్టణ పేదరిక నిర్మూలన సంస్థకు

# స్పార్క్- 2022 అవార్డు

**విజయవాడ, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ జాతీయస్థాయిలో స్పార్క్-2022 అవార్డును గెలుచుకుంది. అవార్డు కింద జ్ఞాపికతో పాటు రూ.20 కోట్ల నగదు బహుమతిని కేంద్ర ప్రభుత్వం అందజేసింది. స్పార్క్ అవార్డును అధికారులు సిఎం జగన్‌కు చూపించారు. సిఎం కార్యాలయంలో అధికారులు ఈ అవార్డు చూపించి, సంబంధిత వివరాలను తెలిపారు, వారిని సిఎం జగన్ అభినందించారు. మెప్మా సాధిస్తున్న విజయాలు అభినందనీయమన్నారు. పేదరిక నిర్మూలన, స్వచ్ఛ రంగాల్లో మరింత ప్రగతిని సాధించాలన్నారు. ప్రజారోగ్యం, పరిసరాల కాలుష్య నివారణ తదితరంశాలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. స్వయం శక్తిసంఘాల అభివృద్ధికి సహకరించాలన్నారు.

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, మెప్మా ఎండి విజయలక్ష్మి, మెప్మా స్టేట్‌మిషన్ మేనేజర్ ఆదినారాయణ, టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్‌లు సిఎం జగన్‌ను కలుసుకున్న వారిలో ఉన్నారు.

# జిఎస్టీ స్కామ్‌లో రూ.10 వేల కోట్లు హాంఫట్

## 2,600 బోగస్ కంపెనీల గుర్తింపు

## హైదరాబాద్‌లోనే 326 నకిలీ కంపెనీలు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన జీఎస్టీ కుంభకోణానికి సంబంధించి అధికారుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశ వ్యాప్తంగా 2.600 బోస్ కంపెనీలు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో హైదరాబాద్ కేంద్రంగా 326కు పైగా బోగస్ కంపెనీలు నకిలీ పత్రాలతో జీఎస్టీ సొమ్మును స్వాహా చేసినట్లు తేల్చారు. ఈ విధంగా ఢిల్లీ కేంద్రంగా దాదాపు 10 వేల కోట్ల రూపాయలకు పైగా కుంభకోణానికి పాల్పడినట్లు తేల్చారు. రాత్రికి రాత్రే బోగస్ గోదాంలను జీఎస్టీ ఫేక్ బిల్లింగ్ మాఫియా సృష్టించారు. ఇతరుల ఆధార్, పాన్ కార్డులతో నిందితులు నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేషన్లు జరిపినట్లు వెల్లడైంది. బోగస్ కంపెనీల నుండి వ్యాపారులు బిల్లులు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు కనుగొన్నారు. ఎలాంటి నిల్వలు లేకుండా 4 నుండి 6 శాతానికి బోగస్ కంపెనీల నుండి వ్యాపారవేత్తలు బిల్లులు కొనుగోలు చేస్తున్నారు. బోగస్ కంపెనీల నుండి కొంటున్న బిల్లులను 15 నుండి 18 శాతానికి వ్యాపారవేత్తలు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. బిల్లులు లేకుంటే కంపెనీలు స్టాక్ రిజెక్ట్ చేస్తుండటంతో జీఎస్టీ మాఫియా బోగస్ కంపెనీలు సృష్టించి సొమ్ము దండుకుంటున్నాయి. బోగస్ కంపెనీల పేరిట జీఎస్టీ మాఫియా పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నట్లు తేల్చారు. పెద్ద ఎత్తున కుంభకోణానికి పాల్పడిన బోగస్ కంపెనీలపై దాడులకు జీఎస్టీ అధికారులు సన్నద్ధమవుతున్నట్లు తెలియవచ్చింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:06/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 273241
2nd Prize Rs.7000/- 00329
3rd Prize Rs.3500/-
02707 24037 42057 42286 43039
47044 48744 54569 65444 85047
4th Prize Rs.200/-
0227 0413 1821 2299 3821 4458 7498
7621 8699 9602
5th Prize Rs.100/-
2659 3481 4032 5013 5577 7899 8092
8214 8545 9178
6th Prize Rs.50/-
0023 1938 3478 4796 6514 7166 9007
0098 1982 3582 5054 6541 7212 9092
0220 2105 3622 5108 6544 7243 9381
0302 2173 3633 5129 6572 7357 9453
0543 2380 3670 5211 6606 7377 9641
0558 2573 3804 5233 6619 7538 9681
0696 2635 3810 5357 6738 7942 9691
1001 2757 3867 5916 6861 8056 9779
1359 2782 4080 6066 6881 8115 9781
1518 2942 4357 6069 7016 8283 9819
1530 3128 4540 6103 7031 8425
1640 3168 4670 6191 7032 8482
1791 3249 4690 6195 7034 8567
1851 3321 4737 6285 7089 8641
1924 3410 4762 6360 7118 8877

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 185697
2nd Prize Rs.7000/- 80608
3rd Prize Rs.3500/-
03142 27888 32314 35547 47905
56161 72718 95633 96488 98056
4th Prize Rs.200/-
0011 0617 0680 0891 3715 5500 6746
8425 8761 9982
5th Prize Rs.100/-
0408 1235 3324 3426 5840 6079 6620
7120 7833 7901
6th Prize Rs.50/-
0076 2114 3234 4756 6021 7257 9035
0228 2359 3253 4888 6057 7312 9068
0334 2472 3387 4907 6120 7371 9160
0599 2505 3557 4949 6159 7651 9218
0742 2529 3704 5076 6365 7931 9262
0913 2547 3754 5104 6459 7959 9366
0967 2771 3774 5239 6522 8143 9406
0969 2984 3781 5264 6523 8178 9483
0996 2985 3967 5323 6551 8193 9843
1099 2990 4094 5349 6659 8303 9845
1466 3002 4239 5393 6717 8654
1577 3039 4390 5426 6722 8860
1588 3068 4660 5536 6772 8974
1730 3126 4667 5638 6847 8992
1895 3165 4704 5981 6921 9018

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:06/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 529259
2nd Prize Rs.7000/- 16065
3rd Prize Rs.3500/-
17019 18241 18602 24415 26745
30833 40000 62303 70586 73836
4th Prize Rs.200/-
0786 1877 1991 3020 5041 7275 7488
7883 8708 9404
5th Prize Rs.100/-
0214 1501 2586 2895 3546 3597 5857
6655 8362 9481
6th Prize Rs.50/-
0098 1192 2765 4417 5816 7496 9083
0287 1199 2858 4422 5879 7568 9095
0434 1201 3029 4487 5918 7701 9134
0449 1215 3195 4583 5954 7766 9301
0478 1238 3376 4695 5991 7880 9395
0567 1243 3601 4736 6054 7928 9626
0664 1421 3630 5006 6198 8235 9636
0739 1593 3643 5016 6443 8329 9693
0860 1690 3690 5049 6651 8371 9943
0959 1759 3742 5082 6735 8375 9965
0961 1783 3829 5097 6809 8469
1129 1856 3919 5308 7093 8540
1133 2035 4036 5362 7435 8614
1138 2275 4277 5737 7470 8660
1164 2631 4297 5796 7479 9017

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 453126
2nd Prize Rs.7000/- 80066
3rd Prize Rs.3500/-
15739 22506 33588 34631 56130
58424 69786 70434 76643 82339
4th Prize Rs.200/-
2572 3341 4041 4680 5615 5695 6337
7797 8155 8664
5th Prize Rs.100/-
0150 1118 1256 2510 4572 5624 6941
9126 9399 9416
6th Prize Rs.50/-
0213 1549 3272 4545 6382 7171 9011
0283 1671 3357 4830 6413 7288 9191
0384 1817 3494 4908 6419 7404 9581
0441 1986 3646 5140 6452 7446 9684
0526 2152 3667 5156 6487 7468 9722
0538 2169 3814 5296 6541 7604 9749
0575 2247 4153 5431 6597 7637 9806
0637 2376 4213 5703 6602 8003 9830
0676 2456 4290 5831 6655 8040 9921
0686 2462 4304 5833 6723 8132 9961
0792 2514 4404 5913 6855 8136
0922 2534 4413 5982 6924 8233
1435 2540 4425 6076 6929 8262
1441 2722 4447 6128 6948 8288
1496 3001 4506 6141 6982 8979

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:06/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 811645
2nd Prize Rs.7000/- 92240
3rd Prize Rs.3500/-
06412 29178 33377 38172 40250
49351 73032 85575 91805 99136
4th Prize Rs.200/-
1409 1938 2985 4666 4756 7015 7847
8048 8097 8663
5th Prize Rs.100/-
1614 2541 3048 3488 4688 4977 7441
8817 9017 9279
6th Prize Rs.50/-
0176 1216 2642 3921 5466 7422 9214
0521 1289 2793 3942 5658 7444 9396
0614 1452 2820 3949 5708 7474 9447
0643 1636 2856 3994 5769 7599 9484
0709 1642 2963 3999 6104 7610 9621
0758 1824 3033 4509 6146 7637 9702
0772 1835 3087 4672 6530 8142 9874
0853 1845 3143 4731 6559 8218 9924
0883 2006 3174 4831 6573 8321 9928
0914 2220 3231 4838 6748 8494 9933
0946 2332 3608 4851 6868 8539
0954 2333 3635 4920 7037 8564
1023 2362 3638 4960 7231 9037
1134 2404 3868 4967 7327 9159
1155 2631 3880 5151 7407 9196

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 516278
2nd Prize Rs.7000/- 96647
3rd Prize Rs.3500/-
01116 18995 34492 44889 53058
53277 67050 72530 89354 96054
4th Prize Rs.200/-
2467 3431 4634 4836 5527 7077 7093
8845 9304 9814
5th Prize Rs.100/-
0055 0152 2299 2339 3394 4401 6587
6627 7840 9593
6th Prize Rs.50/-
0065 1156 3332 4507 5531 7610 8847
0137 1202 3338 4508 5907 7698 8882
0228 1284 3345 4528 6124 7776 8916
0375 1692 3758 4546 6232 7845 9002
0424 1878 3813 4672 6356 7856 9075
0443 1960 3914 4705 6510 7974 9136
0496 2016 3929 4732 6614 8173 9243
0545 2022 4075 4742 6699 8195 9727
0583 2083 4121 4750 6713 8234 9758
0584 2124 4136 4860 6797 8303 9967
0629 2198 4170 4977 6939 8324
0718 2471 4183 5165 7258 8506
0777 2601 4288 5246 7281 8547
1053 2826 4371 5258 7493 8625
1064 3170 4383 5399 7521 8769

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:06/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 728709
2nd Prize Rs.7000/- 85250
3rd Prize Rs.3500/-
08961 22779 34479 38147 54654
61853 85119 86620 87873 98303
4th Prize Rs.200/-
1324 1549 4452 4480 5516 5882 6227
6635 7785 8230
5th Prize Rs.100/-
0745 0936 3009 3407 5621 6236 7337
7663 8803 9320
6th Prize Rs.50/-
0043 2236 4291 5884 7384 8168 9270
0055 2250 4309 5895 7556 8173 9343
0076 2319 4468 5897 7578 8475 9401
0241 3182 4486 5965 7586 8589 9419
0340 3383 4637 6001 7622 8592 9686
0392 3500 4731 6029 7668 8647 9716
0453 3594 4853 6033 7838 8681 9731
0573 3698 4978 6266 7850 8746 9866
0599 3712 5066 6302 7895 8853 9877
0655 3739 5074 6484 7902 8860 9892
0819 3767 5312 6713 8023 9022
0967 3850 5470 7031 8053 9110
1186 3899 5639 7103 8060 9113
1413 4095 5726 7132 8087 9146
2027 4269 5855 7201 8116 9230

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 152260
2nd Prize Rs.7000/- 75209
3rd Prize Rs.3500/-
01877 13059 18883 19725 31335
35780 82199 83717 92198 93769
4th Prize Rs.200/-
2135 5011 6495 7326 7468 7514 7648
7948 8671 9092
5th Prize Rs.100/-
0177 1039 1338 2141 2297 4545 6752
7180 8523 9314
6th Prize Rs.50/-
0260 1933 2947 4246 5484 7114 9060
0370 2084 3021 4453 5489 7153 9181
0687 2096 3166 4474 5565 7189 9418
0943 2099 3173 4548 5869 7444 9535
0961 2242 3293 4639 5914 7604 9603
1048 2324 3373 4677 5926 7954 9644
1089 2386 3391 4751 5956 7985 9833
1180 2472 3445 4936 5990 8004 9940
1184 2507 3508 5212 6023 8079 9980
1438 2697 3517 5221 6151 8245 9994
1455 2730 3613 5265 6184 8357
1483 2757 3808 5282 6246 8661
1837 2793 3881 5318 6735 8679
1869 2805 4112 5320 6944 8728
1893 2877 4220 5483 7009 8832

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:06/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 639396
2nd Prize Rs.7000/- 28528
3rd Prize Rs.3500/-
10275 32120 41391 46247 50480
54064 61611 64552 81292 84003
4th Prize Rs.200/-
0307 1909 4292 5052 6478 7569 8723
9153 9556 9663
5th Prize Rs.100/-
1468 2372 3101 5468 5682 6148 6518
6729 8947 9207
6th Prize Rs.50/-
0037 1071 3518 5386 6501 7656 9185
0064 1214 3569 5405 6520 7672 9365
0136 1570 3654 5509 6642 7689 9529
0174 1999 3675 5606 6750 7745 9586
0225 2126 3783 5754 6788 7797 9591
0261 2190 3793 5776 6873 7838 9594
0294 2323 3868 5828 6911 8100 9600
0444 2342 3880 5838 6922 8178 9692
0503 2642 3902 5937 6986 8226 9831
0638 2665 4114 6147 7000 8233 9893
0760 3109 4123 6169 7017 8427
0770 3312 4331 6258 7147 8617
0952 3378 4621 6278 7235 8836
1008 3436 4995 6380 7588 8983
1068 3514 5332 6468 7638 9028

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 943909
2nd Prize Rs.7000/- 64801
3rd Prize Rs.3500/-
07739 15524 17046 38536 82398
83012 84421 88238 89051 92014
4th Prize Rs.200/-
0079 0840 1687 2375 3181 4059 5302
7625 8768 9567
5th Prize Rs.100/-
2679 2855 4536 5707 6152 6311 6855
7574 7761 8257
6th Prize Rs.50/-
0186 2332 3785 5406 6444 7441 9132
0396 2408 3949 5492 6562 7519 9394
0452 2427 4007 5505 6722 7532 9488
0565 2660 4243 5603 6786 7618 9542
0665 2883 4282 5606 6800 7759 9605
1126 2884 4398 5655 6941 7811 9701
1210 2958 4632 5695 6974 7880 9708
1377 2967 4788 5791 7051 8091 9789
1399 3102 4894 5849 7065 8427 9909
1413 3241 5067 5868 7079 8470 9921
1467 3385 5156 6089 7084 8505
1488 3415 5193 6260 7145 8586
1592 3494 5214 6350 7272 8876
1949 3501 5220 6354 7283 8923
2205 3527 5369 6363 7322 9050

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:06/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 396802
2nd Prize Rs.7000/- 85196
3rd Prize Rs.3500/-
17829 28208 39901 41623 52545
63539 74487 85468 96100 96307
4th Prize Rs.200/-
0119 1495 1539 3321 3517 4988 5443
7604 8081 8161
5th Prize Rs.100/-
0973 1520 3645 3761 4685 4920 8168
8999 9133 9202
6th Prize Rs.50/-
0037 1776 3028 4385 6036 7884 9115
0296 1805 3111 4509 6119 7908 9124
0393 1871 3147 4596 6168 8016 9662
0428 1874 3218 4716 6191 8106 9721
0430 1946 3326 4723 6196 8126 9740
0576 1985 3346 4856 6299 8465 9744
0681 2055 3632 4926 6372 8516 9751
0731 2325 3633 5054 6670 8541 9762
0820 2352 3685 5349 6713 8659 9771
0898 2497 3713 5458 6740 8707 9819
0989 2525 3980 5645 6893 8710
1108 2559 4069 5681 6944 8724
1147 2687 4256 5889 6963 8956
1185 2888 4349 5897 6985 8995
1536 2939 4382 5906 7080 9016

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 795832
2nd Prize Rs.7000/- 73981
3rd Prize Rs.3500/-
16505 27818 38156 49353 49688
51894 62418 73590 84323 95124
4th Prize Rs.200/-
0301 0853 1973 3493 4789 5368 5430
6190 7295 9702
5th Prize Rs.100/-
0259 4062 5185 5664 6589 6727 7257
7539 8566 9113
6th Prize Rs.50/-
0155 1392 2675 3931 5655 6904 9232
0167 1548 2687 4105 5694 7014 9297
0218 1562 2706 4233 5695 7147 9541
0399 1597 2951 4259 5842 7249 9687
0419 1656 2969 4321 5867 7556 9736
0425 1688 2980 4366 5954 7559 9824
0440 1819 3123 4733 5964 7714 9834
0452 1838 3190 4772 6089 7960 9908
0461 1853 3216 4827 6181 8026 9924
0464 1892 3444 4956 6345 8342 9994
0865 2320 3610 5061 6394 8639
0965 2471 3813 5149 6435 8661
1016 2480 3878 5209 6546 8787
1244 2502 3890 5266 6731 9150
1263 2520 3899 5453 6894 9164

## ఆదివాసీపై మూత్ర విసర్జన ఘటన..

# బాధితుడి కాళ్లు కడిగి.. క్షమాపణలు చెప్పిన సిఎం చౌహాన్

**భోపాల్, జులై 6:** ఆదివాసీ యువకుడిపై మూత్రం పోసిన ఘటన మధ్యప్రదేశ్‌లో తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంది. నిందితుడు ప్రవేశ్ శుక్లాను అరెస్టు చేయడంతోపాటు అతడి ఇంటిని ప్రభుత్వం కూల్చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బాధితుడి కాళ్లు కడిగారు. గురువారం బాధితుడిని భోపాల్‌లోని తన నివాసానికి పిలిపించిన సిఎం చౌహాన్, స్వయంగా అతడి కాళ్లు కడిగారు. అనంతరం అతడిని పరామర్శించారు. ఇలాంటి చర్యలను సహించేది లేదన్నారు. 'ఘటనకు సంబంధించి విడియో నన్నెంతో బాధించింది. ఈ విషయమై క్షమాపణలు కోరుతున్నా. ప్రజలే నాకు దేవుడితో సమానం' అని అతనితో అన్నారు. ఈ తరహా దుశ్చర్యలను సహించేదే లేదని, రాష్ట్రంలోని ప్రతి పౌరుడి గౌరవం తన గౌరవమేనని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఇక్కడి సీధీ జిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితుడిపై పోలీసులు జాతీయ భద్రతా చట్టం కింద కేసు నమోదు చేశారు. మరోవైపు ఈ ఘటనను ప్రతిపక్షాలు ఖండించాయి. నిందితుడికి బిజెపితో సంబంధం ఉందని, కాంగ్రెస్ ఆరోపించింది. ఈ దాడులు మానవతకు సిగ్గుచేటని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. బిజెపి విద్వేష సంస్కృతికి ఇది అద్దం పడుతోందన్నారు.



బాబూ జగజ్జీవన్‌రామ్ వర్ధంతి పురస్కరించుకుని గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు (అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)

## ఎబివి విదేశయాత్రకు

# హైకోర్టు అనుమతి

**విజయవాడ, జూలై6, ప్రభాతవార్తప్రతినిధి:** ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు(ఎబివి)కు అర్జిత సెలవుపై విదేశాలకు వెళ్లేందుకు హైకోర్టు అనుమతినిచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులకు విదేశాలకు వెళ్లాలంటే కచ్చితంగా ఆయా శాఖల ద్వారా ప్రభుత్వం నుంచి అనుమతిని తీసుకోవాల్సి ఉంది. పలు వివాదాల్లోను, కేసుల్లో ఉన్న ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావుకు విదేశాలకు అర్జిత సెలవుపై వెళ్లేందుకు ఆయన ప్రభుత్వ అనుమతిని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.

అయితే పలు అంశాలను కీలకంగా పరిగణిస్తూ ఎబి వెంకటశ్వరరావుకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చేందుకు ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి నిరాకరించారు. తన అభ్యర్ధనను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తిరస్కరించడంతో ఎబి వెంకటేశ్వరరావు హైకోర్టును ఆశ్రయించారు. తనకు ఉద్యోగి హక్కులకు అనుగుణంగా తనను విదేశాలకు అర్జిత సెలవులపై వెళ్లేందుకు అనుమతించాలని ఎబివి హైకోర్టును అభ్యర్ధించారు. ఈ ఫిర్యాదుపై వాదోపవాదాలు విన్న ఏపీ హైకోర్టు ఎబివి విదేశాలకు వెళ్లేందుకు అనుమతిని నిరాకరిస్తూ ఎపి ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలను కొట్టివేసింది. ఆయనకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతినిచ్చింది.

# 'ముందస్తు' రాదు..

≫ యన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు బాగా అందుతున్నాయన్నారు., అందుకే ప్రజలు కుడా తమపై సానుకూలరీతిలో ఉన్నారన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్లు రాకూడదని ఇప్పటికి చంద్రబాబు కుట్రలు చేస్తునే ఉన్నాడన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.

## వారం - వర్జ్యం

**7-7-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు

చవితి ఉ.08-00; త.పంచమి తె.05-33

శతభిషం తె.03-51

వర్జ్యం మ.12-12 ల 01-41

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు అంతంత మాత్రంగా ఉంటుంది. అధికారులను సందర్శిస్తారు.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** ఆకస్మిక ధన లాభం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** విద్యార్థులకు విజయం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**సింహం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**కన్య:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగులకు ఉన్నతాధికారుల ప్రశంసలు.

**తుల:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**వృశ్చికం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలు. వృత్తి వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మీనం:** ఆర్థికంగా బాగుంటుంది. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

07-07Pg3exHMNWJQE:Layout 1 7/7/23 12:02 AM Page 1



# 14న చంద్రయాన్‌కు సిద్ధమవుతోన్న షార్

## ముచ్చటగా మూడోసారి షార్ నుంచి చంద్రయాన్ ప్రయోగం




**శ్రీహరికోట (తడ), జూలై 6 ప్రభాతవార్త:** ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో చంద్రునిపై ఉపగ్రహాలు పంపించడం ఎప్పటికప్పుడు కొత్తగా ఉంటుంది. ప్రస్తుతం చంద్రయాన్-3 కూడా అంతే. ఇతర దేశాలు చంద్రునిపై కాలుమోపి ఎన్నో పరిశోధనలు చేపట్టినప్పటికీ భారత్ ఈ చల్లని గ్రహంపై ఇంకా ఉపగ్రహాన్ని సాఫ్ట్‌గా దింపలేకపోతోంది. అయినప్పటికీ ప్రస్తుతం చంద్రయాన్-3పై అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాతో పాటు ప్రపంచంలోని ఇతర దేశాల అంతరిక్ష శాస్త్రవేత్తలు కూడా ఆసక్తి కనబరుస్తున్నారు. భారత్ ఇప్పటికి రెండుసార్లు ఈ దిశలో అవాంతరాలు ఎదుర్కొన్నప్పటికీ ప్రస్తుతం చంద్రయాన్-3లో ఉపయోగిస్తున్న ఉపకరణాలు అత్యంత శక్తివంతమైనవి. చంద్రుని కక్ష్య నుంచే భూమిపై పరిశోధనలు చేస్తే సామర్థ్యం కలిగి ఉన్నాయి. పైగా చంద్రుని దక్షిణ ధ్రువంపై ఇప్పటికి ఏ దేశమూ చేయని పరిశోధనల కోసం చంద్రయాన్-3ని ప్రయోగిస్తున్నారు.

**షార్‌లో కొనసాగుతున్న ఏర్పాట్లు**

శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో చంద్రయాన్-3 ప్రయోగం కోసం తుది ఏర్పాట్లు జోరందుకున్నాయి. భారత్‌కు ఇటీవల ఎంతో కలిసి వచ్చిన ఎల్‌వీఎం-3 రాకెట్‌ను చంద్రయాన్-3 ఉపగ్రహం ప్రయోగానికి ఉపయోగిస్తున్నారు. ఎల్‌వీఎం3-04 పేరుతో ఈ రాకెట్‌ను రూపొందించగా, 3900 కిలోల బరువైన చంద్రయాన్-3ని అలవోకగా చంద్రుని సమీపం వరకు మోసుకెళ్లే సామర్థ్యాన్ని ఈ భారీరాకెట్ కలిగి ఉంది. అంతా అనుకూలిస్తే ఈ నెల 14న మధ్యాహ్నం 2.35 గంటలకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరగనుండగా, 40 రోజుల అనంతరం ఆగస్టు 23న చంద్రునిపై ఉపగ్రహం లోని ల్యాండర్ సాఫ్ట్‌గా దిగాల్సి ఉంది. అది జరిగిన తర్వాత ల్యాండర్‌లో అమర్చిన రోవర్ 14 రోజుల పాటు చంద్రునిపై నిర్దేశించిన ప్రదేశంలో పరిశోధనలు జరిపి ప్రపంచ శాస్త్రవేత్తలకు సమాచారం అందిస్తుంది. శ్రీహరికోటలో ఎల్‌వి ఎం3-04 రాకెట్ రెండవ వెహికల్ అసంబుల్ బిల్డింగ్ నుంచి గురువారం ఉంబ్లికల్ టవర్‌కు చేరుకుంది. ఇక ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ నెల 9న షార్‌కు రానున్నారు. అప్పటినుంచి ఆయన రాకెట్ ప్రయోగం దాకా ఇక్కడే ఉండి ప్రయోగ ఏర్పాట్లు పర్యవేక్షిస్తారు.

**21 దాకా లాంచ్ విండో**

మనకు, చంద్రునికి దగ్గరగా ఉండే రోజుల్లోనే చంద్రయాన్ ఉపగ్రహాన్ని ప్రయోగించాల్సి ఉంది. ఈ నెల 13 నుంచి 21వ తేదీ వరకు చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు. దీనినే లాంచ్ విండో అంటారు. ఈ సమయాన్ని మనం ఉపయోగించుకొని చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తే అనుకున్న లక్ష్యానికి దాన్ని ప్రవేశపెట్టవచ్చు. అలా జరిగితే ఉపగ్రహంలోని ఇంధనం కూడా కలిసి వస్తుంది. ఈ లాంచ్ విండో కాలం వెళ్లిపోయిన తర్వాత మరో ఆరునెలల పాటు చంద్రయాన్ ఉపగ్రహ ప్రయోగం జరిపే అవకాశం లేదు. ఈ కారణంగా శాస్త్రవేత్తలు ఈ నెల 13, 19 తేదీల మధ్యనే షార్ నుంచి చంద్రయాన్-3ని ప్రయోగించాలని శ్రమిస్తున్నారు.



సిఎం జగన్ డైరీని ఆవిష్కరిస్తున్న ఆదిత్యనాథ్‌దాస్,దేవులపల్లి అమర్ తదితరులు

## 'ప్రతిదినం ప్రజాహితం' సిఎం డైరీ ఆవిష్కరణ

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సిఎం జగన్‌పై సమగ్రంగా ఒక డైరీ తరహాలో పుస్తకాన్ని తీసుకుని రావడం అభినందనీయమని ఢిల్లీలో ఏపి భవన్ రెసిడెంట్ కమిషనర్ ఆదిత్యనాథ్‌దాస్ అన్నారు.ప్రజల కోసం పరిశ్రమించే సిఎం జగన్ దినచర్య,ఆయన కృషిని వివరించాలనే ప్రయత్నం మంచి పరిణామన్నారు. ఎపి జాతీయ మీడియా, అంతరాష్ట్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయం 'ప్రతి దినం ప్రజాహితం' వికాస-4వ సంవత్సరం పుస్తకాన్ని ఆయన గురువారం ఢిల్లీలో ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ ఆదిత్యనాథ్‌దాస్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమ వివరాలను సమాచార పౌర సంబంధాల శాఖ మీడియాకు విడుదల చేసింది. పుస్తక ఆవిష్కరణ సందర్భంగా ఆదిత్యనాద్‌దాస్ మాట్లాడుతూ ఈ పుస్తకం ముఖ్యమంత్రి జగన్ రోజు వారి కార్యక్రమాలను వివరిస్తుందన్నారు. సిఎం జగన్ ఒక నిర్దిష్టమైన దిన చర్యను కలిగి ఉంటారన్నారు. తదనుగుణంగా రోజు వారి కార్యాచరణ రూపొందించుకుంటారన్నారు. ఆయన రోజు వారి అధికారిక కార్యక్రమాలను సేకరించి ఒక క్రమ పద్ధతిలో సంకలనం చేసిన విధానం అద్భుతమన్నారు.

జాతీయ మీడియా సలహాదారు కార్యాలయం ఈ పుస్తకాన్ని చక్కగా రూపొందించిందన్నారు. జాతీయ మీడియా సలహదారుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ తన కార్యాలయ రోజు వారి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి దిన చర్యను కుడా అనుసరిస్తూ ఒక బాధ్యతగా తీసుకుని,గత నాలుగు సంవత్సరాలుగా ఈడైరీని రూపొందించడం జరుగుతుందన్నారు. డైరీ ముద్రణకు సహకరించిన సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పుస్తక రచయిత పాలెపు రాజశేఖర్‌ను అభినందించారు.జాతీయ మీడియా సలహాదారు కార్యాలయ మీడియా సమన్వయకర్త బిఎస్ రామకృష్ణ, ఏపీఆర్వో గురవయ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హుండీ తరలింపులో అజాగ్రత్త

### మహాద్వారం గేట్‌వద్ద జారిపడిన హుండీ కానుకలు

**తిరుమల, జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు విశ్వాసంతో సమర్పించే కానుకల హుండీని పరకామణికి తరలించే సమయంలో ఆలయం వెలుపల వమద్వారంగేట్ వద్ద క్రిందజారిపడింది. దీంతో హుండీలోని కానుకలు క్రిందపడ్డాయి.ఆలయంలోపల దేవదేవుని హుండీలో భక్తులు నిరంతరాయంగా కానుకలు సమర్పిస్తుంటారు. ఈ కానుకలు హుండీలో నిండుకుంటే వాటిని మార్చి నిండిన హుండీని లెక్కింపుకు పరకామణి భవనానికి తరలిస్తారు. ఆలయం వెలుపల పరకామణి ఉండటంతో ఆలయం వెలుపల వరకు హుండీలను శ్రీవారి సేవకులు, టిటిడి ఉద్యోగులు తీసుకువచ్చి లారీల్లో తరలిస్తారు. ఇలా ప్రతిరోజూ ఎంతో భక్తివిశ్వాసాలతో జరిగే ప్రక్రియ. గురువారం ఉదయం ఇలాతరలిస్తున్న సమయంలో లారీలో ఎక్కించేముందు మహద్వారం గేట్ వద్ద ఓ హుండీ జారి అందులోని కానుకలు క్రిందపడ్డాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది, భక్తులు కానుకలను హుండీలో వేశారు.

## గురుదక్షిణామూర్తికి ప్రత్యేక అలంకరణలు

### పారవశ్యంలో భక్తులు



**శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్య పూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేపధ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేషపూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రధానార్చకులు కరుణా కర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు.

శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

అనంతరం పాలు,పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్ర మాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్ మాలిక్, టెంపుల్ ఇన్సెపెక్టర్ హరి యాదవ్, ఎపిఆర్‌ఒ వెంకటస్వామి, నాగభూషణం నాయక్ స్థానిక భక్తులువిశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## నేడు డయల్ యువర్ ఇఒ రద్దు

**తిరుమల, జులై 6, ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులు తమ సూచనలుసలహాలతోబాటు ఎదురయ్యే సమస్యలను నేరుగా టిటిడి ఇఒ దృష్టికి తీసుకువచ్చేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"(నేడు)శుక్రవారం రద్దుచేసినట్లు టిటిడి తెలిపింది. పరిపాలన కారణాలతో ఈ కార్యక్రమం వాయిదా వేసినట్లు వెల్లడించింది. సాధారణంగా దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు ఇక్కడ సౌకర్యాలు, సమస్యలపై సూచనలు ,సలహాలతోబాటు ఫిర్యాదు చేయడానికి వీలుగా ప్రతినెలా మొదటి శుక్రవారం నిర్వహించే "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం తిరుమలలో జరుగుతుంది.

ఆయా తేదీల్లో ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో ఏర్పాటు చేసిన 0877--2263261 నంబర్‌కు భక్తులు ఫోన్‌చేసి నేరుగా ఇఒ ఏవి ధర్మారెడ్డికి తమ సమస్యలు తెలియజేసే అవకాశం ఉంది. అయితే నేటి కార్యక్రమం వాయిదా వేసినట్లు తెలిపింది.

## వినాయకునికి సంకటహార చతుర్థశి హోమాలు

**శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెడితే ముక్కోటి దేవతలను ఒక్కసారిగా దర్శించుకున్నంత భావం కల్గుతుంది. ఆలయంయంలో అడుగుపెట్టినప్పటి నుంచి ఏదో తెలియని తన్మయత్వం చోటు చేసుకుంటుంది. అంతేకాక ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి ప్రత్యేక పూజలు జరపటంతో భక్తుల కోలా హలం కనబడుతుంది.ఈ నేపధ్యంలో నెలకొక మారు నిర్వహించే పూజా కార్యక్రమాలకుకూడా ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంటుంది. ఈ నేపధ్యంలో బుధవారం సంకటహార చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు,హోమాలు నిర్వహించారు.ఈ హోమాల్లో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. వినాయకునికి పూజలు, హోమాలు, భక్తులకు వరాలు అవకాశం కల్గింది.

**వినాయకునికి హోమాలు:భక్తుల సంబరాలు:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి వేసవి సెలవుల సందర్భంగా భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపధ్యంలో బుధవారం సంకటహార చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది.

**సంకట హార చతుర్థశి పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటీ దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపధ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ధ మైనది. బుధవారం 'సంకట హార చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత 'అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహార చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను 'సేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహార చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది.ఈ నేపధ్యంలో మంగళవారం సంకట హార చతుర్థశి సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిధిగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు.ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. తరువాత పూర్ణాహుతి జరిపించారు.

## నందిగామ శివారుల్లో క్రికెటర్ ధోనీ 77 అడుగుల భారీ కటౌట్



**విజయవాడ,జూలై 6,ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ క్రికెట్ క్రీడాకారుల సత్తాను అంతర్జాతీయ స్థాయిలో చూపించిన ఇండియన్ టీమ్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన 44వ జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ శివారు అంబారుపేట గ్రామంలో 67వ జాతీయ రహదారి పక్కగా 7 అడుగుల ధోనీ భారీ కటౌట్‌ను ఏర్పాటు చేసారు. ఆయనప తమ అభిమానాన్ని వారు చాటుకున్నారు. నందిగామ ప్రాంతంలో క్రికెట్ ఆట పట్ల మక్కువ కలిగిన వారు ఎక్కువ ఉన్నవారు అధికం.ఈ ప్రాంతం నుంచి అండర్19 జాతీయ స్థాయి జట్టులో క్రికెట్ క్రీడాకారులుగా రాణిస్తున్నవారు న్నారు,విదేశాల్లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్నవారున్నారు.వారిలో అత్యధికులు ధోనికి అభిమానులుగా ఉన్నారు. ఈ క్రమంలో పట్టణ శివారు గ్రామం అంబారుపేటలోని ధోనీ అభిమానులు తమకు స్పూర్తిగా నిలుస్తున్న ఆయన జన్మదినాన్ని ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు.గత ఏడాది ఆయన భారీ కటౌట్‌ను జాతీయ రహదారిపై ఏర్పాటు చేసారు.ఈ ఏడాది 100 అడుగుల ధోని కటౌట్‌ను ఏర్పాటు చేయాలనుకున్నారు.అయితే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 77 అడుగులకే కటౌట్ ఎత్తును పరిమితం చేసారు.ఈ భారీ కటౌట్ పాదచారులు, వాహనాల ప్రయాణికులు,చోదకులను విశేషంగా ఆకట్టుకుంది.

## రూ.14లక్షల విలువైన వాహనం విరాళం




**తిరుమల,జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి ఓ దాత 14లక్షలు రూపాయలు విలువైన వాహనాన్ని విరాళంగా ఇచ్చారు. బెంగుళూరుకు చెందిన కోదండరెడ్డి గురువారం ఉదయం ఫోర్స్‌ట్రావెలర్ వాహనాన్ని తిరుమలకు తీసుకువచ్చారు. ఆలయం ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వాహనం తాళాలను,డాక్యుమెంట్స్‌ను దాత టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అప్పగించారు. ఈకార్యక్రమంలో తిరుమల డిఇ జానకిరామిరెడ్డి, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శాస్త్రి ఉన్నారు.

# వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు నరకం

### అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్ నేడు 'అన్నమో రామచంద్రా' అంటోంది..

### రైతుల కన్నీళ్లు తుడవటానికి సిఎం, మంత్రులకు తీరికలేదు

### మీడియా సమావేశంలో పల్నాడు టిడిపి సీనియర్ నేత 'యరపతినేని'



గురువారం మీడియాతో మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు


**అమరావతి, జూలై6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్సీ నాలుగేళ్ల అధికారంలో ప్రజలు నరకం అనుభవిస్తున్నారని పల్నాడు టిడిపి సీనియర్, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు అన్నారు. పరిపాలన చేతగాని ఆర్థికనేరస్థుడి చేతిలో రాష్ట్రం విలవిల్లాడుతోందని అన్నారు. అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్ నేడు అన్నమో రామచంద్రా అనే దుస్థితికి తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్‌దే అని అన్నారు. గురువారం టిడిపి జాతీయ పార్టీ కార్యాలయంలో యరపతినేని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యంగా రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు. వారి వేదన, రోదనను వినేనాథుడు లేకుండా పోయాడన్నారు.. పంట నష్టపోయిన రైతుల వద్ద వెళ్లి ఎంత పంటనష్టం జరిగింది? ఎంత పెట్టుబడి పెట్టారనే వివరాలు అధికారులు కానీ, ప్రభుత్వ ప్రతినిధులు గానీ సేకరించలేదని అన్నారు. రైతుల వెన్నుతట్టి, వారి కన్నీళ్లు తుడవటానికి సిఎం, మంత్రులకు తీరికలేకుండా పోయిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో రైతులకు విత్తనాలు నుంచి సబ్సిడీ రుణాలు, ఎరువులు, సూక్ష్మపోషకాలు, యంత్ర పరికరాలు అందించామని అన్నారు. సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ, పంట బీమాసాయం, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించామని చెప్పారు. వైఎస్సార్సీ పాలనలో దళిత, బడుగు, బలహీనవర్గాలు, మైనారిటీలపై దాడులు, వేధింపులు నిత్యకృత్యం అయ్యాయని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో భూమి కొనుగోలు పథకం కింద భూమిలేని దళిత కుటుంబానికి 3ఎకరాల భూమి ఇచ్చిందని, ఈ పథకాన్ని జగన్ సిఎం అయ్యాక రద్దుచేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ స్లబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించారని ఆరోపించారు. అన్నిరోగాలకు నవరత్నాలే మందని, ప్రజల జీవితాలను రోడ్డునపడేశారని అన్నారు. జగన్ గొప్పగా చెప్పిన నవరత్నాలు ఒక్కొక్కటిగా ఇపుడు నేలరాలుతున్నాయని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులను జగన్‌రెడ్డి మద్యం దుకాణాల వద్ద కాపాలా పెట్టారన్నారు.. 'నాడు-నేడు' పేరుతో వారిపై పనిభారం పెంచి, వారి మరణాలకు ప్రభుత్వం కారణమవుతోందని అన్నారు. జగన్‌కు విద్యనేర్పిన మహానుభావుడు ఎవరా అని ఆలోచిస్తున్నామని, జగన్ ఇలా ఉన్మాదిలా తయారవుతాడని ఆయన కూడ ఊహించి ఉండరని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక, ప్రభుత్వ నోటిఫికేషన్లు లేక రాష్ట్ర భవిష్యత్‌కు ఆశాకిరణాలుగా నిలవాల్సిన యువత పెడదారిపడుతోందని అన్నారు. జగన్ పాలనలో పల్నాడులో జరిగిన దారుణాలు, రాయలసీమలో కూడ జరిగి ఉండవని అన్నారు. పట్టపగలే హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొమ్మీలు జరగుతున్నా సిఎం స్పందించరని అన్నారు.

పల్నాడులోని స్థానిక ఎమ్మెల్యే అక్రమ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలు తీస్తున్నాడని ప్రశ్నించినందుకు గురజాల నియోజకవర్గంలో దోమతోటి విక్రమ్‌ను హతమార్చారని అన్నారు.. దళితుల రక్షణకోసం తీసుకొచ్చిన అట్రాసిటీ చట్టాన్ని వారిపైనే వినియోగిస్తూ, వారిని హింసిస్తున్నారని అన్నారు. ఒకరిని హతమార్చి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన వైఎస్సార్సీ ఎమ్మెల్సీ జైలు నుంచి వచ్చేటపుడు ఘనస్వాగతాలు పలికారని అన్నారు. కాగా మహిళలపై జరిగే దాడులకు లెక్కేలేకుండా పోయిందని అన్నారు. జరిగే దారుణాల వెనుక అధికార పార్టీ నేతలు, కార్యకర్తలున్నా సిఎంలో చలనం ఉండదని అన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యానికి 60 నుంచి 70వేల మంది చనిపోయారని, దాదాపు 2 లక్షల మంది కాళ్లు చేతులు చచ్చుబడి మంచాలకు పరిమితం అయ్యారని అన్నారు. ఎపి పోలీసులను అవమానించిన జగన్‌రెడ్డి కోసం రాష్ట్ర పోలీసు శాఖ ఎందుకు పనిచేస్తోందని ప్రశ్నించారు.

తన అవసరం, స్వార్థం కోసం జగన్‌రెడ్డి ఎవరినైనా బలిచేస్తారని, ఆయన నవ్వు వెనుక ఉండే విషాన్ని, దుర్మార్గపు ఆలోచలను అధికారులు గ్రహించాలని కోరారు. రాష్ట్రంలో జరిగిన దారుణాలపై పోలీసుశాఖ కూడ చోద్యం చూడటం బాధాకరమని అన్నారు. సిఎం తాజాగా ఢిల్లీకి వెళ్లి ముందస్తు ఎన్నికలకు వెళతామని చెప్పడానికి కారణం ప్రజల్లో తన పరువు పోయిందనే అన్నారు. ఎన్నికలు ఎపుడు జరిగినా జగన్‌రెడ్డి ఇంటికెళ్లటం ఖాయమని, ఇంట్లోకి వెళ్లేవారి గురించి ఆలోచించాలిగానీ, ఇంటి నుంచి బయటకు వెళ్లేవారి గురించి కాదన్నారు. ఏస్థాయి అధికారులైనా సైకో సిఎంను నమ్మి, నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తూ తగినమూల్యం చెల్లించుకుంటారని అన్నారు. అప్పుల ఊబినుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించటం కోసం ప్రజలంతా చంద్రబాబుతో కలిసి నడవాల్సిన సమయం వచ్చిందన్నారు.

## అణగారినవర్గాలను వృద్ధిలోకి తీసుకొొచ్చిన మహనీయుడు

### టిడిపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ వర్థంతి సభలో నేతల నివాళి



గురువారం టిడిపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, రాజకీయాలంటే అణగారినవర్గాలను వృద్ధిలోకి తీసుకురావటమేనని నమ్మి, ఆచరణలో చేసి చూపించిన మహనీయుడు జగజ్జీవన్‌రామ్ అని టిడిపి నేతలు నివాళులర్పించారు అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌ల బాటలోనే చంద్రబాబునాయుడు శ్రమిస్తున్నారని అన్నారు.. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్లరామయ్య, ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి, మాజీ మంత్రులు ఆలపాటి, ప్రత్తిపాటి, మాజీ ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, చిరంజీవులు, శ్రీరామ్ తాతయ్య, మాజీ ఎమ్మెల్సీ జగదీశ్, పార్టీ సీనియర్ నేతలు బేబీ నాయన, ఏవీ రమణ, బొద్దులూరి వెంకటేశ్వరరావు, కోడూరి అఖిల్, పరుచూరి కృష్ణ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులున్నారు. ఈసందర్భంగా టిడిపి ఎమ్మెల్యేడోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ, మహనీయుల అడుగుజాడల్లో తెలుగుదేశం పార్టీ దళిత, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తీవ్రమైన కృషిచేస్తోందని అన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, బలహీనవర్గాల ఆశాజ్యోతి వర్ధంతిని జరుపుకుంటున్న తరుణంలో ఆయన చేసిన సేవలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ఇతర వర్గాలతో సమానంగా దళితులకు స్వేచ్ఛ, గౌరవం కల్పించేందుకు జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ, రాజకీయాలంటే అన్నివర్గాలకు సమాన న్యాయం చేయటమేనని నమ్మి, ఆచరణలో చూపించిన గొప్పవ్యక్తి జగజ్జీవన్‌రామ్ అని చెబుతూ, టిడిపి ఎస్సీవర్గంలోని మాదిగల కోసం ప్రత్యేక రిజర్వేషన్లు తీసుకొచ్చిందన్నారు.

7-7Pg4 :Layout 1 7/7/23 12:00 AM Page 1



వార్త


ఎలా పొందాలో తెలుసుకుంటే, అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.

-ఆడమ్స్ బెక్

# దేవుళ్లకీ 'శఠగోపాలు'

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాది కోట్లరూపాయల ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు కూడా నోచుకోలేక, కనీసం దీపంపెట్టే దిక్కులేక కళావిహీనంగా ఎన్నో దేవాలయాలు మిగిలిపోతున్నాయి. జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవున్ని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుంచి దేవాదాయ వ్యవస్థ పతనం ప్రారంభమైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్న కొద్దీ దేవుళ్లకు, భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. ఎన్నోసార్లు ఈ విషయంలో హిందూ ధర్మాచార్యులు, పీఠాధిపతులు ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయాల్లో వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశారు. దేవాలయాల ఆస్తులు కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. ఎందరో భక్తులు, మరెందరో పాలకులు దేవాలయాల ఆస్తులను కాపాడడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీలిచ్చారు. వాగ్దానాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ దేవుళ్ల మంత్రి దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోబోతున్నట్లు మంగళవారం ప్రకటించారు. దేవుళ్ల ఆస్తులను అక్రమించేవారికి దుర్వినియోగపరిచేవారిని వదిలిపెట్టమని క్రిమినల్ చర్యలకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. గతంలో కూడా ఎందరో మంత్రులు, ముఖ్యమంత్రులు సైతం హెచ్చరికలు జారీ చేసిన సందర్భాలున్నాయి. కానీ ఎవరు ఎంత అరిచిగీ పెట్టినా, ఎన్ని హెచ్చరికలు చేసినా నివారించలేకపోతున్నారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని వీరుపోతారన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొని, మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను నివారించలేకపోతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ముప్పైఆరువేలకుపైగా దేవాలయాలున్నట్లు అందులో పదిశాతం దేవుళ్లు నిత్యపూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులను ఆక్రమించడమే కాదు వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపూర్వ శిల్పఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో ఉన్న విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడినా అంతంత మాత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన దేవాదాయశాఖ కానీ, పాలకులు కానీ శ్రద్ధతీసుకోవడం లేదేమోననిపిస్తున్నది. రెండు తెలుగురాష్ట్రాల్లో వాస్తవంగా దేవాదాయ భూములు ఎన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర వివరాలు దేవాదాయ శాఖవద్ద స్పష్టంగా లేవనిచెప్పొచ్చు. తెలిసినా బయటపెట్టరు. తెప్పిస్తున్నాం, పరిశీలిస్తున్నాం అంటూ నెలలు, సంవత్సరాలుకాలం గడుపుతున్నారే తప్ప అసలు లెక్క తేల్చడం లేదు. గతంలో ఈ భూముల రికార్డులు ఎంతో పకడ్బందీగా నిర్వహించేవారు. వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఎంత ఖర్చుపెడుతున్నారు? తదితర వివరాలన్నీ రికార్డుల్లో నమోదు చేయడమేకాదు జమాబందిరూపంలో తనిఖీలు కూడా చేసేవారు. ఇప్పుడు రికార్డులు రాస్తున్నారేమోకానీ అవి ఏమేరకు వాస్తవమో అనేది ప్రశ్నార్థకమే. వందలాది ఎకరాల భూములు ఉన్న దేవుళ్లకు నిత్యపూజలు జరగడంలేదంటే ఏమనుకోవాలి? ఏదో నామమాత్రపు కౌలు ఇచ్చే సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇటీవల కాలంలో ఇటు తెలంగాణలో కానీ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కానీ భూముల విలువ ఎంత పెరిగాయో అందరికి తెలుసు. వాస్తవంగా ఈ భూముల రికార్డులకు సంబంధించి నిజాం కాలం నుంచి ఒక నిర్దిష్టపద్ధతిలో నమోదుచేసేవారు. తెలంగాణ రెగ్యులేషన్స్ కింద 1349 ఫస్లీ నుంచి తెలంగాణలోని మొత్తం దేవాలయ భూముల రికార్డులు, వాటిపై వస్తున్న ఆదాయం, తదితర అంశాలను నమోదు చేసేవారు. ఆదాయ, ఖర్చులకు సంబంధించి కూడా ఆర్డీఓఅధికారితో జమాబంది పేరుతో పరిశీలించే వారు. ఏమాత్రం దేవుడిసొమ్ము భోంచేసినట్లు తేలినా శిక్షలు తీవ్రంగాఉండేవి. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లో మద్రాసుయాక్టు అమలులోఉండేది. ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం పాతచట్టాన్నే అమలుచేశారు. 1966లో 17/66 చట్టంద్వారా తెలంగాణ, ఆంధ్ర దేవాలయశాఖలను కలిపివేశారు. కానీ రానురాను దేవుళ్ల భూములు అన్యాక్రాంతం కావడం ఆక్రమణలు పెరిగిపోయాయి. దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టానుసారంగా దేవుళ్లభూములను కేటాయించడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఇక భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు పక్కదారిపడుతున్నాయి. దేవుళ్ల హుండీలకు కన్నాలు వేస్తున్నారు. ఇప్పటికైనా దేవుళ్ల ఆస్తులను కాపాడే విషయంలో పాలకులు శ్రద్ధ చూపాలి. దేవాలయాలకు సంబంధించి ఎక్కడెక్కడ భూములున్నాయి? వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఆక్రమణలకు గురైనవి ఎన్ని? తదితర వివరాలను బయటకు తీసి చర్యలు తీసుకోగలిగితే దేవుళ్లకు ఎంతోసేవ చేసినవారవుతారు. అలాగే సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయాల ఆస్తులను పరిరక్షించేఉద్యమంలో భాగస్వాములు అవుతారన్న విశ్వాసం ఉన్నవారినే ధర్మకర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఈ ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది.

సర్వశక్తి నీలో నిగూఢమై ఉంది. నీవు ఏదైనా చేయగలవు. అన్నీ చేయగలవు.



స్వామి వివేకానంద

మానవుడు పక్షిలా ఎగరడం, చేపలా ఈదడం నేర్చుకున్నాడు కాని, మనిషిగా భూమి మీద బతకడం నేర్చుకోలేదు.



బెర్ట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### విలువ లేని నోటా

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరికీ ఓటు వేయడం ఓటరుకు ఇష్టం లేకపోయిన సందర్భంలో నోటా ఐచ్ఛికాన్ని అతనుఎంపిక చేసుకోవచ్చు అని కేంద్రఎన్నికల సంఘం 2013లో నోటాను ప్రవేశపెట్టింది. ఇటీవల జరుగుతున్న ఎన్నికల్లో భారీగా నోటాకు ఓట్లు పడుతున్నాయి. కొంతమంది పార్టీ అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువఓట్లు పడుతున్నాయి. నోటాకు ఎక్కువగా ఓటు పోలైనప్పటికీ వాటితో సంబంధం లేకుండా అభ్యర్థులకు వచ్చిన ఓట్లలో ఎవరికి ఎక్కువ వస్తే వారినే విజేతగా ప్రకటిస్తామని ఎన్నికలసంఘం పేర్కొంది. దీనివల్ల నోటా ఐచ్ఛికాన్ని ఎంచుకున్న ఓటర్ల ఓట్లు శూన్యం అవు తాయి. దీని ద్వారా ఎన్నికల ఫలితాల్లో, వ్యవస్థల్లో మార్పేమిరాదు. కాబట్టి ఎన్నికల సంఘం సంస్కరణలు చేపట్టి అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే ఆ అభ్యర్థుల ఎన్నికను రద్దు చేసి కనీసం ఐదు నుంచి పది సంవత్సరాలు వరకైనా ఎన్నికల్లో పోటీ చేయకుండా నిలువరించాలి.

-సోమేష్, సోగనూర్, కర్నూల్‌జిల్లా

### పెరుగుతున్న అవినీతి

బిజెపి జాతీయ నాయకులు ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లి జగన్ పాలనఅంతా అవినీతిమయంఅంటారు. తెలంగాణకు వచ్చి కెసిఆర్ పాలనను అదే మాట అంటారు. ఇంతటి అవినీతి ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలోను లేదని అంటారు. మరో ప్రతిపక్ష పార్టీపాలిత రాష్ట్రానికి వెళ్లినా అంతే. ఎన్నికలు జరిగే ముందు వారి నోటి నుంచి వచ్చే మాట ఇదే. అయితే నిన్నమొన్నటివరకు వారి పాలనలో ఉన్న కర్ణాటకలో బహిరంగంగా అవినీతి కార్యకలాపాలు జరిగాయి. బొమ్మై ప్రభుత్వం 40 శాతం కమిషన్ల ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది. ఈ కారణంతోనే ఆ రాష్ట్రంలో బిజెపి అధికారాన్ని కోల్పోయింది. ఇక మూడు దశాబ్దాలకు పైగా అధికారంలో ఉన్న గుజరాత్‌లో చాపకింద నీరులా అవినీతి జరుగుతోంది. వీటిగురించి మాత్రం మాట్లాడరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అర్హులకు పింఛన్ అందించాలి

చాలామందికి అర్హత ఉన్నప్పటికీ కొత్తగా పింఛన్‌లు మంజూరు కావడంలేదు. ప్రభుత్వ యంత్రాంగంనూతన పింఛన్‌ల కొరకు నిధులు విడుదల చేయాలి. అర్హత కలిగిన పింఛన్‌దారులు ఎలాంటి షరతులు లేకుండా పింఛన్‌లు మంజూరు చేయాలి. నూతనంగా పింఛన్‌లు మంజూరు చేస్తే చాలామంది. ఏ ఆధారం లేనివారికి ఆర్థిక చేయూత అవుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### భగ్గుమంటున్న టమోట

ఎవ్వరూ ఊహించనిరీతిలో ఈ మధ్యకాలంలో ఉల్లిని తలదన్నె రీతిలోటమోటాధరలు ఒక్కసారిగా ఆకాశాన్నిఅంటాయి. దాంతో సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం భగ్గుమంటున్న టమోట ధరను చూసి బేంబేలు ఎత్తిపోతున్నారు. ముఖ్యంగా ఈ టమోట ధరలు కనీవిని ఎరుగని రీతిలో గతంలో ఎన్నడూలేని విధంగా కిలో టమోట ధర ఏకంగా 160 రూపాయలకు చేరుకొని దేశవ్యాప్తంగా ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది అనే మాట సత్యదూరం కాదు. అదే విధంగా మనం తినే ఆహారంలోకి ఏ కూర వండుకోవాలన్నా టమోట అన్నది అత్యంత అవశ్యకం. దీంతోతప్పనిసరి పరిస్థితుల్లో కొంతమంది సామాన్య ప్రజానీకం టమోటను ఏ పావుకిలోనో అరకిలోనో కొంటూ ఎలాగోలా సర్దుపాటు చేసుకొనే ధోరణిలో ముందుకు వెళుతున్నారు. మరి కొంత మంది ఏమో ఈ టమోట ధర ధాటికి తట్టుకోలేక టమోటను వాడటం సైతం మానివేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంతేకాదు ఒక్క టమోట ధరనే కాదు బజారులో దొరికే అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఇలాగే అసాధారణ రీతిలో పెరిగిపోయి ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులపాలు చేస్తున్నాయి.

-బి.మధుసూదన్‌రెడ్డి, నంద్యాలజిల్లా

### వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులు ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగి ఉంటుంది. ఈ భూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి. ఈ భూమిపై ఉన్న ప్రతి జీవికి పర్యావరణ వ్యవస్థలో పాత్ర ఉంది.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### ఖాళీల భర్తీ మాటేమిటి?

గత నాలుగు సంవత్సరాలలో ఒక్కఉపాధ్యాయుని కూడా నియమించలేదు. అలాగే అనేక ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులను నియమించలేదు. సరైన బోధనలేక పేద విద్యార్థులు మధ్యలోనే బడి మానేస్తున్నారు. వారికిచ్చే పుస్తకాలు సకాలంలో అందవు. ఉన్న ఉపాధ్యాయులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. అనేక పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. మంచినీటి సౌకర్యం లేని పరిస్థితి. పేదలకు అందుబాటులో ఉన్న అనేక బడులు అర్థాంతరంగా మూసివేశారు.

-జి.రామకృష్ణ, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభుత్వ ఆదాయ వనరు, ప్రజారోగ్యం చేజారు

ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలిలో మద్యం తాగడం బాగా అధికమవుతుంది. ఎంతగా అంటే అది అన్‌లిమిటెడ్‌గా, అన్‌స్టాపబుల్‌గా, తీవ్రంగా, భయానకంగా ఉంది. ముఖ్యంగా పిల్లలు, స్త్రీలలోను తాగేవారి సంఖ్య ఎక్కువైపోతుంది. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని తెలిసి కూడా తాగాలనే కంటిసాకులతో ప్రజలు తమ ఆరోగ్యాన్ని నష్టపరుచుకుంటున్నారు. ఎక్కువ, తక్కువ అనే తేడా లేకుండా తాగే వారిలో రోగనిరోధక శక్తి బాగా తగ్గుతుంది. బిపి పెరుగుతుంది. షుగర్, గుండె సమ స్యలు, కడుపులో అల్సర్లు, ఇన్ఫెక్షన్లు, న్యూమోనియా, మెదడు, కాలేయానికి సంబంధించిన సమస్యలు ఏర్పడతాయి. దీనికి బాని సగా మారిన కొంత మందిలో ఆ మత్తులో హింసాప్రవృత్తి పెరిగి పోతుంది. నేడు సమాజంలో జరిగే హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దుర్మార్గాలు, వాహన ప్రమాదాలు తదితర ఘటనలకు ప్రధాన కారణం మద్యం తాగడం వల్లనేనని ఎన్నో నివేదికలు తెలిపినాయి.



మేకిరి దామోదర్

మనిషి ప్రశాంత జీవనాన్ని చెడగొట్టి అనర్థాలకు, అనారోగ్యానికి గురిచేసే మద్యపాన వ్యసనాన్ని తక్షణమే నియంత్రించుకుంటూ పూర్తిగా మానివేయాలని దుర్భర పరిస్థితులు హెచ్చరిస్తున్నాయి. సామాజిక బాధ్యతతో ప్రభుత్వాలు కూడా వెనువెంటనే నిషేధించాల్సి ఉంది. తాత్కాలికంగానో, సరదాల పేరుతో మద్యపాన వ్యసనానికి బానిసై కుటుంబ బాధ్యతలను, బంధాలను సామాజిక బాధ్యతలను విస్మరించి వయో(లింగ) బేధాలు మరిచి చిత్తుగా తాగేస్తూ ఇల్లును, ఒల్లును గుల్ల చేసుకుని అనారోగ్యం పాలవుతున్నారు. మనసును, నాలుకను అదుపు చేసుకోనలేని స్థితిలో మద్యానికి బానిసగా మారి పోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. మద్యం అమ్మకాలపై ప్రభుత్వ నివేదికలే ప్రస్తుత దుర్భర పరిస్థితిని రూఢీ చేస్తున్నాయి. గుడి, బడి అనే తేడా లేకుండా ఇలా అడుగడుగునా ఎక్కడపడితే అక్కడ మద్యం షాపులు దర్శనమిస్తున్న వాస్తవాన్ని కాదనగలమా! వ్యక్తులు, వ్యవస్థలు మద్యం వినియోగం(వ్యాపారం) జోరుపెంచుకుంటూ ఆ ఆదాయంతోనే నేడు ప్రభుత్వాలు నడుస్తున్నాయంటే పరిస్థితి ఎంతగా దిగజారిపోయిందో అర్థమవుతుంది. ఇలా తప్పుల మీద తప్పులు చేస్తూ అబ్బే తప్పు చేశామని చింతిస్తూ, తిరిగి మళ్లీ అదే తప్పులు చేస్తుంటే దానిని పశ్చాత్తాపమంటారా! ఆ పశ్చాత్తాపానికి విలువేముంది. ప్రజారోగ్యానికి పట్టం కట్టాల్సిన ప్రభుత్వాలు, వ్యక్తుల తొందరపాటు నిర్ణయాలు, చర్యల మూలంగా రేపటి సమాజం ఎన్నో అనర్థాలు, మానసిక బలహీనతలతో రోగగ్రస్తంగా మారబోతుందని గమనించండి. ఆ సమాజం ముందు నేటి వ్యక్తులు, వ్యవస్థలు దోషులుగా నిలబడాల్సి వస్తుంది. ప్రభుత్వాలు, మనుషులు సమష్టిగా ఈ మద్యం వల్ల జరిగే అనర్థాలు, నష్టాల నుండి చైతన్యవంతులై అవగాహన పెంచుకుంటూ క్రమేణా నియంత్రిస్తూ, నిషేధించే విధానాలు రావాలి. ఈ ప్రశ్న అడిగేవారు లేరు. ఎందుకంటే క్రమక్రమంగా అందరినీ ఈ ఊబి (మద్యం వ్యసనం)లోకి ప్రభుత్వాలు నెట్టి వేస్తున్నాయి. బాధితులు ఊగిపోతున్నారు. వీరు, వారు ఎలా సమర్థించుకుంటారంటే అబ్బే నేనేమీ ఎక్కువ మద్యం తాగడం లేదు. తినే ముందు రోజుకు ఒక పెగ్ వేస్తుంటా అంతే! కొందరు అదీ అప్పుడప్పుడే చుట్టాలు, స్నేహితులు వస్తే కొద్దిగా మరి తప్పదుగా అంటారు. ఇంకొందరు ధనవంతులు, ధనవంతులని నమ్మించాలని నేనైతే చాలా ఖరీదైన మద్యం తాగుతాను అంటారు. నేనైతే ఫారెన్ సరుకునే తీసుకుంటానంటారు. రెక్కాడితే కానీ డొక్కాడని పేదవారు పొద్దస్తమానం కాయకష్టం చేసి రాత్రి ఆ బాధను మర్చిపోవడానికి చీప్ లిక్కర్‌తో పూటగడిపేస్తారు. మనుషులు వారి వారి స్థాయిలను బట్టి ప్రతిరోజు మద్యం తాగడం



పరిపాటిగా మారిపోతుంది. మద్యం లేని పెళ్లిలేదు. పుట్టుక లేదు, పండుగ లేదు. కాలక్షేపం లేదు. చివరకు చావుకు కూడా అది లేకుండా అంతిమయాత్ర సాగదు. ఇది ఎవరు కాదనలేని పచ్చి నిజం. ఈ పరిస్థితి మార్చలేమా? మద్యం తాగడం వల్ల జరిగే అనార్థలు, అనారోగ్యాలకు ముమ్మాటికీ మనమే కారణం. వైద్యులు ఒకవైపు మద్యం కొంత తాగినా ఎంత తాగినా ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. అందులో భాగంగా ఈ మద్యం తాగడం మూలంగా అనర్థాలు, అనారోగ్యంపై అంతర్జాతీయ పరిశోధన ద్వారా వెల్లడైన కీలక అంశాలు ఇలా ఉన్నాయి. తాజాగా ఆక్స్‌ఫర్డ్ పాపులేషన్ హెల్త్ పేకింగ్ యూనివర్సిటీ పరిశోధకులు చాలా కాలంగా సుమారు ఐదు లక్షల మంది మద్యం బాధితులపై కీలక పరిశోధన చేసి విస్తుపోయే నిజాలను వెల్లడించారు. గతంలో ప్రపంచ ఆరోగ్యసంస్థ మద్యం 28 రోగాలకు కారణం అవుతుందని తేల్చి చెప్పింది. కానీ నేడు మద్యం తాగడం వల్ల ప్రత్యక్షంగా 61 రోగాలకు, పరోక్షంగా 206 వ్యాధులకు కారణమవుతుందని తాజా పరిశోధన స్పష్టం చేయడం గమనార్హం. మద్యం ఎక్కువ తాగినా తక్కువ తాగినా మనిషి శరీరంలోని అన్ని అవయవాలపై దాని దుష్ప్రభావం ఉంటుందని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా మద్యం తాగడంవల్ల యేటా 30లక్షల మంది చనిపోతున్నారని కోట్ల మంది అనారోగ్యం, అంగవైకల్యానికి గురవుతున్నారని తెలిపింది. ఈ తాజా అధ్యయనం నేచర్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైనది. వివిధ వయసులకు చెందిన 5,12,724 మందిపై చైనాలో ఐదేళ్లపాటు అధ్యయనం చేశారు. సుమారు లక్ష మందికిపైగా మద్యం తాగిన బాధితుల ఆరోగ్య సమస్యలను పరిశీలించారు. వారి జీవనశైలి, ప్రవర్తన, మద్యం అలవాటు, జరుగుతున్న చికిత్స వివిధ అవయవాలపై దాని దుష్ప్రభావం, క్రమం తప్పకుండా తాగేవారిని, అప్పుడప్పుడు తాగేవారిని ఇలా 12యేళ్ల ఆస్పత్రుల రికార్డులు అనుసంధానం చేసి అంచనా వేశారు. జన్యు విశ్లేషణ కూడా చేశారు. మద్యం తాగే వారు 35 ఏళ్ల నుంచి 84 ఏళ్లలోపు ఆస్పత్రుల్లో చేరడమో, మరణించడమో జరిగిందని గుర్తించారు. చివరగా తెలిసి వచ్చే అంశం ఏమిటంటే మద్యం తాగడం వల్ల మనకై మనమే అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడమే అని తెలుస్తుంది. ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలిలో మద్యం తాగడం బాగా అధికమవుతుంది. ఎంతగా అంటే అది అన్‌లిమిటెడ్‌గా, అన్‌స్టాపబుల్‌గా, తీవ్రంగా, భయానకంగా ఉంది. ముఖ్యంగా పిల్లలు, స్త్రీలలోను తాగేవారి సంఖ్య ఎక్కువైపోతుంది. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని తెలిసి కూడా తాగాలనే కంటిసాకులతో ప్రజలు తమ ఆరోగ్యాన్ని నష్టపరుచుకుంటున్నారు. ఎక్కువ, తక్కువ అనే తేడా లేకుండా తాగే వారిలో రోగనిరోధక శక్తి బాగా తగ్గుతుంది. బిపి పెరుగుతుంది. షుగర్, గుండె సమస్యలు, కడుపులో అల్సర్లు, ఇన్ఫెక్షన్లు, న్యూమోనియా, మెదడు, కాలేయానికి సంబంధించిన సమస్యలు ఏర్పడతాయి. దీనికి బానిసగా మారిన కొంత మందిలో ఆ మత్తులో హింసాప్రవృత్తి పెరిగిపోతుంది. నేడు సమాజంలో జరిగే హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దుర్మార్గాలు, వాహన ప్రమాదాలు తదితర ఘటనలకు ప్రధాన కారణం మద్యం తాగడం వల్లనేనని ఎన్నో నివేదికలు తెలిపినాయి. అయినా పాలకుల్లో పాలితుల్లో మార్పురాలేదు. రోజురోజుకు మద్యం తాగడం పెరిగిపోతూనే ఉంది. ఇలా అయితే ఎలా? మద్యంసృష్టించే విధ్వంసం అణువిస్పోటనం కన్నామిన్నగా స్లోపాయిజనై ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనే సోయి కూడా లేదు. కావున పాలకులు, పాలితులు మద్యాన్ని నిషేధించాలి. మద్యం ప్రియులు దీన్ని మానేయడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని, మానేయడమే పరిష్కారమని భావించాలి. పాలకులు మానవీయ కోణంలో ఆలోచించి నియంత్రిస్తూ, నిషేధంవైపు అడుగులువేయాలి. పాలకులు ప్రజారోగ్యాన్ని నిర్ణయానికి కట్టుబడాలి. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు. ఆనందానికి మించిన ప్రశాంతత లేదు. ●

# జనాభా పెరుగుదలను అరికట్టలేరా?



మునిగంటి శతృఘ్నచారి

మనకు స్వాతంత్ర్యం లభించే 1947 నాటికి మన దేశ జనాభా 38 కోట్లు ఉండేది. ఈ సంవత్సరం జనవరి నాటికి 142కోట్లు దాటి ప్రపంచంలోని 196 దేశాలలో అగ్రగామిగ నిలిచింది. జనాభాను అరికట్టడంలో చైనా జాగ్రత్తపడుతూ ఉంది. కాబట్టి ప్రథమస్థానం నుండి రెండో స్థానంలోకి వచ్చింది. ఈ 75 సంవత్సరాల కాలంలో ఇంత వేగంగా ఎందుకు అభివృద్ధి చెందింది. మనం పారిశ్రామిక రంగంలో, నీటి పారుదల రంగంలో, వ్యవసాయరంగంలో విద్యా, వైజ్ఞానిక రంగాలలో చివరకు అణు అంతరిక్ష రంగాలలో కూడా ఎంతో అభివృద్ధి చెందుతూ వస్తున్నాం. కాని ఏంలాభం? అన్నింటి కంటె జనాభా పెరుగుదలలో వాయువేగంతో అభివృద్ధి చెందుతున్నాం. ఈ అధిక జనాభా వల్ల మానవుని మనుగడ అన్ని రంగాలలో కష్టాల్ని ఎదురుకొంక తప్పదు. ఉదాహరణకు పద శతాబ్దంలో మన దేశ జనాభా పదికోట్లు ఉండేదట. వర్షాలతో కురిసిన నీరు కాలువలుగా పారుతూ, వాగులలో కలిసేవి. ఆ తరువాత వాగులు నదులలో కలిసేవి. ఆ నదులు పారుతూ సముద్రంలో కలిసేవి. అయితే ఈ కాలువలుగా, వాగులుగా, నదులుగా పారే నీళ్లు మనం వాడుకునే వాళ్లం. స్నానాలకు, బట్టలు ఉతుక్కోవడానికి, తాగడానికి, వ్యవసాయానికి వాడుకున్నాం. అందుకే గ్రామాలన్నీ కూడా ఈ పారే నీటి సమీపంలోనే ఏర్పడ్డాయి. 15వ శతాబ్దం వచ్చేవరకు మన జనాభా 20 కోట్లు దాటింది. ఈ పారేనీళ్లు సరిపోక వర్షంనీటిని అదిమిపట్టుకొని చెరువులు తవ్వుకొని బంధించుకున్నాం. మన అవసరాలన్నింటికి ఆ నీళ్ల వాడుకోవడమే కాకుండా చిన్నచిన్న కాలువలు తవ్వుకొని వ్యవసాయానికి కూడా వాడుకున్నాం. 19వ శతాబ్దం వచ్చేవరకు మన జనాభా 35 కోట్లు దాటింది. నీటి వాడకం ఎక్కువై చెరువులు ఎండిపోవడం మొదలైంది. అప్పుడే వ్యవసాయానికి మోటబావులు, మన అవసరాలకు చేద బావులు తవ్వుకోవడం మొదలైంది. అంటే భూమిలో ఇనికిన నీరునుమనం వాడుకోవడం ప్రకృతి విరుద్ధమేకదా. 1950 నాటికి జనాభా



40కోట్లకు చేరింది. ఆ బావులు ఎండిపోవడం మొదలయ్యాయి. బోరింగులు తవ్వడం మొదలయ్యాయి. ప్రస్తుతం మన జనాభా 142 కోట్లు దాటింది. ఇల్లు కట్టుకోవాలంటే ముందు బోరింగులు వేసుకుంటున్నారు. ఇలాగే జనాభా పెరుగుతూఉంటే బోరింగులలో నీళ్లురావు నదులు కూడా ఎండిపోతాయి. అధిక జనాభా వల్ల ఇంకా ఎన్నో నష్టాలు కలుగుతాయి. అందరికి జీవనోపాధి లభించదు. వసతికై ఇళ్లు లభించవు. లభించినా విపరీతమైన రద్దీ ఉంటుంది. యాభైగజాల ఇంట్లో ఇరవై, ముప్పైమంది ఉండవలసి ఉంటుంది. ఇందుకు ఉదాహరణ ముంబైలోని దారాలి ప్రాంతం. ఒక చదరపు కిలోమీటరు ప్రాంతంలో మూడున్నర లక్షల మంది నివసిస్తున్నారట. ప్రపంచంలోనే రికార్డు. విస్తీర్ణంలో మనదేశానికి రెట్టింపు ఉంటుంది ఆస్ట్రేలియా దేశం. కానీ అక్కడి జనాభా కేవలం రెండు కోట్ల ఎనభై లక్షలు. అంటే ఒక్క ముంబాయి నగర జనాభా కంటే తక్కువ. జనాభా పెరిగే కొద్దీ ఇళ్ల నిర్మాణాలు పెరుగుతాయి. జనాభా పెరుగుతున్నకొద్దీ గ్రామాలు కూడా బాగా విస్తరిస్తున్నాయి. దీనివల్ల అడవులు, చెట్లు తగ్గిపోతున్నాయి. జలకాలుష్యాలు, వాతావరణ కాలుష్యాలు సర్వసాధారణమైనాయి. వాహనాలు విపరీతంగా పెరిగి రోడ్లన్నీ రద్దీగా ఉంటున్నాయి. నిత్యం యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. వీటన్నింటికి అధిక జనాభానే కారణం. ప్రపంచంలో చాలా దేశాలు జనసాంద్రత పాటిస్తున్నాయి. ఆ జనసాంద్రత విషయమై మన భారతదేశంలో 50కోట్లలోపే జనాభాఉండాలి. కాని 2024 వరకు 150కోట్లు అవుతుంది. జనాభా పెరుగుతుంటే మనుషుల మధ్యపోటీతత్వం పెరుగుతుంది. స్వార్థం పెరుగుతుంది. దొంగతనాలు, రౌడీయిజం, గుండాయిజం పెరుగుతుంది. అంతేకాకుండా రకరకాల రోగాలబారిన పడుతుంటారు. ఏదిఏమైనా ఈ అధికజనాభాను నియంత్రించాలి తప్పదు. ఈవిషయంలో కొంత మతపిచ్చి కూడా తోడైందని చెప్పవచ్చు. హిందువుల గ్రోత్‌ఆఫ్ పాపులేషన్ 12.3 శాతం ఉంటే ముస్లింలది 25.7 శాతంఉంది. అంటే హిందూవుల కంటే రెట్టింపు కన్నఎక్కువ. ఈ అధిక జనాభా విషయంలో కేంద్రం ఇప్పటికైనా కఠిన నిర్ణయాలు తీసుకోకతప్పదు. ఇద్దరికంటె ఎక్కువ మంది సంతానం ఉన్న వాళ్లకు ప్రభుత్వం నుండి ఎటువంటి రాయితీలు ఇవ్వదు. కఠిన నిర్ణయాలు తీసుకుంటేతప్పఅధిక జనాభాను నియంత్రించలేము. అందువలన పాలకులు రాజకీయపార్టీలు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి. ప్రజలను చైతన్యపరచాలి. ●

(రచయిత: కార్యదర్శి రాష్ట్ర బిసి సంఘం)

# ఏకరీతి పౌరస్మృతి అమలు సాధ్యమేనా?

జి.అశోక్ కుమార్

ఒకే దేశం, ఒకే చట్టం. అసలు ఈ ఏకరీతి పౌరస్మృతి అంటే ఏంటి? మనం అనుకునేంత సులువు కదా! అసలు రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏం సూచిస్తున్నాయి. ఈ చట్టాన్ని అమలు పరిస్తే మతం స్వేచ్ఛకు ఏమైనా భంగం కలిగిస్తుందా? ఈ యూనిఫాం సివిల్ కోడ్‌పై ఎందుకు వ్యతిరేకత వస్తోంది. దీనిపై ఎందుకింత అపోహాలు, మత సంస్థలు ఎందుకు ఒప్పుకోవడం లేదు. పౌరస్మృతి వల్ల కలిగే ప్రయోజనాలేంటి? తలెత్తబోయే సమస్యలేంటి? కేంద్ర సర్కార్ యూనిఫామ్ సివిల్ కోడ్‌ని ఎందుకింత సీరియస్‌గా తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం 1998, 2019లో తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా దీనిని అమలు చేస్తుందా. ప్రస్తుత సమయంలో దీనిపై వేడివేడిగా చర్చ జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం 22వ లా కమిషన్ రెండూ కలిపి ఈచట్టాన్ని అమలు చేయాలని అనుకుంటున్నారు. కానీ మేధావి వర్గం మాత్రం అభివృద్ధి చెందిన దేశాలలో ఇది బాగా పనిచేస్తుంది. అది కూడా ఒకే మతం అమలులో ఉన్న దేశాలలో మాత్రమే విజయవంతంగా పనిచేస్తుంది. అన్యమతస్తులు కలిసి జీవిస్తున్న మనదేశంలో అంతగా ప్రభావం చూపకపోవచ్చని అభిప్రాయపడుతున్నారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, ఆర్టికల్ 25,30లను ఫ్రీడమ్ ఆఫ్ రిలీజియన్ వైలేషన్ చేస్తుందని కొందరి వాదన. దేశంలో రెండూ న్యాయవ్యవస్థ ప్రధానంగా రాజ్యాంగ ద్వారా నడుస్తున్నాయి. క్రిమినల్ లా, సివిల్ లాస్ ద్వారా న్యాయవ్యవస్థలో చట్టాలను అమలుపరుస్తున్నాయి. అయితే క్రిమినల్ లా అనేది మొదటి నుండి కులం, మతం, ప్రాంతాలతో సంబంధం లేకుండా భారతీయులందరికీ సమానంగా చట్టాలను వర్తింపబడతాయి. కానీ సివిల్ లాస్ మాత్రం మతం, కులాల ప్రాతిపదికన ఏ మతం ఆచరణలు ఎలా ఉన్నాయో ఆ విధంగా వర్తించేలా చూస్తుంది. కానీ ఇప్పుడు తీసుకువచ్చే చట్టం మాత్రం మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపచేయడం. దీన్ని హుటాహుటిన ఏం తీసుకురాలేదు. గుర్తింపు పొందిన మత సంస్థలు అభిప్రాయాలను కోరుతూ 22వ లా కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2018 ఆగస్టు 21న చేసిన సూచనల మేరకే ఈ ప్రక్రియను ఇప్పుడు ప్రారంభించడం అనీ జస్టిస్ రితురాజ్ అవస్థీ అధ్యక్షతన ఉన్నటువంటి 22వ లా కమిషన్ పేర్కొంది. అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు కూడా ఎన్నో సందర్భాల్లో ఈ ఏకరీతి పౌరస్మృతిని తీసుకురావాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. వివాదంలో సుప్రీంకోర్టు ఎన్నో పరిశీలనల తర్వాత ఒక్క వ్యక్తి తన మతం ఆచరణతో సంబంధం లేకుండా భారతీయులంతా ఒకే చట్టం వర్తిస్తుంది అని తన తీర్పులో పేర్కొంది. దాని ప్రకారం ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవనభృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. పౌరులు ఆచరించే మతం, విశ్వాసాల ఆధారంగా ఒక్కో వ్యక్తికి చట్టం ఒక్కోలా ఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగబేధాల్లేకుండా, భారత పౌరులందరికీ ఒకే చట్టం వర్తింపచేయడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫాం సివిల్‌కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఈ చట్టాన్ని 2019లో చట్టసభల్లో ఆమోదం కోసం ప్రవేశపెట్టిన దానికి అంత మెజారిటీ రాక వివాదాలు తలెత్తడంతో దానిని విరమించుకున్నారు. 2020లో మళ్లీ చర్చలోకి వచ్చింది. ఎన్నో వివాదాల్లో కోర్టు లింగం, కులం, మతంతో సంబంధం లేకుండా భారతీయులంతా భారత రాజ్యాంగం సూచించిన విధంగా అందరూ సమానమైన హక్కులను కలిగి ఉంటారని పేర్కొన్నాయి. భారత రాజ్యాంగంలోని 25వ అధికరణంలోని కొన్ని అంశాలతో ఏకరీతి పౌరస్మృతి విభేదిస్తుందనే వాదనలు కూడా ఉన్నాయి. ఇక క్రైస్తవులు మెజార్టీగా ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం వారి సంప్రదాయాలే కానీ మతం కాదు. గోవాలో 1867 నాటి కమాన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ క్యాథలిక్స్, ఇతర మతస్థులకు భిన్నమైన నియమాలున్నాయి. భారత్‌లో పౌరస్మృతులు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. అందువల్ల 1970ల నుంచి రాష్ట్రాలు తమకుంటూ సొంత సివిల్ కోడ్‌ని రూపొందించుకుంటూ వస్తున్నాయి. హిందువుల్లో కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు. కానీ దీనికంటే ముందే ఐదు రాష్ట్రాలు మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి. ఏకరీతి పౌరస్మృతి మతపరమైన ప్రాతిపదికన వివక్షను తొలగిస్తుంది. ప్రతి మతం సమానంగా పరిగణించబడుతుందని నిర్ధారిస్తుంది. కానీ ప్రతి మతం స్వయంప్రాతిపదికన వారి వారి ఆచారాలను నిర్మించుకున్నారు. దాన్ని ఒకేసారి రద్దు చేయడం అనేది ఒక్క ప్రశ్నర్థాకమే. ఇది మహిళలందరికీ సమాన హక్కులను కల్పిస్తుంది. వారిపై మతపరమైన దురాగాతాలను ఆపడానికి సహాయపడుతుంది. మైనారిటీల మనుగడ కొనసాగింపు అనేది ప్రశ్నార్థకమే అని కొందరు భావిస్తున్నారు. ఎందుకంటే దానికి కేంద్ర ప్రభుత్వమే కారణం అనుకోవచ్చు. ఇప్పటివరకు ఏకరీతి పౌరస్మృతి అంశంపై కోర్టులు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వలేదు. గడిచిన 40ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా దేశ సమైక్యత కోసం యూనిఫాం సివిల్ కోడ్ తీసుకురావాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. అయితే తీవ్రమైన పరిణామాలకు దారి తీసే ఏకరీతి పౌరస్మృతిని తీసుకురావడం కంటే లింగ అసమానతలను తొలగించేందుకు పౌరస్మృతులను సవరణ చేస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. కానీ ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడు యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించి 22వ లా కమిషన్ చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ ముగిశాక ఎలాంటి పరిణామాలు తలెత్తుతాయన్నది ఆసక్తిగా మారింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చెప్పినమాటలు ఈ సందర్భంలో గుర్తుచేసుకోవాలి. భారత రాజ్యాంగం ఎంత మంచిదైనా దానిని అమలుపరిచే వ్యక్తుల మీద ఆధారపడి ఉంటుంది. దానిని మంచి మార్గంలో ఉపయోగిస్తే అది మంచిగానే కనిపిస్తుంది. అదే అమలు చేసే వ్యక్తి దానిని చెడుకోసం ఉపయోగిస్తే అది మనకు చెడుగా కనిపిస్తుంది. ఈ ఏకరీతి పౌరస్మృతి చట్టం కూడా అంతే. ఈ చట్టం మంచిదైనప్పటికీ అమలుపరిచే వ్యక్తుల మీద ఆధారపడి ఉంటుంది. ●

7-07Pg5:Layout 1 7/7/23 11:59 PM Page 1



# నోరు జారి చిక్కుల్లో పడిన నేపాల్ ప్రధాని

**ఖాట్మాండు, జులై 6:** నేపాల్ ప్రధాని ప్రచండ పుష్పకమల్ దహాల్ నోరు జారి చిక్కుల్లో పడ్డారు. తాను ప్రధాని పీఠం ఎక్కడానికి తెరవెనుక ఏం జరిగిందో చెప్పి సమస్యలను ఆహ్వానించారు. రోడ్స్ టు ద వ్యాలీ ది లెగసీ ఆఫ్ సర్దార్ ప్రీతమ్ సింగ్ ఇన్ నేపాల్ అనే పుస్తక



ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రధాని ప్రచండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నేపాల్లో స్థిరపడిన భారత వ్యాపారవేత్త సర్దార్ ప్రీతమ్ సింగ్‌పై ఈ పుస్తకం తీసుకు వచ్చారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ప్రధాని ప్రచండ మాట్లాడుతూ, తాను ప్రధానమంత్రి కావడానికి కారణం సర్దార్ ప్రీతమ్ సింగ్ అని వెల్లడించారు. తనను ప్రధాని పీఠం ఎక్కించడానికి సర్దార్ ప్రీతమ్ సింగ్ అనేక పర్యాయాలు ఢిల్లీ వెళ్లి సంప్రదింపులు జరిపారని, ఖాట్మాండులోని రాజకీయ వర్గాలతో చర్చలు జరిపారని తెలిపారు. తాను ప్రధానిగా రావడం వెనుక సర్దార్ ప్రీతమ్ సింగ్ కృషి చాలా ఉందని కొనియాడారు. నేపాల్-భారత్ సంబంధాలను మెరుగు పరిచేందుకు ఆయన తన వంతు సహకారం అందించారని వివరించారు. అయితే ప్రధాని ప్రచండ వ్యాఖ్యలతో విపక్షాలు భగ్గుమన్నాయి. ప్రధాని రాజీనామా చేయాలంటూ ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. నేపాల్ ప్రధానిని న్యూఢిల్లీ నియమించిందనే విషయం స్పష్టమవుతోందని ప్రధానిగా కొనసాగేందుకు ప్రచండ అనర్హుడని మండిపడ్డారు. నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ పార్లమెంటులో దీనిపై నిరసనలు వ్యక్తం చేసింది. సభ సమావేశాలకు అడ్డుతగిలిన సిపిఎన్-యుఎంఎల్ పార్టీ ప్రధాని పదవి నుంచి ప్రచండ తప్పుకోవాల్సిందేనని డిమాండ్‌చేసింది. మాజీ ప్రధాని కేపీ ఓలీ కూడా ప్రచండ వ్యాఖ్యలను తప్పుబట్టారు. దేశ సమగ్రత, పార్లమెంటు, రాజ్యాంగ వ్యవస్థలకు భంగకరం అని పేర్కొన్నారు. అయితే తన వ్యాఖ్యల పట్ల ప్రధాని ప్రచండ వివరణ ఇచ్చారు. నేపాల్ అంతర్గత వ్యవహారాల్లో భారత్ జోక్యం చేసుకుందని చెప్పడం తన అభిమతం కాదని, సర్దార్ ప్రీతమ్ సింగ్ కృషిని ప్రశంసించడం కూడా ఆసక్తి చూపారని చెప్పడమే తన ఉద్దేశం అని స్పష్టం చేశారు. 60వ దశకంలో నేపాల్లో అడుగుపెట్టిన సర్దార్ ప్రీతమ్ సింగ్ అక్కడ ట్రాన్స్ పోర్ట్ కింగ్‌గా పేరు తెచ్చుకున్నారు. రవాణా రంగంలో స్థానిక సంస్థలను వెనక్కి నెట్టి తాను స్థాపించిన సంస్థను నంబర్ వన్‌గా నిలిపారు.



# శరద్‌పవార్ సమావేశానికి చట్టబద్ధత లేదన్న అజిత్ కూటమి

## ఎన్నికల సంఘం నిర్ణయమే వివాదానికి పరిష్కారం

**ముంబయి,జులై 6:** ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి ఎలాంటి హేతుబద్ధత లేదని రెబెల్‌నేత అజిత్‌పవార్‌ప్రకటించారు. అయితే ఢిల్లీలోనిర్వహించిన భేటీలో శరద్‌పవార్ ప్రఫుల్‌పటేల్, సునీల్ తత్కారే, మరో తొమ్మిది మంది ఎమ్మెల్యేలను బహిష్కరించినట్లు శరద్‌పవార్‌ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని 27 యూనిట్లు కూడా శరద్‌పవార్‌తోనే ఉన్నాయని, అన్ని యూనిట్లు శరద్‌పవార్‌కు మద్దతుగా నిలిచాయని, మహారాష్ట్ర యూనిట్‌కూడా పవార్‌కే మద్దతునిచ్చిందని భేటీ తర్వాత ఎన్సీపీ నేతలుప్రకటించారు. ఇపుడు నిజమైన ఎన్సీపీ ఎవరిది అన్న అంశంపైనే వాడివేడి చర్చలుజరుగుతున్నాయి. ఎన్నికల సంఘానికి అజిత్‌పవార్ లేఖరాస్తూ గుర్తు, పేరు వంటివి తమకే కేటాయించాలని అభ్యర్థించారు. ఇపుడు ఎన్నికల సంఘం పరిధిలో ఉందని, ఏ ఒక్కరూ కూడా నేషనల్ ఎగ్జిక్యూటివ్,నేషనల్ వర్కింగ్ కమిటీ, నేషనల్ ఆఫీస్ బేరర్స్, రాష్ట్రపార్టీ అద్యక్షులను పిలిచి సమావేశం నిర్వహించే అధికారాలు ఉండవని, ఎన్నికల సంఘం ఈ వివాదం పరిష్కరించేంద వరకూ యధాతథ స్థితి కొన సాగుతుందని అజిత్‌పవార్ వర్గం వాదిస్తోంది. దీనితో భవిష్యత్తు కార్యాచరణపై శరద్ పవార్ అటు న్యాయ పరంగాను, ఇటు పార్టీ సీనియర్ల అభిప్రాయాలను తీసుకుంటున్నారు. మరోవైపు రెబెల్‌వర్గం నేతలు కూడా ఢిల్లీలోనే మకాంవేసారు. అయితే పార్టీ ఆఫీస్‌కు దూరంగా ఉన్నారు. ఇక ఢిల్లీలో 83 ఏళ్ల శరద్‌పవార్‌కు మద్దతుగా అనేక పోస్టర్లు వెలిసాయి. అజిత్‌వర్గం ఎన్సీపీ అధినేతగా గతనెల 30వ తేదీనే తాము అజిత్‌పవార్‌ను ఎన్నుకునామని, అధికార కూటమిలోకి చేరేముందే తాము ఈ ఎన్నిక నిర్వహించినట్లు ఎన్నికల సంఘానికి కూడా తెలిజయేశామని చెపుతున్నారు. అలాగే 40 మందిపార్టీనాయకులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అఫిడవిట్లుకూడా అందచేసినట్లు చెపుతున్నారు. ఈ ఆధారాలతోనే అజిత్‌పవార్ డిప్యూటిసిఎంగా పదవీ ప్రమాణంచేసారు. అంతేకాకుండా ఎన్నికల సంఘానికి పార్టీగుర్తు, పేరు, జెండా తమకే కేటాయించాలని డిమాండ్‌చేసారు. 53 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేల్లో 36 మంది ఎమ్మెల్యేల మద్దతు ఆయనకు అవసరం అవుతుంది. మొత్తం 32 మంది ఎమ్మెల్యేల మద్దతు అజిత్‌కు ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా కూడా ఒక ముంబయి హోటల్‌లోనే భేటీ అయ్యారు. వారిని అక్కడే ఉంచారు. కొందరు అజిత్‌వర్గంలోని ఎమ్మెల్యేలు కూడా మనసు మార్చు కున్నట్లుప్రకటించినా వారి అఫిడవిట్లు అప్పటికే ఎన్నికల సంఘానికి వెళ్లాయి. రెండు ఎన్సీపీ వర్గాలుకూడా వేరువేరు సమావేశాలునిర్వహించడంతో ఇపుడు మహారాజకీయాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. 14 మంది ఎమ్మెల్యేలుశరద్‌పవార్ సమా వేశానికి హాజరయితే మెజార్టీ ఎమ్మెల్యేలు రెబెల్ సమావేశానికి వెళ్లారు. అంతేకాకుండా అజిత్‌పవర్ తనకు సిఎం కావాలన్న లక్ష్యం ఉందని, వృద్ధనేతగా మీరు ఇక విశ్రాంతి తీసుకోవాలంటూ హితోక్తులు విసిరారు. ఇపుడు అజిత్‌పవార్ వర్గం ఎమ్మెల్యేలు సీఎం ఏక్‌నాథ్‌షిండే కూటమి ప్రభుత్వంతో చేరడంతో షిండే వర్గం ఎమ్మెల్యేల్లో మంత్రివర్గ ఆశావహులకు నీళ్లుచల్లినట్లయింది. అజిత్‌తోపాటే తొమ్మిది మందికి కేబినెట్‌పదవులు దక్కడంతో మంత్రిపదవులపై ఆశలుపెట్టుకున్నషిండేవర్గం శివసేన ఎమ్మెల్యేల ఆశలపై నీళ్ల చల్లినట్లయింది. దీనితో షిండే అన్ని అపాయింట్ మెంట్లను రద్దుచేసుకుని తన నివాసంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. షిండేవర్గం ఎమ్మెల్యేలు ఈ కూటమిని వ్యతిరేకిస్తున్నట్లు తేలింది. సేనా వ్యవస్థాపకుడు బాలాసాహెబ్‌థాకరే ఎప్పుడూ ఎన్సీపీతో కలవలేదని గుర్తుచేస్తూ వారు అభ్యంతరాలుపెడుతున్నారు.

# అమెరికా పౌరసత్వ పరీక్ష కఠినతరం

**వాషింగ్టన్, జులై6:** అమెరికాలో పౌరసత్వం పొందదలచిన వారికి నిర్వహించే పరీక్షలో మార్పులు చేయబోతున్నారు. ఆంగ్ల భాషా పరిజ్ఞానం బాగా తక్కువగా ఉండే విదేశీ అభ్యర్థులకు ఇది అవరోధంగా పరిణమించవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. 2008లో తగు మార్పులు చేర్పులతో పౌరసత్వ పరీక్ష విధానాన్ని ఖరారు చేశారు. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడైన తరువాత 2020లో ఈ పరీక్షను మహా కఠినంగా మార్చి విదేశీ అభ్యర్థులను నిరుత్సాహపరిచారు. జో బైడెన్ అధ్యక్షుడైన తరువాత పరీక్షను మళ్లీ 2008 నమూనాకు మార్చారు. అయితే ప్రతి 15 ఏళ్లకు ఒకసారి పౌరసత్వ పరీక్షలో



మార్పులు చేయాలని నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. కొత్త పరీక్షా విధానం వచ్చే ఏడాది నుంచి అమలులోకి వస్తుంది. నాచురలైజేషన్ పరీక్షగా వ్యవహరించే ఈ పరీక్ష అమెరికా పౌరసత్వం పొందడానికి తొలిమెట్టు. నెలరోజులపాటు సాగే ఈ పరీక్షలో నెగ్గినవవారు మాత్రమే పౌరసత్వం కోసం దరఖాస్తుకు అర్హులు. కొత్త విధానంలో అభ్యర్థులు దైనందిన కార్యకలాపాలు, వాతావరణం, ఆహారానికి సంబంధించిన ఫొటోలు చూసి ఆంగ్లంలో వాటిని వివరించాల్సి ఉంటుంది. నైజీరియా వంటటి దేశాల నుంచి వచ్చే వారు మౌఖిక ప్రశ్నలకు తడుముకొంటూ ఎలాగోలా సమాధానం చెప్పగలిగినా ఫొటోలు చూస్తూ జవాబులివ్వడానికి చాలా కష్టపడతారు. అధికారులను చూడగానే అభ్యర్థులకు బెరుకు వస్తుంది. దాంతో సరైన సమాధానాలు చెప్పడానికి బాగా ఇబ్బందిపడతారు. అమెరికా చరిత్రపై ప్రశ్నలకు గతంలో మౌఖికంగా చిన్న చిన్న జవాబులిస్తే సరిపోయేది. కొత్త విధానంలో ప్రశ్నలకు ఐచ్ఛిక సమాధానాలుగా ఇచ్చిన వాటిలో ఖచ్చితమైన జవాబును మాత్రమే చెప్పాలి. అమెరికా చరిత్రపై ఎక్కువ పరిజ్ఞానం ఉంటేనే సరైన జవాబులివ్వగలుగుతారు. ఇది వర్ధమాన దేశాల అభ్యర్థులకు కష్టసాధ్యం కావచ్చు. ముఖ్యంగా యుద్ధ సంక్షుభిత దేశాల నుంచి శరణార్థులుగా వచ్చేవవారు స్వదేశాలలో పాఠశాల విద్యకు నోచుకొని ఉండరు. వారు అమెరికా చరిత్ర గురించి తెలుసుకునే అవకాశం లేదు. అలాంటటి శరణార్థులకు అమెరికాలో ఆశ్రయం దుర్లభమవుతుంది. కొత్త పరీక్షా పత్రంపై అమెరికా ప్రభుత్వం ప్రజలు, నిపుణుల నుంచి సలహాలు సూచనలు ఆహ్వానించ దలచింది. వాటిలో ఉత్తమమైన వాటటిని స్వీకరించి వచ్చే ఏడాది పరీక్షా పత్రంలో పొందుపరుస్తారు. 2022లో 10 లక్షల మందికి పైగా అమెరికా పౌరసత్వం పొందారు.




# మెక్సికోలో ఘోర ప్రమాదం 27 మంది మృతి

**మెక్సికో, జులై 6:** మెక్సికోలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికుల బస్సు ఒకటి అదుపు తప్పి లోయలో పడిపోయింది. దీంతో బస్సులోని ప్రయాణికులలో 27 మంది అక్కడికక్కడే చనిపోగా, తీవ్ర గాయాలతో మరో 17 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. మెక్సికో సిటీ నుంచి ఓ బస్సు శాంటియాగో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. కొండ ప్రాంతంలో బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో రోడ్డు పక్కనే ఉన్న లోయలో పడిపోయిందని చెప్పారు. సుమారు 25 మీటర్ల ఎత్తునుంచి కిందపడడంతో బస్సు నుజ్జునుజ్జు అయిందని అధికారులు తెలిపారు. ప్రమాద విషయం తెలిసి వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు బస్సులో చిక్కుకుపోయిన ప్రయాణికులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించాయన్నారు. ఈ ప్రమాదంలో గాయపడ్డవారిలో ఆరుగురు ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

# గెహ్లాట్‌పై కేంద్రమంత్రి పరువు నష్టం దావా

**న్యూఢిల్లీ,జులై 6:** కేంద్రమంత్రి గజేంద్రసింగ్‌షెకావత్ దాఖలుచేసిన పరువునష్టం దావాకు సంబంధించి రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌కు సమన్లు జారీ అయ్యాయి. ఈ పిటిషన్‌పై విచారణజరిపిన ఢిల్లీకోర్టు ఆగస్టు 7వ తేదీ గహ్లోత్ న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. రాజస్థాన్‌లో నాలుగేళ్ల కిందట భారీ కుంభకోణం వెలుగుచూసింది. సంజీవని క్రెడిట్ కోఆపరేటివ్‌సొసైటీ, ఫోర్జరీచేసిన అకౌంట్‌షీట్లు, పేమెంట్‌రికార్డులు, వార్షిక లావాదేవీలనుచూపించి దాదాపు లక్షన్న మంది ఇన్వెస్టర్లను మోసగించింది. 900 కోట్లమేర కుంభకోణానికి పాల్పడింది. దీనిపై రాజస్థాన్ పోలీసులు 2019లో కేసునమోదుచేసి ఆ సొసైటీ వ్యవస్థాపకుడు విక్రమ్‌సింగ్‌ను అరెస్టుచేసారు. ఈ సంఘటన అప్పట్లో రాజకీయ దుమారం రేపింది. అయితే ఈఏడాది ఫిబ్రవరిలో సంజీవని కుంభకోణం బాధితులను పరామర్శించిన ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ కేంద్రమంత్రి గజేంద్రసింగ్‌షెకావత్‌పై తీవ్ర ఆరోపణలుచేసారు. ఈ కుంభకోణంలో షెకావత్ ఆయన కుటుంబసభ్యుల పాత్ర ఉందని ఆరోపించారు. ప్రజల సొమ్మును వారుదోచుకున్నారని దుయ్య బట్టారు. దీనితో ఈ ఏడాదిమార్చిలో కేంద్ర మంత్రి షెకావత్ ఢిల్లీకోర్టులో పరువునష్టం దావావేసారు.




రాజకీయంగా తన పరువుప్రతిష్టలకు భంగం కలిగించేందుకే గెహ్లోత్‌ఇలాంటి నిరాధార ఆరోపణలుచేసారని మండిపడ్డారు. ఈ పిటిషన్‌పై కోర్టునేడు విచారణజరిపి గహ్లోత్‌కు సమన్లుజారీచేసింది.

# షిండే రాజీనామా యోచన లేనేలేదు

## శివసేన నేత ఉదయ్‌సావంత్

**ముంబయి, జులై6:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాజీనమా చేసే ఆలోచన చేయడం లేదని, తమ కూటమిలో అజిత్ పవార్ వర్గం ఎన్సీపి చేరడంతో తమ పార్టీలో ఎలాంటి గందరగోళం లేదని శివసేన తెలిపింది. షిండే రాజీనామా చేస్తారంటూ వస్తున్న వార్తలను శివసేన నేత ఉదయ్ సావంత్ కొట్టిపారేశారు. తాము రాజీనామా లేఖలు వచ్చేవాళ్లం కాదని, తీసుకునేవాళ్లమన్నారు. ముంబైలో ఆయన మీడియాతో మాట్లాడుతూ షిండే ప్రతి ఒక్కర్ని కలు పుకుని వెళతారని చివరి వరకు ఓపిక పట్టడమే ఆయన నాయకత్వ లక్షణ మన్నారు. ముఖ్య మంత్రి షిండే తన అధికారిక కార్యక్ర



మాలు అన్నింటినీ రద్దు చేసుకుని ఎమ్మెల్యేలు, ఎంపిలతో తన నివాసంలో భేటీ అయ్యారు. అజిత్ పవార్ వర్గం ఎన్సీపి అధికార కూటమిలో చేరడంశివసేనకు నచ్చలేదని, అందుకే సిఎం పదవికి ఆయన రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారని ప్రచారం సాగింది. దీనిపై చర్చించేందుకే నిన్న సమావేశమైనట్లుగా వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఉదయ్ సావంత్ అలాంటిదేమీ లేదన్నారు. నిన్న ఎమ్మెల్యేలు అందరూ ఏక్‌నాథ్ షిండేకు మద్దతు పలికారని, రాజీనామా అనే ప్రచారం షిండే ప్రతిష్టకు మసకబార్చేందుకు అన్నారు. ఎన్సీపీతో వెళ్లకూడదని ఓ ఎమ్మెల్యే చెప్పినట్లుగా వార్తలు వస్తున్నాయని, అలాంటిదేమీ లేదన్నారు. ప్రస్తుతానికి తమ ప్రభుత్వానికి 200 మంది ఎమ్మెల్యేలతో సంపూర్ణ మెజార్టి ఉందన్నారు. ఇప్పుడు అజిత్ పవార్ తమతో కలవడం అంటే శివసేన, కాంగ్రెస్, ఎన్సీపి కూటమి సరిగ్గా లేదనే అర్థం చేసుకోవచ్చని చెప్పారు.



# ప్రిగోజిన్ స్థావరాల నుంచి బంగారం స్వాధీనం!

**మాస్కో, జులై6:** కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ అధిపతి ప్రిగోజిన్ కార్యాలయం, ఇంటటిపై రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్‌లో దాడులు జరిగాయి. దాడులు నిర్వహించిన వివిధ ప్రాంగణాల నుంచి భారీగా బంగారం, నగదు, విగ్గులు, ఆయుధాలు, పాస్‌పోర్టులు, ఓ స్లెడ్జి హ్యామర్‌ను స్వాధీనం చేసుకొన్నట్లు క్రెమ్లిన్ అనుకూల మీడియా సంస్థ ఇజ్వెస్టియా పేర్కొంది. ఈ మేరకు ఓ భవనంలోని ఫొటోలు, వీడియోలను పబ్లిష్ చేసింది. ఈ నెల 5వ తేదీన ఈ దాడులు జరిగినట్లు వెల్లడించింది. ప్రిగోజిన్ బెలారస్‌లో లేడని వెల్లడించిన సమయంలో ఈ కథనాలు వెలువడటం గమనార్హం. అతడు సెయింట్ పీటర్స్ బర్గ్ లేదా మాస్కోలో ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అత్యంత విలాసవంతమైన ఇంట్లో ప్రిగోజిన్ ఉంటున్నట్లు ఫొటోలను చూస్తే తెలుస్తుంది. మార్బుల్‌తో నిర్మించిన ఇంటిలో అత్యంత ఖరీదైన పియానో, స్పా, ప్రైవేట్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్, కీలకమైన చర్చల్లో వాడటానికి అని రాసి ఉన్న భారీ సుత్తి బిలియర్డ్స్ రూమ్, ప్రైవేట్ ప్రార్థనామందిరం వంటివి ఉన్నాయి. దీంతోపాటు భారీగా పతకాలతో అలంకరించచిన సైనిక యూనిఫామ్, పెద్ద మొత్తంలో నగదు కూడా ఉన్నట్లు ఎఫ్‌ఎస్‌బి పేర్కొంది. మరోవైపు వాగ్నర్ దళాలు ఇప్పటికీ ఉక్రెయిన్ సరిహద్దుల్లో పోరాటం చేస్తున్నాయి. వీటిల్లో చాలా భాగం రష్యా దళాల్లో విలీనం చేశారు. వాగ్నర్ తిరుగుబాటు విరమణ సమయంలో జరిగిన ఒప్పందం ప్రకారం ఈ సేనలు రష్యా సైన్యంతో ఒప్పందంపై సంతకాలు చేశాయి.

# హిందూ దేశం కోసమే ఉమ్మడి పౌరస్మృతి

## మూర్ఖపు ఆలోచనగా అభివర్ణించిన అమర్త్యసేన్

**న్యూఢిల్లీ, జులై 6:** దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం జరుగుతున్న ప్రయత్నాలపై నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ గురువారం మండిపడ్డారు. కోల్‌కతాలోని విశ్వభారతి విశ్వవిద్యాలయంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో అమర్త్యసేన్ కామన్ సివిల్ కోడ్ అమలు కోసం కేంద్రం చేస్తున్న ప్రయత్నాల్ని తీవ్రంగా తప్పుబట్టారు. హిందూ దేశం ఆలోచనలో భాగంగానే కేంద్రం సివిల్ కోడ్ తేవాలనుకుంటోందని, ఇదో తెలివి తక్కువ ఆలోచన అని సేన్ విమర్శించారు. యూనిఫాం సివిల్ కోడ్‌ని అమలు చేసే ప్రయత్నాలను నోబెల్‌గ్రహీత అమర్త్యసేన్ తప్పుబట్టారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల ఎవరికి లాభం అని ప్రశ్నించారు. ఈ కసరత్తు కచ్చితంగా హిందూ రాష్ట్ర ఆలోచనతో ముడిపడి ఉందని, తెలివి తక్కువ ఆలోచన కూడా అని అన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ అమలులో ఇక జాప్యం జరగకూడదని కేంద్రం చెబుతున్నట్లుగా గురువారం పేపర్లలో చూశానన్నారు. ఇంత తెలివితక్కువ ఆలోచన ఎక్కడి నుంచి వచ్చిందని సేన్ ప్రశ్నించారు. తాము వేలాది సంవత్సరాలుగా సివిల్ కోడ్ లేకుండానే ఉన్నామని, భవిష్యత్తులో కూడా అది లేకుండా బతకగలమని అమర్త్యసేన్ తెలిపారు. దేశం పురోగమించే ఏకైక మార్గం 'హిందూ రాష్ట్రం' కాదని, ఈ ప్రశ్నలను విశాల దృక్పథంతో చూడాలని ప్రొఫెసర్ సేన్ అన్నారు. కచ్చితంగా హిందూమతాన్ని దుర్వినియగం చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసే ప్రయత్నాలు ప్రజల మధ్య చాలా వ్యత్యాసాలతో ఉన్న సంక్లిష్టమైన సమస్యను బహిరంగంగా సరళీకృతం చేయ



డమేనని ఆయన అన్నారు. మైనారిటీ హక్కులపై భారతదేశాన్ని విడదీయవచ్చంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చేసిన వ్యాఖ్యల్ని గుర్తుచేస్తూ, దేశంలో కుల, మత, లింగ బేధాలు ఉన్నాయని, అవి అన్నింటికీ దారితీయగలవని అమర్త్యసేన్ తెలిపారు. ఒబామా వ్యాఖ్యలు తనకు సంతోషం కలిగించాయన్నారు. కానీ మనలో చాలా మంది వాటిని తప్పుబట్టారని సేన్ గుర్తుచేశారు. మరోవైపు విశ్వభారతి యూనివర్సిటీ విద్యార్థుల బృందాన్ని తన ఇల్లు 'ప్రతిచి'లో కలుసుకున్న సేన్, తన పూర్వీకుల ఆస్తి నుంచి తనను గెంటేయడానికి ప్రయత్నిస్తున్న విశ్వభారతి యూనివర్సిటీ యాజమాన్యం తీరును ప్రశ్నించారు. ఇంత మంది తమ వైఖరిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో యూనివర్సిటీ అధికారులు తమను తాము ప్రశ్నించుకోవాలన్నారు.

# దక్షిణాది ప్రపంచ శాంతి సుస్థిరతకు కట్టుబడి ఉన్న భారత్

## ఐఎన్ఎస్ త్రిసూల్ డెక్‌రిసిప్షన్ వేడుకలో విదేశాంగమంత్రి జైశంకర్

**జాంజిబార్‌సిటీ,జూన్ 6:** టాంజానియాలో పర్యటిస్తున్న యుద్ధనౌక ఐఎన్ఎస్ త్రిశూల్ జాంజిబార్ రాకసందర్భంగా నిర్వహించిన డెక్‌రిసిప్షన్‌లో భారత విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్‌పాల్గొన్నారు. ఐఎన్ ఎస్ త్రిశూల్ ఈ ప్రాంతంలో మొహరించడం ఎంతో అవసరమని, ఈ



ప్రాంతంలోని వ్యవస్థలకు పూర్తిభద్రత కల్పించేందుకు భారత్ ఉన్న చిత్తశుద్ధి అంకితభావాలకు నిదర్శనమే ఐఎన్ఎస్ త్రిశూల్ జాంజిబార్‌లో మొహరింపు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాంజిబార్ అధ్యక్షుడు హుస్సేన్ ఆలీ ఎంవిన్యీకూడా పాల్గొన్నారు. భారత్ యుద్ధవాహిక నౌక ఇక్కడ మొహరించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. సాగర్‌ప్రణాళిక కింద గ్లోబల్‌సౌత్ కార్యాచరణలోభాగంగానే ఐఎన్ఎస్ త్రిశూల్ టాంజానియా, జాంజిబార్ ప్రాంతాల్లో పర్యటిస్తోందనిఅన్నారు. అదేవిధంగా జాంజిబార్‌లో ఐఐటి మద్రాస్ క్యాంపస్ ఏర్పాటుకు జరిగిన ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలుచేసాయి. భారత్‌కు పశ్చితీరప్రాంతం, ఆఫ్రికా తూర్పు తీరంతో ఉన్న సంబంధాలకు గొప్పవారధిగా నిలుస్తుందన్నారు. జైశంకర్ మాట్లాడుతూ జి20 భారత్‌ప్రాధాన్యతలను కూడా ఏకరువుపెట్టారు. అభివృద్ధిచెందుతున్న దేశాల అవసరాలు ప్రత్యేకించి ఆఫ్రికా ప్రాంత దేశాల అభివృద్ధి కీలక అజెండాగా ఉంచినట్లు తెలిపారు. టాంజానియా రాజధాని దారేసలామ్‌ను కూడా సందర్శించారు.

టాం జానియా విదేశాంగ మంత్రితో సమావేశం అయి ఉన్నతస్థాయి చర్చలు నిర్వహించనున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. టాంజానియాతో పదవ జాయింట్‌కమిషన్ సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి.

# ఐస్లాండ్‌రాజధానిలో 1600 భూప్రకంపనలు!

**రేక్‌జావిక్(ఐస్‌ల్యాండ్), జులై 6:** ఐస్లాండ్ రేక్జావిక్‌నగరంలో 1600 సార్లు భూమి కంపించిందని, ఈప్రకంపనలు సత్వరమే అగ్నిపర్వతం బద్దలయి లావా వెలువడుతుందన్న సంకేతాలిస్తున్నట్లు ఆదేశ వాతావరణశాఖ ప్రకటించింది. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఫగ్రదాల్స్‌జాల్ పర్వత శ్రేణుల్లో ముందు భూమి కంపించిందని తెలిపారు. ఈ పర్వతశ్రేణుల్లో అత్యున్నత శిఖరం వద్ద అగ్నిపర్వ లావా వ్యవస్థలున్నాయని మరో రెండుసార్లు ప్రకంపనలు సంభవించినట్లు వాతావరణశాఖ ప్రకటించింది. గడచిన ఏడాదిలోనే రెండుసార్లు భూమి కంపించిందని, దీన్నిబట్టిచూస్తే రానున్న కాలంలో రేక్‌జాన్ ప్రాదేశిక ప్రాంతంలో ఐస్‌ల్యాండ్ దక్షిణ ప్రాంతంలో ఈ ప్రకంపనలుమరింతగా ఉంటాయని హెచ్చరించింది. రాజధాని ప్రాంతంలోనే సుమారు 1600 భూకంపాలు సంభవించే ఆస్కారం ఉందని ఈప్రాంతంలోనే అతిపెద్ద భూప్రకంపనల ప్రమాదం కూడా ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. రిక్టర్‌స్కేలుపై నాలుగు డిగ్రీల అయస్కాంత ప్రభావంతో ఉన్నందున తేలికపాటి భూకంపాలుగానే ధృవీకరించారు. అయితే ముందస్తు హెచ్చరికల నిమిత్తం రాజధాని ప్రస్తుతం ఉన్న ఆకుపచ్చ సంకేతాలను ఆరెంజ్ రంగు హెచ్చరికలకు మార్చింది. ఐస్‌ల్యాండ్‌ప్రాంతం యూరోప్ ఖండంలోనే అతిపెద్ద అగ్నిపర్వతశ్రేణులున్న ప్రాంతం. ఉత్తర అట్లాంటిక్ ఐస్లాండ్ సరిహద్దులు, ఆర్కిటిక్ వలయం, అట్లాంటిక్ మధ్య ప్రాంతాల్లో యూరేసియన్; ఉత్తర అమెరికా టెక్టానిక్‌ప్లేట్లను వేరుచేస్తూ బీటలు వెలువడినట్లు వాతావరణశాఖ, భూకంపాల సర్వే విభాగంప్రకటించింది. గతంలో 2021, 2022 సంవత్సరాల్లో అగ్నిపర్వతం బ్రద్దలయి 40 కిలోమీటర్లమేర లావాప్రవహించిందని, రాజధాని రేక్‌జావిక్‌ప్రాంతంనుంచి సుదూర ప్రాంతం వరకూ ఈ లావా ఎగజిమ్మిందని సీస్మాలజీ విభాగం హెచ్చరించింది.



# విషవాయువు లీక్: 16మంది మృతి మరో పది మంది పరిస్థితి విషమం


**జోహాన్స్‌బర్గ్,జులై 6:** దక్షిణాఫ్రికా రాజధాని జోహాన్స్ బర్గ్ మురికివాడల్లో ప్రమాదకర విషవాయువు వెలువడటంతో 16 మంది చని పోయారు. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ముందురోజు రాత్రి ఈ ప్రమాదం సంభవించిందని, అక్రమ మైనింగ్ కార్యకలాపాలవల్లనే ఈ ప్రమాదంజరిగిందని స్థానికులు చెపుతున్నారు. ఏంజెల్లో ఇన్‌ఫార్మల్ సెటిల్‌మెంట్ ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించింది. జోహాన్స్ బర్గ్‌కు తూర్పు వైపున ఉన్న బోక్స్ బర్గ్ జిల్లాలో ఈగనులున్నాయి. ఇప్పటివరకూ 16 మంది అక్కడికక్కడే చనిపోయినట్లు తేలిందని, మరికొందరిని ఆసుపత్రికి తరలించామని, వారిపరిస్థితి విషమంగా ఉన్నట్లు మెడికల్ సేవల ప్రతినిధి విలియమ్ ఎంట్లాడి ప్రమాద ప్రాంతంలో తెలిపారు. ఆసుపత్రిలో నలుగురి పరిస్థితి విషమిస్తే మరో 11 మందికి ఇప్పటికీ సీరియస్‌గానే ఉన్నట్లు తేలిందన్నారు. చనిపోయిన వారిలో ఐదుగురు మహిళలు, ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు.



అత్యవసర సర్వీసులకు రాత్రి ఎనిమిది గంటలప్రాంతంలో గ్యాస్‌పేలుడు జరిగిందని సమాచారం వచ్చిం దని, వెంటనే ఆప్రాంతానికి వెళ్లామని అధి కారులు తెలిపారు. ఒక సిలిండర్‌నుంచి గ్యాస్ లీక్ అవుతున్నదని, ఈ గ్యాస్ విషపూరితమైనదని ఎంట్లాడి వెల్లడించారు. ఈగ్యాస్‌ను అక్రమ మైనింగ్‌కోసం వినియోగి స్తారని ఆయన తెలిపారు. దక్షిణాఫ్రికాలో నిరుద్యోగిత 32శాతం కాగా వేలాది అక్రమ మైనర్లు వీరికి ఉపాధినిస్తారు. వీరిని జమజమాస్‌గా పిలుస్తుంటారు. రిజిస్టరు కాని వేలాదిమంది అక్రమ గనుల యజమానులు కూడా బంగారం కోసం కష్టమైన వాతావరణంలో కూడా తవ్వకాలు జరుపు తుంటారు. 1880నుంచి కూడా జోహాన్స్ బర్గ్‌పరిసర ప్రాంతాల్లో గనులనుంచి తవ్వితీసిన మట్టిగుట్టలు పర్వతాల్లా కనిపిస్తుంటాయి.

బోక్స్ బర్గ్ జిల్లా ఒక మధ్యతరగతి సబర్బన్‌గా ఉంటుంది. గత ఏడాది క్రిస్మస్ సందర్భంగా జరిగిన తవ్వకాల్లోనే 41 మంది చనిపోయారు. ఎల్పీజీని తీసుకు వెళుతున్న ట్రక్ ఒక వంతెన కింద చిక్కుకుని పోయి లీక్ అయి పేలి పోవడంతో అతిపెద్ద ప్రమాదం సంభవించింది.

# అసెంబ్లీ ఎన్నికల కోసం రాజస్థాన్‌నేతలతో ఖర్గేభేటీ



**న్యూఢిల్లీ,జులై 6:** రాజస్థాన్‌శాసనసభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధం అవుతోంది. మరోసారి విజయం సాధించడంకోసం వ్యూహరచనకోసం రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో ఆ పార్టీ అగ్రనేతలు గురువారం సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్, యువనేత సచిన్ పైలట్‌ల మధ్య సయోధ్యకుదిర్చేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ, ఎఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్, రాజస్థాన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి సుఖ్‌జిందర్ సింగ్ రణధవా, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ గోవింద్‌సింగ్ దోత్సారా, సచిన్‌పైలట్ మరికొందరు సీనియర్‌నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శాసనసభ ఎన్నికలు జరిగే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, మిజోరమ్ రాష్ట్రాల కాంగ్రెస్ నేతలతో ఎఐసిసి అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే వరుసగా సమావేశం అవుతున్నారు. ఎన్నికల్లో గెలుపుకోసం వ్యూహాఋచనపై చర్చిస్తున్నారు. సచిన్‌పైలట్ చాలాకాలంనుంచి అశోక్‌గెహ్లోత్‌ప్రభుత్వంపై విమర్శలుచేస్తున్న సంగతి తెలిసిందే.

## క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీలతో గిరిజన భవనంలో సమావేశం

### పాల్గొన్న పాడేరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి

చింతపల్లి, జూలై 6, ప్రభాతవార్త



18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకుని మన ఓటు మన ఆయుధం అనే నినాదంతో యువత మేల్కొని ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పాడేరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి అన్నారు. గిరిజన ఉద్యోగుల భవనంలో మండలంలోని 17 పంచాయతీలకు చెందిన టిడిపి కార్యకర్తలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీ సభ్యులు ఓటర్ వెరిఫికేషన్, అలాగే హౌసింగ్ మ్యాపింగ్, సేవ మిత్ర నియామకాలను వేగవంతంగా చేయాలన్నారు. యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కమిటీలు యాప్‌లో లాగిన్ కావాలన్నారు. పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తకు తగిన గుర్తింపు పార్టీలో ఉంటుందన్నారు. యూనిట్ ఇంఛార్జిలు, బూత్ కమిటీలు హౌస్ మ్యాపింగ్‌లో దొంగ ఓట్లను గుర్తించాలన్నారు. రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, అరకు పార్లమెంట్ మహిళ కార్యనిర్వహణ కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు లక్కోజి భూషణం, ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రావు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, సోమేష్, యూనిట్ ఇన్‌ఛార్జి, బూత్ కమిటీలు తదితరులు పాల్గొన్నారు.

## మండల సమస్యలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌కు వివరించిన జడ్‌పిటిసి బాలయ్య, మండల కన్వీనరు గణబాబు



చింతపల్లి, జూన్ 6, ప్రభాతవార్త

మండలంలోని నెలకొన్న ప్రధానమైన సమస్యలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్రకు వివరించడం జరిగిందని జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, మండల కన్వీనర్ గణబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలోని మంచి నీటి సమస్య, రహదారుల సమస్యలను ముఖ్యంగా చెప్పడం జరిగిందన్నారు. కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న అంజలి శనివారం రహదారి, పెద్ద గడ్డ నుండి కొండవంచుల రహదారి, పెద్దగడ్డ నుండి కొమ్మంగి రహదారి, గురించి అదేవిధంగా మంచి నీటి బోర్ల కోసం ఆమెతో చర్చించడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ రహదారులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమెను కోరామన్నారు. దీనిపై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించి అధికారులతో చర్చించి పూర్తి చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో బలపము సచివాలయ కన్వీనర్ గబులంగి మోహన్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెంపాడ శ్రీనివాసరెడ్డికి సత్కారం



భీమునిపట్నం, జూలై 6, ప్రభాతవార్త

వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి పేదల కోసం పుట్టిన వ్యక్తని, ఎక్కడ కష్టం వచ్చినా తక్షణమే స్పందించి, సాయం అందిస్తారని చిట్టివలస శ్రీ పోలమాంబ ఫుట్‌బాల్ క్లబ్ అధ్యక్షులు, విశాఖ ఫుట్‌బాల్ క్లబ్ సెక్రెటరీ అక్కరమాని చిన్నబాబు అన్నారు. తగరపువలసలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆంధ్ర ఫుట్‌బాల్ క్లబ్ రిఫరీ పందిరి శ్రీనివాసరావుతో కలసి వెంపాడ శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంపాడ శ్రీనివాసరెడ్డి సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ పొందడమే కాకుండా ఇన్ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవడం చాలా గొప్ప విషయమని, మన ప్రాంతానికి చెందిన వ్యక్తి సేవా మార్గంలో ప్రయాణం చేస్తూ మరింత మందికి ఆ దిశగా ప్రేరణ కల్పిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోలమంబ ఫుట్‌బాల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## దంత కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



భీమునిపట్నం, జూలై 6, ప్రభాతవార్త

అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాలలో జూలై 3,4 తేదీలో ముంబైకి చెందిన ఐకెఎస్ హెల్త్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఇందులో మొత్తం 48 మంది హాజరు కాగా 26 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. దంత వైద్యులకి అనేక రంగాలలో అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులకు వున్న ఆసక్తి బట్టి ఆయా రంగాల్లో ప్రోత్సహించడం మా బాధ్యత అని కళాశాల ప్రధానోపాధ్యాయులు డా.ఎల్.వంశీకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి ప్రాంగణ ఎంపికలు ఇక ముందు కూడా నిర్వహిస్తామని చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు అనిల్ నీరుకొండ ఎడ్యుకేషనల్ సొసైటీ సీఈఓ నిరంజన్ కుమార్ అభినందించారు.

## 2వ వార్డులో జోనల్ కమిషనర్ సుడిగాలి పర్యటన

భీమునిపట్నం, జూలై 6, ప్రభాతవార్త



గత రోజులు క్రిందట 2వ వార్డు చిల్లపేటలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనలో స్థానిక గల్లిపేట, రెల్లి వీధి కోలనీ వాసులు తమ సమస్యలు వినతులు రూపంలో విన్నవించడం జరిగింది. అవంతి శ్రీనివాసరావు ఆదేశాలతో భీమిలి జోనల్ కమిషనర్ రాము గురువారం రెల్లి వీధి కోలనీ పర్యటించి మొదటిగా తడి చెత్త - పొడి చెత్తతోపాటు డెంగ్యూ వ్యాధి ప్రభలడం పై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారి సమస్యలలో భాగమైన విద్యుత్ స్తంభాలు, వీధి లైట్లు వేయిస్తానని అలాగే స్థానిక బిల్డర్లతో చర్చించి సిసి రోడ్డు నిర్మాణాలు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1వ వార్డు సీనియర్ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ అక్కరమాని రామానాయుడు, వార్డు ప్రెసిడెంట్ చిల్ల భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు బింగి హరి కిరణ్ రెడ్డి, ఎం.ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జూనోసిస్ దినోత్సవం కార్యక్రమం

మాడుగుల, జూలై 6, ప్రభాతవార్త



ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గురువారం మాడుగుల మండలంలోని అన్ని పశు వైద్యశాలల్లో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మాడుగుల పశువైద్యశాల ఆవరణలో మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల పరిషత్ అధ్యక్షులు వేమరపు రామధర్మజ (పెదబాబు) ప్రారంభించగా, వైస్ ప్రెసిడెంట్ శ్రీనాధ శ్రీనివాసరావు, ఎం.పి.టి.సి కుక్కర మహేశ్వర, వార్డు మెంబర్ భూసాల అప్పలరాజు, యర్ర హేమంత్, కుక్కర శ్రీధర్ సమక్షంలో 28 పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు. అలాగే కె.జె.పురంలో 25 పెంపుడు కుక్కలకు, ఎం.కోటపాడులో 27 పెంపుడు కుక్కలకు, కింతలి వల్లాపురంలో 18 పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేసి పెంపుడు కుక్కల నిర్వహణ గురించి తగు సూచనలు చేశారు.

## పెంపుడు కుక్కల సంరక్షణపై అవగాహన సదస్సు

మాడుగుల, జూలై 6, ప్రభాతవార్త



ప్రపంచ పెంపుడు కుక్కల సంరక్షణ దినోత్సవం సందర్భంగా గురువారం మాడుగుల ఆర్.సి.ఎం బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మాడుగుల ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టినాయుడు పాల్గొని మాట్లాడుతూ పెంపుడు జంతువులు పశువుల నుండి మనుషులకు సంక్రమించే రేబిస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్, బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ, మెదడు వాపు, చర్మ వ్యాధులు, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, ప్లేగు, హైపటైటిస్ మొదలగు వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. సంక్రమిత వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ముఖ్యంగా పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా టీకాలను ఇప్పించాలని, చనిపోయిన పశువులను సున్నపు గుంతలలో లోతుగా పాతి పెట్టాలని, మరుగకాచిన పాలనే త్రాగటం, బాగా ఉడకబెట్టిన మాంసాన్నే తినాలని వివరించారు. అలాగే, దోమల నిర్మూలనపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని, ఎలుకలను మన పరిసర ప్రాంతాలలో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, జూలై 6, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, ప్రసాద్ గార్డెన్స్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈహెచ్ఆర్, ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణు(ఎఎన్‌సి)లను గురించి టి.బి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హై రిస్క్ గర్భిణులను గురించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలని ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎంలు, ఎన్‌సిడి సిడి, సర్వే శతశాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీ ఆభా ఐడిస్ మానిటర్ చేయటానికి పూర్తి చేయాలని తెలిపారు. తదుపరి ఫార్మసీ స్టాక్ రిజిస్టర్, వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్, వాక్సిన్ పోటెన్సీ కుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలో యాంటీ స్నేక్ వాక్సిన్ (ఎఎస్‌వి) అందుబాటులో లేకపోవడంతో తక్షణమే డిస్ట్రిక్ట్ స్టోర్స్ నుండి తెప్పించుకోవాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్లినప్పుడు మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్లవలెను అని ఆదేశించారు. తదుపరి సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో బిల్ ఐడి డేటా ఎంట్రీ పోర్టల్ సంబంధ సమీక్ష నిర్వహించారు. ఆభా యాప్, ఆరోగ్యశ్రీ యాక్టివిటీస్, డేటా ఎంట్రీ గురించి పలు సూచనలు చేశారు. డా.ఎస్.రమాదేవి, డిపిఎంఒ - ఎన్‌హెచ్ఎం, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు



మాడుగుల, జూలై 6, ప్రభాతవార్త

ఉచిత రాబిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలలో భాగంగా గురువారం చోడవరం ప్రాంతీయ పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాధిని అరికట్టే టీకాలను వేయడం జరిగింది. ఇందులో భాగంగా 136 పెంపుడు కుక్కలకు టీకాలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమం పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.టి.చిన్నం నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పశువైద్య సహాయకులు పీ.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం

మాడుగుల, జూలై 6, ప్రభాతవార్త



మాడుగుల మండలం వమ్మలి గ్రామంలో గురువారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెన్నవోలు పరదేశి నాయుడు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అధితులుగా అనకాపల్లి జిల్లా మహజన సోషలిస్టు పార్టీ కన్వీనర్ ఎలుసూరి గాటీలు పాల్గొని నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కేంద్రంలో అనేక పదవులు చేపట్టి రిజర్వేషన్‌లు అమలు పరచడంలో ఆయనకీ సాటి ఎవరు రారు కొనియాడారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని వాడవాడలా జరపాలని పిలుపును ఇచ్చారు. అలాగే మందా కృష్ణ మాదిగ జయంతి వేడుకలు ఘనంగా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షులు జబ్బి అప్పారావు, ఉపాధ్యక్షులు ఎలుసూరి అప్పారావు, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి ఎలకా రాజేష్ మాదిగ మహిళ నాయకురాలు ఎలకా కొండమ్మ, అచ్చియమ్మ, నూకాలమ్మ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి హెూమం



చోడవరం, జూలై 6, ప్రభాతవార్త

చోడవరంలో వేంచేసి యున్న స్వయంభూ శ్రీ విగ్నేశ్వర స్వామి సన్నిధిలో ఆషాడ బహుళ చవితి సంకటహర చతుర్థి పురస్కరించుకొని గురువారం నిర్వహించిన సామూహిక శ్రీ లక్ష్మీ గణపతి హెూమం ఘనంగా జరిగింది. అంతకు ముందు స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో అర్చక బృందం ఓ మాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ దేవదాయశాఖ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చోడవరంలో బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

చోడవరం, జూలై 6, ప్రభాతవార్త



చోడవరం పట్టణం ఇందిరా కాలనీలో డా.బాబు జగజీవన్ రామ్ వర్ధంతి వేడుకలు గురువారం గనక నిర్వహించారు. అనకాపల్లి జిల్లా మాదిగ యువసేన అధ్యక్షులు యలకా మల్లిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మోర్తా శ్రీనివాసరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించారు. డా.బాబు జగజీవన్ రావ్ ఈ దేశానికి, వ్యవసాయ శాఖ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా, న్యాయశాఖ మంత్రిగా, తంతి తపాలా శాఖ మంత్రిగా, 50 ఏళ్లు పార్లమెంట్లు ఉన్నత పదవులు అలంకరించారు. డా.బాబు జగజీవన్ రావ్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఇందిరా కాలనీ యూత్, ఎంఆర్పిఎస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. ఎలకా గణేష్, కంటిపాము అప్పల నరస, ఎలక దేవుడమ్మ, కండెల్లి మహాలక్ష్మి, ఇంద్రరా కాలనీ యూత్ అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జునోసిస్ దినోత్సవం



హుకుంపేట, జూలై 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల పశువైద్యశాలలో గురువారం ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో గల వివిధ రకాల కుక్కలను తీసుకువచ్చి వ్యాక్సిన్ వేయించడం జరిగిందని పశు వైద్య సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## పిఎన్‌ఆర్ పేటలో జగనన్న సురక్ష కార్యక్రమం

యలమంచిలి, జూలై 6, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పిఎన్‌ఆర్ పేట గ్రామం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ గోవింద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష ద్వారా త్వరితగతిని పూర్తయిన సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 14 రకాలు సేవలను జగనన్న సురక్ష ద్వారా సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణి అమ్మాజీ, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాం ఎలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, ఎంపీడీవో అప్పల నాయుడు సర్పంచులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం



యలమంచిలి, జూలై 6, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర ఎంపీడీవో అప్పలనాయుడు అగ్రికల్చర్ ఏడి రవి ప్రకాష్ ఏవో మోహన్ రావు దేవి ప్రసాద్ వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ మర్రి రాజబాబు నానాజీ కౌన్సిలర్ జోజి బాబు పాల్గొన్నారు.

## లక్కబొమ్మల సంఘ సభ్యులతో అనకాపల్లి జాయింట్ కలెక్టర్

యలమంచిలి, జూలై 6, ప్రభాతవార్త



యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో లక్కబొమ్మల తయారు చేస్తున్న సంఘ సభ్యులతో అనకాపల్లి జాయింట్ కలెక్టర్ ఎం.జన్హావి అసిస్టెంట్ కలెక్టర్ విధి విధానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ బొమ్మలు తయారు చేయడానికి లబ్ధిదారులకు అవసరమయ్యే పనిముట్లు ఇతర సామాగ్రి గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. తహశీల్దార్ రాణి అమ్మాజీ ఎంపీడీవో అప్పలనాయుడు, జడ్పిటిసి సంధ్యా రాము రమణబాబు, ఏరియా కో-ఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.


## శాంతి నగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం


మాధవధార, జూలై 6, ప్రభాతవార్త

ఎన్ఎస్‌టిఎల్ 11 కెవి విద్యుత్ ఫీడర్‌లో మరమ్మత్తులు చేయు నిమిత్తం శుక్రవారం ఉదయం 9గం. నుంచి మధ్యాహ్నం 1గం వరకు శాంతినగర్ 11కెవి ఫీడర్‌లో అంబేద్కర్ నగర్, శాంతి నగర్, నేతాజీ నగర్, గురజాడ నగర్, ఎన్ఎడి, జర్నలిస్ట్ కాలనీ 11 కెవి ఫీడర్లో ఓల్డ్ కరాస, సుబ్రహ్మణేశ్వరస్వామి టెంపల్ ఏరియా, ఎన్ఎడి, గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపిఈపిడిసిఎల్ జోన్-2, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ఎస్.రాయవరం, జూలై 5, ప్రభాతవార్త





ప్రజా సమస్యల పరిష్కారానికై నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగించుకోవాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అన్నారు. మండలంలోని కోరుప్రోలు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా నేరుగా సచివాలయం వద్దకు వచ్చి ఈ కార్యక్రమం ద్వారా తగు పత్రాలు సమర్పించి లబ్ది పొందవచ్చునని, ఈ పథకంలో భాగంగా సుమారు 11 రకాల సమస్యలకు సత్వర పరిష్కారం జరిగేలా రూపకల్పన చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా సమస్యల పరిష్కారానికి గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో పాటుగా, స్థానిక రెవెన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ పథకంలో భాగంగా అర్హులై పక్కా ఇళ్ళు మంజూరు కానీ వారు ఉంటే వారికి జగనన్న ఇల్లు కేటాయించాలని జగనన్న లేఅవుట్లలో స్థలం లేకపోయినట్లు అయితే ప్రభుత్వ స్థలాలను గుర్తించి పక్కా ఇళ్లను మంజూరు చేసి అందివ్వాలని పంచాయతీలో గల డి పట్టా భూములు కాకుండా ప్రభుత్వ స్థలాలను గుర్తించి పనులు వేగవంతంగా అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్థానిక శాసన సభ్యులు గొల్ల బాబురావు లబ్ధిదారులకు పత్రాలను అందజేస్తూ ప్రజల రక్షణకు, అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడమే లక్ష్యంగా ఈ జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మిపతి, ఎంపిడివో రామచంద్ర మూర్తి, తహశీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ కె.శ్యామ్ కుమార్, సర్పంచ్ కె.గోపాలం, పిఏసిఎస్ అధ్యక్షులు చేకూరి రామచంద్ర రాజు, ఎంపిటిసి వెంకట లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి రామలక్ష్మి, పార్టీ నాయకులు మాతా గురునాధ రావు, పంచాయితీ సిబ్బంది అప్పారావు, రాజు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ ఏఈ రాజుకి సత్కారం



నక్కపల్లి, జూలై 6, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబర్చినందుకు గానూ ఉత్తమ అధికారిగా నక్కపల్లి మండలం హౌసింగ్ ఏఈ డీఏ రాజును బుధవారం జిల్లా అధికారులు సత్కరించారు. ఏపీ గృహ నిర్మాణ సంస్థ 44వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం అనకాపల్లిలో హౌసింగ్ పీడీ కొయ్య రమామణి, డీఈఈ ప్రసాద్, సబ్డివిజన్ డీఈఈ పి.విజేయుడు తదితరులు నక్కపల్లి ఏఈ డీఏ రాజును దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను బహూక రించారు. జగనన్న కాలనీ గృహాల నిర్మాణంలోనూ, లబ్దిదారులకు సకాలంలో మెటీరియల్ అందజే యడంలోనూ రాజు కృషిని అధికారులు అభినందించారు. రాజు లాంటి అధికారి మండలంలో పనిచే యడం మంచి తరుణమని రాజును ఆదర్శంగా తీసుకోవాలని పిడి రామామని అన్నారు. ఈ గౌరవం మండలంలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేయడం వల్లనే సాధ్యమైందని అవార్డు అందుకున్న ఏఈ రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రానున్న ఎన్నికల్లో జనసేన చరిత్ర సృష్టిస్తుంది

### జనసేన నేత బొలిశెట్టి.. జనసేనలో చేరిన పేకేటి

నక్కపల్లి, జూలై 6, ప్రభాతవార్త





రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ రాష్ట్రంలో ఒక చరిత్ర సృష్టిస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి మండలంలోని ఉద్దండపురం గ్రామంలో సీనియర్ రాజకీయ నాయకులు మాజీ ప్రజాప్రతినిధి పేకేటి రాజారావు బిజెపి నుంచి జనసేన పార్టీలో అనకాపల్లి పార్లమెంట్ నాయకులు గెడ్డం బుజ్జి సారధ్యంలో పార్టీ రాష్ట్ర నాయకులు గడపాల అప్పారావు సుందరపు విజయ్ కుమార్‌ల సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో సభ్యత్వం తీసుకున్న రాజారావు మాట్లాడుతూ జనసేన పార్టీలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని, నీతికి నిజాయితీకి పనిచేసే పార్టీ జనసేన పార్టీ అని అందుకే పార్టీలో చేరానని అన్నారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు చెక్కు పెట్టే సత్తా జనసేన పార్టీ మన నాయకులు పవన్ కళ్యాణ్ కే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న తరాల కోసం జనసేన పార్టీకి మద్దతు పలకాలని ఉన్నారు. అంతకుముందు బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ జనసేన పార్టీ యువకుల పార్టీ ఉన్నారని కాదని మేధావులు యువకులు పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని అన్నారు. మన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో వచ్చిన స్పందన బట్టి ఈ రాష్ట్రంలో ఎటువంటి నాయకత్వం కోరుకుంటున్నారనీ అర్థమవుతుందన్నారు. పేకేటి రాజారావు లాంటి నాయకులు జనసేన పార్టీలోకి రావడం పాయకరావుపేట నియోజకవర్గంలోని ఒక మంచి పరిణామాన్ని సంతోష్ వ్యక్తం చేశారు. రాజారావు ఆకేటి గోవిందరావు లకు రాజకీయాలపై ఎంతో అనుభవం ఉందని అటువంటివారు నాయకత్వంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ సందర్భంగా బిజెపి నుంచి రాజారావుతోపాటు వచ్చిన 100 మంది కార్యకర్తలను జనసేన కండువాతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తూము రాజు, తుమ్మల శ్యామ్, కిషోర్ పేకేటి చిన్న రాజారావులతో పాటు పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.

## భూములు పరిశీలన.... రైతులతో మాట్లాడిన జేసి జాహ్నవి



నక్కపల్లి, జూలై 6, ప్రభాతవార్త

ఏపీఐఐసి ఈ ప్రాంతంలో సేకరించిన భూములకు సంబంధించి నెలకొల్పే పరిశ్రమలకు రహదారి సౌకర్యం జాతీయ రహదారి నుంచి కాగిత అమలాపురం శివారు పాటిమీద వరకు అవసరమైన రహదారి భూములను జాయింట్ కలెక్టర్ జాహ్నవి, ఆర్డిఓ జయరాంలతో కలిసి గురువారం క్షుణ్ణంగా పరిశీలించారు. గతంలో ఏపీఐసీసి ద్వారా ఈ రహదారి మార్గానికి సహకరించిన భూముల వివరాలను వాటి పరిస్థితిలను తాసిల్దార్ అంబేద్కర్, ఉప తహశీల్దార్ నీరజలు వివరించారు. రహదార ప్రక్రియ ఎంతవరకు వచ్చింది భూసేకరణ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు మరింత దగ్గర మార్గం ఏర్పాటుకు అవకాశం గాని ఉంటే పరిశీలించాలని అధికారులకు జెసి ఆదేశించారు. పర్యటనలో భాగంగా జెసి మూలపర్ర తదితర ప్రాంతాలు పరిశీలించి రైతులతో మాట్లాడారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శివ, అసిస్టెంట్ కలెక్టర్ దత్రి రెడ్డి, ఎస్‌డిసి అనిత, ఏపిఐఐసి జెఎం త్రినాధరావు వీఆర్వోలు సర్వేలు ఉన్నారు.

## సమస్యలు ఉండడానికి వీలు లేదు...

### స్పందన ఫిర్యాదులపై దృష్టి పెట్టండి.. మండల స్థాయి అధికారులకు ఆర్డిఓ పిలుపు

నక్కపల్లి, జూలై 6, ప్రభాతవార్త



మండలంలోని ప్రజలు సమస్య పరిష్కారం కాలేదని కార్యా లయం చుట్టూ తిరగడానికి వీల్లేదని సకాలంలో స్పందించి పరిష్కారం అయ్యేటట్లు కృషి చేయాలని డివిజనల్ రెవిన్యూ అధికారి జయరాం సూచించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అంబేద్కర్ అధ్యక్షతన ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, హౌసింగ్ ఏఈ రాజు, ఉప తహశీల్దార్ నీరజ, ఈవోపీఆర్డి వెంకట నారాయణ పలువురు మండల స్థాయి అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సమీక్షలో జగనన్న లేఔట్‌లో ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం కావాలని తదితర విషయాలపై చర్చించారు. ప్రధానంగా స్పందనలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి పరిష్కారం చూపించాలని కోరారు. డిటి అశోక్, ఆర్ఐ శివ, సర్వేర్ మూర్తి తదితరులు ఉన్నారు.

## అంధత్వ నివారణ, సమాజసేవలో శంకర్ ఫౌండేషన్

### 126 ప్రత్యేక కంటి వైద్య శిబిరాలు నిర్వహణ -డాక్టర్ వైస్సార్ ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానం -60 సం.లు పైబడిన వారికి వైస్సార్ కంటి వెలుగు ద్వారా సేవలు



పీఎం పాలెం, జూలై 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రఖ్యాతి గాంచిన అతిపెద్ద నేత్ర వైద్యశాల, పచ్చదనంతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహిస్తున్న శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్, నాయుడుతోట విశాఖపట్నం గత 26సం.గా కంటి రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ సమాజంలో మంచి ఖ్యాతిని సంపాదించుకొంది. నిష్ణాతులైన 30 కంటి వైద్య నిపుణులు, 250 సిబ్బంది రోగుల సేవలో అంధత్వ నివారణకు అహర్నిశలు శ్రమపడుతూ రోగులకు వెలుగును ప్రసాదిస్తుంది శంకర్ ఫౌండేషన్ అని తెలిపారు. ఆసుపత్రి స్థాపించిన 1997 నుండి ఇప్పటివరకు శంకర్ ఫౌండేషన్ 4,16,522 కంటి శత్రచికిత్సలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చే ఉత్తమ ఎన్జీఓ ఆసుపత్రిగా గుర్తింపు పొందింది. అలాగే 24,22,401 మందికి కంటి పరీక్షలు నిర్వహించడము జరిగినది. వీటిలో 60శాతం పైన డా.వైస్సార్ ఆరోగ్యశ్రీ, ఎంప్లొయీ హెల్త్ స్కీం, జిల్లా అంధత్వా నివారణ సంస్థ ద్వారాను, కార్పొరేట్ సంస్థల సామజిక బాధ్యతలో భాగంగా, అనేక స్వచ్ఛంద సంస్థలు ద్వారాను, మిగిలినవి పెయిడ్ సెక్షన్ ద్వారా కంటి ఆరోగ్య సేవలను అందించడమైనది. ముఖ్యంగా సుమారు మూడు లక్షల స్కూల్ విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు మందులు పంపిణీ చేయడం జరిగిందని అత్మకూరి కృష్ణ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ, శంకర్ ఫౌండేషన్ వివరించారు.

### ప్రత్యేక ఉచిత కంటి వైద్య శిబిరాలు...

ఉత్తరాంధ్రలోని కుగ్రామాల్లో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న అనేక మంది రోగులకు వెలుగును ప్రసాదించే కార్యక్రమంలో భాగంగా శంకర్ ఫౌండేషన్ ప్రత్యేక కంటి శిబిరాలు, కంటి తనిఖీ పరీక్షలు నిర్వహించి విశాఖలోని కంటి ఆసుపత్రికి రోగులను తీసుకొని వచ్చి, అవసరమైన వారికి ఉచితంగా రవాణా, భోజనం, వసతి, శస్త్రచికిత్సలు, కళ్లద్దాలు, మందులు పంపిణి చేయటం జరుగుతోంది. గడచిన 3 నెలలలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలలో 59 ప్రత్యేక ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించి 1585 రోగులను గుర్తించి, 1482 మందికి విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తీసుకొని వచ్చి శస్త్ర చికిత్సలు నిర్వహించి వారి గ్రామాలకు పంపించడం జరిగిందని తెలిపారు. అలాగే వుమ్మడి విజయనగరం జిల్లాలో 47 ప్రత్యేక ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 1306 రోగులను గుర్తించి 1219 మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలను నిర్వహించడం జరిగింది. అలాగే శ్రీకాకుళం జిల్లాలో 20ప్రత్యేక ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 548 రోగులను గుర్తించి 506 మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలను నిర్వహించి వీరి కళ్ళలో వెలుగును నింపిందని శంకర్ ఫౌండేషన్ నిర్విరామంగా ఇటువంటి ప్రత్యేక ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహహిస్తూ అంధత్వ నివారణలో అనేక మైలురాళ్లను దాటుకొంటూ సమాజసేవలో నిమగ్నమైందనడంలో అతిశయోక్తి లేదు.

### అవ్వా, తాతలకు కంటి వెలుగు ...

రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణకు ఎంతోప్రాముఖ్యతను ఇస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 60సం.లు పైబడిన అవ్వా, తాతలకు ఉచితంగా శస్త్రచికిత్సలు కళ్లజోళ్లు, మందులు పంపిణి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా ఉత్తరాంధ్రలోని 3 జిల్లాల్లో శంకర్ ఫౌండేషన్ 20,500 మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించి వారికి కంటి వెలుగులు ప్రసాదించింది. విశాఖపట్నం జిల్లాతోపాటు పొరుగు జిల్లాల నుంచి శంకర్ ఫౌండేషన్‌కు అధిక సంఖ్యలో కంటి రోగులు వస్తుంటారని రోజుకు సుమారు 100 కంటి శస్త్రచికిత్సలు ఆసుపత్రిలో నిర్వహిస్తుంటారని కంటి చికిత్సకు సంబంధించిన అన్నిరకాల ప్రత్యేకతలతో, అత్యాధునిక వైద్యపరికరాలతో 8 ఆపరేషన్ థియేటర్స్ సముదాయంతో శంకర్ ఫౌండేషన్ సమాజానికి ఎంతగానో సేవలను అందిస్తోందని అత్మకూరి కృష్ణ కుమార్ తెలిపారు. భారత ప్రభుత్వ జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం ద్వారా శంకర్ ఫౌండేషన్ అనేక గ్రామాల్లో ప్రత్యేక కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తూ రోగులకు అనేక ఉచిత సేవలను అందిస్తోందని ఆయన తెలిపారు.

# టీడీపీ సీనియర్ నాయకులు లాలం భాస్కరరావు మృతి



**యలమంచిలి, జూలై 6, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లాపరిషత్ మాజీ చైర్‌పర్సన్ లాలం భవానీ భర్త లాలం భాస్కరరావు (65) అనారోగ్యంతో మృతి చెందారు. నెల రోజుల క్రితం గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న భాస్కరరావు విశాఖలోని ఒక ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పూర్తిగా కోలుకున్నారనే సమయంలో భాస్కరరావు గురువారం మృతి చెందారు. యలమంచిలి నియోజక వర్గంలో కీలకమైన నేతగా, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు అత్యంత సన్నిహితుడుగా, ఉమ్మడి విశాఖ జిల్లాలో వ్యవహరించారు. భాస్కరరావు మృతితో తెలుగుదేశం పార్టీతో పాటు ఆయన అభిమానుల్లో తీవ్ర నిరాశ వ్యక్తం అవుతోంది. రాంబిల్లి మండలం లాలం కోడూరులో గల ఆయన స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం గురు, శుక్రవారాలు పార్థివదేహాన్ని ఉంచి అంత్యక్రియలు నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

## లాలం భాస్కరరావు భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ మంత్రి గంటా



**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం భాస్కరరావు గుండెపోటుతో మరణించారు. లాలం భాస్కరరావు భౌతికకాయాన్ని విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సందర్శనార్థం వుంచారు. ఆయన భౌతికకాయాన్ని పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాస్, పీలా శ్రీనివాసర్, గండి బాబ్జీ, ప్రగఢ నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ తదితరులు సందర్శించారు.

# నిరుపేదలకు భూమి పంపిణీకి సన్నాహాలు

## ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త**

సుదీర్ఘకాలం తర్వాత రాష్ట్రంలో నిరుపేతలకు జగన్ ప్రభుత్వం వ్యవసాయ భూములను పంపిణీ చేయనుందని వైఎస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ విజయసాయిరెడ్డి చెప్పారు. సోషల్ మీడియా వేదికగా ఆయన పలు అంశాలపై గురువారం స్పందించారు. 23 జిల్లాల్లో 54 ఎకరాలను అర్హులైన పేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలిపారు. ఇందుకోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలో అర్హులైన సుమారు 47వేల మంది లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేసిందని చెప్పారు.

### వైద్యశాఖలో 2,118 పోస్టు మంజూరు

రాష్ట్రంలో మరో మూడు వైద్య కళాశాలలు కొత్తగా ప్రారంభించం కానున్నాయని విజయసాయిరెడ్డి చెప్పారు. అంధులో భాగంగా ప్రభుత్వం 2,118 పోస్టులను మంజూరు చేసిందని ఈమేరకు వైద్య ఆరోగ్యశాఖ మిగతా 11వ పేజీ

## జగనన్న సురక్ష - నిరుపేదల పాలిట

# సుభిక్ష అంటున్న అవంతి



11లో

## మేయర్ల సదస్సుకు

# విశాఖ ప్రథమ పౌరురాలు

### అహ్మదాబాద్ బయల్దేరిన మేయర్ గొలగాని హరివెంకటకుమారి



**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త**


జీ-20 సదస్సులో భాగంగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈనెల 6 నుంచి మూడు రోజుల పాటు మేయర్ల సదస్సు (యు 20 మేయర్ల సమ్మిట్ సెషన్) జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు విశాఖ మేయర్ గొలగాని హరివెంకకుమారి గురువారం బయల్దేరారు. తొలిరాజు స్వాగత సదస్సు, వివిధ కార్యక్రమాలుంటాయని, ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ దేశాలకు చెందిన పలువురు మేయర్లు పాల్గొంటారని మిగతా 11వ పేజీ

## జాబ్‌కార్డ్ హోల్డర్లందరికీ వంద రోజుల వేతన ఉపాధిని అందించడానికి

# తగిన షెల్ఫ్ వర్క్స్ ఉండేలా చూసుకోవాలి

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి





**విశాఖపట్నం, జూలై 4, ప్రభాతవార్త**

జాబ్ కార్డ్ హోల్డర్లందరికీ వంద రోజుల వేతన ఉపాధిని అందించడానికి తగిన షెల్ఫ్ వర్క్స్ ఉండేలా చూసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం సిఎస్ క్యాంప్ కార్యాలయం నుంచి కార్మిక సమీకరణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, జాతీయ రహదారుల భూసేకరణ, జగనన్నకు చెబుదాం వంటి అంశాల పురోగతిపై జిల్లాల వారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ వేతన ఉపాధిని కల్పించడంలో పేదలు, వికలాంగులైన వారిపై మరింత దృష్టి పెట్టాలన్నారు. 1 సెప్టెంబర్, 2023 నుంచి ఎన్ఆర్ఇజిఎస్ లబ్ధిదారులకు ఆధార్ చెల్లింపుల వంతెన వ్యవస్థ ద్వారా అన్ని చెల్లింపులను ఎంఒఆర్‌డి తప్పనిసరి చేసిందని, జిల్లాలు బ్యాంకుల సమన్వయంతో పిఒ లాగిన్లు, ఏబిపిఎస్‌లో వంద శాతం సీడింగ్, ప్రామాణీకరణను నిర్ధారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులు, జాతీయ రహదారుల భూసుకరణ, జగనన్నకు చెబుదాం వంటి పథకాలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో లక్ష్యసాధన అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో మిగతా 11వ పేజీలో

## స్టీల్‌ప్లాంట్‌లో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమ 4.0పై

# ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కేంద్రం ప్రారంభించిన అతుల్ భట్



**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త**

ఆర్ఐఎన్ఎల్‌లో జరిగిన గురువారం సీఎండి ఆర్ఐ ఎన్ఎల్, కల్పతరు, చీఫ్ మెంటార్, కల్పతరు, అతుల్ భట్ విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని ఉక్కునగరం టౌన్‌షిప్ లోని కల్పతరు అనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆన్ ఇండస్ట్రీ 4.0ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఐఎన్ఎల్‌సిఎండి అతుల్‌భట్ మాట్లాడుతూ ఇది ఆర్ఐఎన్ఎల్‌కే కాకుండా విశాఖ నగరానికి కూడా ఎంతో ముఖ్యమైన రోజు అని అన్నారు. భారత ప్రభుత్వ ఆత్మనిర్భర్ పథకం విజన్ నెరవేర్చడంలో కేంద్రం స్టార్ట్ అప్‌లకి అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థను అందిస్తుంది. ఎందుకంటే కస్టమర్‌లు సమస్యల ప్రకటనలు అందించారు. మిగతా 11వ పేజీలో

## రాబోవు రుతుపవనాల దృష్ట్యా ముందస్తు చర్యలపై

# దృష్టి సారించండి

### -జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త**

రాబోవు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని జివిఎంసీ పరిధిలోని అన్ని వార్డులలో మెరుగైన పారిశుధ్య నిర్వహన పనులకు సంబంధించిన ముందస్తు చర్యలు చేపట్టాలని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ గురువారం సంబందిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రదాన గెడ్డలోని వ్యర్థాలను తొలగించడంతో పాటు మురుగనీరు, వర్షపు నీరు సాఫీగా పోయే విధంగా ఎక్కడ అడ్డంకులు లేకుండా వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందికరమైన పరిస్థితుల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ముంపుకు గురికాకుకండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. మిగతా 11వ పేజీలో

# విశాఖలో టమాటా దొంగలు

### కొమ్మాది రైతు బజార్‌లో అర్ధరాత్రి దొంగల హల్‌చల్ -టమోటా కేట్లతో పాటు అల్లం, పచ్చిమిర్చి బస్తాలను దొంగిలించిన దుండగులు - సిసి టివి పుటేజ్‌లను పరిశీలించిన పోలీసులు



*సాధారణంగా దొంగలు పడడం మామూలే.. కానీ విశాఖలో ప్రత్యేక దొంగలు పడ్డారు. ఆ దొంగలకు బంగారం, డబ్బు అవసరం లేదు. వారికేం కావాలో తెలిస్తే మీరే షాకవుతారు. మనం నిత్యం కూరల్లో వేసుకొనే టమాటాలు, పచ్చిమిర్చి, అల్లం ఎత్తుకెళ్లిపోతున్నారు. టమోటా ధరలు ఆకాశాన్నంటిన వేళ దొంగల కళ్ళు టమోటాలపై పడ్డాయి. విశాఖలోని మధురవాడ కొమ్మాది రైతు బజార్‌లో టమోటాల కోసం దొంగలు పడ్డారు.*

**(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)**

తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ఎండాకాలం పోయినా, ప్రజలకు కూరగాయల ధరల రూపంలో సెగ తగులుతుంది. సోషల్ మీడియాలో మొత్తం టమాటా, మిర్చి ధరల మీద సెటైర్లు వేయడం చూస్తున్నాం. కట్నం కింద టమాటాలు ఆడిగారని కొందరు, మా ఇంట్లో దొంగలు పడి అరకిలో టమాటాలు ఎత్తుకెళ్ళారని ఇంకొందరు ఫన్నీ వీడియోలు చేస్తున్నారు. అయితే నిజ జీవితంలో కూడా అది నిజం అయ్యింది. అవునండి..... టమాటాలు, పచ్చిమిర్చి, అల్లంను దొంగతనం చేశారు. అది కూడా ఎక్కడోకాదు.. విశాఖలోని మధురవాడ రైతుబజార్లోనే. కొమ్మాది సెంటర్లో ఉన్న రైతుబజార్‌కు ఆనుకుని ట్రైలర్స్ కులానికి చెందిన బెల్లాన దుర్గారావు అనే వ్యక్తి కూరగాయల దుకాణంలో టమాటాలు మాయం అయ్యాయి. గురువారం ఉదయం వ్యాపారం నిమిత్తం దుర్గారావు వచ్చి చూడగా కేట్లు, మిర్చి అల్లంబస్తాలు కనిపించలేదు. దీంతో దుర్గారావు లబోదిబోమన్నాడు. ఎవరో దుండగులు కూరగాయలను దొంగిలించినట్టు అనుమానం వ్యక్తం చేశాడు. తనకు రూ.60 వేల వరకు నష్టం జరిగిందంటూ పిఎం పాలెం పోలీస్‌లను ఆశ్రించాడు. దీంతో పిఎంపాలెం క్రైమ్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సిసిటివి దృశ్యాలు పరిశీలించారు. ఎరో ఇద్దరు దుండగులు బైకు మీద వచ్చి దొంగతనంచేసినట్టురికార్డు అయ్యింది. వేలకు వేలు ఖర్చుచేసి కూరగాయలు కొనుక్కొస్తుంటే ఇలా దొంగలపాలు అవుతున్నట్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాగైనా దొంగలను పట్టుకుని తమకు న్యాయం చేయాలంటూ వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాయగూరల రేట్లు ఇలాగే కొనసాగితే సామాన్యులు సైతం దొంగతనాలు చేయాల్సి వస్తుందేమో అంటూ కొందరు ఛలోక్తులు విసురుతున్నారు.


సమస్యలు లేని రాష్ట్రాన్ని చూడడమే
ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం
9లో

భద్రతా ఏర్పాట్లపై
డిఆర్ఎం పర్యవేక్షణ
9లో


## దువ్వాడ రైల్వేస్టేషన్ ఎన్‌టిపిసి ట్రాక్‌పై

# గుర్తుతెలియని మృతదేహం

### -సంఘటనా స్థలిని పరిశీలించిన ఎసిపి త్రినాధ్



**గాజువాక, జూలై 6, ప్రభాతవార్త**

దువ్వాడ రైల్వేస్టేషన్ ఎన్టీపిసి రైల్వేట్రాక్‌పై గుర్తుతెలియని మృత దేహం లభించింది. ఈ సమాచారం అందుకున్న ఎసిపి త్రినాధ్ సంఘటనా స్థలానికి వెళ్ళి మృత దేహాన్ని పరిశీలించారు. మృత దేహం వయస్సు 35 ఏళ్ళు ఉంటుందని, అంచనా వేసారు. ఎటువంటి ఆధారాలు లేవని, మృత దేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు.






# బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించిన ఏపీఈపీడిసిఎల్





**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త**

బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. ఏపీఈపీడీసీఎల్ కార్పొరేటర్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్లు డి.చంద్రం, బి రమేష్‌ప్రసాద్ ఎవివి సూర్యప్రతాప్, కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిఎండి పృధ్వీతేజ్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ ప్రముఖ స్వాతంత్ర సమరయోధునిగా పార్లమెంటేరియన్‌గా కేబినెట్ మంత్రిగా అనేక కీలక శాఖలను నిర్వహించి దేశానికి సేవలందించారన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన అందించిన సేవలు ఆచరణీయమన్నారు. దేశంలో హరిత విప్లవం వంటి సంస్కరణలను ప్రవేశపెట్టిన బాబూ జగ్జీవన్‌రామ్‌ను స్మరించుకోవడం మనందిరి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు అచ్చి రవికుమార్, వి.విజయలలిత, డి సుమన్‌కళ్యాణి, ఓ.సింహాద్రి జె.శ్రీనివాసరావు, ఎం రామకృష్ణ, సిబిఆర్ఎఫ్ చైర్‌పర్సన్ బి సత్యనారాయణ, కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



పాయకరావుపేట, జూలై 6, ప్రభాతవార్త

బోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే గొల్లబాబూరావు పాయకరావుపేట మండలం నామవరం గ్రామంలో గురువారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వర్షంలోనే తడుస్తూ ఇంటింటికీ తిరిగి ప్రజాసమస్యలు అడిగితెలుసుకున్నారు. అంతేకాక ప్రజలకు ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని ఆధికారులను ఆదేశించారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ సంక్షేమఫదకాలు పేదలకు ఎలాంటి ఆటంకం లేకుండా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అన్నారు. సొంతస్థలాలు ఉండి ఇల్లులేనివారు ఎవరైనా ఉంటే వాళ్ళకు ఇల్లుమంజూరుచేయాలని ఎమ్మెల్యే గొల్లబాబూరావు అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటిసి లంకసూరిబాబు, వైసిపినాయకులు దగ్గుపల్లిసాయిబాబా, ధనిశెట్టిబాబూరావు, సూర్యచక్రం, ఇసరపుతాతారావు, జగతాశ్రీను, కొంకిపూడిరామకృష్ణ, కెసుందరీలత తదితరులు పాల్గొన్నారు.

## జెడ్డంగి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రాజు

రాజవొమ్మంగి, జూలై 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పి.రాజు విధుల్లోకి చేరారు. కాకినాడ జిల్లా తుని మండలం హంసవరం నుండి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకూ పనిచేసిన ప్రధానోపాధ్యాయులు త్రిమూర్తులు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడికి బదిలీపై వెళ్ళారు. నూతనంగా హెచ్.ఎం. రాజును ఉపాధ్యాయులు పరిచయం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్.దేవుడమ్మ, లింగేటి సింహాద్రిరావు, జె.చిన్నారావు, పి.బాలబ్బాయి, బి.ఆర్ వసంతలక్ష్మి, ప్రమీల, అటెండర్ వెంకట్రావు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ సామాజిక తనిఖీకి అన్ని రికార్డులు ఇవ్వండి : ఎస్సార్పీ సూర్య



రాజవొమ్మంగి, జూలై 6, ప్రభాతవార్త

గత ఏడాది ఏప్రిల్ నుండి ఈఏడాది మార్చి నెలాఖరు వరకూ జరిగిన 1,240 ఉపాధిహామీ పనులకు వెచ్చించిన రూ.17.80 కోట్లు నిధులకు సంబందించి రికార్డులను సామాజిక తనిఖీ బృందానికి అందించి పనులను చూపించాలని ఎస్సార్పీ సూర్య ఉపాధిహామీ ఫీల్డ్‌అసిస్టెంట్లు, టిఏలకు సూచించారు. గురువారం రాజవొమ్మంగి మండలపరిషత్ మీటింగుహాలులో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. సామాజిక తనిఖీలో వర్క్‌వైజు ఫైల్స్, పని జరిగిన ప్రాంతంలో ఫొటోలు, మస్తర్లు అన్నీ అందించాలన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్‌శాఖ ఏఇ యాళ్ళ వీరభద్రరావు, ఎస్సార్పీ, డిఆర్పీలు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, బిఎఫ్‌టిలు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## నాలుగు సెక్టార్లలో 101 అంగన్‌వాడీ కేంద్రాలు : సిడిపిఓ ఎల్ దేవమణి

రాజవొమ్మంగి, జూలై 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో గల101 అంగన్వాడీ కేంద్రాలు ఐదు సెక్టార్లలో కొనసాగేవని వాటిని నాలుగు సెక్టార్లుగా కుదింపు జరిగిందని సిడిపిఓ ఎల్.దేవమణి అన్నారు. దూసరపాము సెక్టార్ ఇకలేదన్నారు. ప్రతీ సచివాలయంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఒకే సెక్టార్‌లో ఉంటాయన్నారు. చెరుకుంపాలెం సెక్టార్‌లో చెరుకుంపాలెం, చికిలింత, వంచంగి, గడుఓకుర్తి సచివాలయాలకు చెందిన 24 అంగన్వాడీ కేంద్రాలు, జెడ్డంగి సెక్టార్‌లో అమీనాబాద్, జెడ్డంగి, లోదొడ్డి, వాతంగి, తంటికొండ సచివాలయాలకు చెందిన 26 కేంద్రాలు, లాగరాయి సెక్టార్‌లో కింద్ర, లబ్బర్తి, శరభవరం సచివాలయాలకు చెందిన 25 అంగన్‌వాడీ కేంద్రాలు, రాజవొమ్మంగి సెక్టారులో రాజవొమ్మంగి-1, రాజవొమ్మంగి-2 సచివాలయాలు, బడదనాంపల్లి, దూసరపాము సచివాలయాలకు చెందిన 26 అంగన్‌వాడీ కేంద్రాలు సంబందిత సెక్టార్లలో కొనసాగనున్నాయని సిడిపిఓ అన్నారు. సెక్టార్‌లో చేరిన అంగన్‌వాడీ కేంద్రాలు ఇలా ఉన్నాయి. చెరుకుంపాలెం సెక్టార్‌లో చికిలింత, చికిలింత కాలనీ, కరుదేవపాలెం, మారేడుబాక, పెదగర్రంగి, బూసిలిపాలెం, చీడిపాలెం గ్రామ అంగన్‌వాడీ కేంద్రాలు, జెడ్డంగి సెక్టార్‌లో అమీనాబాద్, చిన్నయ్యపాలెం, రేవటిపాలెం, డి.మల్లవరం, గింజర్తి, సింగంపల్లి, సింగంపల్లి రోడ్, తంటికొండ, వట్టిగడ్డ-1, వట్టిగడ్డ-2 కేంద్రాలు, లాగరాయి సెక్టార్‌లో మొల్లిమెట్ల, దాకరాయి, కొండపల్లి, కె.మర్రిపాలెం, శరభవరం, శరభవరం కాలనీ, ఎస్.వణకరాయి అంగన్‌వాడీ కేంద్రాలు, రాజవొమ్మంగి సెక్టార్‌లో సూరంపాలెం, దూసరపాము.-1, దూసరపాము-2, దూసరపాము-3, సుబ్బంపాడు, యర్రంపాడు అంగన్‌వాడీ కేంద్రాలు చేరినట్లు సిడిపిఓ తెలిపారు.

## జగనన్న సురక్ష ప్రత్యేకాధికారిగా సిడిపిఓ

రాజవొమ్మంగి, జూలై 6, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో జరిగే జగన్నన సురక్ష కార్యక్రమానికి ప్రత్యేకాధికారిగా రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు అధికారిణి ఎల్.దేవమణిని నియమిస్తూ అధికారులు ఆదేశాలను జారీ చేసారని సిడిపిఓ ప్రభాతవార్తకు గురువారం తెలిపారు.

## సర్వసభ్య సమావేశానికి.. సభ్యులే కరువయ్యారు..

**డబ్బులు వస్తున్నాయి.. పనులు చేయండి..ఇవీ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తీరు**

గొలుగొండ జూలై 6, ప్రభాతవార్త



మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి..ప్రజా ప్రతినిధులు కరువయ్యారు. ప్రతి మూడు నెలలకు జరిగే సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని అభివృద్ధి, సంక్షేమంపై చర్చించి త్వరగా తీర్మానాలు చేసి అమలకు ఆదేశాలు ఉండేవి. అయితే ప్రభుత్వం ఏర్పాటు నాటి నుండి నేటివరకు నిరాసలో ఉన్న ప్రజా ప్రతినిధులు ఇక సమావేశాల్లో చేసిన ప్రతిపాదనలు కార్యరూపం దాల్చనప్పుడు ఏంది సమావేశాలు అనుకున్నారో ఏమో..గురువారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఎగ్గొట్టారు. ఇక సమావేశం ప్రదానంగా చెప్పుకోవాలి ఎంపిపి గజ్జలపు మణికుమారి అధ్యక్షతన ప్రారంభమైన సమావేశానికి 6గురు ఎంపిటీసీలు, 10మంది సర్పంచ్‌లు అందులో నలుగురు సూపర్లు పాల్గొన్నారు. ఇక శాఖలవారిగా సమీక్షలో ముందుగా ఆరోగ్యశాఖపై డాక్టర్ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది తీసుకోర్చిన గర్భిణీ డెలివరీ పదకంలో 5వేలు నుండి 10వేలకు పెంచారని తెలిపారు.



అలాగే ఆరోగ్యవరంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం కొనసాగుతుందని, హెల్తుసెంటర్లు పనితీరును వివరించారు. అనతరం ఆయకంటూ రాజ్ శాఖకు కోత్తగా వచ్చిన డిఇ ఈశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం తలపెట్టిన సచివాలయాలు, ఆర్‌బికేలు, వెల్‌నెస్ సెంటర్లు వాటి నిర్మాణ స్థాయిలో బిల్లులు చెల్లించాలని అన్నారు. ఇప్పటికే పూర్తికాని వాటిని పూర్తిచేసేందుకు ప్రభుత్వం సెప్టెంబర్ వరకు గడువు ఇచ్చిందన్నారు. బిల్లులు వస్తున్నాయి పనులు చేయాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు. అనతరం వ్యవసాయ శాఖ ఏఓ సుధాకర్ మాట్లాడుతూ పరిపత్రాలు మెరుగుపరచుకుని మొలకలు రాకపోవడంతో వాటిని రద్దుచేసి కోత్తగా మరలా ఇండెంట్ పంపామన్నారు. అనంతరం నాలికి ఆర్‌బికేలకు చేరుతున్నాయని. విద్యుత్ శాఖకు నూతన ఏఇ దృష్టికి పలు సమస్యలను సర్పంచ్‌లు తీసుకొచ్చారు. వీటికి ఏఇ కూడా సంతృప్తి చెందని జెడ్పీటీసి సుర్ల వెంకట గిరిబాబు ఏఇ సమాధానంతో విసుగుచెందారు. అలాగే పశువైద్యశాఖ డాక్టర్ ఎల్ రమేష్ మాట్లాడుతూ పశువులకు అందచే భీమాలో మార్పులు జరుగుతున్నాయి. ఇదే ప్రధాన సమీక్ష కాగ మిగిలిన శాఖల అధికారులు వారి ద్వారా అందుతున్న సేవలు సమస్యలు పరిష్కారంపై వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ జెయి సుదీశ తమశాఖ ద్వారా ఇప్పటికి 14 పనులు పూర్తి చేసామని, మరికొన్ని పనులు ప్రతిపాదనకు టెండర్లు ఖరారు కావల్సి ఉందన్నారు. పూర్తి చేసిన పనులకు పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లింపు జరిగిందన్నారు. సర్వసభ్య సమావేశంతో ప్రజా ప్రతినిధులు తగ సమావేశంలో ఏమి తీర్మానం చేసారో వాటిలో ఏమేరకు పరిష్కారం చేసారో చెప్పక పోగా ప్రతీ సమావేశంలో కోత్త ఎజెండా సాగుతున్న సమావేశంలో కోత్త అంశాలు లేకపోవడం గమనార్హంగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల వెంకటగిరిబాబు, ఎంపీ వైస్ ప్రెసిడెంట్ కోట్ల సత్యనారాయణ, ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు, ఎ.ఓ జొంతు వెంకటసత్యనారాయణ, ఇఓపిఆర్‌డి రఘురాం, అన్నిశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి అక్రమరవాణా అరికట్టాం భీమవరం చెక్‌పోస్టును సందర్శించిన..



**ఏఎస్‌పి అదిరాజ్ సింగ్**

గొలుగొండ జూలై 6, ప్రభాతవార్త

నర్సీపట్నం ఏఎస్‌పి అదిరాజ్ సింగ్ గురువారం కృష్ణాదేవిపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ పరిధిలో పోలీస్ చెక్‌పోస్టును ఏర్పాటు చేసిన భీమవరం రాజాను పరిశీలించారు. గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించేందుకు అన్ని దారుల్లో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. డివిజన్‌లో ఆ క్రమ రవాణాను పూర్తిగా అరికట్టామన్నారు. అన్ని దారుల్లో పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి సిబ్బందిని గస్తీ ఉంచామన్నారు. కోత్త నిర్మాణ పనులు జరుగుతుండటంతో హైవే పై కూడా నిఘాఉంచాలని సిబ్బందికి సూచించారు. గంజాయి అక్రమంగా తరలించే అన్ని దారులలో పాటు ఇవర రాష్ట్రాల నుండి వస్తున్న వ్యక్తులపై అరాతీసి వారి కదలికలపై కూడి లాగుతున్నామన్నారు. స్టేషన్ పరిధిలో సిబ్బందిని ఏప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తు ఏజెన్సీ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలు ఏయేమ ప్రాంతాలకు సరకు రవాణా చేస్తున్నది తిరిగి ప్రయాణంలో ఏక్కడ ఆగుతున్నాయో నిఘాలో ఉన్నాయన్నారు. ఇప్పటికే గంజాయి అక్రమ రవాణా తగ్గిందన్నారు. అనతరం రూరల్ సిఐ రమణయ్యకు పలు సూచనలు చేసారు. ఆయన వెంట ఎస్ఐ ఉపేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## కన్వీనర్ ఫణిశాంతారాంను పరామర్శించిన ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ జూలై 6, ప్రభాతవార్త



మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ కోరుప్రోలు ఫణివాంతారాంను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ గరువారం పరామర్సించారు. ఇటివలే కాలుకు చికిత్స చేయించుకోని కోలుకుంటున్న పాణీని గుండుపాల కూడలిలో ఉన్న అయన ఇంటివద్ద పరామర్సించారు. దీర్ఘకాలిక ఇబ్బంగా ఉన్న మెకాలికి ఇటీవలే చికత్స చేయిడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే కలిసి తవ్వరగా కోలుకోవాలని అన్నారు. అయన వెంట జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు, నర్సీపట్నం వైసిపి నాయుకలు ఏకా శివ,గుండుపపాల ఎంపిటీసి కోరుప్రోలు సత్యనారాయణ, సర్పంచ్ జాగు రామకృష్ణ, చీడిగుమ్మల పిఏసిఎస్ అధ్యక్షులు యిశంశెట్టి రామకృష్ణ పాల్గోన్నారు.

## జీడిపిక్కల మాటున.. అక్రమంగా తరలిస్తున్న కలప పట్టుకున్న స్క్వాడ్



గొలగొండ జూన్ 6, ప్రభాతవార్త

మినీ వ్యాన్‌లో జీడిపక్కల మాటున దాచి అక్రమంగా తరలిస్తున్న గన్నర కలపను ఫారెస్టు స్క్వాడ్ డిఎఫ్ఓ యం సోమసుందరం పట్టుకున్నారు. ముదస్తు సమాచారం మేరకు అల్లూరి జిల్లా అడ్డతీగల మండలం భీమవరం దాకూరు గ్రామం నుండి మినీ వ్యాన్ ఎపి 31టికె 0811లో విడిగా జీడిపిక్కలు వెసుకోని వాటిక్రింద 11ముక్కలు దాచి తరలిస్తున్నారని తెలిపారు. గొలుగొండ మండలం కోత్తజోగంపేట గంగాదేవి గుడివద్ద వ్యాను అతనిఖీ చేయగా ముక్కలు బైటపడ్డాయ్యారు. గొలుగొండ డిపోకి తరలించి వివరాలు నమెదు చేసినట్లు సిబ్బంది కిరణ్ తెలిపారు. ఈ దాడిలో సబ్బంది పాల్గోన్నారు.

## 75వ వార్డు టీడీపీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు

గాజువాక, జులై6, ప్రభాతవార్త.



మాజీ ఉపరాష్ట్రపతి స్వర్గీయ బాబూ జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి 75వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెదగంట్యాడ టీడీపీ కార్యాయలంలో నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దాడ సోమునాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి హాజరయి తొలుత బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన దేశానికి బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు సదాస్మరామి అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ములకలపల్లి పెంటారావు, దొమ్మేటి పెరుమాళ్, పులి శ్రీరామ్‌రెడ్డి, పులి సురేష్‌రెడ్డి(బాబీ), బస అప్పలరెడ్డి, కాకినాడ రాజు, కేతా మురళి, అప్పారావు, రాజు, రమణ, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు



గాజువాక, జులై6, ప్రభాతవార్త

బీసీ రోడ్డు టీఎన్ఆర్ ఫంక్షన్ వద్ద వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో మాజీ ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. తొలుత బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రిఆ పదవులకే వర్ణం తెచ్చిన ఆయన బీహార్ రాష్ట్రంలో ఒక మారుమూల గ్రామంలో జన్మించి అంచెలంచెలుగా విద్యాభ్యసాం చేసి భారదేశానికి నాయకుడిగా ఎదిగిన నాయకుడు బాబూ జగ్జీవన్‌రామ్ అన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబసభ్యులకు నేనుసైతం శివప్రసాద్ పరామర్శ

కొయ్యూరు, జూలై6, ప్రభాతవార్త



మూడురోజులక్రితం రోడ్డుప్రమాదంలో గాయపడి, అటుపై కెజిహెచ్‌లో చికిత్సపొందుతూ మృతిచెందిన మండలంలోని ఎం.మాకవరం గ్రామానికి చెందిన సాంబె సాయి(23) కుటుంబీకులను గురువారం అరకుఎంపి భర్త, నేనుసైతం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ పనామర్శించారు. ఈ సంధర్భంగా మృతుని కుటుంబీకులకు మనోధైర్యం కల్పించడంతోపాటు, మృతదేహాన్ని స్వగ్రామం తరలించేందుకు అంబులెన్సు ఏర్పాటుచేసారు.

## ఎస్సీ ఎస్టీ బీసి ప్రజా సింహగర్జనకు తరలిరండి

**తెలుగు యాదవ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోన గురువయ్య యాదవ్ పిలుపు**



కశింకోట, జూలై 6, ప్రభాతవార

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీలు నాయకుడు బొడె రామచంద్ర యాదవ్ ఈనెల 23 న గుంటూరులోని విజయవాడ రహదారి వద్ద నాగారు జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న చైతన య వేదిక వద్ద తలపెట్టిన బీసి ఎస్సీఎస్టీ ప్రజా సింహగర జనకు లక్షలాదిగా తరలిరావాలని రాష్ట్ర తెలుగు యాదవ మహాసభ అధ్యక్షులు కోన గురువయ్య యాదవ్ గురువారం ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.ఈ ప్రజా సింహగర్జన ఈ నెల 23 తారీఖున మధ్యాహ్నం మూడు గంటల నుండి జరుగుతుందని తెలిపారు.బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం చేయంగా పనిచేస్తున్న బోడె రామచంద్ర యాదవ్ కు మద్ద తెలిపి రా ష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిక జీసి ఎస్టీ ఎస్సీ మైనార్టీ వర్గాలు ప్రజలందరూ రావాలని పిలుపునిచ్చారు.

## ఉచిత ర్యాబిస్ వ్యాధి టీకాలు

కశింకోట, జూలై 6, ప్రభాతవార



నర్సింగబిల్లి గ్రామంలో ప్రపంచా జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఉచిత ర్యాబిస్ వ్యాధి టీకాలు వేసి కార్యక్రమం సందర్భంగా గ్రామ సర్పంచ్ కోన అరుణా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో పెంపుడు కుక్కలకు టీకాలు వేసే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ డీఆర్.చైతన్యమని, ఎ.హెచ్.ఏ లు అశ్వని, రూపవతి, రాజేష్, స్కూల్ కమిటీ చైర్మన్ సేనాపతి లక్ష్మి బాబురావు పాల్గొనడం జరిగింది.

## ఉచిత కంటి వైద్యశిబిరం



కశింకోట, జూలై 6, ప్రభాతవార

గురువారం నర్సింగబిల్లి గ్రామం మేయిన్ రోడ్ బస్టాప్ వెనక ఉన్న గ్రామ సచివాలయం నందు కశింకోట మండలం అనకాపల్లి జిల్లాలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి మరియు శ్రీ కోన అరుణ నాగేశ్వరరావు జెడ్ తుని గ్రామ సర్పంచ్ వారి ఆధ్వర యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఇందులో 42 మందికి కంటికి పరీక్షలు చెయ్యగా అందులో 20 మందికి కంటికి ఆపరేషన్ కొరకు విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి బస్సులో తీసుకొని వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు కోణ అరుణ నాగేశ్వరావు జెడ్ తుని సర్పంచ్ మరియు హాస్పిటల్ సిబ్బందది ఒప్తాల్మిక్ ఆఫీసర్ వరహాలు కోఆర్డినేటర్ అశ్వనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

ముంచంగిపుట్టు, జూలై 6, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-2 బాలికల పాఠశాల-లలో గురువారం జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా 14 మంది విద్యార్థులకు కంటి అద్దాలను వైద్యాధికారి శిరీష పంపిణీ చేశారు. మొదటి కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శిరీష మాట్లాడుతూ కంటి సమస్య ఉన్న వారు చూపు మందగించిన వారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం వైఎస్సార్ కంటి వెలుగు ద్వారా ఉచితంగా కంటి అద్దాలు అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మణులు, ఎంపీవో కిషోర్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, జులై6, ప్రభాతవార్త.



జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామ దేవతైన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి పండగ మహోత్సవాలు గురువారంతో ముగిసాయి. ఈ సందర్భంగా అమ్మవారిని రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. వేద పండితులు వీరిరువురికి శాలువాతో సత్కరించి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## వర్షం'జోరు'.. 'గడప గడప'లో అభిమాన' హోరు

**వర్షాన్నిసైతం లెక్కచేయక ప్రజాసమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే**

**ఎం.మాకవరం సచివాలయంలో గడప గడపకూ మనప్రభుత్వం**



కొయ్యూరు, జూలై6, ప్రభాతవార్త

ఒకవైపు జోరుగా వానకురుస్తున్నాసరే లెక్కచేయక పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లిభాగ్యలక్ష్మి గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనడటంతో ప్రజలనుండి అభిమానహోరు కనిపించింది. గురువారం మండలంలోని ఎం.మాకవరం గ్రామసచివాలయం పరిధిలోని నడింపాలెం, గింజర్తి, ఎం.మాకవరం గ్రామాల్లో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం తలపెట్టారు. అయితే గురువారం ఉదయం నుండి మండలంలో విపరీతంగా వర్షంకురుస్తున్నప్పటికీ ముందుగా ఇచ్చిన షెడ్యూలుప్రకారం ప్రజలు ఎదురుచూస్తూ ఉంటారన్న ఉద్దేశ్యంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వర్షాన్ని సైతం లెక్కచేయక ఈ గ్రామాల్లో గడపగడపకూ వెళ్లి ప్రజాసమస్యలను తెలుసుకునే ప్రయత్నంచేసారు.సుమారు273 గడపలను సందర్శించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేకు స్థానికులు పలుసమస్యలు విన్నవించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ-ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే జగన్ గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంద్వారా ప్రజాసమస్యలను స్వయంగా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా తాగునీరు, రోడ్లు, డ్రైనేజీలకు సంభంధించి సమస్యలు వస్తున్నాయన్నారు. కొన్నిచోట్ల అర్హతున్నా సంక్షేమపథకాలు అందలేదన్న విషయాలదన్న విషయాలు తమదృష్టికి వస్తున్నాయని, వీటి పరిష్కారానికి జగన్ గిరిజన ప్రాంతాల్లో ప్రతీసచివాలయానికి రూ.40లక్షలు కేటాయిస్తున్నారన్నారు. అర్హత ఉండి సంక్షేమఫలాలు అందని వారిసమస్యలు పరిష్కారానికై జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు. దీనికిముందు జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం శ్రీకారంచుట్టి స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయంవారికి సమస్యలు తెలియజేసి, ఆ సమస్య పరిష్కారానికి చొరవచూపారని ఆమె వివరించారు. ప్రజాసమస్యల పరిష్కారంకోసం ప్రభుత్వమే చొరవతీసుకుని ఇటువంటి అద్భుతనిర్ణయాలు తీసుకోవడం జగన్ ఒకరికే సాధ్యమైందన్నారు. మరలా సిఎంగా జగన్‌నే ఆశీర్వదించాలని కోరారు. కాగా రోడ్డుప్రమాదంలో మృతిచెందిన సాంబెసాయి కుటుంబీకులను పరామర్శించి, రూ.10వేలు ఆర్థికసాయమందించారు. అటుపై బాబుజగజ్జీవన్‌రాయ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, స్థానిక సర్పంచులు చింతల్లి, సెగ్గెరమాదేవి,ఎంపిటిసి రత్నం, చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, మండలకన్వీనర్ బండిసుధాకర్, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, నేతలు గాడిసత్యనారాయణ, ఎంపిడిఓ లాలంసీతయ్య, తహశీల్దార్ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## అపస్మారకస్థితిలో టిడిపి మాజీమండలాధ్యక్షుడు ఖాన్

**విశాఖ కెజిహెచ్‌కు తరలింపు-పరామర్శించిన జిసిసి మాజీచైర్మన్**

కొయ్యూరు, జూలై6, ప్రభాతవార్త



మండల టిడిపి మాజీఅధ్యక్షుడు ఎస్‌కెబిఖాన్ గురువారం ఉదయం సుమారు ఏడున్నరగంటలకు అకస్మాత్తుగా అపస్మారకస్తితిలోనికి వెళ్లిపోవడంతో కుటుంబీకులు హుటాహుటిన రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తరలించి ప్రధమచికిత్స అనంతరం నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి అక్కడనుండి విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించారు. బ్రెయిన్‌స్ట్రోక్ వల్ల ఒకచెయ్యి, ఒక కాలులాగినట్లు, పక్షవాతలక్షణాలు కనిపిస్తున్న వైద్యులు ప్రాధమికంగా నిర్ధారించారు. కాగా విషయం తెలుసుకున్న టిడిపినేత, జిసిసిమాజీరాష్ట్రచైర్మన్ ఎంవివిప్రసాద్ హుటాహుటిన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రివెళ్లి పరామర్శించారు. కుటుంబీకులను ఓదార్చారు. కాగా ఈ విషయం తెలుసుకున్న మండల టిడిపిశ్రేణులు, ఇతరనేతలు విచారం వ్యక్తంచేస్తున్నారు.

## పేదల క్షేమం కోసమే జగనన్న సంక్షేమం

**రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్**

అనకాపల్లి, జూలై 6, ప్రభాతవార్త



పేద ప్రజల క్షేమాన్ని కాంక్షించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి మండలం గొలగాం గ్రామంలో గురువారం ఎంపీపీ గొర్లి సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ గ్రామంలో ప్రతి ఒక్కరు తమకు అందుతున్న ప్రభుత్వ పథకాల పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల పథకాలు అందని వారు తమ సమస్యను మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన అర్హత ఉన్న ్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ గ్రామంలో మౌలిక సదుపాయాల విషయంలో చేపట్టిన వలసిన పనులు ఏమైనా ఉంటే వాటిని త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ గ్రామానికి చెందిన కోరుబిల్లి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మంత్రి అమర్నాథ్ అతనిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని చికిత్స నిమిత్తం అవసరమైన మొత్తాన్ని ప్రభుత్వం నుంచి అందించే సాయం చేస్తానని చెప్పారు. ఈ గ్రామంలో గొంతిన మోహన్‌సాయి పుట్టుకతోనే అంగవైకల్యం ఉన్నట్లు సర్టిఫికేట్ మంజూరు చేసింది. సాయి తల్లిదండ్రులు మంత్రి కి తెలిపారు. వెంటనే ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ గ్రామంలో ఆరు లక్షల రూపాయలతో నిర్మించినున్న సిసి రోడ్లకు మంత్రి పోల్చుకుంటే నేడు గ్రామాలలో సమస్యలు చాలా వరకు పరిష్కారం అయ్యాయని గడపగడపకు వెళ్ళినప్పుడు ప్రజలలో కనిపిస్తున్న ఆనందం ప్రభుత్వం పట్ల వారు చూపుతున్న విశ్వాసం తమకెంతో ఆనందాన్నిస్తోందని అన్నారు.అనకాపల్లి నియోజకవర్గంలో గ్రామలన్నీ సుభిక్షంగా ఉన్నాయంటే తమ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలే కారణమని ఆయన చెప్పారు. ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి దాన్ని తూ.చా తప్పకుండా అమలు చేశారని వచ్చే ఎన్నికలల్లో కూడా జగన్మోహన్‌రెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించి ప్రజలు మరింత మెరుగైన జీవితం కోసం బంగారు బాటలు వేసుకోవాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్

ముంచంగిపుట్టు, జూలై 6, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయితీ లబ్బూరు జంక్షన్ వద్ద అక్రమంగా ఒడిశాకు తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు గంజాయి స్మగ్లర్లు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి అక్రమ రవాణాకు ఉపయోగించిన బైకు, బొలెరోను రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్ఐ కె. రవీంద్ర కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారని పక్కా సమాచారం రావడంతో పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి ఆదేశాలతో మండలంలో గల జోలాపుట్టు పంచాయితీ లబ్బూరు జంక్షన్ వద్ద బుధవారం ఉదయం స్థానిక ఎస్ఐ కె.రవీంద్ర ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేస్తూ ఉండగా బరడ నుంచి లబ్బూరు జంక్షన్ వైపు వస్తున్న బొలేరో వాహనంను పోలీసులు ఆపి తనిఖీ చేయగా 30కిలోల గంజాయిని గుర్తించారు. బొలేరో వాహనం వెనకాల పైలేటింగ్ చేస్తున్న వ్యక్తిని సైతం గుర్తించి, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, గంజాయిని బైకును, బొలేరోను సీజ్ చేసి ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన గంజాయి 30 కిలోలు ఉందని దీని విలువ 60వేలు రూపాయలు ఉంటుందని, పట్టుబడిన వారిలో ఒడిశా రాష్ట్రం కొర్రాపుట్టు జిల్లా బడిగడ పంచాయితీ జయంతగేరి గ్రామానికి చెందిన షాసీ ఖరాతో పాటు ముంచంగిపుట్టు మండలం వనుగుమ్మ పంచాయితీ తర్లగూడ గ్రామానికి చెందిన వంతాల దేవదాసులుగా గుర్తించామని ఇద్దరి గంజాయి స్మగ్లర్లుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ రవీంద్ర తెలిపారు. ముంచంగిపుట్టు పోలీసులు హోంగార్డులు పాల్గొన్నారు.

### పాత గంజాయి కేసులో వ్యక్తి అరెస్ట్

గతంతో 684 కిలోల గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న ఏ-1 నిందితుడ్ని బుధవారం అరెస్ట్ చేశామని ఎస్ఐ రవీంద్ర తెలిపారు. గత ఏడాది జూన్ నెలలో లబ్బూరు వద్ద 684 కిలోల గంజాయిని అక్రమ రవాణా పట్టుకోగా మండలంలో గల లక్ష్మీపురం పంచాయితీ కిందుగూడ గ్రామానికి చెందిన కిల్లో త్రినాథ్ తప్పించుకుని పారిపోయాడని, బుధవారం త్రినాథ్‌ను ముంచంగిపుట్టులో గుర్తించి, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ రవీంద్ర తెలిపారు.

## వైసీపీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం



విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త

విశాఖపట్నం, మద్దిలపాలెం కృష్ణ కాలేజీ రోడ్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో జిల్లా ఎస్‌సి విభాగం అధ్యక్షులు బోని శివరామకృష్ణ నిర్వహణలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఆయన చిత్రపటానికి ముందుగా పూలతో నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, నియోజక వర్గం పరిశీలకులు ఎస్ఎ రెహమాన్ చైర్మన్లు కోలా గురువులు, జాన్‌వెస్లీ, సుజాత సత్యనారాయణ, సుజాత నూకరాజు, జోనల్ ఇన్ చార్జి అల్లంపల్లి రాజబాబు పిలా వెంకటలక్ష్మి, మారుతి ప్రసాద్, బి పద్మావతి, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు కృపజ్యోతి బొండా ఉమామహేశ్వరరావు, వానపల్లి ఈశ్వరరావు, పేడాద రమణికుమారి, జగ్గుపల్లి అప్పలరావు, ద్రోణంరాజు శ్రీవాత్సవ్ అంగరామ ప్రసాద్, కార్పొరేటర్లు రెయ్యి వెంకటరమణ, జిల్లా నాయకులు పారిపల్లి రామారావు, విక్టర్, నల్లా రవి, వెంకట, మధు సంపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## 23న గవర ఉత్తమ విద్యార్థిని విద్యార్థుల అభినందన సభ

### కేంద్ర గౌరీ గవర సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ వెల్లడి



విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త

విద్యారంగంలో వివిధ కోర్సుల్లో అత్యంత ప్రతిభ కనబరిచి అధికంగా మార్కులు సాధించిన గవర విద్యార్థులకు ఈనెల 23న కంచరపాలెం రైల్వే ఆశీర్వాద కళ్యాణమండపంలో ఉత్తమ విద్యార్థుల అభినందన సభ 2023 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు విశాఖలోని కేంద్ర గౌరీ గవర సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ తెలియజేశారు. గురువారం తాటిచెట్లపాలెం సంఘ కార్యాలయంలో సంఘ కార్యవర్గ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. ఇటీవల తమ సంఘ కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మానములలో ముఖ్యంగా గవర జాతీయులైన విద్యార్థినీ విద్యార్థులకు విద్యలో ప్రోత్సహించే నిమిత్తం ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చి సత్కరించుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. బహుమతి ప్రోత్సాహక పథకములో ఇంగ్లీషు, తెలుగు మీడియంలో చదువుకున్న 10వ తరగతి ఇంటర్ సెకండ్ ఇయర్ అన్ని గ్రూపుల వారికి పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఏపీ సెట్ 2023, గేట్ 2023 ఐసీఈటీ ఈసీఈటీ, ఏఐఈఈఈ ఏయూ సెట్ లా సెట్ నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంక్ వచ్చిన వారికి ఈ పథకం అర్హత కల్పించినట్లు తెలిపారు. తల్లిదండ్రుల సమక్షంలో 23న ఉదయం 10 గంటల నుంచి 5గంటల వరకు నిర్వహించే అభినందన సభలో నగదు బహుమతి, జ్ఞాపిక, మెరిట్ సర్టిఫికేట్ తో పాటు సత్కరించబడునని తెలిపారు. గవర విద్యార్థుల అవార్డు కోసం ఈనెల 15లోగా వారి దరఖాస్తులను విశాఖ రైల్వే న్యూకాలనీ తాటిచెట్లపాలెం కేంద్ర గౌరీ గవర సేవా సంఘం కార్యాలయంలో అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఆడారి లచ్చ అప్పారావు మాట్లాడుతూ గవర జాతీయుల కోసం గ్రామస్థాయిలో వైద్య ఆరోగ్య శిబిరాలు వైద్యపరీక్షలు నిర్వహించాము. గవర కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కొణతాల వరాహా కోటి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు పెంకటకోట సంజీవ్ రావు నాయుడు, మల్ల శంకర్రావు, పీలా ప్రసాద్ శరగడం సత్యనారాయణ, వేగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో ఇంటింటికి తెదేపా మేనిఫెస్టో



ఆరిలోవ, జూలై 6, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల చినగదిలి, నేతాజీనగర్, లలితదేవి టెంపుల్, రామలక్ష్మణ పురంలో గురువారం వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో తెదేపాతో భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన తెదేపా మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గాడి సత్యం, పోతిన భరత్, ఒమ్మి పోలరావు, రెడ్డిరామూర్తి, తేజ, అప్పలనాయుడు, వివేక్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం ప్రాముఖ్యతను వివరించండి

### కెల్ల సునీత సత్యనారాయణ



ఆరిలోవ, జూలై 6, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందజేస్తున్న పథకాల్లో జగనన్న సురక్ష పథకం ప్రాముఖ్యతను ప్రతి గడపకు వెళ్ళి వివరించాలని 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ అన్నారు. ఈమేరకు గురువారం సచివాలయం-8లో వాలంటీర్లకు, సచివాలయం కన్వీనర్లుకు, గృహ సారథులకు జగనన్న సురక్ష ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వార్డులో జగనన్న సురక్ష ప్రోగ్రాని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పథకం ద్వారా క్యాంపులో 11 రకాల సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని, వార్డులో ప్రతి ఒక్క వాలంటీర్, సచివాలయం కన్వీనర్, గృహసారధులతో కలిసి ప్రతి గడపకు వెళ్ళి జగనన్న సురక్ష పథకం ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.ఓ షణ్ముఖ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

తగరపువలస, ఆనందపురం, పద్మనాభం, అచ్యుతాపురం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 08-07-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ : 8500297996


## సమస్యలు లేని రాష్ట్రాన్ని చూడడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం

### - కార్యాలయాలు, అధికారులు చుట్టూ ప్రజల తిరిగే దానికి స్వస్తి : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త

సమస్యలు లేని రాష్ట్రాన్ని చూడడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని, కార్యాలయాలు, అధికారులు చుట్టూ ప్రజలు తిరిగే దానికి స్వస్తి పలుకుదాం అని ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద శాతం మేరకు అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి అన్న లక్ష్యంతోనే ఈ జగనన్న సురక్ష కార్యక్రమం అని, ఇకపై సమస్య ఉందని ఏ ఒక్కరు అనకూడదు అన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం జీవీఎంసీ పరిధిలో 91వ వార్డులో బాజీ జంక్షన్, రాజీవ్ మినీ కళ్యాణ మండపంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమస్యలు లేని రాష్ట్రాన్ని చూడాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశం అని అన్నారు. ధృవపత్రాలు ఇతర ఏ సేవలు నిమిత్తమైనా అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ప్రల పడే ఇబ్బందులుకు ఈ కార్యక్రమం ద్వారా స్వస్తి పలుకుదామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అందరూ కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తారని తెలిపారు. పేదలకు మేలు చేయాలని లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వంద శాతం మంది అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ప్రజలకు వివిధ రాకలకు సంబంధించిన ధ్రువపత్రాలను అధికారులతో కలిసి అందజేశారు. అనంతరం ప్రభుత్వం తరుపున పించను రాలేదని ఆవేదన వ్యక్తం చేసుకున్న వృద్ధురాలకు ప్రభుత్వం తరపున పింఛను వచ్చేంతవరకు తన సొంత నిధులతో పింఛను అందజేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఏపీడీవో శ్రీరామ్, 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పస్వామినాయుడు క్లస్టర్ ఇంచార్జ్ గెదెల మురళీకృష్ణ వైసీపీ సీనియర్ నాయకులు గోవింద్ కృష్ణ సత్యనారాయణరెడ్డి నమ్మి శ్రీను, ఐతం శెట్టి గోపి, పైడి రాజురెడ్డి, సిఓ ఝాన్సీ, సచివాలయం సిబ్బంది, ఆర్పీలు, కన్వీనర్లు, వాలంటీర్లు గృహసారదులు, అనుబంధ సంస్థ మహిళలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.





## శ్రీఆంజనేయస్వామివారి దేవస్థానంలో కొబ్బరి చెక్కలు బహిరంగ వేలం

విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరం మెయిన్ రోడ్డులో గల శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో నందు భక్తులచే వదలివేయబడిన కొబ్బరి చెక్కలు పోగు చేసుకొని తీసుకుపోవు హక్కును 2 సంవత్సరాలు కాలపరిమితి అనగా ఆగస్టు 1వ తేదీ 2023 నుంచి జూలై 31 2025 వరకు టెండర్ కమ్ బహిరంగ వేలం వేయబడునని దానికి సంబంధించి వివరాలు ఈనెల 12వ తారీఖు ఉదయం 11 గంటలకు దేవదాయధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండర్ పిలువబడునని ప్రదవ ధరావత్తు రూసుము రూ. 5000/ రూపాయులగాను వున్నదని ఆలయ కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## 'భీశెట్టి రామారావు' ఆశయాల సాధనే లక్ష్యంగా కృషిచేస్తా



జగదాంబ, జూలై 6, ప్రభాతవార్త

భీశెట్టి రామారావు ఆశయాల సాధనే లక్ష్యంగా కృషి చేస్తానని హనూష్ ఫిల్మ్ ప్యాక్టరీ సిఇఒ భీశెట్టి హనుమంతరావు తెలిపారు. రైతు రాజు రామారావు చారిటబుల్ ట్రస్టు అధినేత భీశెట్టిరామారావు జయంతిని పురస్కరించుకుని నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అభాగ్యుల ఆశాదీపం, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధిగా మా తండ్రి భీశెట్టి రామారావు పేరుగాంచారన్నారు. ఆయన 200కు పైగా పేద జంటలకు వివాహాలు చేసారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేదల పక్షపాతిగా ఉండేవారన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు కృతనిశ్చయంతో ఉన్నానని తెలిపారు. హనూష్ ఫిలిం ఫ్యాక్టరీ ద్వారా ఎంటర్టైన్‌మెంట్, సెలబ్రిటీ కో ఆర్డినేటర్‌గా రాష్ట్రంలో మొదటిస్థానంలో ఉన్నానని, రాష్ట్రవ్యాప్తంగా అనేక ఈవెంట్స్ చేశానని, సైమా, ఫిలింఫేర్, మాటివి, సిసిసి, సిసిఎల్, టిఎస్ఆర్ఆర్ ఫంక్షన్లు, విశాఖ ఉత్సవాలు 31 ఫస్ట్ లైవ్ షోస్ ఇప్పటివరకు చేశామన్నారు. దీంతోపాటు ప్రోకబడ్డీ కూడా నిర్వహించామని తెలిపారు. సంక్రాంతి, దసరా ఈవెంట్ చేసేందుకు సిద్ధపడుతున్నట్టు తెలిపారు. డ్రీమ్‌ప్రాజెక్టు సినిమా నిర్మాణం త్వరలో చేపట్టనున్నట్టు తెలిపారు. అఖండ సినిమా ఫేమ్ కీర్తనావర్మ మాట్లాడుతూభీశెట్టిరామారావు జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చానన్నారు. ఆయనజీవితం ప్రజాసేవకు అంకితం చేశారని తెలియగానే ఎంతో సంతోషంగా ఉందని, తండ్రి ఆశయాలను కొనసాగిస్తానని చెప్పడం ఆనందంగా ఉందన్నారు. బిగ్‌బాస్ బ్యూటీ ఇనయా సుల్తానా మాట్లాడుతూ రామారావు జయంతి సందర్భంఆ హను కూడా సమాజసేవలో తనవంతు పాత్ర నిర్వహిస్తానని చెప్పడం సంతోషానిచ్చిందన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి జయంతిని ఘనంగా నిర్వహించారు.

## స్మార్ట్ నానో టెక్నాలజీతో జీవన ప్రమాణాల పెంపు


### గీతం వైస్ ఛాన్స్‌లర్ దయానంద సిద్ధపట్టం



రుషికొండ, జూలై 6, ప్రభాతవార్త

స్మార్ట్ నానో టెక్నాలజీ తో మానవ జీవన ప్రమాణాల పెంచడానికి పరిశోధకులు కృసి చేయాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ఖాతార్లఓని ఖతార్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈనెల 8వ తేదీవరకు నిర్వహిస్తున్న స్మార్ట్ నానోటెక్నాలజీ స్ అంతర్జాతీయ సదస్సును గురువారం ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు పర్యావరణం వైద్యరంగం శక్తి ఉత్పాదక రంగాలలో నానోటెక్నాలజీ కీలక పాత్ర పోషించనున్నదని ఆయన పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధికి సహజ వనురులను పొదుపపుగా వినియోగించడానికి నానోటెక్నాలజీ పరిశోధనలు దోహదపడాల న్నారు. గీతం ప్రోవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ అంతర్ విభాగ పరిశోధనలను ప్రోత్సహించడానికి గీతం ప్రాధాన్యత ఇస్తోందని దీనికోసం కోట్ల రూపాయల వ్యయంతో ప్రయోగశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. పరిశోధనల ఫలితాలు సమాజానికి మానవ ప్రగతికి ఉపయోగపడాలన్నారు. దక్షణ కొరియా ఇస్తవిశ్వవిద్యాలయం క్రియేటివ్ రీసెర్చి సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జోవాన్ కిమ్ మాట్లాడుతూ భారత్ కొరియా దేశాల మధ్య విద్యావేత్తలు సంయుక్త పరిశోధనలకు ముందుకు రావాలని సూచించారు. కొరియాలోని నేషనల్ రీసెర్చి ఫౌండేషన్ భారతీయ పరిశోధకులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈసందర్భంగా నానోసెల్యులోజ్‌తో తయారయ్యే వివిధ రకాల ఉత్పత్తుల ప్రయోజనాలను ఆయన వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ మాట్లాడుతూ నానోటెక్నాలజీ ప్రపంచ వ్యాప్తంగా నూతన ఆవిష్కరణలకు మార్గం చూపుతోందని దీనిపై పరిశోధకులు దృష్టి సారించాలన్నారు. గీతం రసాయన శాస్త్ర విభాగం పరిశోధనలను విభాగం అధిపతి ప్రొఫెసర్ బి శ్రీనివాసరావు, వివరించారు. సదస్సు కో కన్వీనర్ ప్రొఫెసర్ అనీమా దధిచి మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి 50మంది కి పైగా శాస్త్రవేత్తలు ఈ అంతర్జాతీయ సదస్సుకు హాజరు అయ్యారని పేర్కొన్నారు. సదస్సులో బయోమెటీరియల్స్ సోలార్ సెల్స్ సెమీకండక్టర టెక్నాలజీ హైడ్రోజన్ ప్రొడక్షన్ స్మార్ట్‌నానో సెన్సార్స్ టిస్యూ ఇంజనీరింగ్ త్రిడి మరియు 4డి ప్రింటింగ్, హైటెక్ డివైజస్ ఇనార్గానిక్ మరియు సాఫ్ట్ మెటీరియల్స్ తదితర అంశాలపై నిపుణుల ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి ఖాతార విశ్వవిద్యాలయం పరిశోధకులు సదస్సు కన్వీనర్‌లు డాక్టర్ ఎస్ కిషోర్‌కుమార్ డాక్టర్ దీపలక్ష్మీపొన్నమ్మ మలేషియాకు చెందిన మారాటెక్నాలజీ విశ్వవిద్యాలయం పరిశోధకులు డాక్టర్ మహ్మద్ ముజామీర మహత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆహార పొట్లాలు అందజేత



జగదాంబ, జూలై 6, ప్రభాతవార్త

అన్నార్తులకు ఆకలి తీర్చేందుకు ఆహారప్యాకెట్లు అందజేశామని సామాజికవేత్త, దళితసేన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొల్లమాల అప్పారావు అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలో యాచిస్తున్న అభాగ్యులకు గుడ్లు, రొట్టె, పాలు అందజేశారు. ఈ సందర్భంగా గొల్లమాల అప్పారావు మాట్లాడుతూ తానుచేస్తున్న సేవా కార్యక్రమాల్లో అన్నదానం అనేది తన మనస్సుకు ఎంతో సంతృప్తిని స్తుందన్నారు. దళితుల అభ్యున్నతితో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పుచ్చ కామేశ్వరరావు, సిటి సెక్రటరీ పట్నాల ఝాన్సీ, ఉపాధ్యక్షుడు తాటిపూడి సీతారాం, నగర మహిళా కన్వీనర్ గొల్లమాల మీనా తదితర ప్రతినిధులు పాల్గొన్నారు

## భద్రతా ఏర్పాట్లపై డిఆర్ఎం పర్యవేక్షణ

### విశాఖలో భద్రతపై ప్రత్యేక సదస్సు



జ్ఞానాపురం, జూలై 6, ప్రభాతవార్త

వాల్తేరు డివిజన్ పరిధిలో డిఆర్ఎం అనూప్ సత్‌పతి ప్రత్యేకంగా భద్రతా పర్యటన నిర్వహించారు. దీనిలో భాగంగా విశాఖలో ఉన్న రూట్ రిలే ఇంటర్‌లాకింగ్ (ఆర్ఆర్ఐ) కేబిన్‌ను పర్యటించి దానిలోని టెలికం ఇన్‌స్టాలేషన్, సిగ్నలింగ్ వ్యవస్థలను పరిశీలన చేశారు. ప్యానల్ బోర్డులు, సర్క్యూటింగ్ ప్రాంతాలు, జంక్షన్ బాక్స్‌లు, గుమీటీస్, యాక్సియల్ కౌంటర్ గదులు ఆయన పర్యవేక్షించారు. దీనిలో భాగంగా రైల్వేల్లో తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లపై డిఆర్ఎం సదస్సును నిర్వహించారు. డిఆర్ఎం కార్యాలయంలో గురువారం నిర్వహించిన సదస్సులో రైల్వేల్లో భద్రతా ఏర్పాట్లపై అత్యంత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులు అవగాహనలేని పనులు నిర్వహించడం, నిర్లక్ష్యంగా విదుల్లో వ్యవహరించడం, సిగ్నల్స్ ద్వారా వచ్చే ఆలారం, సాంకేతాలను నిర్లక్ష్యంగా తీసుకోవడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని డిఆర్ఎం పేర్కొన్నారు. షార్ట్‌కట్ మెథడ్స్ అత్యంత ప్రమాదకరమన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఎం సూపర్‌వైజర్లు, పీల్డ్ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. అక్కడ నెలకొన్న పరిస్తితులు, వాటి ప్రబావాలపై ఆయన సుదీర్ఘంగా మంతనాలు జరిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్లు (కోఆర్డినేషన్); సీనియర్ సేఫ్టీ ఆఫీసర్, సిగ్నలింగ్, టెలికం ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ 2023-24 సంవత్సరానికి కొత్త బృందం



విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ వైజాగ్ 2023-24 సంవత్స రానికి కొత్త బృందాన్ని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ దత్తా సుబ్బారావు గౌరవ అతిధిగా ఎలెక్ట్ చేసిన గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు ఏర్పాటు చేశారు. వైజాగ్ డైమండ్స్ వీలైనన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి రోటరీ జెండాను ఉన్నతంగా నిలుపుతామని నూతన అధ్యక్షుడు శశిజైస్వాల్ అన్నారు. కార్యదర్శి నీరజ, కోశాధికారి కామేశ్వరరావు, ఇతర బోర్డు సభ్యులు కూడా చేరారు. జిల్లా పాలానాధికారి దాత్తా సుబ్బారావు గతేడాది క్లబ్ పనీతీరును మెచ్చుకుని ఈ ఏడాది మరింత మెరుగైన ప్రదర్శన చేయాలని సూచించారు. రోటరీ మన సోషల్ నెట్‌వర్క్‌ను కూడా విస్తరిస్తుంది, జీవితకాల స్నేహితులను తీసుకువస్తుందని గవర్నర్ ఎలెక్ట్ వెంకటేశ్వరరావు అన్నారు. మాజీ ప్రసిడెంట్ జి రాంబాబు గతేడాదిలో చేసిన కార్యక్రమాలను వివరించారు. 8మంది కొత్త సభ్యులు క్లబ్‌లోకి ప్రవేశించారు. ఆర్‌టిఎన్ వినిత్‌కుమార్ జైన్ 1000 యుఎస్‌డి ఇతర సభ్యులు కలిసి1 600 యుఎస్‌డి విరాళం ఇచ్చారు. అసిస్టెంట్ గవర్నర్ కిరణ్‌కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి కెప్టెన్ కాళీప్రసాద్, డిఆర్ఎఫ్‌సి రాజేశ్వర ప్రసాద్, ఏడిఆర్ఎఫ్‌సి దొరబాబు, ఆర్‌టిఎన్ ఎస్ రమేష్, నగేష్, ఇతర సభ్యులు ఇతర అతిధులు సంస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జర్మనీలో 34వేల మంది భారతీయ విద్యార్థులు

### గీతంలో జర్మనీ కాన్సులేట్ జనరల్ మిఛెల్లా కుచ్‌లర్



రుషికొండ, జూలై 6, ప్రభాతవార్త

జర్మనీలో ఉన్నత విద్యాభ్యాసానికి వస్తున్న భారతీయ విద్యార్థుల సంఖ్య క్రమేపి పెరుగుతోందని తాజా గణాంకాల ప్రకారం 34వేల మంది భారతీయ విద్యార్థులు జర్మనీ విశ్వవిద్యాలయాలలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని చైనా తరువాత అత్యధిక సంఖ్యలో ఉన్నది భారతీయ విద్యార్థులే అని జర్మనీ కాన్సుటేల్ జనరల్ మిఛెల్లా కుచ్‌లర్ వెల్లడించారు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించిన ఆమె వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం ఇతర అధికారులతో సమావేశం అయ్యారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత్ జర్మనీ దేశాల మధ్య సుదీర్ఘకాలం నుంచి బలమైన సంబంధాలు ఉన్నాయని ముఖ్యంగా ప్రభుత్వాల మధ్య సాంకేతిక రంగంలో ద్వైపాక్షిక ఒప్పందాలు పరస్పర సహకారం కొనసాగుతున్నాయని తెలిపారు. జర్మనీ విశ్వవిద్యాలయాల నుంచి ప్రొఫెసర్ లు భారతీయ విశ్వవిద్యాలయాలను సందర్శించడం బోధన పరిశోధనలలో పాలు పంచుకోవడం జరుగుతోందన్నారు జర్మనీలో విద్యాభ్యాసం చేయడానికి ముందుకు వచ్చేవారు కొద్దిపాటి జర్మన్ భాషను తెలుసుకుని ఉండటం స్థానికంగా నివశించడానికి ఉపయోగపడుతుందన్నారు. జర్మనీలో ఉన్నత విద్య పూర్తి చేశాక స్థానికంగా ఉద్యోగ ప్రయత్నం చేయాడానికి 18నెలల గడువు ఇస్తామన్నారు. భారతీయ విద్యార్థులకు అందించే స్కాలర్‌సిఫ్ వివరాల కోసం తమ వెబ్‌సైట్ చూడవచ్చునన్నారు. కార్యక్రమంలో గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధికారులు డాక్టర్ ఉమాదేవి, శ్రీరామ్, అదర్ కెరీర్ ఆప్షన్స్ డిప్యూట ఈడైరెక్టర్ డాక్టర్ బి రవికాంత్ తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశనిర్దేశం చేశారు. జర్మన్ కాన్సులేట్ చైన్నై కార్యాలయం అధికారులు పాల్గొన్నారు కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ, గీతం ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జయశంకర్‌వారియర్ గీతం రిజిస్ట్రార్ ప్రొ. డి గుణశేఖరన్ రీసెర్చి విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ రాజాపప్పు తదితరులు పాల్గొన్నారు.


**यूनियन बैंक / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ద్వారకానగర్-2 బ్రాంచ్ (01061), డోర్ నెం. 47-14-1, సాయి కమర్షియల్ సెంటర్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016. ఫోన్ నెంబర్: 0891-2546753, 754, ఇ-మెయిల్ ఐడి: ubin0801062@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :

(1) శ్రీమతి గండేపల్లి లక్ష్మి, భర్త: గండేపల్లి శ్రీనివాస్ రావు, డోర్ నెం.8-65, నాయుడు తోట, వేపగుంట, క్రిష్టియన్ వర్షిప్ సెంటర్ ఎదురు లైను, హౌస్ ఆఫ్ స్క్రాప్ డీలర్ (పాత సీసాలు) ఎదురు, విశాఖపట్నం-530027. (2) శ్రీ గండేపల్లి శ్రీనివాసరావు, తండ్రి: గండేపల్లి కన్నయ్య, డోర్ నెం.8-65, నాయుడు తోట, వేపగుంట, క్రిష్టియన్ వర్షిప్ సెంటర్ ఎదురు లైను, హౌస్ ఆఫ్ స్క్రాప్ డీలర్ (పాత సీసాలు) ఎదురు, విశాఖపట్నం-530027.

డియర్ సర్ / మేడమ్

విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ద్వారకానగర్-2 బ్రాంచ్ నందలి శ్రీమతి గండేపల్లి లక్ష్మి, భర్త: గండేపల్లి శ్రీనివాస్ రావు అనే పేరు గల లోన్‌ఖాతా తేది 28.04.2023న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 30.05.2023 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 1,66,273.39 పై. (అక్షరాల ఒక లక్షా అరవై ఆరు వేల రెండు వందల డెబ్బై మూడు రూపాయలు మరియు ముప్పై తొమ్మిది పైసలు) మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | అకౌంట్ నెం. | ది.30/05/2023 నాటికి బకాయి | వర్తించని వడ్డీ | మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|---|
| CHOME | 560631000176894 | రూ. 1,61,401.39 పై. | రూ.4,872/- | రూ. 1,66,273.39 పై. |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ. 1,66,273.39 పై. (అక్షరాల ఒక లక్షా అరవై ఆరు వేల రెండు వందల డెబ్బై మూడు రూపాయలు మరియు ముప్పై తొమ్మిది పైసలు) మరియు తేది 31.05.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

**షెడ్యూలు ఎ / ప్రోపర్టీ పార్ట్ 1 :** విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, వేపగుంట గ్రామంలోని పట్టా నెం.43, ఎస్.నెం.87 క్రింద గోపాలపట్నం సబ్-రిజిస్ట్రార్‌లోని శ్రీమతి గండేపల్లి లక్ష్మి, భర్త: శ్రీ గండేపల్లి శ్రీనివాస్ రావు (గోపాలపట్నం యస్ఆర్ఓలో ది.12.08.1998న రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం.2528/1998)కు చెందిన 62 1/2 చ॥గ॥ ల (మొత్తం 125 చ॥గ॥ లోని) విస్తీర్ణము గల భూమి మరియు అందులోని భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: మసపురం చంద్రశేఖర్ రావు యొక్క స్థలం, దక్షిణం: 15 అ.ల రోడ్డు, పడమర: ఏకరాజమ్మ యొక్క స్థలం, ఉత్తరం: విక్రేత యొక్క మిగిలిన స్థలం.

**షెడ్యూలు బి/ ప్రోపర్టీ పార్ట్ 2 :** విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, వేపగుంట గ్రామంలోని పట్టా నెం.43, ఎస్.నెం.87 క్రింద గోపాలపట్నం సబ్-రిజిస్ట్రార్‌లోని శ్రీమతి గండేపల్లి లక్ష్మి, భర్త: శ్రీ గండేపల్లి శ్రీనివాస్ రావు (గోపాలపట్నం యస్ఆర్ఓలో ది.20.10.1996న రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం.3105/1996)కు చెందిన 62 1/2 చ॥గ॥ ల (మొత్తం 125 చ॥గ॥ లోని మిగిలిన ఆస్తి) విస్తీర్ణము గల భూమి మరియు అందులోని భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: 3 అ.ల ఉమ్మడి దారి, దక్షిణం: కొట్యాడ అప్పల రాజుకి చెందిన స్థలం, పడమర: ఏకరాజమ్మ యొక్క స్థలం, ఉత్తరం: పాడి అనసూయమ్మ యొక్క స్థలం.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.

3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది : 30.05.2023, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## మధురవాడ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జూలై 6, ప్రభాతవార్త

జూలై 7న శుక్రవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు 33/11కెవి మధురవాడ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల నిమిత్తం మధురవాడ, శివశక్తినగర్, ఆర్టీసీ కాలనీ, నగరంపాలెం, మల్లయ్య పాలెం, చంద్రం పాలెం, రేవల్ల పాలెం, దుర్గానగర్, వాంబే కాలనీ, స్వతంత్రనగర్, గణేష్ నగర్, సాయిప్రియ లేఅవుట్, వల్లీనగర్, దుర్గానగర్, వుడా కాలనీ, ఎన్జీఓ కాలనీ, టీచర్స్ లే అవుట్, వైభవ్ నగర్, ప్రశాంతి నగర్, గాయత్రీ కాలేజ్, డిఆర్కె రాజు లే అవుట్, అన్నంరాజు నగర్, రిక్షా కాలనీ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3 విశాఖపట్నం తెలిపారు.

## కోటవురట్లలో ప్రపంచ జూనోసెస్ దినోత్సవం



కోటవురట్ల, జూలై 6, ప్రభాతవార్త

మండలంలో ప్రభుత్వ పశు వైద్యశాల నందు గురువారం ప్రపంచ జూనోసెస్ దినోత్సవం పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.సింహాద్రి అప్పుడు, తంగేడు డా.ఆర్. ప్రతాప్ కుమార్ సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.సింహాద్రి అప్పుడు మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధుల ప్రమాదంపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ జూనోసెస్ డే నిర్వహించబడుతుందని తెలిపారు. వివిధ రకాల వైరస్ల వల్ల సంక్రమిస్తున్న వ్యాధులను అరికట్ట డానికి, జంతువుల నుండి మానవులకు జంతువులతో ప్రత్యక్ష లేదా పరోక్ష తాకిడి వలన వచ్చే వ్యాధుల మీద అవగాహన కల్పించారు. ఆధునిక సమాజంలో ప్రతి ఇంటిలోనూ పెంపుడు జంతువులు కనిపిస్తున్నాయని పెంపుడు జంతువులతో ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా లేకుంటే మన ప్రాణాలకు ముప్పు ఉందని డా.ఆర్.ప్రతాప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పశువైద్యశాల నందు 50 శునకాలకు రాబిస్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల డా.ఆర్.సింహాద్రి అప్పుడు, తంగేడు డా.ఆర్.ప్రతాప్ కుమార్, పశు వైద్యశాల అసిస్టెంట్ శ్రీను, పశు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం వేలం



కోటవురట్ల, జూలై 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల రేషన్ బియ్యం గోదాము వద్ద సిక్స్ ఏ కేసులలో పట్టుబడిన రేషన్ బియ్యాన్ని గురువారం సిఏస్డిటి నాయుడు, డిప్యూటీ తహశీల్దార్ సోమశేఖర్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఈ వేలంలో 143.22 క్వింటాళ్ల బియ్యం వేలం వేయగా కేజీ 30 చొప్పున 4 లక్షల 29 వేలకు ఎంబీ పట్నానికి చెందిన దుర్గా ట్రేడర్స్ యజమాని వెంకటేశ్వరరావు వేలంలో పాడి సొంతం చేసుకున్నారు. ఒక దశలో పాట దారులందరూ సిండికేట్ గా ఏర్పడి తక్కువ ధరకు పాడాలని నిర్ణయించుకున్నారు. కానీ కొందరు వారితో కలవకపోవడంతో వేలం ద్వారా ప్రభుత్వానికి అధిక ధర లభించినట్లయింది.

## పేద ప్రజలకు జగనన్న సురక్ష పథకం ఎంతో మేలు : ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ




హుకుంపేట, జూలై 6, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గురువారం మండలంలోని గడిపించమండ, గూడా సచివాలయ కేంద్రంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో గడికించమండ సచివాలయంలో 1625 గూడాలు 743 ద్రవపత్రాలు గిరిజనులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సమస్యలు తెలుసుకుని జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజల వద్దకు నేరుగా వివిధ రకాల పత్రాలు అందాలని ధ్యేయంతో ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. అధికారులు జాప్యం కార్యాలయాల చుట్టూ తిరిగి ధృవపత్రాలు తీసుకొనడంలో ఎంతో జాప్యం జరుగుతుందని సరైన సమయంలో పత్రాలు రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు తీరడంలో ఎన్నో ఇబ్బందులు తలెత్తుతుందని తెలిపారు. ఇటువంటి సమస్యలపై దృష్టి సారించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ బృహత్తర పథకం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈ సురక్ష పథకం కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, జనన మరణ ధృవీకరణ పత్రాలు, మ్యుటేషన్, రేషన్ కార్డులు మార్పిడి వంటి 13 రకాల ధృవపత్రాలు ఈ కార్యక్రమం ద్వారా పొందవచ్చు అన్నారు. పేద ప్రజలకు కాలయాపన లేకుండా క్షణాలలో అధికారులు ప్రజలకు అందించే విధంగా ఇటువంటి కార్యక్రమం ఎంతో లాభదాయకంగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రేగం మత్స్యలింగం, వైస్ ఎంపీపీ ఓంటూబు ప్రియాంక, ఎంపీడీవో వెంకటరావు, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, బాలచంద్రామణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీ.శే.మొకర నారాయణరావు వర్ధంతి



భీమునిపట్నం, జూలై 6, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద వున్న క్రీ.శే.మొకర నారాయణరావు 11వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమిలి నాగవంశీయుల ఆరు వీధి కుల పెద్దలు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర నాగవంశీయుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు మాట్లాడుతూ మొకర నారాయణరావు కులమతాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకొని మహా వ్యక్తిఅని అన్నారు. కులం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పాటుపడిన వ్యక్తి అన్నారు. పురపాలక సంఘ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వుడా డైరెక్టర్గా ఎన్నో పదవులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షులు కంటుభుక్త రామా నాయుడు, కుల పెద్దలు కంటుభుక్త ముత్యాలరావు, గాడు సన్యాసి నాయుడు, లచ్చుబుగత ఆదినారాయణ, సంకురుభుక్త జోగారావు, కనకల అప్పల నాయుడు, కాళ్ళ శ్రీనివాసరావు, కాళ్ళ శివ, సుంకర లక్ష్మణ రావు, గాడు ఆనంద్, కొనే ప్రజాభక్త పాల రావు, కంటు భుక్త శ్రీనివాసరావు, సంకురభుక్త రమేష్, రవి, చిలక రమణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 10, 11న జరిగే 36గం. నిరసనను విజయవంతం చేయండి



అరకులోయ,జూలై 6, ప్రభాతవార్త

అంగన్వాడి డిమాండ్లు పరిష్కారంకై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ ముందు ఈనెల 10, 11వ తేదీల్లో పెద్ద ఎత్తున 36గం.లు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాంగి వెంకటలక్ష్మి తెలిపారు. గురువారం అరకులోయ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం, గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగన్ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. తక్షణమే తెలంగాణ కంటే వేతనాలు పెంచుతామనే హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలన్నారు. ఐసిడిఎస్కు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తగ్గించి నిర్వీర్యం చేయాలనే కుట్రను తిప్పికొట్టాలని అన్నారు. 36గం.లు నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున వర్కర్లు, హెల్పర్లు మినీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు వంజన, భవాని, సీత, లలిత, తదితరులు పాల్గొన్నారు.






మండలంలోని దేవవరంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న వైకాపా నేత వీసం రామకృష్ణ, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఉప తహశీల్దార్ నీరజలు మాట్లాడుతున్న దృశ్యం. సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి, నరసింహమూర్తి, దండు బలరామరాజు, అంగరాజు రాము రాజు, చంటి రాజులు ఉన్నారు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు



అరకులోయ, జూలై 6, ప్రభాతవార్త

ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక ప్రాంతీయ పశువైద్యశాల వద్ద పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా 106 పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా పెంపుడు కుక్కల యజమానులకు, జంతువుల నుంచి మనుషులకు సోకే జూనోటిక్ వ్యాధులు, ముఖ్యంగా రేబిస్ వ్యాధి గురించి తెలియజేశామన్నారు. అత్యంత ప్రమాదకరమైన వ్యాధని, ఈ వ్యాధికి చికిత్స లేదని, కుక్క కరిచినా ఒకటవ రోజు, మూడవ రోజు, ఏడవ రోజు, పద్నాలుగవ రోజు, ఇరవై ఎనిమిదవ రోజు మొత్తం ఐదు డోసుల రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించవలసి ఉంటుందని తెలిపినట్లు చెప్పారు. కుక్కలు పెంచుకొనే వారు ప్రతి ఏటా విధిగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు కుక్కలకు వేయించాలని తెలిపారు. వ్యాధి సోకకుండా తగు జాగ్రతలు తీసుకోవాలి, జూనోటిక్ వ్యాధులపై అవగాహన పెంచుకొని, అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించినట్లు చెప్పారు. రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ప్రాంతీయ పశువైద్య శాల, అరకువేలీలో అందుబాటులో ఉన్నాయని, పెంపుడు కుక్కలు కలిగిన యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాశీపట్నం, అనంతగిరి, డుంబ్రిగుడ, కించుమండ పశు వైద్యధికారులు డా.గణేశ్వరరావు, డా.సందీప్, డా.గౌతమ్, డా.రాజశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సంబరం.. ఘనంగా సత్తెమ్మతల్లి జాతర



నక్కపల్లి, జూలై 6, ప్రభాతవార్త

మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామంలో కొలువైయున్న సత్తెమ్మతల్లి జాతర మహోత్సవ గురువారం వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా జరిగింది. చింతలపాటి రాజవంశీయుల ఇలవేల్పు ఆరాధ్యదైవంగా, భక్తుల పాలిట కొంగు బంగారంగా గత ఎనిమిది దశాబ్దాలుగా సత్తెమ్మతల్లి అమ్మ వారు నిత్య నీరాజనాలందు కొంటున్నారు. ప్రతి ఏడాది ఆషాడమాసంలో తొలి ఏకాదశి తర్వాత వచ్చిన ఈ గురువారం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో కోస్తాంధ్ర నలుమూలల నుండి వేలాది భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. తప్పెటగుళ్ళు, మేళ తాళాలతో అమ్మవారి ఊరేగింపు తదితర సాంస్కృతిక, వినోద కార్యక్రమాలలో జాతర మహోత్సవం ఆద్యంతమూ ఆనంద పారవశ్యంతో భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. ఉత్సవ నిర్వహణలోను, ప్రసాద వితరణ, మంచి నీరు వంటి సదుపాయాలను కల్పించడంలో చిన్న దొడ్డిగల్లు సత్తెమ్మతల్లి ఆలయ కమిటీ యువ సేవాబృందం సేవలు, అందించిన తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ ప్రధాన నిర్వాహకులు నడింపల్లి సూర్యనారాయణ రాజు( రాజబాబు) నేత్రుత్వంలో జరిగిన ఈ వేడుకల్లో కాకర్లపూడి వెంకట విజయ గోపాల రాజు (మురళి), ప్రవీణ్, చింతలపాటి శ్రీనివాస రాజు, వాకర్స్ ఇంటర్నేర్నేషనల్ చైర్ పర్సన్ చింతలపాటి వంశీ కృష్ణ వర్మ గొట్టుముక్కల జగన్నాథ రాజు (వినయ్), చింతలపాటి రామకృష్ణ రాజు, మిత్ర, పిన్నమరాజు శేషు వర్మ, తదితరులు పాల్గొని తమ సహకారం అందించారు. ఉత్సవంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శిరీష బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నాడు-నేడు పనులపై సమీక్ష సమావేశం



ఎస్.రాయవరం, జూలై 6, ప్రభాతవార్త

నాడు నేడు పనుల్లో ఎటువంటి అలసత్వం లేకుండా త్వరతగతిన సకాలంలో పనులు పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకటలక్ష్మి ఆదేశించారు. గురువారం మండలంలోని ధర్మవరం అగ్రహారంలో జరిగిన పాయకరావు పేట నియోజకవర్గ స్థాయిలో నాలుగు మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులతో జరిగిన నాడు-నేడు పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 31 తేదీ లోపు నాడు నేడు పనులు పూర్తికావాలని, ఆయా మండలాల్లో గల పాఠశాలల యొక్క మరమ్మత్తులు, నూతన భవనాల నిర్మాణం తదితర కార్యక్రమాలను నిర్ణిత సమయంలోగా పూర్తి చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే పై అధికారులకు తెలపాలని, అలాగే జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ, చైల్డ్ ఇన్ఫో అనగా పిల్లల హాజరు ఆన్లైన్ చేయడం వంటి తదితర కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.రవిబాబు, ఎస్ఎస్సీ ఈఈ, డిఈలు, ఎస్.రాయవరం మండల విద్యాశాఖాధికారులు అప్పారావు, మూర్తి, నాలుగు మండలాల విద్యాశాఖధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు దార్లపూడి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలుపుదల



ఎస్.రాయవరం, జూలై 6, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలంలోని 33/11 కెవి కొరుప్రోలు సెక్షన్, దార్లపూడి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ డి గోపి తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం దార్లపూడి సబ్ స్టేషన్లోని దార్లపూడి, షుగర్ ఫ్యాక్టరీ, చినగుమ్ములూరు ఫీడర్లలో నేడు అనగా శుక్రవారం ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయమేర్పడుతుందని ఏఈ బి.గోపి తెలిపారు. అనకాపల్లి డివిజనల్ ఇంజనీరు కె.రాజశేఖర్ ఆదేశాల మేరకు దార్లపూడి, షుగర్ ఫ్యాక్టరీ, చినగుమ్ములూరు ఫీడర్లలో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నామని ఆయన తెలిపారు.

## అరకులోయలో తాపీ మేస్త్రిలతో సాగర్ సిమెంట్ కంపెనీ సమావేశం



అరకులోయ, జూలై 6, ప్రభాతవార్త

అరకులోయ ప్రైవేట్ అతిథి గృహంలో గురువారం సాగర్ సిమెంట్ సంస్థ స్థానిక తాపీ మేస్త్రీలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాగర్ సిమెంట్ కంపెనీ మేనేజర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సాగర్ సిమెంట్ తయారీ గురించి, దానిలో ఉన్న రకాలు గురించి వివరించారు. అలాగే అరకు నుంచి వేసే హైవే నిర్మాణం, పాడేరులోని ఆసుపత్రి నిర్మాణం లోనూ సాగర్ సిమెంట్ను వినియోగిస్తున్నట్లు తెలియజేశారు. సాగర్ సిమెంట్కి మొత్తం ఆరు ప్లాంట్లు ఉన్నాయని, ఈ 6 ప్లాంట్ల్లో కలిసి సుమారు 6లక్షల బస్తాలు రోజుకి ప్రొడ్యూస్ చేస్తున్నారన్నారు. దీంట్లో ఓపిసి, పిపిసి, పిఎస్సి, సిమెంట్ తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపిసి, స్లాగ్ సిమెంట్ల గురించి వివరంగా తెలియజేసి, దానివల్ల ఉపయోగాలు కూడా అందరికీ అర్థం అయ్యేటట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సాగర్ సిమెంట్స్ టెక్నికల్ ఇంజనీర్ జగదీష్, పరశురామ రాజు, స్థానిక తాపీ మేస్త్రీలు, సాగర్ సిమెంట్ డీలర్లు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



అరకులోయ, జూలై 6, ప్రభాతవార్త

2024లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని బిజెపి జిల్లా ఇన్చార్జి పరశురాం రాజు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ఓ ప్రైవేటు అతిథి గృహంలో పార్టీ అరకులోని నియోజకవర్గ కన్వీనర్ బిశాయి ధర్మరాజు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. అలాగే చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, 6 మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, వేమన, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### జూలై 7న విశాఖలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే

## 24గం.ల దీక్షలను జయప్రదం చేయండి



నర్సీపట్నం, జూలై 6, ప్రభాతవార్త

జూలై 7న విశాఖ జివిఎంసి వద్ద సిపిఎం పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శులు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 24 గంటల దీక్షలను చేపడుతున్నారని, ఈ దీక్షలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు కోరారు. ఈ దీక్షలకు సంబంధించిన పోస్టర్లను గురువారం నర్సీపట్నంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిగర్ల రాజు మాట్లాడుతూ తెలుగు ప్రజలు, కార్మికుల పోరాటాన్ని బేకా తరం చేసి కేంద్రం ప్రభుత్వం బిజేపి స్టీల్ ప్లాంట్ స్థలాలను, భవనాలను ముక్కలు చేసి అమ్మదలిచిందన్నారు. మరో పక్క స్టీల్ ప్లాంటుకు అవసరమైన ఇనుప గనుల లీజులంటూ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. అధికారం, అక్రమ కేసులకు బయపడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బంగారు బాతు వంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు బిజేపితో చేతులు కలిపారన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ లేకుంటే కష్టకాలంలో దేశంలో ఉన్నా కరోనా రోగులకు ఆక్సిజన్ అందేదా? ఈ దేశానికి, రాష్ట్రానికి వేల కోట్లు రూపాయిలు పన్నులు ఎలా వస్తాయన్నారు. ఈ కేంద్రం ప్రభుత్వం కట్టిన కొత్త పార్లమెంటుకు అరువేల టన్నుల ఇనుమును అందించింది విశాఖ స్టీల్ ప్లాంట్ కదా అని ప్రశ్నించారు. కావున స్టీల్ ప్లాంట్ను తెలుగు ప్రజలే కాడు కోవాలన్నారు. ఇంత ఘోరం జరుగుతుంటే రాష్ట్రంలో ఎంపీలు చేతులు ముడుచుకూర్చున్నారన్నారు. కనీసం కార్మికల పోరాటాన్నికి అండగా నిలవలేని పరిస్థితి ఉందన్నారు. కావున ఈ కార్యక్రమం జయప్రదంకు ప్రజలు కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయుకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, అప్పారావు పాల్గొన్నారు.

## మాకూ జగనన్న చేదోడు పథకం వర్తింపజేయండి

### ఎమ్మెల్యే గణేష్కు మక్కా మదీనా కత్తెర పాన యూనియన్ వినతిపత్రం



నర్సీపట్నం, జూలై 6, ప్రభాతవార్త

రాష్ట్రంలో కరోనా మహమ్మారి కారణంగా జీవనోపాధి కోల్పోయిన చేతివృత్తుల వారికి అందిస్తున్న జగనన్న చేదోడు పథకాన్ని తమకూ వర్తింపజేయాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని డివిజన్ మక్కా మదీనా కత్తెర పాన యూనియన్ సభ్యులు గురువారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్కు వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే దీనిపై సానుకూలంగా స్పందించారు. ఇది రాష్ట్ర స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిన అంశమని, ఈ విషయాన్ని తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు షేక్ బడే సాహెబ్ మాట్లాడుతూ తాము పూర్వం నుండి చేతి వృత్తులపైన ఆధారపడి జీవిస్తున్నామని, కత్తెర్లు సాన పట్టడం, రేకు పనిముట్లు తయారు చేయడం వంటి పనులు చేసుకుంటూ, వచ్చే అరకొర ఆదాయంతోనే జీవిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇతర చేతివృత్తుల వారికి ఏదో రూపేనా ఆర్థిక సహాయం అందిస్తుందని, తమ వృత్తిని ప్రభుత్వం ఇప్పటికీ పరిగణనలోనికి తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమను గుర్తించి తమకు జగనన్న చేదోడు పథకాన్ని వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ యూనియన్ సభ్యులు షేక్- మస్తాన్, షేక్ సకీర్ సాహెబ్, షేక్ ఇమామ్ సాహెబ్, షేక్ రెహమాన్, షేక్ లాలూ తదితరులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజనులపై మూత్ర విసర్జన చేసే సమాజంలో ఉండటం సిగ్గుచేటు

### మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి



నర్సీపట్నం, జూలై 6, ప్రభాతవార్త

దళిత, గిరిజనులపై మూత్ర విసర్జన చేసే సమాజంలో ఉండడం సిగ్గుచేటని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి అన్నారు. గురువారం ఆమె తన నివాసంలో అన్న జిఎస్ఆర్తో కలిసి బాబు జగజీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివక్షకు గురిచేసి, బహిరంగంగా అవమానించి, కాళ్ళు కడిగి సన్మానం చేయడం ద్వారా వివక్ష అనే భావన తొలగిపోదన్నారు. నేటికీ కూడా మనువాదులు ఉండే సమాజంలో ఉన్నామనే భావనను ప్రతిసారి ఏదో ఒక ఘటన ద్వారా గుర్తు చేస్తూనే ఉన్నారన్నారు. ఇకనైనా దళిత గిరిజనులు ఏకమై చదువుపై దృష్టి కేంద్రీకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జూలై 6, ప్రభాతవార్త

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గురువారం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వర్షం పడుతున్నా లెక్క చేయకుండా ఎమ్మెల్యే ప్రతీ ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, పార్టీలు చూడకుండా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలుతో ప్రభుత్వ పనితీరును అర్థం చేసుకోవచ్చునన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 12వ వార్డులో సుమారు రూ.1.50కోట్లు అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ తమరాన అప్పలనాయుడు, కమిషనర్ కనకారావు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, అయ్యరక కార్పోరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, కోఆప్షన్ మెంబర్ షేక్ రోజా, కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నంతో పాటు వైసిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తి స్థాయిలో విత్తనాలు పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలం

### జనసేన నియోజకవర్గ ఇన్చార్జి వీరసూర్యచంద్ర



నర్సీపట్నం, జూలై 6, ప్రభాతవార్త

రైతులకు పూర్తి స్థాయిలో వరి విత్తనాలు పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం. ఘోరంగా విఫలమైందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి రాజాన వీరసూర్యచంద్ర ఎద్దేవా చేశారు. గురువారం ఆయన నర్సీపట్నంలో ఆ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మాది రైతు ప్రభుత్వమని డబ్బాలు కొట్టుకునే నర్సీపట్నం ఎమ్మెల్యే ఇప్పటి వరకూ నాతవరం, మాకవరపాలెం, గొలుగొండ మండలాల్లో రైతులకు విత్తనాలు ఇవ్వకపోవడం. దురదృష్టకరమన్నారు. ఏడాదికి ఎంత విత్తనాలు అవసరం అవుతుందో ఏపీ సీడ్స్ ఎండికి తెలియదా లేక మొద్దు నిద్ర పోతున్నారా అని ప్రశ్నించారు. రైతులకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఎండి ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదని దుయ్యబట్టారు. తాము రైతుల కోసం ఎంతో చేస్తున్నామని చెప్పుకుంటే నేటి పాలకులు రైతులకు అవసరమైన పూర్తి స్థాయి విత్తనాలు పంపిణీ చేయకపోవడం సరైంది కాదన్నారు. గత 20 రోజులుగా రైతుల దగ్గర డబ్బులు తీసుకుని ఈరోజుకీ విత్తనాల ఇవ్వలేదంటే. ఈ ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం కాదా, స్థానిక ఎమ్మెల్యే తన నియోజకవర్గానికి అవసరమైన విత్తనాలు రప్పించడంలో విఫలమయ్యారన్నారు. తగినంత స్టాకు మా దగ్గర లేదని ఏపీ సీడ్స్ ఎండి చెబుతున్నారని, అలాంటప్పుడు రైతుల వద్ద ముందస్తుగా డబ్బులు తీసుకోవడం ఏంటన్నారు. దీనిపై ఏపీ సీడ్స్ చైర్మన్ పట్టించుకోలేదన్నారు. వ్యవసాయశాఖ మంత్రి ఏమి చేస్తున్నారని ప్రశ్నించాడు. ఇప్పటికైనా రెండు రోజుల్లో రైతులకు అవసరమైన విత్తనాలు పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని, లేదంటే కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, 2వ వార్డు ఇన్చార్జ్ మొండం శివ, గొలుగొండ మండల నాయకులు డాక్టర్ నారాయణరావు, వీసం వెంకటేష్, బోడెపు తాతబాబు, మాకిరెడ్డి వెంకటరమణ, కర్రి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఇన్చార్జ్ డ్రగ్స్ ఇన్స్పెక్టర్గా ఇందిరా భారతి బాధ్యతలు



నర్సీపట్నం, జూలై 6, ప్రభాతవార్త

నర్సీపట్నం ఇన్చార్జ్ డ్రగ్స్ ఇన్స్పెక్టర్గా ఇందిరా భారతి బాధ్యతలు చేపట్టారు ఈమె ప్రస్తుతం అనకాపల్లి డ్రగ్స్ ఇన్స్పెక్టర్గా పూర్తి బాధ్యతలు నిర్వహి స్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం గత నెల నిర్వహించిన బదిలీల్లో భాగంగా ఇప్పటివరకు నర్సీపట్నంలో డ్రగ్స్ ఇన్స్పెక్టర్గా పని చేసిన యుగంధర్ రావు శ్రీకాకుళం జిల్లా టెక్కలి బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో నర్సీపట్నం డ్రగ్స్ ఇన్స్పెక్టర్గా ప్రస్తుతం ఇందిరా భారతి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా నర్సీపట్నం కేంద్రంగా 2014లో ప్రభుత్వం తొలిసారిగా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కార్యాలయం మంజూరు చేసిన సమయంలో ఇందిరా భారతి తొలి డ్రగ్స్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టి మూడేళ్ల పాటు 2017 వరకు ఆమె మచ్చలేని అధికారిణిగా విజయవంతంగా పనిచేశారు.

## పలు అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపనలు



నక్కపల్లి, జూలై 6, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలంలో పలు గ్రామాల్లో అంగన్వాడి రైతు భరోసా కేంద్రాలు కమ్యూనిటీ భవనాలకు శాసనసభ్యులు గొల్ల బాబురావు చేతుల మీదుగా శుక్రవారం శంకుస్థాపన జరగనున్నాయని పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ గురువారం తెలిపారు. నక్కపల్లి పట్నంలో మధ్యాహ్నం మూడు గంటలకు అంగన్వాడి కేంద్రం శంకుస్థాపనతో ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. వెదుళ్ళపాలెం అంగన్వాడి కేంద్రం, చిన్న దొడ్డుగల్లులో అంగన్వాడి కేంద్రం, నెల్లిపూడి, గునిపూడి, డొంకాడ గ్రామాల్లో కమ్యూనిటీ హాళ, దేవవరంలో రైతు భరోసా కేంద్రానికి శంకుస్థాపన చేయనున్నారని రామకృష్ణ తెలిపారు. ఈ ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమాలకు జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని రామకృష్ణ కోరారు.

## కొత్త పాడేరు, పాత పాడేరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు చేసిన ఎంఈఓ రామచంద్రరావు



పాడేరు, జూలై 6, ప్రభాతవార్త

పాడేరు మండలం కొత్త పాడేరు, పాత పాడేరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి ఎస్.రామచంద్రరావు గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థుల హాజరు, మధ్యాహన భోజన పథకం, అమ లు తీరును, నాడు నేడు పనుల ప్రగతి ఎంఈఓ పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు పరిశీలించి, విద్యార్థుల బయోమెట్రిక్ చేయుటలో పాల్గొని తగు సలహాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, నోట్ బుక్, వర్క్ బుక్ దిద్దుటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మధ్యాహన భోజనం అమలులో మంచి నాణ్యత గల ఆహారంతో పాటు ప్రభుత్వం వారు సూచించిన ఆహర పదార్థములు తప్పక పాటించాలని ఎంఈఓ ఆదేశించారు. అదేవిధంగా జగనన్న విద్యా కానుక సరఫరా పూర్తి చేయాలనీ, పాఠ్యాంశములు, సకాలంలో అనగా నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని తెలిపారు. వీటితో పాటు తరగతి గదులు, మరుగుదొడ్లు, అన్నిం టినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు గొడవ శంకరరావు పాల్గొన్నారు.

# మేయర్ల సదస్సుకు విశాఖ ప్రథమ పౌరురాలు

7వ పేజీ తరువాయి

మేయర్ కార్యాలయం వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. రెండోరోజు 7న శుక్రవారం పర్యావరణ పరిరక్షణకు తాము చేపడుతున్న వివిధ కార్యక్రమాల్ని డెలిగేట్స్ వివరిస్తారు. అర్బన్ డెవలప్‌మెంట్ పరిధిలో మహిళలు యువత, పిల్లల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు సిటీ టూర్ ఉంటుంది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. 8న శనివారం ఉదయం 20 ట్రీ ప్లాంటేషన్, రౌండ్ టేబుల్ సమావేశాలు కూడా ఉంటాయని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. అందువల్ల ఈనెల 9వ తేదీ వరకు మేయర్ విశాఖలో అందుబాట్లో కూడా ఉండరన్నారు.

# నిరుపేదలకు భూమి పంపిణీకి సన్నాహాలు

7వ పేజీ తరువాయి

ఉత్తర్వులు కూడా జారీ చేసిన అని తెలిపారు.

**పిల్లలు ఎత్తు తగ్గుతున్నారు.**

బ్రిటన్‌లో జరిపిన ఒక అధ్యయనం నుంచి షాకింగ్ ఫలితాలు వెలువడ్డాయిని దీనినుంచి ప్రతి ఒక్కరూ చాలా విషయాలు తెలుసుకున్నారు. బ్రిటన్‌లో ఐదేళ్లలోపు పిల్లల సగటు ఎత్తు తగ్గినట్లు బ్రిటన్‌లోని థింక్ ట్యాంక్ ఫుడ్ ఫౌండేషన్ అధ్యయనంలో తేలిందన్నారు. 1285 నాటి 200 దేశాల హైట్ ర్యాంకింగ్‌లో ఈ వయస్సులో ఉన్న బ్రిటిష్ పిల్లలు 89వ స్థానంలో ఉన్నారని చెప్పారు. ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పు వల పిల్లల సగటు ఎత్తు తగ్గిపోయి దుష్ప్రభావాలకు జంక్‌ఫుడ్ ప్రధాన కారణమని ఈ దేశ నిపుణులు చెబుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# స్టీల్‌ప్లాంట్‌లో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమ 4.0పై ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కేంద్రం ప్రారంభించిన అతుల్‌భట్

7వ పేజీ తరువాయి

రిష్క్ సిఐఈ ద్వారా కవర్ చేయబడుతుందన్నారు. స్టేపీ నుంచి మౌలిక సదుపాయాల వరంగా బ్యాకప్ మద్దతు ఏయు అండ్ ఐఐఎం-వి నుంచి అకడమిక్ సహాయం సాంకేతిక మద్దతు ప్రభుత్వ సంస్థలు నుంచి ఈ కల్పతరు సెంటర్ ద్వారా లభిస్తాయని అతుల్‌భట్ అన్నారు. కేంద్రం నుంచి యునికార్న్ సంస్థలు రాగలవని ఆశిస్తూ రాబోయే దశాబ్దంలో డిజిటల్ గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ ద్వారా భారీ పెట్టుబడితో ఉక్కు సామర్థ్యాన్ని మరో 150 మిలియన్ టన్నులకు పెంచుతుందని అన్నారు. స్టార్టప్ ఉక్కు పరిశ్రమ సమస్యలను సమర్థవంతమైన పరిష్కారాన్ని అందించడం ద్వారా తమ పెట్టుబడులపై రాబడి భారీగా ఉంటుంది. ఉంటుందని ఆయన తెలిపారు. ఏపి రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్కిలిసెట్ ఎవరికీ రెండవది కాదు అని అతుల్‌భట్ అభిప్రాయపడ్డారు. ఈ కేంద్రం ప్రారంభంతో మనముందరం ఉక్కు పరిశ్రమలో డిజిటల్ పరివర్తన కొత్త ప్రయాణాన్ని ప్రారంభించినందకు అతుల్ భట్ తన విశ్వాసం ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుతో వైజాగ్ ఇండస్ట్రీ 4.0 స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చెందుతుంది. ప్రత్యక్ష పరోక్ష ఉత్పత్తి వైజాగ్ ఎకానమీ వృద్ధి చెందుతుంది. మెటిప్లై, స్టెప్, స్టెపినెక్స్ ప్రభుత్వంతో కన్సార్టియంలో రినల్ ఉమ్మడి నిధులతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఏపి ఈ ప్రాజెక్టును చేపట్టింది. ఈ ఇంక్యుబేషన్ సెంటర్ రోబోటిక్స్, డ్రోన్స్ ఏఐ/ఎంఎల్, ఐఐఓటి, ఏఆర్/విఆర్(ఏ1: కృత్రిమ మేధస్సు ఎంఎల్ మెషిన్ లెర్నింగ్ వంటి ప్రయోగశాలలను నిర్వహిస్తోంది.

**ఇండస్ట్రియల్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఏఆర్:**

ఆగ్మెంటెడ్ రియాలిటీ వీఆర్ వర్చువల్ రియాలిటీ) పరిశ్రమ 4.0 టెక్నాలజీలను ఉపయోగించి పరిశ్రమల సమస్యలకు పరిష్కారాలు ఉత్పత్తులు రూపకల్పనకు మద్దతుగా 3డి ప్రింటింగ్ ఈ ప్రాజెక్ట్ రెండు విధాలుగా ప్రత్యేకమైనది ఇది పరిశ్రమ 4.0 సాంకేతికతలతో కూడిన మెటిప్లై కింద మొదటి ఇంక్యుబేషన్ సెంటర్ ఇతర ఇది పిఎస్‌యు సమస్య ప్రకటనలను అందించే బలమైన ప్రభుత్వ రంగ మద్దతుతో మెటిప్లై కింద మొదటి ప్రాజెక్ట్ స్టార్టప్ ఇంక్యుబేషన్ కల్పతరు పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకొని వైజాగ్ చుట్టుపక్కల ఉన్న రినిల్ ఇతర పరిశ్రమల పారిశ్రామిక సమస్యలను ఉత్పత్తులు, పరిష్కారాలను అందించడానికి స్టార్టప్ ప్రోత్సాహించబడతాయి ఇది భారతీయ ఆటోమేషన్ పరిశ్రమలకు పెద్ద ప్రోత్సాహాన్ని ఇస్తుంది ఇది ఎగుమతులను పెంచుతుంది ఆటోమేషన్ పరికరాల దిగుమతులను తగ్గిసు ంది ఇంక్యుబేషన్ సెంటర్ ఎకో సిస్టమ్ లాబొరేటరీలు, స్టార్టప్ ల కోసం సిట్టింగ్ లాబొరేటరీలు స్టార్టప్‌ల కోసం సిట్టింగ్ స్పేస్ స్టార్టప్‌లు మెంటార్‌లు ఇండస్ట్రీయల్ బ్యాంక్, ఇండస్ట్రీ 4.0 టెక్నాలజీలను ఉపయోగించి పరిశ్రమల సమస్యలకు పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో స్టార్టప్ లకు సహాయపడే ఏర్పాటు కలిగి ఉంటుంది. రినిల్ ఇతర పరిశ్రమల నుంచి వచ్చిన సమస్య ప్రకటనలను ఉపయోగించి భారతదేశం అంతటా 175 స్టార్టప్ లను ప్రోత్సహించడం పర్యావరణ వ్యవస్థ లక్ష్యం అని అన్నారు. రినిల్ ఐదు సమస్యల ప్రకటనల కోసం ఐదు స్టార్టప్‌లు 5 స్టార్టప్‌లతో అవగాహన ఒప్పందాలను మార్పుకున్నాయి. సిఎండి అతుల్ భట్, రినిల్ అనిల్‌కుమార్ సిఈఓ, ఏపి ఇన్నోవేషన్ సొసైటీ గవర్నమెంట్ ఏపికి చెందిన వి కృష్ణమోహన్, రిజిస్ట్రార్ ఆంధ్రా యూనివర్సిటీ సివిడి రాంప్రసాద్, జ్యూరిక్టరీకల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్)ఐఎం వైజాగ్ లోటస్ వైరెలెస్ వంటి కల్పతరు సిఐఈ భాగస్వాములతో కూడా అవగాహన ఒప్పందాలు మార్పిడి చేయబడ్డాయి. అనిల్‌కుమార్ సిఈఓ ఏపి ఇన్నోవేషన్ సొసైటీ ప్రభుత్వం వివిధ స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో ఏపి స్టార్టప్ ల హోస్ట్ ఐటీ కంపెనీలు అధికారులు రినిల్ హెచ్ఎస్‌ఈ, ఎస్‌టిపిఐ, బిహెచ్ఈఈ, హెచ్‌పిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన సీనియర్ అధికారులు కూడా హాజరయ్యారు. డా. చంద్రశేఖర్, జిఎం, రినిల్ సభకు స్వాగతం పలికారు.

# రాబోయే రుతుపవనాల దృష్ట్యా ముందస్తు చర్యలపై దృష్టి సారించండి

7వ పేజీ తరువాయి

కాలువలలో వ్యర్థాలను వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రతి జోన్ పరిధిలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి ఆయా వార్డు సచివాలయం పరిధిలోని ప్రజలను అప్రమత్తం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే వర్షాకాలంలో అండర్ బ్రిడ్జిల ప్రాంతాలలో వర్షపు నీరు నిలవ లేకుండా ఎప్పటికప్పుడు మోటార్ల సహాయంతో తొలగించాలని వర్షపు నీరు చేరి ప్రమాదాలు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.

# జాబ్‌కార్డ్ హోల్డర్లందరికీ వంద రోజుల వేతన ఉపాధిని అందించడానికి తగిన షెల్ఫ్ వర్క్స్ ఉండేలా చూసుకోవాలి

7వ పేజీ తరువాయి

నాడు నేడు కింద నిర్మిస్తున్న పనుల పురోగతిపై ఆడిగి తెలుసుకున్నారు. జగనన్నకు చెబుతాం కింద వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించి సంబంధిత పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలింపులో ముద్దాయిలు అరెస్టు

## 308 కేజీల గంజాయి స్వాధీనం -జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



అనకాపల్లి, జూలై 6, ప్రభాతవార్త

గంజాయి అక్రమరవాణా చేసు న్న వ్యక్తుల పట్టుకుని వారివద్ద ఉన్న 308 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుచ్చయ్యపేట ఎస్సైకు అందిన సమాచారం ప్రకారం విజయరామరాజు పేట వద్ద తనిఖీ చేస్తుండగా బాడీ అనుమానాస్పదంగా ఉండడంతో చెక్‌చేయగా 77 ప్యాకెట్లు సుమారు 308 కేజీల గంజాయి పటుటకోవడంజరిగిందన్నారు. దరా ్యప్తులో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు క్రైమ్ ఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో అనకాపల్లి డిఎస్‌పి సుబ్బరాజు పర్యవేక్షణ బుచ్చయ్యపేట ఎస్సై కుమారస్వామి వేగవంతంగా ఏజెన్సీలో గంజాయి సప్లై చేస్తున్న వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఎస్పీ మురళీకృష్ణ అభినందించారు.

# ఉపాధ్యాయుడు కొట్టాడని తండ్రి ఆవేదన



ముంచంగిపుట్టు, జూలై 6, ప్రభాతవార్త

తన కుమార్తెను ఉపాధ్యాయుడు కొట్టాడని తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఫొటోతో కూడిన పోస్టును వాట్సప్ గ్రూపులో పెట్టడంతో ఈ పోస్ట్ వాట్సాప్‌లో హల్‌చల్ చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి వివరాలను సేకరించి పాఠశాలలో విచారణ చూపట్టారు. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయితీ చోట ముక్కిపుట్టు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న కె.సమత అనే విద్యార్థినికి ఉపాధ్యాయులు మందలించి కొట్టారని తండ్రి వాట్సప్‌లో పెట్టాడు. ఈవిషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి గురువారం పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు, విద్యార్థి తండ్రి, పాఠశాల విద్యా కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు. పాపను ఉపాధ్యాయులు కొట్టారని వాట్సప్‌లో వచ్చిందని ఎంత వరకు నిజం అని విచారణ నిర్వహించారు. కొట్టడం నిజమే అని, కానీ ఉపాధ్యాయులపై చర్యలు వద్దని, నా పాపను మందలిస్తే చాలని రానున్న రోజుల్లో కొట్టకుండా చూడాలని తండ్రి విద్యాశాఖ అధికారికి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులను కొట్టి గాయపరచరాదని, కేవలం మందలించే హక్కు మాత్రమే ఉపాధ్యాయులకు ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మల్లిఖార్జున్‌రావు, పాఠశాల చైర్మన్ ప్రసాదరావు, సీఆర్పీ గౌరీ శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్మికుల భద్రతకు పటిష్ట రక్షణ చర్యలు

## జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, జూలై 6, ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని రకాల పరిశ్రమలలో కార్మికుల భద్రతకు సంబంధించిన ముందస్తు రక్షణ చర్యలను పటిష ్టంగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. కర్మాగారాల్లో కార్మికుల భద్రతకు సంబంధించి గురువారం కలెక్టర్ కార్యాయలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 301 పరిశ్రమలలో పారిశ్రామికేతర రంగాలకు చెందిన 95 సంస్థలు మినమా మిగిలిన 206 కర్మాగారాలలో భద్రతకు సంబంధించి అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పటిష్టమైన చర్యలను పూర్తిచేయించాలన్నారు. ఇప్పటికే 186 పరిశ్రమలలో చేపట్టాల్సిన అంశాలను తెలియచేసామని అధికారులు తెలిపారు. భద్రత రక్షణ చర్యలపై ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్లు,అగ్నిమాపక,కాలుష్య నియంత్రణ అధికారులు వారంరోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. డి స్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీటన్నింటిపై తీసుకున్న చర్యలపై యాక్షన్ టేకెన్‌రిపోర్టునువారంరోజుల్లో పంపించాలని జిల్లా కార్మికాధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్‌మేనేజర్‌లను ఆదేశించారు. బాయిలర్ నిర్వహణపై వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని బాయిలర్ను శాఖను ఆదేశించారు. డివిజన్‌స్థాయిలో కూడా సమీక్ష నిర్వహించాలన్నాఉ. ప్రతి కర్మాగారాంలో మాక్‌డ్రిల్ నిర్వహించాలన్నారు. కార్మికుల భద్రత, సంక్షేమంపై యాజమాన్యం దృష్టిపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు ఆంధ్రవిశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్లు సలహాలను తీసుకోవాలన్నారు. అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించేటప్పుడు ఏవిధంగా స్పందించాలనే విషయమై కార్మికులకు శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. కర్మాగారాలకు చెందదిన నోడల్ అధికారి,ముఖ్య అధికారుల ఫోన్‌నెంబర్లు రెవెన్యూ ్య పోలీస్ ఫైర్ శాఖల వద్ద ఉండాలన్నారు. ముఖ్యంగా రియాక్టర్ల వద్దపనిచేసేవారు సంబంధిత అంశంలో విద్యార్హత కల్గిఇన వారై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్మిక అధికారి బుద్దా మునుస్వామి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ త్రినాధ్, ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్, కాలుష్య నియంత్రణ అధికారి, జిల్లా అగ్నిమాపక అధికారి,పరిశ్రమల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జంతువుల నుంచి వ్యాధి సోకకుండా మానవాళి జాగ్రత్తలు తీసుకోవాలి

## వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పి.లావణ్య

అగనంపూడి, జూలై 6, ప్రభాతవార్త




జంతువుల నుంచి వ్యాధి సోకకుండా మానవాళి జాగ్రత్తలు తీసుకోవాలని అగనంపూడి వెటర్నరీ డిస్పెన్సరీలో వరల్డ్ జునోటిక్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ పి.లావణ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధికారకాలు సూక్ష్మజీవి సూక్ష్మాతి సూక్ష్మజీవులు వైరస్‌వరన్న జీవులు ఏమైనా కావచ్చు. ఈవ్యాధులపట్ల మానవాళి తెలు ్సకునేందుకు తీసుకునే జాగ్రత్తగా ఉండేందుకు 1885 జూలై 6న లూయూపాశ్చర్ అనే శా స్త్రవేత్త మొట్టమొదటిసారిగా గుర్తైన వ్యాధి నిరోధక మందు విజయవంతం అయిన నేపథ్యంలో జూలై 6న జునోసిస్‌డేగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి సోకకుండా పశువులకు దూరంగా మానవాళి ఉండాలన్నారు. అనంతరం డాక్టర్ పి.లావణ్య 55 పెంపుడు కుక్కలకు జినోటిక్ టీకాలు వేసారు. ఈ కార్యక్రమంలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, గ్లోబల్‌హ్యూమన్ రైట్స్ ఎవేర్నెస్ అసోసియేషన్ విశాఖ జిల్లా చైర్మన్ మోటూరు వెంకటరమణ, అగనంపూడి ఉక్కు నిర్వాసిత నాయకులు దానబాల పైడికొండ, స్థానిక నాయకులు పుట్టాపు వెంకటరమేష్ , వెటర్నరీ డిస్పెన్సరీ సిబ్బంది వి.ఇంద్రరాణి రమణతాతారావు, పెంపుడు కుక్కల యజమానులు పాల్గొన్నారు.

# 8న అ. ఆ ఫౌండేషన్ దశాబ్ది ఉత్సవాలు

జగదాంబ, జూలై 6, ప్రభాతవార్త



అంబేద్కర్ ఆలోచనా (అ.ఆ)ఫౌండేషన్ దశాబ్ది ఉత్సవాలను ఈనెల 8వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రామాటాకీస్ సమీపంలో గల అంబేద్కర్ భవన్‌లో నిర్వహిస్తామని అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్, సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ తెలిపారు. గురువారం బిఎకె చాంబర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా 8వ తేదీ ఉదయం 9 గంటలకు ఎల్ఐసి భవనం దగ్గర ఉన్నఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తర్వాత జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తామన్నారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో పతాకావిష్కరణ జరుగుతుందన్నారు. పది గంటలకు సభా కార్యక్రమాలు ప్రారంభమౌతాయన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా సంవత్సరానికి ఒకసారి ప్రముఖులకు రాష్ట్రస్థాయి అంబేద్కర్ పురస్కారం అందచేస్తామని, 2023కు గాను అంబేడ్కర్ అవార్డు పురస్కార గ్రహీత,ప్రముఖ సామాజిక ఉద్యమనేత అద్వితీయ అంబేద్కర్‌వాది, గిన్నిష్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత, ఐఐఎ మాజీ అధికారి డాక్టర్ జె.బి.రాజుకు పురస్కారం అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ న్యాయవాదులు, అంబేద్కర్, పూలే వాదులు, మేధావులు, అభ్యుదయవాదులు, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల న్యాయవాదలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అ.ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, న్యాయవాది పినిపె వెంకటరామకృష్ణ, ఎఎఫ్ పార్లమె కన్వీనర్ డా.తిగురుపల్లి బోసుబాబు, విశాఖ నగర అధ్యక్షులు వాగుపల్లి చిన్నారావు,మహిళా కన్వీనర్, న్యాయవాది డి.రీనాకుమారి, ఎంపిటిసి కుంచెమధు, సంఘసేవకురాలు, దళిత నాయకురాలు వ్యాపారవేత్త ఎ.సునీల తదితరులు పాల్గొన్నారు.

# దీపాలు వెలగవు... ఫిర్యాదులు తీసుకోరు

## ఇదండీ.. వార్డు-41, జ్ఞానాపురంలో పరిస్థితి

జ్ఞానాపురం, జూలై 6, ప్రభాతవార్త

జ్ఞానాపురంలో కటిక చీకటి రాజ్యమేలుతోంది. స్థానికులు చీకటిలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ని పర్యాయాలు ఫిర్యాదు చేసినా జీవిఎంసి సిబ్బంది పట్టించుకోవడం లేదన్న వాదనను స్థానికులు చేస్తున్నారు. జీవిఎంసి 41వ వార్డు పరిధిలో ఉన్న జ్ఞానాపురంలో 15 వీధులు, సెబాస్టియన్ కాలనీ, బాబు కాలనీ, జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలు ఉన్నాయి. ఇక్కడే జీవిఎంసి జోనల్ కార్యాలయం కూడా ఉంది. అధికారులు రోజంతా ఈ ప్రాంతంలోనే తిరుగాడుతుంటారు. అన్నీ బాగున్నా .. రాత్రి వేళల్లో వీధిలైట్లు వెలగవు. స్థానికులు ఫిర్యాదులు చేసి ... చేసి విసుగెత్తి చీకటికి అలవాటు పడుతున్నారు. నగరంలోని ఏ వార్డులో కూడా ఇంత అద్వాన పరిస్థితి లేదని స్థానికులు చెబుతున్నారు. జ్ఞానాపురంలోని కొండవీధి, సిరిల్‌వీధి, మాన్యువల్ వీధుల్లో రాత్రివేళల్లో ఒక్క వీధి దీపం కూడా వెలగడం లేదు. స్థానికులు వరండాల్లో లైట్లు వేసి ఉంచుతున్నారు. దాంతో ప్రజలు నడిచేందుకు అవకాశాలు ఏర్పడుతున్నాయి. అలాగే బాబుకాలనీ, సెబాస్టియన్ కాలనీలతో పాటు జ్ఞానాపురంలోని మరికొన్ని వీధుల్లో వీధిలైట్లు వెలగడం లేదు. వీటిపై జీవిఎంసి జోనల్ అధికారులు పర్యవేక్షణ లేదని స్థానికులు చెబుతున్నారు. జ్ఞానాపురానికి వందలాది నూతన లైట్లు రానున్నట్టు పెద్దలు చెబుతున్నా ... అవి వచ్చేవరకు ప్రజలు చీకట్లోనే మగ్గాల అంటూ ఆవేదన చెందుతున్నారు. కారు చీకట్లపై కొంతమంది స్థానికులు జోనల్ ఆఫీసుకు ఫిర్యాదు చేస్తే ... మాకెందుకు ఫిర్యాదు చేస్తున్నారని తిరుగుబాటు చేస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు. ఫిర్యాదులు సచివాలయంలోనే చేయాలని, అక్కడికి ఫోన్ సౌకర్యం ఉండదని, నేరుగా వెళ్ళి ఫిర్యాదు చేయాలని జోనల్ కార్యాలయం సిబ్బంది సెలవిస్తున్నారు. తీరా సచివాలయానికి ఫిర్యాదు చేయాలని వెళితే ఎవరూ కానరావడం లేదని .. ఉన్న ఒకరిద్దరు తాము విద్యుత్ ఫిర్యాదులు తీసుకోవడం లేదని, వారు వచ్చే వరకు వేచి ఉండాలని .. లేదంటే రేపు రావాలన్న సమాధానం .. రేపు ... రేపు ... ఇలా నెల రోజుల నుంచి ఫిర్యాదులు చేయలేని దుస్థితి. అలాగని వీధిదీపాలపై చర్యలు తీసుకుని వెలుగులు ప్రసాదించే నాధుడు లేడు. జీవిఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్‌లు స్పందించి జ్ఞానాపురం వార్డులో వీధి దీపాలన్నీ వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు విన్నవించుకుంటున్నారు.

# మల్టీ క్యాప్ ఫండ్‌ను లాంచ్ చేసి కెనరా రోబెకో

ఆరిలోవ, జూలై 6, ప్రభాతవార్త

భారతదేశంలో ఎన్నో మ్యూచ్చువల్ ఫండ్స్ ఉన్నాయని వాటిల్లో రెండో అతి పురాతన మ్యూచ్యువల్ ఫండ్ కెనరా రోబెకో మ్యూచ్యువల్ ఫండ్ అని అలాంటి ఈ పురాతన మ్యూచ్యువల్ ఫండ్ కెనరా రోబెకో మల్టీ క్యాప్ ఫండ్ను ప్రారంభిస్తున్నట్లు మీడియా ప్రతినిధి తెలిపారు. ఇది ఈక్విటీ మార్కెట్ల యొక్క అత్యంత విలువైన ప్రయోజనాలను పెట్టుబడిదారులకు అందించేందుకు ఉద్దేశించబడిందని అంతేకాకుడా లార్జ్, మిడ్ స్మాల్ క్యాప్ స్టాక్లలో వైవిద్యభరితమైన పెట్టుబడుల ద్వారా దీర్ఘకాలిక మూలధనాన్ని పెంచుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ఇప్పుడు కొత్తగా ప్రకటించిన ఈ ఫండ్ ద్వారా వచ్చిన మొత్తాన్ని వివిధ మార్కెట్ క్యాపిటలైజేషన్ల కంపెనీల్లో పెట్టుబడులు పెడతారిన ఇది పోర్ట్ పోలియా ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతగానో సహాయపడుతుందన్నారు.

# జగనన్న సురక్ష - నిరుపేదల పాలిట సుభిక్ష అంటున్న అవంతి

భీమునిపట్నం, జూలై 6, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి జోన్ 2వ వార్డులో అవంతి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మొదలు పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం భీమిలి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన వార్డులలో నాయకులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పర్యటిస్తూ వారి సమస్యలు అవసరతలు తెలుసుకుని సత్వర పరిష్కారం చేస్తున్నారని అందులో భాగంగా 11 రకాల సర్టిఫికేట్‌లు అందిస్తున్నారని రాష్ట్ర మొత్తం మీద కొన్ని లక్షల కుటుంబాలకు ఎంతో మేలు చేకూర్చడం జరుగుతుందని చరిత్ర పుటలలో సువర్ణాధ్యాయాలుగా లిఖించే విధంగా జగనన్న ప్రతీ వైసిపి శ్రేణులు గర్వంతో కాలర్ ఎత్తుకుని చెప్పుకునేలా పాలన అందించడం ఆయనకే సొంతం అని, నేడు రాష్ట్రం అంతటా ఒకటే నినాదం మళ్లీ నువ్వే రావాలి జగనన్న అని జనఘోషతో మారుమోగుతున్న గ్రామాలు, పట్టణాలు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీలతో అవినీతికి, విపక్షతకు పారకాష్టగా పాలన సాగిస్తే మన వైసిపి ప్రభుత్వం మాత్రం కులం మతం ప్రాంతం పార్టీలకు అతీతంగా పరిపాలన గత ప్రభుత్వం బీసీల తోకలు కత్తిరిస్తాం ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా హేళన చేస్తే మన జగనన్న నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టి, నా మైనార్టీ, అని అణగారిన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వం చదువులు కేవలం ధనవంతుల కోసం అయితే మన ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం అమ్మ ఒడి విద్యా కానుక విద్యా దీవెన వసతి దీవెన నాడు నేడు వంటి సంక్షేమ పథకాలతో చదువుకు పెద్దపీట వేస్తుందని ప్రజలంతా వైసిపి ప్రభుత్వం వైపే ఉన్నారని మళ్ళీ వైసిపి ప్రభుత్వం అదికారం చేపట్టడం ఖాయమని మాట్లాడారు. అనంతరం అవంతి శ్రీనివాస రావు, పసుపులేటి బాలరాజు చేతులు మీదుగా 2వ వార్డులో 1200 మందికి సర్టిఫికెట్‌లు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జీవిఎంసి జోనల్ కమిషనర్ బి.రాము, నాయకులు 2వ ఇన్‌చార్జ్ శిల్లా కరుణాకరరెడ్డి, సరళ రాణి, అక్రమాని రామునాయుడు, కో ఆప్షన్ మెంబర్ కొప్పల ప్రభావతి, సురేష్ రెడ్డి, సి.హెచ్.భాస్కర్ రెడ్డి, జీరు వెంకట రెడ్డి, ఎ.ఎం.సి. చైర్మన్ ఎల్లమంచిలి సూర్యనారాయణ, బింగి హరి కిరణ్ రెడ్డి, శిల్లా వంశీ, సి.హెచ్. వెంకటేష్, సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# 10వ వై.ఎస్.ఆర్.కప్-2023 జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలకు సర్వం సిద్ధం

## నేటి నుండి 9వ తేదీ వరకు చంద్రంపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ వేదిక



పీఎం పాలెం, జూలై 6, ప్రభాతవార్త

గురువారం సాయంత్రం మధురవాడ చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మీడియా సమావేశం లో మారుతి బాక్సింగ్ క్లబ్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ మాట్లాడుతూ మధురవాడలో పదేళ్లుగా తమ క్లబ్ ఆధ్వర్యంలో ఈపోటీలు జరుగుతున్నాయన్నారు. కాగా 2007 నుంచి పోటీలు ప్రారంభించామని గుర్తు చేశారు. జూలై 7 నుండి 9వ తేదీ వరకు చంద్రంపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికగా మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయన్నారు. 7వ తేదీ స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ పోటీలను ప్రారంభిస్తారని తెలియజేశారు. ఈపోటీలకు టీటీడీ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి, మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధి హీరో సుమన్ తదితర ప్రముఖులు రోజుకు ఒక అతిథి పాల్గొంటారు అని తెలిపారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా బాక్సింగ్ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు దల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్మన్ పిల్లా సుజాత సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి 7వ వార్డ్ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, టైక్వాండో కోచ్ బి ఆనందరావు, బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు దండు నాగేశ్వరరావు, కె.నూకరాజు, జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ భూషణరావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు అల్లాడ వెంకట్రావు, బంగారు ప్రకాష్, పసుపులేటి గోపి, బైపిల్లి ప్రసాద్, జగుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

మాడుగుల,జూలై 6, ప్రభాతవార్త



అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వాహనాలపై జిల్లా విజెలెన్స్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా గురువారం దాడులు చేశారు. దేవరాపల్లి పెదరాయ సెంటర్లో పట్టుబడిన బోలోరో వాహనంలో 23 బస్తాలలో 1100కేజీల బియ్యాన్ని, ఏ. కొత్తపల్లి సమీపంలో పట్టు బడిన వాహనంలో 45 బస్తాలలో 1900కేజీల బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నారు. రెండు వాహానాలతో పాటు వాహన యజమానులు, డ్రైవర్లను దేవరాపల్లి ఎస్ఐ డి.నాగేంద్రకు అప్పగించగా కేసులు నమోదు చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

# గురువారం 4,456 ధృవపత్రాలు పంపిణీ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై6, ప్రభాతవార్త

గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 4456 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 10 మండలాల పరిధిలోని 17 సచివాలయాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 14,426 గృహాల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 13,054 వినతులు రాగా, 15,218 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 11,431 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 4,456 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 90 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 6,885 సర్టిఫికెట్లు పంపిణీ చేయటం జరుగుతుందని కల్కటర్ వివరించారు.

# చలో హైదరాబాద్ యుద్ధభేరి విజయవంతం

దేవీపట్నం, జూలై 6, ప్రభాతవార్త



జగ్గంపేట చలో హైదరాబాద్ యుద్ధభేరి విజయవంతమైంది. అనంతరం కాకినాడ జిల్లా సన్నాహక సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాణిశ్రీ మందాకృష్ణ మాదిగ రావడం జరిగింది. జాతీయత భారతీయుడు వృత్తిసామాజిక కార్యకర్త, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపకులు 14 మంది యువకులతో దండోరా ప్రారంభమైంది. ఒక చిన్న గ్రామం ఈదుమూడి, ప్రకాశం జిల్లా నుండి మొదలై రాష్ట్రంలో ఉన్న ప్రతి మాదిగ గూడెంలో దండోరా జెండా ఎగిరే విధంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం.ఆర్.పి.ఎస్) కృషి చేసిందని ఆంధ్ర ప్రదేశ్లో ఎస్సి రిజర్వేషన్స్ అన్ని కూడా పెద్ద మొత్తంలో ఒక సామాజిక వర్గం అనుభవిస్తుందని మిగతా సామాజిక వర్గాలైన మాదిగ మాదిగ ఉప కులాలు విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక సామాజిక అంశాలలో స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 50 ఏండ్ల అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న కులం మాదిగ కులం చెప్తూ మాకు కూడా అన్ని రంగాలలో సమానమైన అవకాశాలు కావాలంటూ నినదిస్తూ ముందుకు రావడం జరిగిందని మన స్థాపించినటు వంటి పార్టీ ఎంఎస్పీకి మన ఓటు మనం వేసుకుని చట్టసభలో మన ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదం పరిచేలాగా, రాజ్యాధికారాన్ని చేజిక్కించుకునే విధంగా పాటుపడాలని వివరించారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉత్తర ఆంధ్ర కోస్తా జిల్లాల ఇన్‌చార్జ్ జిల్లాల ఇన్‌చార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకడ నూకరాజు మాదిగ, రాజమండ్రి జిల్లా ఉపాధ్యక్షులు గెడ్డం అనీల్ మాదిగ, గోకవరం మండల అధ్యక్షులు పెరవలి పండు మాదిగ, యువసేన అధ్యక్షులు డాన్ సూరి మాదిగ, తోలేటి రాంప్రసాద్, దేవరాపల్లి వీరబాబు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ది ఆటోగ్రాఫ్స్ క్యాంపెయిన్‌తో హిమాలయా బేబీకేర్

విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త

శిశు సంరక్షణ, శ్రేయస్సు విభాగంలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్ హిమాలయ బేబీకేర్ విలువైన పితృత్వానికి మద్దతు ఇస్తూ వేడుక చేసుకవలసి ప్రాముఖ్యతకు పెద్దపీట వేసే లక్ష్యంతో హృదయాన్ని కదిలించే క్యాంపెయిన్ ను ప్రారంభించింది. ఆటోగ్రాఫ్ పేరట ఒక ఆలోచనాత్మక వీడియోను విడుదల చేసింది. మూడు తరాలు కలిసి ఆడుకోవడంతో వీడియో ముగుస్తుంది తండ్రులందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతై హిమాలయా బేబీకేర్ సందేశంతో ఇది ముగుస్తుంది. హిమాలయా వెల్‌నెస్ కంపెనీ హెడ్‌ఎన్‌వి చక్రవర్తి మాట్లాడుతూ ఈ క్యాంపెయన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తండ్రులు చేసిన అంకితభావం త్యాగాలను గౌరవించేందుకు స్మరించుకునేందుకు మేము ఒక అవకాశాన్ని తీసుకుంటాము మనం పెరిగేకొద్దీ మనం తరచూ విడిపోతాము ఈ అందమైన బంధాలను రక్షించుకుంటూ సంరక్షించడం ఎంత ముఖ్యమో చాటి చెబుతుందని మేము ఆశిస్తున్నాము అని పేర్కొన్నారు.

# పుస్తకాలు బొమ్మలుపై కూర్చిన జాబితా పరిచయం చేసిన అమేజాన్

విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త

కస్టమర్స్ కోసం గొప్ప డీల్స్ కూపన్స్ ఆఫర్స్‌తో పాటు పిల్లలు కోసం కూర్పు చేసిన సిఫార్సులు అన్వేషించడానికి పుస్తకాలు బొమ్మాలు ఎన్నో వినోద కార్యకలాపాలు కోసం అమేజాన్ ఇండియా దేశవ్యాప్తంగా 300,000 పాఠశాలలను చేరింది. జూలై 15అర్ధరాత్రి ఆరంభమయ్యే ప్రైమ్ డే సమయంలో కస్టమర్స్ ముందుగా ఆఫర్స్ పొందుతారు. బొమ్మలు, ఇంకా ఎన్నో వాటిపై కూర్పు చేసిన జాబితా విడుదల చేసింది. పుస్తకాలు కోసం బహుమతులు ఇవ్వవలసిన వస్తువుల గురించి ఆలోచనలు గేమ్స్ స్టికర్స్ రస్కిన్ బాండ్ కథ ద బ్లూ అంబరెల్లాతో పాటు డీఐవై కిట్స్ వంటి గేమ్స్ ఉంటాయి. లెగో హాస్బ్రో మట్టెల్ వంటి ప్రసిద్ధి చెందిన బొమ్మల బ్రాండ్స్ లో విస్తృ ్త శ్రేణి ఉత్పత్తుల జాబితా ఉంటుంది. జాబితా డౌన్‌లో లోడ్ చేయడానికి ఇక్కడ క్లిక్ చేయండి. ఈ చోరవ గురించి వ్యాఖ్యానిస్తూ రాజర్షియిన్ డైరెక్ట్ ర్ అమేజాన్ ఇండియా ఇలా అన్నారు. ప్రైమ్ డేకి రాబోయే పండుగ సీజన్‌కు ముందు బొమ్మలు కోసం షాపింగ్ చేయడానికి కిడ్స్ హోలీడే గిఫ్ట్ గైడ్ షాపింగ్ చేయడం ఆమేజాన్ విస్తృతమైన ఎంపిక సమాచారయుక్తంగా వేసవి కాలంలో కుటుంబాలు పంచుకోవడానికి ఇది ఒక ప్రత్యకమైన బహుమతి కూడా కూపన్ కోడ్ ఆఫర్స్ పూర్తి సంవత్సరం అంతటా ప్రయోజనాలు పొందడాన్ని కొనసాగించవచ్చు ఒకరోజు డెలివరీ ఇంకా ఎనోన వాటి కోసం డిస్కవర్ జాయ్ కోసం ప్రైమ్ డే సమయంలో ఐసీఐసీఐక్రెడిట్, డెబిట్ కార్డ్సు ఎస్ బీఐ క్రెడిట్స్ కార్డు ఈఎంఐ లావాదేవీలు వినియోగిస్తూ ఎక్కువ ఆదా చేయండి.

## ఎల్.కె.ఎస్.పురంలో జగనన్న సురక్ష క్యాంపు



లక్కవరపుకోట, జూలై 6 ప్రభాతవార్త

జగనన్న సురక్ష క్యాంపు గురువారం నిర్వహించారు. జిల్లా ఎంపిపిల సంఘ అధ్యక్షులు ఎల్.కోట ఎంపిపి గేదెల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజలు అభ్యర్థించిన ప్రభుత్వ సేవలు పత్రాలను అభ్యర్థులకు ఉచితంగా అందజేసేందుకు సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. వారం రోజులుగా ప్రతి గ్రామంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న సురక్ష క్యాంప్‌లో భాగంగా 11 అంశాలతో కూడిన ప్రభుత్వ సేవలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్న విషయాన్ని వారికి తెలిపి వారికి కావాల్సిన పత్రాలను రిజిస్ట్రేషన్ చేయించి నేడు వారు అభ్యర్థించిన ప్రభుత్వ సేవలు పత్రాలను అభ్యర్థులకు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఇలా నిత్యం ప్రజల అవసరాలను తెలుసుకుని వాటిని తీరుస్తున్న గొప్ప సిఎం జగన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి శ్రీనురాజు, జెసిఎస్ కన్వీనర్ యడ్ల కిశోర్, స్థానిక సర్పంచ్ తూర్పాటి వెంకటలక్ష్మి, తూర్పాటి సోంబాబు, వైస్ సర్పంచ్ సత్యారావు, పెదబాబు, కల్లెంపూడి రమణ, గొర్లె శ్రీరాములు, ఎ.ఎం.సి డైరెక్టర్ కె శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కల్లెంపూడి, వాకాడ రామకృష్ణ గోకాడ అప్పారావు, బీమాలి సర్పంచ్ కొయ్యాన కృష్ణ, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం

### డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు



నెల్లిమర్ల, జూలై 6 ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు వరం అని డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ అన్నారు. మండలంలోని కొండగుంపాం, గుషిణి గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష శిబిరాలు జరిగాయి. ఈ శిబిరాల్లో అర్హులైన వారికి పలు రకాలు సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో చనమల్లు వెంకటరమణ మట్లాడుతూ గతంలో ఒక సర్టిఫికేట్ కోసం మండల స్థాయి కార్యాలయం చుట్టూ వారం రోజుల తరబడి తిరిగే పరిస్థితులు ఉన్నాయని , ఆ కష్టాలను తెలుసుకున్న సిఎం జగన్మోహనరెడ్డి ఒకే సారి 11 రకాల సేవలను గ్రామంలోని సచివాలయం వద్ద అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ పాలన వైసిపికే సాధ్యమని అన్నారు. సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపిస్తే మరింత అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని చనమల్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠం నాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పతివాడ అప్పన్న, జమ్ము సన్యాసమ్మ, వైసిపి నాయకులు గుంటమాని రాజబాబు, గుంటమాని ఉమామహేశ్వరరావు, పతివాడ నారాయణ, జమ్ము సత్తిబాబు, ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, హెచ్‌డిటి డి.శైలజ, ఇఓపిఆర్‌డి హెచ్.భానోజీరావు, పంచాయితీ కార్యదర్శిలు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నగర పంచాయితీలో ...**

నెల్లిమర్ల నగర పంచాయితీలోని 2,3,4 వార్డుల పరిధికి గాను వార్డు సచివాలయ-2 వద్ద గురువారం జగనన్న సురక్ష శిబిరం జరిగింది. ఈ శిబిరానికి చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైసిపి నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, కౌన్సిలర్‌లు పైల భారతి, మొయిద శ్రీనివాసరావు లు పాల్గొని అర్హులకు సర్టిఫికేట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు పైల మురళీ, నగరపంచాయితీ కార్యాలయ మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎంఎల్సీ డాక్టర్ సురేష్‌బాబు జన్మదినోత్సవ వేడుకలు

నెల్లిమర్ల, జూలై 6 ప్రభాతవార్త



ఎంఎల్సీ డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) జన్మదినోత్సవ వేడుకలు గురువారం తిరుమలలో జరిగాయి. చిత్తూరు జిల్లా నగరిలో బుధవారం జరిగిన అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సురేష్‌బాబు గురువారం తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల వెళ్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన అక్కడే వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్‌కె రోజాతో పాటు పలువురు పార్టీ నాయకులు, అభిమానులు సురేష్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

**వృద్ధాశ్రమంలో అన్నసమారాధన**



ఎంఎల్సీ డాక్టర్ సురేష్‌బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లిమర్లకు చెందిన వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో విజయనగరంలోని బాబా మెట్టలోగల ఎటికె వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నసమారాధన నిర్వహించారు. అలాగే ఆశ్రమానికి నెలకు సరిపడా కిరాణా సరుకులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టియుసి నాయకులు మొయిద లక్ష్మణరావు, రెడ్డి రాంబాబు, గొర్లె రమణనాయుడు, రవివర్మ, పత్తిగిడి శ్రీను, ఆశ్రమ నిర్వాహకుడు డాక్టర్ ఎండి. ఖలీల్‌షరీఫ్, చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

## దోబీ సేవలను రజక సొసైటీలకే అప్పగించాలి




### ఉమ్మడి జిల్లా రజక సంఘం అధ్యక్షుడు భాస్కరరావు

విజయనగరం, జూలై 6 ప్రభాతవార్త

వివిధ రంగాల్లోని దోబీ సేవలను ప్రభుత్వం రజక సొసైటీలకే అప్పగించాలని విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల ఉమ్మడి రజక సంఘం డిమాండ్‌చేసింది. ఉమ్మడి జిల్లా రజక సంఘ కార్యవర్గ సమావేశం నగరంలో జరిగింది. ఈ మేరకు [illegible] గృహాలు, క్రీడా వసతి గృహాలు, దేవాదాయ, పోలీసు శాఖ, ప్రభుత్వ ఆసుపత్రుల్లోని దోబీ సేవలను ప్రభుత్వం రజక సొసైటీలకు అప్పగించాలని సమావేశం తీర్మానించినట్లు భాస్కరరావు వివరించారు. తెలంగాణలో ఈ తరహా సేవలను అన్నింటిని రజక సొసైటీలకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన వివరించారు. ఇదే తరహా ఉత్తర్వులను ఏపి ప్రభుత్వం కూడా జారీ చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు భాస్కరరావు తెలిపారు. అలాగే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్‌చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కొత్త సంఘాల రిజిస్ట్రేషన్లు, సంఘ సభ్యత్వాలు, జిల్లాలో పలు రకాల రజక సమస్యలపై చర్చించినట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు భాస్కరరావుతో పాటు కార్యదర్శి జంపా చిన్న, ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగనన్న అమ్మఒడి విద్యార్థులకు వరం : డిప్యూటీ సీఎం

సాలూరు, జూలై 6 ప్రభాతవార్త




సాలూరు పట్టణ శివాలయం రోడ్డులో ఉన్న సీతారామ ధర్మశాల కల్యాణ మండపంలో గురువారం ఉదయం ఎంఇఒ రాజకుమారి ఆధ్వర్యంలో నాలుగో విడత అమ్మఒడి కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో లేనివిధంగా విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పేద విద్యార్థులకు అమ్మఒడి పథకాన్ని ప్రవేశపెట్టి జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే నెంబర్ వన్ సీఎంగా నిలిచారన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్న పాఠశాలను నాడు-నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్కూల్‌కు దీటుగా తయారు చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారని స్పష్టం చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్లు జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, జరజాపు ఈశ్వరరావు, సూరిబాబు, దండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా ముందుస్తు చర్యలు

### కమిషనర్ శ్రీరాములునాయుడు

విజయనగరం కార్పొరేషన్, జూలై 6 ప్రభాతవార్త



ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున అంటువ్యాధుల పట్లఅప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు అన్నారు. అంటువ్యాధుల ప్రబలకుండా ముందుస్తు చర్యలు చేపట్టాలన్నారు. కాలనుగుణంగా వ్యాధులు ప్రబలకుండా దోమల నియంత్రణకు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, అందరి సమన్వయంతో సమర్థవంతమైన సేవలను విస్తృతం చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను, వార్డు శానిటేషన్ సెక్రటరీలను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై ఆయన మాట్లాడారు. క్లాప్ యూజర్ చార్జీల వసూళ్లను ముమ్మరం చేయాలన్నారు. ఐదు డివిజన్లకు ఒక శానిటరీ ఇన్‌స్పెక్టర్ చొప్పున యూజర్ చార్జీలపై పర్యవేక్షణ ఉండాలన్నారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి మాట్లాడుతూ నగరప్రజల ఆరోగ్యాన్ని దృష్టిపెట్టుకుని పారిశుద్ధ్య విధానాలపై సమర్థవంతమైన సేవలను అందించాలని చెప్పారు.

## ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



పార్వతీపురం, జూలై 6 ప్రభాతవార్త

ప్రాధాన్యత పనులు పూర్తి చేయుటకు అవసరమగు సిమెంటు కొనుగోలుకు అనుమతించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రెండవ విడత రీ సర్వే పనులు, ఉపాధిహామీ పథకం, జగనన్న పాలవెల్లువ, పి.ఎం.కిసాన్, ఇకెవైసి, ఆదార్ సీడింగు, స్పందన, జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష భూసేకరణ, కౌలురైతు కార్డులు పంపిణీ, గొడౌన్ల నిర్మాణ తదితర అంశాలపై సమీక్ష చేశారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రీ సర్వే పథకాన్ని నిర్ణీత గడువులోగా పథకాన్ని పూర్తి చేయుటకు రెండవ విడత రీసర్వేలో ఇచ్చిన లక్ష్యాలను సకాంలో పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతా భవనాల నిర్మాణ పనులు సెప్టెంబర్ నాటికి పూర్తి చేసి సంబంధిత శాఖలకు అందజేయాలన్నారు. పిఎం కిసాన్ ఇకెవైసి 31వ తేదీనాటికి పూర్తి చేయాలని, ఎస్.ఆర్.ఇ.జి.ఎస్ పనులలో వందరోజులు పనిదినాలు కల్పించాలని కనీస వేతనం 272 రూపాయలు అందించాలని, ప్రతి కుటుంబానికి కనీసం 75 రోజులు పనిదినాలు తక్కువ కాకుండా అందించాలని, సకాలంలో పేమెంటు అదించాలని తెలిపారు. రాష్ట్రంలో కౌలురైతు గుర్తింపుకార్డులు జారీ లక్ష్యం అయిదు లక్షల డబ్బై ఏడు వేలు కాగా మూడు లక్షల ఎనభైనాలుగు వేలు మాత్రమే పంపిణీ చేశారని లక్ష్యం మేరకు కార్డులు జారీ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.రామచంద్రరావు, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎం.వి.ఆర్.కృష్ణాజీ, జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్‌పాల్, జిల్లా కోఆపరేటివ్ అధికారి సన్యాసినాయుడు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె.రాజకుమార్ పాల్గొన్నారు.

## అర్హులైె సంక్షేమమే జగనన్న సురక్ష ధ్యేయం



కొత్తవలస, జూలై 6 ప్రభాతవార్త

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న సురక్ష ధ్యేయమని ఎమ్మెల్సీ రఘురాజు అన్నారు. గురువారం మండలంలో సంతపాలెం సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంను సందర్శించిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సంతపాలెం సర్పంచ్ బొడ్డి చాముండేశ్వరి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే సదుద్దేశ్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు గతంలో అర్హులకు అందని ద్రాక్షలా ఉండేవని, అలాంటిది ప్రభుత్వ ఎలాంటి వివక్ష లేకుండా పౌరసేవలు, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే సదుద్దేశ్యంతోనే జగనన్న సురక్ష అమలుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎక్కడా లంచాలకు తావులేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తూ, వివిధ కారణలతో మిగిలిన లబ్దిదారలకు మంచి చేయడమే లక్ష్యంగా జగనన్న సురక్ష ఉద్దేశ్యమని, అర్హత ఉండి కూడా చిన్న చిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్లకు లబ్ది చేకూర్చడమే ముఖ్యమంత్రి అభిమతమని ఆయన స్పష్టం చేశారు. సర్పంచ్ చాముండేశ్వరి మాట్లాడుతూ సంతపాలెం గ్రామంలో పార్టీలకి అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు తన అధీనంలో జరిగాయన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి, నోరు తెరచి అడగలేని, పొరపాటున ఎక్కడైనా, ఎవరైనా పథకాలు పొందకుండా మిగిలిపోయి ఉంటే అ అర్హులకు కూడా మంచి చేసి కార్యక్రమంమే సురక్ష కార్యక్రమం అని వివరించారు. బి.ఎ.నాయుడు మాట్లాడుతూ ఎప్పటికి రెండవసారి సంతపాలెం గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతున్నామని తెలిపారు.

## పెంట చొరవతో బీజేపీ నుంచి టీడీపీ తీర్థం పుచ్చుకోనున్న నాయకులు

మక్కువ, జూలై 6 ప్రభాతవార్త



జిల్లా భాజాపా అధ్యక్షులుగా పనిచేసిన పెంట తిరుపతిరావు ఆ పార్టీకి రాజీనామా చేసి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కండువా కప్పి టీడీపీలోకి చేరారు. దీంతో ఆయనతో కలిసి పని చేసిన భాజాపా నాయకులు, అనుచరులు టీడీపీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్దమవుతున్నట్లు ప్రచారాలు సాగుతున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గ బీజీపీ ఇన్‌ఛార్జి బీజీపీ ఎస్.టిమోర్చ రాష్ట్ర కార్యదర్శి హిమకర ప్రసాదరావు, సీతంపేట మండల బీజీపి అధ్యక్షుడు కూరంగి అజయ్‌బాబు బీజీపీ పార్టీ పదవులు, పార్టీ ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామా చేశారు. మక్కువ మండలం టీడీపీ సీనియర్ నాయకులు పెంట తిరుపతిరావు టీడీపీ హయాంలో మండల అధ్యక్షులు, ఎంపిపి ప్రతినిధిగా పని చేశారు. అనంతరం బీజీపీలో చేరి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షునిగా కూడా పని చేశారు. అప్పట్లో పార్టీలో తనదైన ముద్ర వేసుకున్నారు. అప్పట్లో తన అనుచరులుగా గుర్తింపు పొందిన పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్న హిమకర ప్రసాద్, కూరంగి అజయ్ రాజీనామా చేయడంపై పెంట తిరుపతిరావు పాత్ర ఉందని సర్వత్రా గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం మక్కువ మండలంలోని టీడీపీ సర్పంచ్, ఎంపిటిసిలతో పాటు గ్రామస్థాయి ప్రజాధరణ పొందిన నాయకులు ఆయన సమోంలో కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నారు. అలాగే సాలూరు నియోజకవర్గంలో భవిష్యత్‌లో పెనుమార్పులు సంభవించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అలాగే నియోజకవర్గంలో కొందరి ముఖ్య నేతలు మద్దతు కూడా ఉన్నట్లు ఊహగానాలు ఊపందుకున్నాయి.

## సహకార సంఘాల నిర్వహణలో సూపర్‌వైజర్ల బాధ్యత కీలకం

### డీసీసీబీ సీఈఓ కెంబూరు జనార్ధన



విజయనగరం కార్పొరేషన్, జూలై 6 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను సమర్థవంతంగా నిర్వహించడంలో సూపర్‌వైజర్లు అత్యంత కీలకమైన బాధ్యత వహించాలని జిల్లా సహకార కేంద్రబ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి కెంబూరు జనార్ధన అన్నారు. సహకార సంఘాల్లో హెచ్‌ఆర్ పాలసీ అమలు, కంప్యూటరైజేషన్‌పై బ్యాంకు ప్రధాన కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతాంగానికి ఆర్థికంగా చేయూత నివ్వడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న సహకార సంఘాలను సమర్థవంతంగా నిర్వహించాలని, రైతులకు మెరుగైన సేవలను అందించాలని చెప్పారు. ముఖ్యంగా సకాలంలో రుణాలను అందించడంతో పాటు తిరిగి రుణాలను సకాలంలో వసూలు చేయాల్సిన బాధ్యత సూపర్‌వైజర్లదేనని తెలిపారు. ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకమైన సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. ఆప్కాబ్ జి.ఎం, డీసీసీబీ ఒఎస్‌డి జి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతాంగానికి అవసరమైన సేవలను అందించడంతో పాటు సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సూపర్‌వైజర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. సహకారసంఘాల్లో హెచ్‌ఆర్ పాలసీ, కంప్యూటరీకరణ జరుగుతున్నందున ఇక నుంచి ఎటువంటి అవకతవకలు జరిగే ఆస్కారం లేదన్నారు. డీసీసీబీ జనరల్ మేనేజర్ కంది చంద్రరావు మాట్లాడుతూ సూపర్‌వైజర్లు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ చిప్పాడ ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు పి.వి.రమణ, పి.వి.ఎస్.రామారావు, ఎం.రామకృష్ణ, పి.రామ్మోహనరావు, బి.ఎస్.ఎస్.ప్రసాద్, అప్కాబ్ సీనియర్ మేనేజర్ జె.తేజస్విని, కొట్టక్కి రామానంద పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జూనోసిస్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



విజయనగరం కార్పొరేషన్, జూలై 6 ప్రభాతవార్త

పెంపుడు జంతువుల నుంచి సంక్రమించే జూనోసిస్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని వెటర్నరీ పోలీక్లీనిక్ ఆవరణలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో విజయలక్ష్మి మాట్లాడుతూ పెంపుడు జంతువుల నుంచి వ్యాధులు సక్రమించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వాటికి సకాంలో టీకాలు వేయించాలని కోరారు. జంతువుల నుంచి మనకు తెలియకుండానే రేబిస్, మెదడువాపు, బర్డ్‌ఫ్లూ, ఎబోలా, అంత్రాక్స్ వంటి అనేక రకాల వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల తరుచూ పెంపుడు జంతువులు వైద్య పరీక్షలు చేయించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. జిల్లా పశుసంవర్థకశాఖ అధికారి డాక్టర్ ఎ.విశేశ్వరరావు మాట్లాడుతూ సంక్రమిత వ్యాధులు బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశుసంవర్థకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వై.వి.రమణ మాట్లాడుతూ జూనోసిస్ దినోత్సవ అవశ్యకతను తెలియజేస్తూ జంతు ప్రేమికులకు, సంరక్షకులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా మూడు నెలలు వయస్సు దాటిన 284 పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ పోలీక్లినిక్ డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ వి.వి.బాస్కరరాజు, డాక్టర్ దామోదరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.వి.రమణ, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ ధర్మారావు, పశువైద్యులు డాక్టర్ లలిత, డాక్టర్ అంజలి, డాక్టర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మర్రిచెట్టు

దత్తిరాజేరు, జూలై 6 ప్రభాతవార్త



మండలంలోని పెదమానాపురం బీసీ కాలనీ వద్ద జాతీయ రహదారి అనుకుని పెద్ద మర్రి చెట్టు ప్రమాదకరంగా ఉంది రోడ్డు మీద వాహనాల రద్దీగా తిరగడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోని వాహనదారులు భయపడుతున్నారు. గతంలో మోటారు బైకు మీద వెళుతుండగా చెట్టుకొమ్మ విరిగి తలమీద పడటంతో వ్యక్తి అక్కడికక్కడి మరణించారు. ఇంత ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన ఆర్ అండ్ బి అధికారులు చలనం లేకపోవడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. చెట్టును కొట్టలేదని ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. ఇప్పటికైనా ఆర్.అండ్.బి అధికారులు స్పందించి ఏ ప్రమాదం జరగకముందు మర్రి చెట్టును తొలగిస్తారని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## ఆటోను ఢీ కొన్న ట్రాక్టర్ - ఇద్దరు మృతి అయిదుగురికి గాయాలు



శృంగవరపుకోట, జూలై 6 ప్రభాతవార్త

మండలంలో సంతగైరమ్మపేటలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో అయిదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సంతగైరమ్మపేట సమీపంలో ఒక ఆటో రోడ్డు పక్కన ఆగి ఉంది. ఇంతలో వెనుక నుంచి అతి వేగంగా వస్తున్న ట్రాక్టర్ ఒక్కసారిగా ఆగి ఉన్న ఆటోను ఢీ కొనడటంతో ఆటోలో ఉన్న ఏడుగురిలో చుక్కావానిపాలెం గ్రామానికి చెందిన ముంత మునలయ్య (70) అలాగే సంతగైరమ్మపేటకు చెందిన గోగాడ సత్యం (68) అక్కడకక్కడే మృతి చెందారు. ఆటోలో ఉన్న మరో అయిదుగురును 108 వాహనంలో ఎస్.కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇందులో సంతగైరమ్మపేట గ్రామానికి చెందిన జామి దేముడమ్మ, జామి వసంతలకు తీవ్రగాయాలు కావడంతో వారిని వెంటనే విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. మరో ముగ్గురు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు ఎస్.కోట ఎస్.ఐ తారకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## విద్యార్థులకు బృహత్తర పథకం అమ్మఒడి

పాచిపెంట, జూలై 6 ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేసిన బృహత్తర పథకం అమ్మఒడి పథకం అని ఎంపిపి ప్రమీల అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు విద్యాదీవెన జగనన్న గోరుముద్ద అనేక పథకాలు అమలు చేశారని ఆమె అన్నారు. అమ్మఒడి పథకం కింద సీఎం జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేసిన తొమ్మిది కోట్ల 66 లక్షల ఇరవైతొమ్మిది వేలు చెక్కును విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంపిపి ప్రమీల గురువారం అందజేశారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల జగనన్న విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గుర్తు పెట్టుకుని జగన్మోహన్‌రెడ్డిని ఆదరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె విద్యార్థులు తల్లిదండ్రులు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెస్సార్ పార్టీ ప్రదాన కార్యదర్శి డోల బాబ్జి, ఎంపిపి ప్రతినిధి పి.వీరమనాయుడు, వైస్ ఎంపిపి కోరిపల్లి రవీంద్ర, వైస్ ఎంపిపి 2 నారాయణమ్మ పాచిపెంట ఎంపిటిసి దండి ఏడుకొండలు, మాజీ ఎంపిటిసి సభ్యులు గౌరీశ్వరరావు, మండల విద్యాశాఖ సి బ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం




### జిల్లా ఎస్పీ ఎం.దీపికా పాటిల్

గజపతినగరం, జూలై 6 ప్రభాతవార్త

జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం చూపుతున్నామని జిల్లా ఎస్పీ ఎం.దీపికా పాటిల్ అన్నారు. గురువారం ఆమె స్థానిక పోలీస్‌స్టేషన్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా మూలాలను గుర్తించి వాటిని కూకటి వేళ్లతో పెకిలిస్తున్నామన్నారు. గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. తమ పటిష్ట చర్యలు కారణంగా గతంలో కంటే, ఏడాదిలో ప్రస్తుతం అధిక కేసులు నమోదు చేయగలిగామన్నారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే 38 కేసులు నమోదు చేశామన్నారు. గంజాయి కేసులో రెండో పర్యాయం పట్టుబడే వ్యక్తులపై పిడియాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసినందుకు జిల్లాలో ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. అలాగే చిన్న, చిన్న రైల్వేస్టేషన్ వద్ద రైళ్లు నిలుపుదల చేసి ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎస్.కోట పట్టణంలోని బొడ్డవర చెక్‌పోస్టు వద్ద అధికంగా గంజాయి అక్రమ రవాణాదార్లు పట్టుబడుతున్నారన్నారు. సైబర్ మోసాలు పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో తమకు అధికంగా భూ సమస్యలు, భార్యభర్తలు తగాదాలు వంటి కేసులు వస్తున్నాయని చెప్పారు. ఇందు కోసమై తహశీల్దార్, ఎంపిడిఓ, పోలీసులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తున్నారన్నారు. అంతకుముందు ఆమె పోలీస్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, రికార్డులు, పిడిఫైల్స్, రిసెప్షన్ రికార్డులు, ప్రాపర్టీ రికార్డులు పరిశీలించారు. మహిళ సంరక్షణ పోలీసులతో మమేకమై, క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సిన విధులపై పలు సూచనలు చేశారు. రహదారి ప్రమాదాల నియంత్రణకై చర్యలు చేపట్టాలని ఎస్.ఐ సి.హెచ్.గంగరాజును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీధర్, ఎస్.ఐ సి.హెచ్. గంగరాజు పాల్గొన్నారు.


## ప్రధాన రహదారిపై ఏనుగులు సంచారం

గరుగుబిల్లి, జూలై 6 ప్రభాతవార్త



పార్వతీపురం గరుగుబిల్లి ఆర్.అండ్.బి ప్రదాన రహదారి పరిధిలోని గొల్లవాని వలస గ్రామం వద్ద గురువారం ఏనుగులు సంచరించడంతో వాహనచోదకులు భయాందోళనలకు గురవుతున్నారు. అదేవిధంగా ఏనుగులు ప్రదాన రహదారిపై తిష్ట వేయడంతో దాదాపు ఆరగంటసేపు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ప్రదాన రహదారులపై ఏనుగులు సంచరిస్తుండటంతో బిక్కుబిక్కుమంటూ వాహన చోదకులు ప్రయాణం చేస్తున్నారు. అదేవిధంగా పార్వతీపురం గరుగుబిల్లి ప్రదాన రహదారి పరిధిలోని గొట్టివలస రహదారిపై బుధవారం ఏనుగులు సంచరించడంతో వాహన చోదకులు భయాందోళనలకు గురయ్యారు. జియ్యమ్మవలస కొమరాడ మండలాల్లో సంచరిస్తున్న ఏనుగులు గడిచిన రెండు రోజుల క్రితం గరుగుబిల్లి మండలంలోని సీమలవానివలస, గొట్టివలస గ్రామాల్లో సంచరించిన ఏనుగులు, గురువారం గొల్లవానివలస తదితర ప్రాంతాల్లో సంచరిడంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గొల్లవానివలస గ్రామంకు అతి సమీపంలోని మామిడి తోటలో ఏనుగులు తిష్ట వేయడంతో రహదారిపై ప్రయాణించేందుకు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రాంతం నుంచి ఏనుగులను తరలించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రతి మారుమూల గ్రామానికి బీటి రోడ్డు




కురుపాం, జూలై 6 ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గంలో ప్రతి మారుమూల గిరిజన ప్రాంతానికి రహదారి సౌకర్యం కల్పించడం జరిగిందని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. గురువారం మండలంలో పొడి నుంచి సబ్బంగి గ్రామానికి బిటి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియోజకవర్గంలో సుమారు అన్ని గిరిజన మారుమూల ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం కల్పించినట్లు ఆమె అన్నారు. ఇంకా ఒకటి, రెండు గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోతే వాటిని కూడా బిటిరోడ్డు వేయటం జరుగుతుందని ఆమె అన్నారు. పొడి గ్రామం నుంచి సబ్బంగి గ్రామం వరకు 1.9కిలో మీటర్లకు కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అంధవరపు కోటేశ్వరరావు, వైఎస్సార్ పార్టీ మండల కన్వీనర్ గౌరీశంకరరావు, శెట్టి నాగేశ్వరరావు, చంటి పొడి ఎంపిటిసి రంగారావు, వైస్ సర్పంచ్ ఆదిల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మఒడి పథకం నిరుపేద కుటుంబాలకు వరం

గుర్ల, జూలై 6 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో పూర్తిస్థాయిలో మార్పులు తీసుకొచ్చి ప్రతిష్టాత్మకమైన పథకాలతో ప్రతి కుటుంబానికి చేదోడుగా ఉంటూ ప్రత్యేక ప్రణాళికతో విద్యావ్యవస్థను తయారు చేశారని జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను స్పష్టం చేశారు. ఈ మేరకు పాలవలస పంచాయతీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి సప్పా భానుప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అర్హతగల ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీల సన్యాసినాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైస్ ఎంపిపి తోటతిరుపతిరావు, ఉత్తరాంధ్ర విద్యార్థి సేవ అధ్యఒఉడు సుంకరి రమణమూర్తి, ఒట్ల మని, గ్రామ సర్పంచ్ పొట్నూరు కనకమ్మతో పాటుగా విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చక్కగా చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలి : ఎమ్మెల్యే శంబంగి

తెర్లాం, జూలై 6 ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బొబ్బిలి ఎమ్మెల్యే వెంకట చినఅప్పలనాయుడు కోరారు. గురువారం మండల పరిధిలోని పెరుమాలి ఆదర్శపాఠశాల ఆవరణలో అమ్మఒడిపై మండలస్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డబ్బులు లేక ఏ ఒక్క పేద విద్యార్థి చదువును మధ్యలో ఆపకుండా కొనసాగించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ అమ్మఒడి కార్యక్రమంను పెట్టి ప్రతి తల్లి ఖాతాలో 13 వేల రూపాయలు జమ చేస్తున్నారన్నారు. ఇప్పటికి నాలుగు విడతల్లో జమ చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముందున్నారన్నారు. మండలానికి 30 కోట్లు 27 లక్షలు రూపాయలు లబ్ధిదారులు ఖాతాలో జమ అయ్యిందన్నారు. ప్రభుత్వ పథకాలను బుర్రకథల రూపంలో పాటల రూపంలోను చిన్నారుల ఆలపించిగా విని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి జె.త్రినాథ్‌రావు, పాపారావు, ఏపి మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్ జ్యోతిలోక్మి, ప్రజాప్రతినిధులు ఎంపిపి నర్సుపల్లి ఉమలక్ష్మి, వైస్ ఎంపిపి చేసిన సత్యనారాయణ, జడ్పీటీసీ లూర్దు, స్థానిక సర్పంచ్ రమాదేవి, గోపాలవలస సర్పంచ్ ప్రతినిధి గొందాల వెంకటరావు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడపగడపకు జనసేన

భోగాపురం, జూలై 6 ప్రభాతవార్త

జనసేనాని ఆశయ సాధన కోసం జనసేన పార్టీని గెలిపించుకోవడం కోసం... క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం...నియోజకవర్గం అభివృద్ధి కోసం... జనసేన నాయకురాలు లోకం మాధవి నెల్లిమర్ల నియోజకవర్గంలో పూసపాటిరేగ మండలంలో పిట్టపేట, పోరాం గ్రామంలో ఆమె ఇంటింటికి జనసేన కార్యక్రమంలో భాగంగా జనసేన మ్యానోపెస్టోని జనల్లోకి తీసుకెళ్ళడం జరిగింది. గ్రామంలో మహిళలు మాధవికి హారతులతో నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జమరాజు, గుడివాడశేఖర్, బోనాల నర్సింగరావు, రాలి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కారం దిశగా అడుగులు

భోగాపురం, జూలై 6 ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలం చందంపేట పంచాయతీలోని తాళ్లపూడిపేట గ్రామం ఎన్నో ఏళ్ళ నుంచి వ్యవసాయ అధారిత గ్రామంగా వస్తూ ఉంది. అయితే ఆ గ్రామంలో ఉన్న నాలుగు పంట కాలువ కూడలిలో గత ఐదు సంవత్సరాలుగా గడ్డ పేరుకుపోవడంతో పల్లంలో ఉన్న పంట పొలాలకి ఎంతో నష్టం వాటిల్లుతుందని రైతులు అడిగిన ప్రతిసారి ఉపాధి హామీ కూలీలతో తాత్కాలికంగా పనులు చేపించి, ఆ సమస్యని దాటి వేస్తున్నారే కానీ, పూర్తి పరిష్కార దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని ఆ గ్రామానికి చెందిన రైతాంగం లోకం మాదవి దృష్టికి తీసుకుని రాగా సానుకూలంగా స్పందించిన మాధవి ఆ సమస్యని సంబంధిత అధికారుల వరకు తీసకుని వెళ్ళి ఆ సమస్యపై పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. ఆ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే తన సొంత ఖర్చులతో పనులు ప్రారంభిస్తామని రైతులకు తెలియజేశారు. మండలంలోని బీసీ బాలికల ప్రభుత్వ వసతి గృహం నందు భోజనం, నీటి సదుపాయంతో ఇబ్బంది పడుతున్న విద్యార్థుల విషయం స్థానికుల నుంచి తెలుసుకున్న లోకం మాధవి స్వయంగా ఆ వసతి గృహంలో పర్యటించి అక్కడి ఉన్నటువంటి వసతులను పర్యవేక్షించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

గంట్యాడ, జూలై 6 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మండలంలోని మధుపాడ గ్రామంలో గురువారం గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. ఇంకా సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి జగనన్న సురక్ష పథకం ద్వారా వారికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హైమావతి, జడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షులు జైహింద్‌కుమార్, ఎఎంసి చైర్మన్ ముత్యాలనాయుడు, సర్పంచ్ శ్రీరామమూర్తి, ఎంపిటిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా,డెంగ్యు నివారణకు చర్యలు తీసుకోండి

### ఐటిడిఎ పీవో కల్పనకుమారి

సీతంపేట,జూలై 6ప్రభాతవార్త



ప్రాణాంతక వ్యాధులైన మలేరియా,డెంగ్యు నివారణకు చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి ఆదేశించారు. గురువారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో డిఎంఓలు, మలేరియా సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు గిరిజన గ్రామాల్లో స్ప్రేయింగ్ పక్కాగా జరగాలన్నారు.మలేరియా సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు.మలేరియా,డెంగ్యు కేసులు వచ్చిన వెంటనే వారి సమీప కాంటాక్ట్ శాంపిల్స్‌ను సేకరించి పరీక్షలు నిర్వహించాలన్నారు.

### వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..

అనంతరం ఎంపిడివో,డిఎల్డీవోలు,వైద్యాధికారులతో గూగుల్ మీట్ ద్వారా పలు సూచనలు చేసారు.పిహెచ్‌సిల వైద్యాధికారులు ఈ ఎపడమిక్ సీజన్‌లో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎంపిడివోలు సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు.దీని పై డిఎల్‌డివోలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా డిఎంవోలు,మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## జరజాపుపేట సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### టిడిపి కౌన్సిలర్ల ఆరోపణ

నెల్లిమర్ల, జూలై 6 ప్రభాతవార



నెల్లిమర్ల నగర పంచాయితీలోని సమస్యలు పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమయిందని 17వ వార్డు కౌన్సిలర్,టిడిపి నగర పంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, మహిళా విభాగం జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి విమర్శించారు. జరజాపుపేటలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరైన టిడ్ కో ఇళ్లను ఇంత వరకు లబ్దిదారులకు అప్పగించకపోవడం దారుణమని అన్నారు. వీటి నిర్మాణాలను పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలమయిందని ఆరోపించారు. ఇళ్లను అప్పగించకుండానే బ్యాంకు నుంచి రుణాల చెల్లింపుల కోసం నోటీసులు రావడం విడ్డూరంగా ఉందని సత్యనారాయణ , కళావతి అన్నారు.జరజాపుపేట లో పేదలందరికీ ఇళ్ల పథకంలో మంజూరు అయిన వారికి ఇంత వరకు స్థలాలు అప్పగించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వలంటీర్‌లకు పలు రకాలు కారణాలు చూపించి గౌరవ భృతిలో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో వీధి లైట్ల సమస్య,తాగు నీటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించే నాధుడే కరువయ్యాడని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కాళ్ల సత్యవతి, మద్దిల సూరిబాబు, కాళ్ల రాజశేఖర్, శ్రీను, మద్దిల శంకరరావు,కూర్మారావు,గాడు అప్పారావు, తుమ్ము దుర్గారావు, నల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## కళాశాలలో సీట్లు భర్తీకి కౌన్సిలింగ్

సీతంపేట,జూలై 6ప్రభాతవార్త



ఐటిడిఎ పరిధిలోని ఏపిఆర్ బాలుర,బాలికల కళాశాలలో ప్రవేశాలకు సంబంధించి కౌన్సిలింగ్ ప్రక్రియను నిర్వహించారు. గురువారం స్థానిక ఏపిఆర్ బాలుర జూనియర్ కళాశాలలో ఏటిడబ్ల్యుఓ మంగవేణి ఆధ్వర్యంలో సీట్ల భర్తీ పూర్తిచేసారు.మొత్తంగా ఏపిఆర్ బాలికల కళాశాలలో 40సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహించి భర్తీచేసారు.అలాగే బాలుర కళాశాలలో కూడ సీట్లను భర్తీ చేసారు.ఈ కౌన్సిలింగ్‌లో కళాశాలల ప్రిన్సిపాల్స్ నాగభూషణరావు,సూర్యకుమారి, గురుకుళం సూపరెండెంట్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## బస్సు యాత్రకు అనూహ్య స్పందన

### టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

భోగాపురం, జూలై 6 ప్రభాతవార్త



నెల్లిమర్ల నియోజక వర్గంలో బుధవారం చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రకు అనూహ్య స్పందన లభించిందని తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నియోజక వర్గ ప్రధాన కేంద్రం నెల్లిమర్లలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర మాజీ మంత్రి పి.అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా ఈ బస్సు యాత్ర ప్రారంభం కాగా, బుధవారం రాత్రి భోగాపురం మండలంలోని రావాడలో రచ్చబండ సభ, పల్లె నిద్రతో కార్యక్రమం ముగిసిందని అన్నారు. నెల్లిమర్ల నుంచి రావాడ వరకు రోజంతా కార్యకర్తలు, పార్టీ నాయకులు అనుసరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని బంగార్రాజు వివరించారు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు కూడా ఇదే ఉత్సాహంతో కార్యకర్తలు, నాయకులు ముందుకు రావాలని ఆయన సూచించారు. బస్సు యాత్రకు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావడం పట్ల బస్సు యాత్రకు వచ్చిన మాజీ ఎంఎల్ఏలు కూడా సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు.కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యలపై టిడిపి ఎప్పుడూ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు. నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లి గ్రానైట్ క్వారీ బాధితుల పట్ల కూడా పార్టీ అండగా ఉంటుందని ఆయన వెల్లడించారు.

## ఇండియన్ క్రిష్టియన్ డే ఉత్సవాలు ముగింపు కార్యక్రమం

విజయనగరం టౌన్, జూలై 6 ప్రభాతవార్త



పట్టణంలోని అంబటి సత్రం జంక్షన్‌లో గల యేసు ప్రేమాలయంలో ఇండియన్ క్రిష్టియన్ డే ఉత్సవాలు ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖకు చెందిన దైవ సందేశకులు రెవరేండ్ ప్రవీణ్ థామస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించారని ఈ శాంతి సందేశాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలని సూచించారు. హెచ్చుతగ్గులు లేని మానవ సమాజాన్ని క్రీస్తు కాంక్షించారని తెలిపారు. గొప్ప, పేద తారతమ్యాలు వీడిచి క్రీస్తు అడుగుజాడల్లో నడవాలని సూచించారు. జీవహింస చేయరాదని, పరమత సహనాన్ని పాటించాలని, అసత్యాలు పలకరాదని క్రీస్తు చెప్పిన బోదనలను పాటించిన వారే క్రీస్తు ఆరాధకులుగా గుర్తింపడతారని పేర్కొన్నారు. పాస్టర్ అలజంగి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవరెండ్ కె.వరప్రసాద్, సంతోష్, ఇజ్రాయిల్, విక్టర్‌బాబు, కోరాడ నాగేశ్వరరావు, ఎస్.కె.చౌదరి, జాకబ్, సిస్టర్ సువర్ణ, నిర్మలమ్మ, జెరియా టీమ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజాపక్షాలు విమర్శలు

మెంటాడ, జూలై 6 ప్రభాతవార్త

మండలంలోని కొంపంగి గ్రామ పంచాయతీలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రతిపక్ష నాయకులు ప్రజల ఆకర్షణ చూసి అభివృద్ధిని చూసి ఓర్వలేకనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సీనియర్ నాయకులు వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు రాజు అప్పలనాయుడు ఆరోపించారు. డిప్యూటీ సీఎం రాజన్నదొర గత సమావేశంలో మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయం చేస్తే ప్రజలకు బాగుంటుందని ప్రతిపక్షాల ఉద్దేశించి మాట్లాడారన్నారు. మీకు దమ్ముధైర్యం ఉంటే టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి తెలియజేయాలని ఒక వేదికను ఏర్పాటు చేసుకుని మాట్లాడుకుందాం రండి అని మీసాల గురునాయుడు వైఎస్సాఆర్ పార్టీ నాయకుడు ఆరోపించారు. ప్రజల మీరు అడిన మాటల నమ్మే స్థితిలో లేరని మీ పార్టీ మనుగడే లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ అధ్యఓఉడు ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు రాజు, అప్పలనాయుడు, మీసాల గురునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 20న తోటపల్లి సాగునీరు విడుదల

వీరఘట్టం, జూలై 6 ప్రభాతవార్త

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రానున్న ఖరీఫ్ 2023 సీజన్‌కు సంబంధించి ఈనెల 20వ తేదీన తోటపల్లి పాత ఎడమ మరియు కుడి ప్రధాన కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయడం జరుగుతుందని నీటిపారుదల శాఖ డీఈఈ దమలపాటి రవికుమార్ గురువారం విలేకర్లకు తెలిపారు. రైతులు ఈ సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

వీరఘట్టం, జూలై 6 ప్రభాతవార్త



విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఆ దిశలోనే అందరూ పయనించాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు అన్నారు. గురువారం స్థానిక హైస్కూల్ ఆవరణలో అమ్మఒడి 4వ విడత మండలస్థాయి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారు మాట్లాడారు. లబ్ధిపొందిన విద్యార్థులు తమకు ఈ ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమం గురించి వివరించి, ప్రస్తుతం వాళ్ల విద్యావిధానం పద్ధతులు ఎంత మెరుగయ్యాయో చెబుతూ వారు ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే నేటి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్యానికి కూడా అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. వీరఘట్టం మండలంలో 5311 మంది విద్యార్థులకు గాను వారి తల్లిదండ్రులు ఖాతాలలో 6,90,43,000 రూపాయలు జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, వైస్ ఎంపీపీ పర్రి విజయలక్ష్మి, కర్రి లీలాప్రసాద్, రంభ శ్రీనివాసరావు, సొంటేన సింహాచలం, కళింగ ప్రేమభూషణ్, విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపైనే దృష్టి పెట్టండి

వీరఘట్టం, జూలై 6 ప్రభాతవార



ప్రకృతి వ్యవసాయంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రత్నకుమారి రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో ఘన పదార్థాలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం వలన భూసారం పెరగడంతో పాటు పంట అధిక దిగుబడి రావడంతో పాటు ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ ఘన పదార్థాల ద్వారా ఎరువులు తయారు చేసుకుని పంటలు సాగు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రకృతి ద్వారా ఎరువు తయారు చేయు విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి జక్కువ సౌజన్య, డెమో సింహాచలం, రైతులు పాల్గొన్నారు.

## వాహనాలు వెంట పత్రాలు తప్పనిసరి : ఎస్సై ఎం.వెంకటరమణ

వీరఘట్టం, జూలై 6 ప్రభాతవార్త



వాహనదారులు తమ వెంట వాహనపత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని లేకపోతే చర్యలు తప్పవని ఎస్సై ఎం.వెంకటరమణ హెచ్చరించారు. గురువారం మండలంలోని చిట్టపుడివలస జంక్షన్ సమీపంలో వాహనాలు తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే వాహనాలకు సంబంధించిన అన్ని రకాల పత్రాలు తమ దగ్గర ఉంచుకోవాలని ఆయన సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ఎవరైనా రోడ్డు భద్రతలకు విఘాతం కలిగిస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే అందరూ ఖచ్చితంగా రోడ్డు నిబంధనలు పాటించి తీరాలన్నారు.

## దోచుకోవడంపై ఉన్న ధ్యాస అభివృద్ధిపై ఏది

గరివిడి/చీపురుపల్లి, జూలై 6 ప్రభాతవార్త



జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు దోచుకోవడంపై ఉన్న ధ్యాస అభివృద్ధిపై చూపితే రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉండేదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున విమర్శించారు. చివరకు ఇసుకనూ కొల్లగొడుతూ దోపిడీకి సరికొత్త నిర్వచనం చెబుతున్నారని ధ్వజమెత్తారు. జిల్లాలో టీడీపీ చేపట్టిన బస్సుయాత్ర గురువారం చీపురుపల్లి నియోజకవర్గ మీదుగా సాగింది. తొలుత అచ్యుతాపురం కూడలిలో దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. అక్కడ నుంచి గడిగెడ్డకు వెళ్ళి పరిశీలించారు. అనంతరం గరివిడిలో శ్రీ వెంకటేశ్వర పశువైద్య డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కిమిడి నాగార్జున మాట్లాడుతూ జిల్లాకు పశువైద్య కళాశాల రావడానికి అప్పటి మంత్రి కిమిడి మృనాళిని చూపిన చొరవ కారణమన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ వంద కోట్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్ల కాలంలో కనీసం కళాశాలు ప్రదాన రహదారిని వేయలేకపోయిందని విమర్శించారు. నాడు టీడీపీ హయాంలోనే చీపురుపల్లిలో రూ.12 కోట్లతో ఆదర్శ డిగ్రీ కళాశాల, రూ నాలుగు కోట్లతో సామాజిక ఆసుపత్రి నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. చీపురుపల్లి నియోజకవర్గ అభివృద్ధి టీడీపీ హయాంలోనే సాధ్యమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యేలు కోళ్ళ లలితకుమారి, కె.ఎ. నాయుడు, కోండ్రు మురళీమోహన్, ప్రతిభాభారతి, పార్టీ సీనియర్ నాయకులు రౌతు కామునాయుడు, పైల బలరాం, వెన్నె సన్యాసినాయుడు, తాడ్డి సన్యాసినాయుడు, కిరణ్‌కుమార్‌రాజు, మహేశ్వరరావు, సారిపాక సురేష్, దన్నాన రామచంద్రుడు, రెడ్డి గోవింద, ముల్లు రమణ, సంచాన సన్యాసినాయుడు, పిళ్ళా అప్పల నాయుడు, మమంతి రమణ మూర్తి శనపతి శ్రీను, కిలారి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 11 జిల్లా స్థాయి బాలురు బాలికల చెస్ చాంపియన్ పోటీలు

బొబ్బిలి, జూలై 6ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి అండర్ 11బాలుర, బాలికల చెస్‌చాంపియన్ షిఫ్ సెలక్షన్స్ 2003 నిర్వహిస్తున్నామని జిల్లా చెస్‌అషోసియేషన్ ఆప్ విజయనగరం ఉపాధ్యక్షులుగెంబలి శ్రీనివాసరావు తెలియజేసారు.ఈనెల విజయనగరంజిల్లా సెలక్షన్ ఈనెల 9న జరుగుతున్నట్లు తెలియజేసారు. బొబ్బిలికలింగవైశ్యభవనంలో జరుతాయని అన్నారు. అండర్11పోటీలకు 1-1-2012లో పుట్టివారు అయిండాలని అన్నారు .క్రీడాకారులు తప్పనిసరిగా తమ బర్త్ సప్టిఫికేట్లు తేవాలని అన్నారు.ఈనెల పూర్తి వివరాలు ఈఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలని 9182337499 మూడడ్ల గణేష్‌నాయుడు జిల్లా చెస్‌అసోసియేషన్ సంయుక్త కార్యదర్శికి తెలియజేయాలని అన్నారు.


## మీసేవకు మేమున్నాం మాకు ఆవకాశం ఇవ్వండి : ఎమ్మెల్యే

బొబ్బిలి, జూలై6ప్రభాతవార్త

మీసేవకు మేమున్నామం మాకు ఆవకాశం ఇవ్వండి అని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు కోరారు. గురువారం మండలంలో పిరిడి గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో బాగంగా ప్రతీ ఇంటికి వెళ్ళారు మహిలళు ఎమ్మెల్యే సోదరులకు హారతి పట్టారు. ఇంతఅభిమానం వచ్చే ఎన్నికల్లో చూపి మాకు ఆవకాశం ఇస్తే అభివృద్ధి రెట్టింపు చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రతి పేదవానికి తన వంతు సాయం అందించడంలో దేశంలో ముందంజలో ఉన్నారని అన్నారు. విద్యా ఉపాధి, కల్పనలో ముందున్నారని అన్నారు. రైతులు కు ప్రత్యేక వసతులు కల్పించి అన్నివిధాలుగా ఆదుకొంటున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీనాయకులు, శంబంగి సోదరులు వేణుగోపాలనాయుడు, ఎంపిపి శంబంగి లక్ష్మి, జెడ్పీటీసి సంకిలిశాంతకుమారి ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు ఉచిత ర్యాబిస్ టీకాలు

కోటబొమ్మాళి, జూలై 6 ప్రభాతవార్త



పెంపుడు కుక్కలకు ఉచితంగా వేస్తున్న ర్యాబీస్ టీకాలను కుక్కల పెంపకందారులు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. ప్రపంచ జునోసిస్ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక పశువైద్యశాల వద్ద ఉచిత పిచ్చికుక్క కాటు వ్యాధి నివారణ టీకాలు వేసేకార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జూలై 6 1885లో సర్‌లూయిస్ పాశ్చర్ అను శాస్త్రవేత్త ర్యాబిస్ వ్యాధికి నివారణగా మొదటిగా టీకాను ఇవ్వడం జరిగిందన్నారు. 63 కుక్కలకు ఈ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, గంగరాం సర్పంచ్ ప్రతినిధి పేడాడ వెంకటరావు, స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, సహాయ సంచాలకులు డాక్టర్ మంద లోకనాథం, డాక్టర్ నారాయణమూర్తి, డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ప్రజు చైతన్య, డాక్టర్ మైత్రి, పశువైద్యసిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి

కోటబొమ్మాళి, జూలై 6 ప్రభాతవార్త

మండలంలోని భగీరధపురం, చవితిపేట రహదారి కాలనీరోడ్డు సమస్య, మురికి కాలువలు, తాగునీటి సమస్య, స్మశానవాటిక వద్ద షెడ్ నిర్మాణం తదితర సమస్యల పరాష్కారానికి తనవంతు కృషి చేస్తానని టెక్కలి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కణితి కిరణ్ అన్నారు. గురువారం నేను మీ జనసేన కణితి కిరణ్ కార్యక్రమంలో భాగంగా 17వ రోజు 17వ పంచాయతీ చిట్టివలసపంచాయతీ చవితిపేట గ్రామంలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లిజనసేన సిద్ధాంతాలను షన్ముఖ వ్యూహం వివరిస్తూ ప్రజలతో మమేకమైన పవన్ కళ్యాణ్ పార్టీని ఏ ఆశయసాధనకోసం జనసేన పార్టీ స్థాపించారో ఆ ఆశయసాధనకు అక్కడ ప్రజలకు ఆయన వివరించారు. రాబోవు రోజుల్లో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌కు ప్రజలంతా ఆదరించాలని ఆయన కోరారు. ఈయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

## పలాసకు ఎంపి నిధులతో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి : పలాస వైసీపీ సూటి ప్రశ్న

పలాస, జూలై 6 ప్రభాతవార్త



శ్రీకాకుళం ఎంపి రామ్మోహన్‌నాయుడు పలాస నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బల్ల గిరిబాబు ప్రశ్నించారు. గురువారం ప్రగతి భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో గిరిబాబు తీవ్ర స్థాయిలో కింజరాపు రామ్మోహన్‌నాయుడుపై ప్రశ్నల వర్షం కురిపించారు. పలాస నియోజకవర్గానికి ఏదో చేసేశాము అని ప్రగల్భాలు పలికే మీరు ఏమి చేశారో చెప్పాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాకు ఎంపి ల్యాడ్స్ నిధులు కేటాయింపులు ఏ నియోజకవర్గానికి ఇచ్చారో చెప్పాలని అన్నారు. మందస మండలం కమలాపురంకు రహదారి కోసం మంత్రి డాక్టర్ అప్పలరాజు రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి ఆ గ్రామానికి రహదారి తీసుకువచ్చారని తెలిపారు. ప్రతి చిన్న విషయంలో ఎంపి రామ్మోహన్‌నాయుడు తలదూర్చి ఏదో చేయాలని అనుకుంటున్నారని అన్నారు. ఎంత మంది ఏకమైనా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును ఏమీ చేయలేరని అన్నారు. మరోసారి ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తే తీవ్రస్థాయిలో తెలుగుదేశం నాయకులకు బుద్ధి చెబుతామని అన్నారు.

## బెంతులకు న్యాయం జరగాలి : కలెక్టర్‌ను కోరిన సాయిరాజ్


కవిటి, జూలై 6 ప్రభాతవార్త




బెంతులకు న్యాయం జరగాలంటూ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ కోరారు. ఈ మేరకు గురువారం నాడు జిల్లా కలెక్టర్‌ను ఇచ్ఛాపుర నియోజకవర్గ బెంతు ఒరియా ప్రతినిధి అయిన దేవరాజుసాహు, రజనీకుమార్ దొళాయి, శివప్రసాద్‌తో పాటు పలువురు బెంతు ఒరియా ప్రతినిధులు కలెక్టర్‌ను ఆశ్రయించి వినతిపత్రం అందించారు. జగనన్న సురక్ష పథకంలో బెంతులకు సంబంధించిన 11వ కాలమ్‌లో జరిగిన సమస్యపై ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి బెంతు ఒరియాలకు న్యాయం జరిగేలా చేయాలని సాయిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా సాయిరాజ్ మాట్లాడుతూ బెంతు ఒరియాలకు జగనన్న ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ విషయంలో ఎటువంటి అపోహలు పడవల్సిన అవసరం లేదని అన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా

జలుమూరు, జూలై 6 ప్రభాతవార్త



మండలంలోని రాణా, లింగాలవలస సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం ఎంపిడిఓ ఎల్.వి.అప్పారావు, ఎమ్మార్వో బి.సత్యం, టీమ్ లీడర్స్‌గా నిర్వహించారు. లింగాలవలసలో చేపట్టిన కార్యక్రమానికి పోలాకి జెట్పీటీసీ, యువకులు ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఐదవ రోజు విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. అలాగే వివిధ ధృవపత్రాలు పేరిట 11 రకాల సర్వీసులు ఈ జగనన్న సురక్ష ద్వారా నేరుగా, ఉచితగంగా సామాన్యుల ఇంటి వద్దకే అందనుండడం నిజంగానే పాలనలో ఒక గొప్ప మార్పు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, రాణ సర్పంచ్ ప్రతినిధి దుంగ ప్రసాదరావు, చల్లవానిపేట ఎంపీటీసీ ప్రతినిధి విజయభారతి, మండల జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, డైరెక్టర్ సత్యం, అధికారులు ఎఓ సురేష్, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, డిటి శ్రీనివాసరావు, రాణాలో 147, లింగాలవలసలో 250కి 186 సర్టిఫికేట్లు అందజేసినట్లు తెలిపారు.



ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు, అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు.

# ఇవి ఇతరులతో పంచుకుంటే ఇబ్బందులే!



మరి, సౌందర్య సంరక్షణల భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతోపంచుకోకూడదో తెలుసుకుందామా..

స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్/ మేకప్ బ్రష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్లు ఇదిగో నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగపడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**పౌడర్ రూపంలో ఉంటే....** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం. వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.

**లిప్‌స్టిక్‌లిప్‌గ్లాస్...** చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరిని వారే ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.

**కళ్ల సంబంధిత ఉత్పత్తులు...** ఐషాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయోగించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించేటప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్లు కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.

**మూతలు ఉండేవి....** కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు.. మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికరక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.

**మేకప్ బ్రష్‌లు....** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా క్రిములు, వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు.. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.

**ఇవి కూడా..** లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్ పాలిష్,



హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు, మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది. ❑

# కలల సాధన సాధ్యమే !

ఆమె సాధారణ విద్యార్థి. కష్టపడి ఉద్యోగం సాధించినా.. బాబు పుట్టాక దాన్నీ మానేశారు. గృహిణిగా ఏడేళ్ల కొనసాగాక ఆవిడ మనసు వ్యాపారం వైపు మళ్లింది. ఇంట్లో మామూలుగా మొదలై అదిప్పుడు దాదాపు రూ. 200 కోట్ల వ్యాపారమైంది. అంతేనా స్టార్టప్ లకు వ్యాపార పాఠాలూ చెబుతున్నారామె. ఇదంతా ఎలా సాధ్యమైందంటే హరిణి ప్రయాణాన్ని తెలుసుకోవాల్సిందే !




ప్రముఖ బ్యాంకులో ఉద్యోగం. మంచి స్థాయికీ ఎదిగారు హరిణి శివకుమార్. కానీ తన కలల పంట అయిన బాబుకి డౌన్‌సిండ్రోమ్ అని తెలిశాక కెరియర్ లక్ష్యాల్ని పక్కన పెట్టేశారు. కామర్స్‌లో డిగ్రీ చేసిన ఆమె పిల్లాడి కోసం స్పెషల్ ఎడ్యుకేషన్‌లో పిజి చేశారు. ఢిల్లీ, బెంగళూరు. హైదరాబాద్. వంటి నగరాలెన్నో బాబు చికిత్స కోసం తిరిగారు. వాడికి అయిదేళ్లు వచ్చాయి నోరు తెరిచి చెప్పలేక పోయినా.. అమ్మ కదా ! బాబుకి ఏదో సమస్యని అర్థమైంది. వైద్యుల దగ్గరికి తీసుకెళితే సబ్బులు, షాంపూల్లోని రసాయనాలు, కృత్రిమ సువాసనలు అలర్జీలే కాదు. మానసికంగా ఉద్రేక పరుస్తున్నాయన్నారు. దీంతో సహజ ప్రత్యామ్నాయాల కోసం వెదికారామె. అవేమీ సంతృప్తినివ్వలేదు. విదేశాల నుంచి తెప్పించుకోవడం కష్టమైంది. లాభం లేదనుకొని పరిశోధనలు చేసి, సొంత తయారీ ప్రారంభించారు. వాటిని స్నేహితులు, బంధువులకీ బహుమతిగా ఇస్తే.. వాళ్లకీ నచ్చి చేసివ్వమనేవారు.

**నాన్న మనసు కదిలి...** ఈమెది చెన్నై. అప్పటిదాకా ఏదో వ్యాపకంగా హరిణి ఇలా చేస్తోంది అనుకున్నా ఆమె నాన్న. కానీ స్కిన్‌కేర్ ఫార్ములేషన్, కాస్మెటిక్ సైన్స్ కోర్సులు కదివి, 2017లో 'సోప్‌వర్క్స్ ఇండియా' పేరుతో కంపెనీ నమోదు కూడా చేయించేసరికి సీరియస్‌గానే ప్రయత్నిస్తోందని అర్థమైంది. ఆయనకు దీంతో ఆయనా ఆమెతో చేతులు కలిపారు. 2019లో సంస్థ పేరునీ 'ఎర్త్ రిథమ్'గా మార్చారు. 'నిజానికి నా నిర్ణయం అంత తేలికేమీ కాదు. బాబు కోసమే ఉద్యోగాన్ని వదిలేశా. వాడి సంరక్షణ కోసం పడిన తాపత్రయమే సంస్థగా మారింది. అందరికీ సహజ ఉత్పత్తులు అందించాలనుకున్నా. మరి వ్యాపారమన్నాక కాలు బయటపెట్టాలిగా. వాడు నాతో తప్ప ఎవరితోనూ మాట కూడా కలిపేవాడు కాదు. వాడికి అన్యాయం చేస్తున్నానా అన్న ఆలోచనా వచ్చింది. వాడికి ఇబ్బంది అయితే ప్రత్యామ్నాయాలు వెదుకుదామనుకుంటూనే కొనసాగా. ఆశ్చర్యంగా వాడిలో చాలా మార్పు వచ్చింది. ఇతరులతో మాట్లాడటం, కలిసి పోవడం మొదలుపెట్టాడు. నా ఆలోచనలో మంచి ఉంది కాబట్టే, నాకిలా మేలు జరిగింది. అనిపించింది' అని గుర్తు చేసుకుంటారు హరిణి.

**పెట్టుబడులొచ్చాయి...** మొదట సబ్బులే.. తర్వాత క్రీములు షాంపూ.. రకరకాలు తీసుకొచ్చారు. అమెజాన్, నైకా వంటి వెబ్‌సైట్లలో అమ్మకం మొదలుపెట్టి, సొంత వెబ్‌సైట్‌నీ రూపొందించుకున్నారు. 'కొవిడ్‌లో ఆరోగ్య స్పృహ, సహజ ఉత్పత్తులకు పెరిగిన డిమాండ్ మాకు కలిసొచ్చింది. వ్యాపారం పెరుగుతోంది పెట్టుబడి ఎలా అనుకున్నప్పుడు ఎన్నో సంస్థలు ముందుకొచ్చాయి. నా ఒక్కదానితో మొదలైన సంస్థలో ఇప్పుడు వందలమంది పనిచేస్తున్నారు. అభివృద్ధి వేగంగానే జరిగింది. అంతమాత్రాన నా ప్రయాణం సులువేమీ కాదు. మంచి విద్యార్థిని కాదు. ఉద్యోగం మాని సబ్బులు తయారు చేస్తున్నప్పుడు 'ఇంతా చేసి సబ్బులముకుంటా' అన్న ప్రశ్నలెన్నో. నేనవేమీ పట్టించుకోలేదు. బాబు కోసంసబ్బుల తయారీ, మార్కెటింగ్ గురించి రిటైలింగ్ కోర్సు..ఇలా ఒక్కోటీ నేర్చుకుంటూ వచ్చా. ఇంటి వద్ద, ఎగ్జిబిషన్లలో నా ఉత్పత్తులను పరిచయం చేశా. ఇవాళ దాదాపు రూ.200 కోట్ల సంస్థగా ఎదగడం ఆనందంగా ఉంది' అనే హరిణి.. పర్యావరణంపై ప్రేమతో జీరో ప్లాస్టిక్ విధానాన్ని అనుసరిస్తున్నారు. ఫోర్బ్స్ జాబితా లోనూ స్థానం సంపాదించిన ఈమె. స్టార్టప్ సమ్మిట్‌లలో, వ్యాపార కళాశాలల విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. పెద్ద చదువులు, వనరులు లేవని వెనకడుగు వేయాల్సిన అవసరం లేదు. ఆత్మవిశ్వాసం, సాధించాలన్న పట్టుదల ఉంటే చాలు.. కలల సాధన సాధ్యమే! అందుకు నేనే ఉదాహరణంటూ యువతలో ఉత్సాహాన్నీ నింపుతున్న హరిణి టెడెక్స్ స్పీకర్ కూడా! ❑

# తినకపోయినా.. ఏమిటిలా !

తిన్నది కొంచెమే అయినా భుక్తాయాసం ! గంటలు గడుస్తున్నా కడుపులోని తిండి కదలని భావన. అలాగని భోజనం మానస్తే మరుసటి రోజుకి నీరసం. చాలాసార్లు తిండి పడలేదనుకుంటాం కదా! ఆహారవేళలు పాటించకపోవడం.. సరిపడని నిద్ర.. ఇలా దీనికి బోలెడు కారణాలు. ఈ కడుపుబ్బరం నుంచి ఉపశమనం కావాలా.. నిపుణుల సూచనలివిగో !



- తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు అనే సూత్రాన్ని పాటించడమే దీనికి మంచి మందు. అలాగే బాగా మెత్తగా నమిలి తినడం అలవాటు చేసుకుంటే ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. ఏమీ తోచక ఏదో ఒకటి తినడం.. ఎక్కువ కారం, నూనె, తీపి పదార్థాలు తీసుకోవడం వల్ల కూడా కడుపులో యాసిడ్లు తయారై కడుపుబ్బరానికి దారితీస్తాయి. కాబట్టి, వీటికి వీలైనంత దూరంగా ఉండండి.
- బీన్స్, చిక్కుడు, క్యాబేజీ, పచ్చి ఉల్లి పాయలు, క్యాలిఫ్లవర్, పచ్చి కూరగాయలు, కాఫీ, టీ, గ్లూటెన్ ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. బదులుగా కొబ్బరినీళ్లు, అనాస వంటివాటికి ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి. వీటిలోని పోషకాలు జీర్ణప్రక్రియను వేగవంతం చేస్తాయి.
- ద్రవపదార్థాలను తరచూ తీసుకోవడమూ మంచిదే! అయితే తినడానికి ముందు తినే సమయంలో మాత్రం మంచినీరు, జ్యూస్ వగైరా దూరంగా ఉంచండి. లేదంటే ఆరుగుదలపై ప్రభావం పడుతుంది. తిన్నాక కనీసం అరగంట వరకూ నీటిని తీసుకోకపోతే కడుపుబ్బరం దరిచేరదు.
- గ్యాస్ సమస్య ఉంటే ఉడికించని వాటికి దూరంగా ఉండటమే మేలు. కొద్దిరోజులపాటు తేలికగా అరిగే ఆహారం. పెరుగన్నానికి పరిమితమవండి. తిన్నది తేలిగ్గా జీర్ణమవడమే కాదు. మంచి బ్యాక్టీరియా ఉత్పత్తీ పెరుగుతుంది. ఆహార వేళలు పాటించడం, నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు భోజనం పూర్తిచేయడం వంటివీ సాయపడే అంశాలే. ఇంకా నడక, సైక్లింగ్, డ్యాన్స్.. నచ్చిన వ్యాయామానికీ రోజూ అరగంట చోటిస్తే ఏ కాలంలోనైనా కడుపుబ్బరానికి దూరంగా ఉండొచ్చు. ❑

# తక్కువతో ఎక్కువ ఆనందం..



మనలో చాలామందికి చూసిందల్లా కొనేయటం అలవాటు. అమ్మాయిలంటేనే నగలు, చీరలు, మేకప్ సామాన్లు ఇలా ప్రతీది కొనాలని పిస్తుంది. డబ్బు పొదుపు చేయటం అంటే సంపాదించి నట్టే అంటారు కదా! అందుకే ఖర్చు విషయంలో జాగ్రత్త వహించాలి.

మంచి అనుభవాలతో.. వస్తువులు పోగుచేసుకోవటం కన్నా జ్ఞాపకాలు, అనుభవాలను పోగుచేసుకోవటం ఉత్తమం. కంటికి కనిపించినవన్నీ కొనేస్తుంటే డబ్బు వృథాతోపాటు చెత్తలా పేరుకుపోతాయి. కొన్ని వస్తువులు తాత్కాలికంగా ఆనందం ఇవ్వొచ్చు. కానీ దీర్ఘకాలంలో ఉపయోగం లేదు.

- తక్కువతో.. మనకు నిజంగా ఏది అవసరం. ఏది కాదు అనే పూర్తి అవగాహన ఉన్నప్పుడే జీవితంలో విజయవంతమవుతామట. చెప్పులు, దుస్తులు ఇలా ఏ వస్తువైనా సరే అవసరం ఉన్న మేర, అన్ని కాలాలకు నప్పేవి కొనుక్కుంటే ఉపయోగం ఉంటుంది.
- పనికిరానివి తీసేసి.. ముందుగా మనకు అవసరం లేవనుకున్నవ వాటిని తొలగించండి. ఇల్లు ఎంత శుభ్రంగా, ఎంత తక్కువ సామానుతో ఉంటే అంత అందం మనకు అవసరంలేని వాటిని అవసరమైన వాళ్లకు ఇవ్వాలి. ఎక్కువ ఖర్చు పెడతున్నామనే అంచాన మనకు పూర్తిగా ఉండాలి. పెట్టుబడులపై దృష్టి పెట్టాలి. విలువ తెలిసుకుని.. ఏ వస్తువు కొన్నా దాంతో బహుళ ప్రయోజనాలుండేలా చూసుకోండి. ఉదాహరణకులిప్ టింట్ ఉందనుకోండి. దాన్ని చీక్స్‌పై బ్లష్ చేసుకోడానికి ఉపయోగించుకోవచ్చు. అదే విధంగా కళ్ల మీద ఐషాడో గానూ వాడుకోవచ్చు. అలా ఏ వస్తువు కొన్నా ఆలోచించి కొంటే ఉత్తమం. ❑

**చెలిచిట్కా**

# నీచు వాసనా.. పోయేదెలా ?



మాంసాహార వంటకాల పాత్రలను ఎంత శుభ్రం చేసినా వాసన పోదు. మరెలా అంటా?

- వెనిగర్‌కు మొండి మరకలు, జిడ్డు, దుర్వాసనలను తొలగించే శక్తి ఉంది. మాంసం వండిన పాత్రలను ముందు నీటితో శుభ్రం చేయండి. ఆపై కాస్త వెనిగర్ చల్లి కొంతసేపాగి వేడినీటితో కడిగితే సరి.
- నిమ్మలో కూడా వెనిగర్ లాగే యాసిడ్ గుణాలుంటాయి. నీటిలో నిమ్మరసం పిండి దాంతో పాత్రలను శుభ్రం చేయచ్చు. నిమ్మచెక్కతో రుద్దినా చాలు.
- బకెట్ నీళ్లల్లో బేకింగ్ సోడా వేసి దానిలో కడిగిన పాత్రలను ముంచి తీసినా దుర్వాసన రావు
- పాత్రలను నీటితో కడిగాక.. కాఫీపొడిలో కొద్దిగా నీరు, డిస్‌వాష్ లిక్విడ్ వేసి శుభ్రం చేస్తే వాసన పోతుంది.
- శనగపిండితో రుద్ది గోరువెచ్చని నీటితో గిన్నెలను కడిగి చూడండి. ఇదీ సత్ఫలితాన్నిచ్చేదే. ❑



పప్పులను పెనంపై వేసి రెండు మూడు నిమిషాలు వేయించి, చల్లార్చి, గాలి చొరబడని డబ్బాలో వేసి మూత పెడితే చాలాకాలం నిల్వ ఉంటాయి. ❑

# మిల్క్ చాక్లెట్..

కాలం కరిగిపోతుంది. చాక్లెట్లు కూడా.. నోట్లో వేసుకుంటే కరిగిపోతాయి. చాక్లెట్లనగానే మనకు బయటినుంచి కొనుక్కుని రావడం మాత్రమే తెలుసు, కానీ కాస్త సమయం కరిగిస్తే.. ఇంట్లో కూడా తయారు చేసుకో వచ్చు. చాక్లెట్లతో పాటే తీపి జ్ఞాపకాలను కూడా చప్పరించే యొచ్చు. అదెలాగో చూడండి మరి!



**మిల్క్ చాక్లెట్... కావలసినవి..**

కోక పౌడర్ - 2 కప్పులు, చక్కెర- అరకప్పు, గోధుమ పిండి- పావు టీ స్పూన్ బటర్-ముప్పావుకప్పు, నీరు- కప్పు,

**తయారీ:** కోకో, బటర్‌ను ప్రాసెసర్‌లో మెత్తని పేస్టు చేయాలి. ఇప్పుడు పెనం వేడి చేసి పావు కప్పు నీరు పోసి వేడి చేసి అందులో కోకో, బటర్ మిశ్రమం పేస్ట్ ఉన్న పాత్రను ఉంచాలి. కోకో మిక్స్ బాగా కరిగిన తర్వాత ఆ పాత్రను నేరుగా స్టవ్ మీద పెట్టి వంట మీద కలుపుతూ వేడి చేయాలి? మరిగే స్థాయికి వచ్చిన తర్వాత దించేసి మిశ్రమాన్ని మిస్కర్‌తో బాగా చిలకాలి. ఇప్పుడు పాలను మరిగించి పిండి, చక్కెర వేసి కరిగే వరకు కలపాలి. ఇందులో కోకో మిశ్రమాన్ని చాకోటెల్ మౌల్ నుంచి వేరు చేయాలి. వెంటనే వేరుపడకపోతే ట్రేని గోరువెచ్చని నీటి మీద తేలేటట్లు కాలుగైదు సెకన్ల పాటు ఉంచితే చాక్‌లెట్‌లు ట్రే నుంచి విడివడుతాయి. ❑

# పిల్లలకు భిన్న రుచులుంటాయి..

పిల్లల పెంపకం పెద్ద సవాలే అయినా.. అది బ్రహ్మవిద్య మాత్రం కాదు. మన పిల్లల్ని సమర్థంగా తీర్చిదిద్దాలనే పట్టుదల ఉంటే ఇక ఆ బాధ్యత నెరవేర్చడం సులువేనంటున్నారు మనోవిశ్లేషకులు. అందుకు కొన్ని సలహాలూ సూచనలూ కూడా ఇస్తున్నారు. చిన్నారుల్ని వృద్ధిలోకి తేవడానికి అవి ఎంతగా ఉపకరిస్తాయో మీరే చూడండి.




- నేర్చుకునే క్రమంలో పిల్లలకు కొన్ని సంగతులు అర్థం కాకపోవచ్చు. కొన్ని తప్పులు దొర్లొచ్చు. తికమక పడి కొన్ని పనులను వాయిదా వేయొచ్చు. అలాంటప్పుడు ఓర్పుగా, నేర్పుగా చెప్పాలి. క్రమంగా నైపుణ్యాలు అలవడతాయి. ఆవేశాలూ అసహనాలూ తెచ్చుకుంటే మరింత చేటే తప్ప లాభం లేదు.
- క్రమశిక్షణ పేరుతో ఎక్కువెక్కువ నియామాలు ఒకేసారి పెట్టొద్దు. ఏది మంచో, ఏది కాదో చెబుతుండండి. కానీ స్వేచ్ఛ కూడా అవసరమని మర్చిపోవద్దు. హానికరం కాదనుకున్న విషయాల్లో వాళ్ల కోరికలు, ఇష్టాలను వ్యతిరేకించొద్దు. ఆయా అంశాల పై మీకు బలమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ, పిల్లల ఆలోచనలు అందుకు విరుద్ధంగా ఉంటే అవి కూడా ఆలోచించండి. కేవలం మీరు నమ్మిన ప్రకారం లేదనే నెపంతో మాత్రం అభ్యంతరం చెప్పొద్దు. కన్నబిడ్డలైనా సరే భిన్న రుచులు ఉంటాయి కదా !
- అపసవ్యంగా ప్రవర్తించినప్పుడు కోపతాపాలు రావడం సహజమే. అలాంటప్పుడు తిట్టి కొట్టాలనుకోవద్దు. మెల్లగానే అర్థమయ్యేట్టు చెప్పండి. మాట వినకపోవడం వల్ల లేదా తొందరపాటు చర్య వల్ల ఎంత అనర్థమో, ఎన్ని నష్టాలో చెప్పండి. అందువల్ల ఇంకోసారి జాగ్రత్తగా ఉంటారు.
- భాషలో దోషాలు, వ్యక్తీకరణలో అపసవ్యత లాంటివి గమనించినప్పుడు హేళన చేయొద్దు. పరుషంగా మాట్లాడి గాయపరచొద్దు. ఆ లోటుపాట్లను సౌమ్యంగా చెప్పండి. ఆలోచించి మార్చుకుంటారు.
- చిన్నారి లంచ్ బాక్స్ తినకుండానే తిన్నానని చెప్పడం, హోంవర్క్ చేయకుండానే చేశాననడం, తోటి పిల్లలతో గిల్లికజ్జాలు, పాకెట్ మనీని దుర్వినియోగం చేసి పుస్తకం కొన్నానని చెప్పడం లాంటి అబద్ధాలెన్నో ఎదురవుతాయి. అలాంటప్పుడు దండించి ప్రయోజనం లేదు. మీ పట్ల భయం స్థానంలో భక్తి కలిగేలా చేశారనుకోండి. ఆ అబద్ధాల వెనుక చిన్నారుల అంతరంగం, నిస్సహాయత, దిగుళ్లూ దుఃఖాలూ అర్థమవుతాయి. స్నేహంగా ఉంటూనే సరిచేయాలి. ఆయా లోపాలను ఎలా చక్కబెట్టుకోవచ్చో అవగాహన కలిగిస్తే ముమ్ముందు నిజాయితీగా ఉంటారు. ❑

# అసమాన సాధ్వి రుక్మిణి

**ఆధ్యాత్మికం**

లీలామానుషరూపుడైన శ్రీక్రిష్ణుడి భక్తురాలుగా రుక్మిణి ఆయనను ఆరాధించి, అన్యుని వివాహమాడని పడతి, భీష్మక మహారాజు పుత్రిక విదర్భ రాజైన ఆయన వద్దకు పలు ప్రదేశముల నుండి బ్రాహ్మణులువచ్చి శ్రీ క్రిష్ణుడి గురించి చెప్పే మహిమలు విన్న రుక్మిణి ఆయననే వరించాలనే నిర్ణయం తీసుకుంది. కానీ గొల్లవాడైన క్రిష్ణుడు ఏ విధంగానూ, తన సోదరిని వరించుటకు అర్హుడుకాదని రుక్మిణి సోదరుడైన రుక్మి తిరస్కరణలతో ద్వేషముతో చేది దేశపు రాజైన శిశుపాలునికి ఇచ్చి వివాహము చేయ పూనుకొనెను. ఈ విషయం గ్రహించిన రుక్మిణి మనస్తాపము చెంది, అన్న తనమాట వినడని తెలుసుకుని, అగ్నిద్యోతనుడు అనే బ్రాహ్మణునిచే శ్రీక్రిష్ణుడు తనను పరిణయమాడవలెనని లేఖ రాసి ఆయనకు అందచేసింది. ఆ బ్రాహ్మణుడు రుక్మిణి మనవాంఛని వద్దంటే ఆమె ప్రాణ త్యాగముకైనా వెనుదీయదని, ఆమె అనురక్తిని క్రిష్ణుడికి సమగ్రంగా విన్నవించాడు. ఆ సమయంలో శిశుపాలుడతో వివాహ ఏర్పాట్లుచేసి గౌరీ పూజకు తరలిస్తున్న రుక్మిణిని శ్రీ క్రిష్ణ భగవానుడు తన రథముపై ఆమెను తీసుకుపోయే ప్రయత్నంలో అడ్డుకున్న అన్న రుక్మిని పరాభవించి ఆయనను పారద్రోలాడు. ఆ తరువాత రుక్మిణీ కల్యాణం శ్రీ కృష్ణునితో జరిగి ఆమె ఆయన 8 మంది భార్యలలో పట్ట మహిషిగా కీర్తి పాత్రురాలై మహాభాగవత మహిళగా పూజలందుకుంది.



పురాణకాలంలోనే రుక్మిణి ధైర్యంవహించి, తండ్రి అన్నల అభీష్టాన్ని కాదని తావలచిన వాడిని విభుడిగా చేసుకున్న సాహసి, మహిపతివ్రత. నారదుడు దేవ పారిజాతం తెచ్చి శ్రీ క్రిష్ణుడికి ఇవ్వగా, ఆయన తన ప్రియసతి అయిన సత్యభామకు కాక పరమభక్తురాలైన రుక్మిణికే ఇవ్వడం ఒక భాగవత విశేషంగా అనుకోవాలి. అలాగే అహంకారంతో ఏకంగా భర్తనే నారధునికి అమ్మివేసిన సత్యభామని శ్రీ క్రిష్ణతులాభార ఘట్టంతో సంపదలకు తూగని ఆ భగవంతుడిని అవలీలగా ఒకే ఒక తులసీదళంతోతూచి, ఆయనను వశం చేసుకున్న తరుణి రుక్మిణి పాతివ్రత్యమహిమ. ఎంత చెప్పినా తరగనిది. సవతి సత్యభామ గర్వాన్ని సులువుగా అణచి వేసిన అతివ రుక్మిణి భక్తికి అవధులులేవు. గుజరాత్‌లోన, ద్వారక శ్రీ క్రిష్ణ దేవాలయానికి కొంత దూరంలో రుక్మిణి ఆలయం ఉంటుంది. ఆమెకి అలా జరగడానికి కారణం దూర్వాసుడి కోపకారణంగా చెబుతారు. రుక్మిణీ, కృష్ణుడు దూర్వాస మహామునితో, కలసి రథ ప్రయాణం చేస్తుండగా మార్గమధ్యంలో దాహం వేసిన రుక్మిణి దూర్వాసుడికి మంచినీరు ఇవ్వని తరుణంలో ఆయన కోపించి క్రిష్ణుడి ఆలయానికి దూరంగా ద్వారకలో రుక్మిణీ అమ్మవారి దేవాలయం ఉండేలా శపించాడనే కథనం ఉంది. ఆంధ్రమహాభాగమతంలో శ్రీ క్రిష్ణుడి దేవేరి, రుక్మిణి గాధలు ఆసక్తిదాయకం. పురాణ పుణ్యచరితంగా రిక్మిణీ కల్యాణం శుభప్రదం.

- యం.వి.రమణకుమారి

## ముండల కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చండి

ఇచ్ఛాపురం, జూలై 6 ప్రభాతవార్త



మండలం కొళిగాం, పాయితారి,కీర్తిపురం గ్రామాల్లో నివశిస్తున్న ముండల కులస్తులను ఎస్సీ కేటగిరిలో చేర్చి కుల ధృవీకరణపత్రాలు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియాసాయిరాజ్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్‌కు వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ అధికారులు కుల ధృవీకరణపత్రాలు జారీ చేయకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. 1986లో ఎస్సీల కులధృవీకరణపత్రం మంజూరుచేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌కుమార్ ముండలో, సుధీర్ ముండలో, శంకర్ ముండలో, శివ ముండలో, బాలాజీ ముండలో తదితరులు పాల్గొన్నారు.

## బాబూజగజ్జీవరాంకు నివాళులు

ఇచ్ఛాపురం, జూలై 6 ప్రభాతవార్త



బాబూ జగ్జీవరాం వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రామారావు, విఆర్వో ఉప్పాడరాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేశుపురం గ్రోయిన్ పనులు పూర్తి చేయండి

ఇచ్ఛాపురం, జూలై 6 ప్రభాతవార్త



కేశుపురం గ్రోయిన్ నిర్మాణపనులను త్వరితగతిన పూర్తి చేయాలని జలవనరుల శాఖ డిప్యూటీ ఈఈ జీవీరమణ ఆదేశించారు. 28లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ నాటికి గ్రోయిన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఏఈ ఎంఎస్ పాణిగ్రాహిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వరహాలరాజు పాల్గొన్నారు.

## తెంబూరు జెడ్పీహెచ్ఎస్‌ను తనిఖీ చేసిన డీఈఓ

పాతపట్నం, జూలై 6 ప్రభాతవార్త



పాతపట్నం మండలం తెంబూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను గురువారం డిఈఓ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం మరియు విద్యార్థుల చదువు గ్రేడ్లవారీ పట్ల సూచనలు చేశారు. అలాగే నాడునేడు నిధులతో 40 లక్షలతో నిర్మించబడిన పాఠశాల గదులను, ఆవరణలో రోడ్లను పరిశీలించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పేడాద మన్మధరావు, ప్రధానోపాధ్యాయులు,చదుపుల విశ్వనాథం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 122వ జయంతి

నందిగాం, జూలై 6 ప్రభాతవార్త



స్వర్గీయ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 122వ జయంతి సందర్భంగా టెక్కలి బిజెపి కార్యాలయంలో డాక్టర్ హనుమంతు ఉదయ్‌భాస్కర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఆతను 1951లో భారతీయ జన సంఘ్ సంస్థను స్థాపించి దేశం మొత్తం ఒకే రాజ్యాంగం ఒకే పాలకుడు వుండాలని నినదించిన వ్యవస్థాపకుడు కన్న కలలు, ఆశయాన్ని అతి సమీప కాలంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ యూనిఫాం సివిల్ కోడ్ బిల్లు ప్రవేశపెట్టి నెరవేర్చనున్నట్లు ఇదే ఘనమైన నివాళి అని ఈ సందర్భంగా ఉదయ్ భాస్కర్ అన్నారు. ఈకార్యక్రమంలో నాగేశ్వరరావు, నడుపూరి అడవిరాజు, దుంపల ప్రభాకర్, మూల వేమన, దోల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్య మన ఇంటి ముందే పరిష్కారం జగనన్న ధ్యేయం

పాతపట్నం, జూలై 6 ప్రభాతవార్త



ప్రతి సమస్య మన ఇంటి ముందే పరిష్కారం జగనన్న ముఖ్య ధ్యేయమని అందుకు గాను జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గురువారం మండలం బద్ది మర్ర గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ పలు రకాల ధృవపత్రాలు పైసా ఖర్చు లేకుండా పొందాలనేది జగనన్న తపనని అన్నారు. అనంతరం ఆమె లబ్దిదారులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపీపీ దొర సావిత్రమ్మ, జేసిఎస్ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గురాడి అప్పన్న, ఎంపీడీఓ జయంతి ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల పార్టీ ముఖ్య నాయకులు సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి

పాతపట్నం, జూలై 6 ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత్త, ఉప ప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతి పాతపట్నంలో జరిగింది. ముఖ్య అతిథి, విశ్రాంతాద ముఖ్య బాబూరావు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ క్విట్ ఇండియా ఉద్యమంలో, శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. భారత పార్లమెంట్‌లో 40 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా ఉప ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారాల్లి రామరాజు, జి. అప్పారావు, రిటైర్డ్ బ్యాంక్ ఆఫీసర్ టి.ఆనందరావు, టి.సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజర్ 40 అల్ట్రాలా ఆవిష్కరించిన మోటరోలా

ఎచ్చెర్ల, జూలై 6 ప్రభాతవార్త

భారతదేశపు అత్యుత్తమ 5జి స్మార్ట్‌ఫోన్ బ్రాండ్, ఫ్లిప్‌ఫోన్ మార్గదర్శి అయిన మోటరోలా తన ఫ్లాగ్‌షిప్ రేజర్ స్మార్ట్ ఫోన్ల సిరీస్‌లో సరికొత్త జోడింపులు మోటొరోలా రేజర్ 40 అల్ట్రా రేజర్ 40 ఆవిష్కరణతో ఈ రోజు మళ్లీ భారతీయ స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లో సంచలనం కలిగించింది. ఈ ఆవిష్కరణ పోల్డబుల్ స్మార్ట్ ఫోన్ తీరు తెన్నులను ఫ్లిప్ చేయడానికి అత్యాధునిక సాంకేతిక, స్టైల్ డ్రివెన్ సెల్ఫ్ ఎక్స్‌ప్రెషన్‌తో కూడిన విలాసక్ రేజ్‌ను తిరిగి తీసుకు వస్తుంది. మోటొరోలా ఈ రోజు నగరంలో జరిగిన లాంచ్ ఈవెంట్‌లో భారతదేశపు ప్రముఖ బాలీవుడ్ నటి కృతిసనన్‌ను తన కొత్త ప్రచారకర్తగా ప్రకటించింది.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి, జూలై 6 ప్రభాతవార్త



గోకర్ణపురం గ్రామ పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 11 రకాల సేవలను విస్తృత స్థాయిలో ప్రజలకు పూర్తి ఉచితంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. అర్హులై ఉండి వివిధ రకాల సేవలు ఉపయోగించుకోని ప్రజలు ఈ కార్యక్రమం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యులు గోడెయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు, సర్పంచ్ రవికుమార్, మండల వైస్సార్ సీపీ అధ్యక్షులు పల్లి యోగి, మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, లబ్దిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## నౌపడ ఫీల్డ్ అసిస్టెంట్‌లపై విచారణ

సంతబొమ్మాళి, జూలై 6 ప్రభాతవార్త



మండలంలో నౌపడ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు అలాగే నీలాపు ప్రసాద్‌రెడ్డి, రామారావుపై ఎపీడీఓ ప్రేమలీల గురువారం విచారణ జరిపారు. నౌపడ సచివాలయం2లో వేతనదారులకు ఫీల్డ్ అసిస్టెంట్లను పిలిచి వివరాలు అడిగి ఎంపీడీఓ తెలుసుకున్నారు. ఉపాధి మేట్ సుగ్గు లక్ష్మి వద్ద నుంచి లిఖితపూర్వకంగా వివరాలు సేకరించారు. నివేదికను పీడీకి అందిస్తామని ఎంపీడీఓ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎంపీపీ సమక్షంలో జగనన్న సురక్ష అవగాహన సదస్సు

సోంపేట, జూలై 6 ప్రభాతవార్త



ప్రజలకు పక్కాగా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో జగనన్న సురక్ష క్యాంపులను తీసుకొచ్చింది ఏపీ సర్కార్. రాష్ట్రంలోని ప్రజలందరికీ వందశాతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అందించడమే లక్ష్యంగా ప్రారంభించింది. అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమం, సేవలు అందలేదనే పరిస్థితి ఉండరాదనే లక్ష్యంతో సిఎం జగన్ జగనన్న సురక్ష ప్రారంభించారు. దీనిలో భాగంగా సోంపేట మండలం శైలజ కళ్యాణమండపం నందు జరిగిన జగనన్న సురక్ష అవగాహన సదస్సు సమావేశంలో ఎంపీపీ డాక్టర్‌నిమ్మన దాసు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రతి కుటుంబానికి మేలు జరిగే విధంగా అర్హులై ఉండి ధృవపత్రాలు అందని వారికి వలంటీర్స్ ఇంటింటికి వెళ్లి సర్వే చేసి తెలుసుకుని వాటిని అప్లై చేసి జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసుతో సోంపేట మేజర్‌పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి, ఎంపీటీసీ సభ్యులు పొడుగు కామేష్, నర్తు జోగారావు, బొమ్మిడి ధర్మారావు, వి.వెంకన్న, వైస్‌సర్పంచ్ మల్లా వెంకటరమణ, వార్డు మెంబర్లు, ఈఓ వరప్రసాద్, జెసిఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, ఎంఎల్‌ఓ సోమేష్,వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేతాళపురంలో హోరెత్తిన జగనన్న సురక్ష కార్యక్రమం

మందస,జూలై 6 ప్రభాతవార్త



మండలం బేతాళపురం పంచాయతీ సర్పంచ్ మామిడి సింహాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల అధికారులు, మండల ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొనడం చాలా గర్వంగా ఉంది. నిస్వార్థంగా నిజాయితీగా గత నాలుగేళ్ల సిఎం జగనన్న సంక్షేమ పాలనలో 90శాతం అర్హులైన వారికి పథకాలను డిబిటి ద్వారా బటన్ నొక్కి ఇప్పటి వరకు అందించడం జరుగుతుంది. సాంకేతిక కారణాలతో ఇబ్బంది పడుతున్న అర్హులైన వారికి సంక్షేమ పథకాలు రాని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయంలో మండల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు సుమారు 500 మంది సమక్షంలో బహిరంగ సమావేశం ఏర్పాటు చేసి సాంకేతిక కారణాలని క్లియర్ చేసి 11 రకాలైన సర్టిఫికేట్‌లను ఇవ్వడం చాలా గర్వంగా ఉంది. అదే విధంగా గ్రామంలో ఇప్పటి వరకు చాలా అభివృద్ధి పనులు చేస్తున్నాము. ఎంపీపీ దానయ్య, జెడ్పీటిసి చంద్రమ్మ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, ఎంపీడీఓ తిరుమలరావు, ఎంపీటీసీ వాసు, సచివాలయం కన్వీనర్‌లు జుత్తు పాపారావు, అడతాల మనోజ్, పులారి కూర్మారావు, జగనన్న సురక్ష సభ్యులు బాడ జగన్నాయకులు,వైఎస్సార్ సీపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## అప్పట్లో ఆరు చెరువులు... ఇప్పుడు ఒకటే చెరువు

### -మట్టిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్న వైకాపా చోటా నాయకుడు

ఆమదాలవలస,జూలై 6 ప్రభాతవార్త



పాలకొండ రోడ్డుకు అనుసరించి బొబ్బిలిపేట గ్రామానికి వెళ్లడానికి రోడ్డుకు అనుసరించి ఆరు చెరువులు ఉండేవి. బొబ్బిలిపేట రోడ్డు గుండా ఆరు చెరువులు సైకిల్ మీద మరికొంత మంది బాటసారులు ఆరుచెరువులు లెక్క పెడుతూ వెళితే బొబ్బిలిపేట గ్రామం వచ్చేది. ఇప్పుడు వైకాపా చోటా నాయకుడు గత నాలుగు సంవత్సరాల నుంచి ఆ చెరువులన్నీ తవ్వి ఒకే చెరువుగా గట్లున్ని తవ్వి చెరువులన్ని లోతుగా గొయ్యిలు చేసి విడిచి పెట్టడంతో ఆ ఆరు చెరువుల రూపురేఖలు మారిపోయాయని బొబ్బిలిపేట గ్రామస్తులతోపాటు ఆ రోడ్డు గుండా ప్రయాణించే వెదళ్లవలస, తురకపేట, గొల్లపేట, నెల్లిపర్తి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ రోడ్డు గుండా వెళ్తూ చెరువులు లెక్క పెట్టుకుంటూఐ వెళ్లేవాళ్లమని చివర చెరువు వచ్చేటప్పటికి మా గ్రామం దగ్గరకు వచ్చేసిందని అనుకునేవాళ్లమని ఇప్పుడు ఈ చెరువులన్నీ కలిసిపోయాయని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ చెరువుల్లో చక్కటి నీరు, చూడముచ్చటైన పువ్వులు ఉండేవని, ఇప్పుడు మట్టి తవ్వడం వల్ల గోతులమయం అయిపోయాయని, చెరువుల్లో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు నీరుకు దిగితే చెరువులో పడి చాలా జీవాలు మృత్యువాత పడ్డాయని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ చెరువులన్నీ తవ్వి అక్రమంగా మట్టి తరలిస్తున్న సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టపగలు మట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నా మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, మైన్స్ అధికారులతో పాటు చెరువులకు కూతవేటు దూరంలో ఉన్న సచివాలయ సిబ్బంది ఏమి చేస్తున్నారో తెలియడం లేదని ఆ వార్డు ప్రజలే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. మట్టి తరలిస్తున్న చోటా వైకాపా నాయకులపై ఎటువంటి చర్యలు తీసుకోవడానికి అధికారులు సైతం భయపడుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ పరిశీలనలో భాగంగా పత్రికల్లో వచ్చిన కథనాలను బట్టి ట్రాక్టర్లలను, జెసిబిలను సీజ్ చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించినప్పటికి ఇప్పటికీ అవి కార్యరూపం దాల్చలేదు.సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా ఇక్కడ అధికారులు ధిక్కరించి చోటా నాయకుడి ట్రాక్టర్లు, జెసిబిని సీజ్ చేయలదేంటే దీని వెనుక మర్మం ఏమిటో అధికారులకే తెలియాలి. పట్టపగలు చెరువుల్లో అక్రమంగా మట్టి తరలిస్తుంటే మున్సిపల్ అధికారులు, రెవెన్యూఅధికారులు, మైన్స్ అధికారులు, సచివాలయ సిబ్బంది అసలు ఏమి చేస్తున్నారో చెప్పాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సామాన్య మానవుడు తన ఇంటి అవసరాలకుఒక ట్రాక్టర్ మట్టి తరలిస్తే పలు ఇబ్బందులు పెట్టే అధికారులు గత నాలుగు సంవత్సరాల నుంచి అక్రమంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఈ మట్టి మాఫియాపై జిల్లా కలెక్టర్ ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

## జీడిపరిశ్రమలు వెంటనే తెరిపించాలి

పలాస, జూలై 6 ప్రభాతవార్త



జీడి వ్యాపారాల లాభాల కోసం జీడి పరిశ్రమలు నెల రోజులు వ్యాపారస్తులు బంద్ ప్రకటించడం చాలా బాధాకరమని, దీని వలన కార్మికులు 20వేలు మంది ఉపాధి అవకాశాలు కోల్పోతారని 70 సంవత్సరాలుగా జీడి ఫ్యాక్టరీలలో మౌలిక సదుపాయాలు లేవని, తక్షణమే జీడి పరిశ్రమలు తెరిపించి కార్మికులకు న్యాయం చేయాలని పలాస మండల తహశీల్దార్ మధుసూదనరావుకు క్యాజ్యు లేబర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి ఆనందరావు, గజ్జి బాలయ్య, చొక్కర ఈశ్వరరావు, కొవిరి దేవరాజు, చంద్రశేఖర్ తదితరులు వినతిపత్రం సమర్పించారు.

## మంత్రి డాక్టర్ సీదిరికి మత్స్యకారుల వినతి

పలాస, జూలై 6 ప్రభాతవార్త



రిలయన్స్ ఓఎన్‌జిసి పైప్‌లైన్ ద్వారా మత్స్యకార గ్రామస్తులు తీవ్రంగా నష్టపోయామని తమకు నష్టపరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు చెందిన మత్స్యకారులు పలాసలో మంత్రి సీదరి అప్పలరాజు కార్యాలయానికి చేరుకుని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాకినాడకు చెందిన మత్స్యకారులు పలాసలో మీడియాతో మాట్లాడుతూ ముమ్మిడివరం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన వారికి మాత్రమే నష్టపరిహారం ఇచ్చి కాకినాడ, కాకినాడ సిటీకి చెందిన మత్స్యకార కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వకపోవడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్పినా ఫలితం లేకపోవడంతో గురువారం పలాస చేరుకుని మంత్రి అప్పలరాజుకు వినతిపత్రం అందజేశామని తెలిపారు. బాధితులు వెంటనే తమకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## నీట్‌లో మెరిసిన విద్యార్థులకు అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక సన్మానం

కొత్తూరు, జూలై 6 ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన 2023 నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కొత్తూరు మండలానికి చెందిన అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. బుధవారం మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న పారాపురంలో అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆల్ ఇండియా ర్యాంక్ ఓపెన్‌లో కాని యశశ్రీ 40వ ర్యాంక్ (ఎస్సీ మహిళా కేటగిరిలో రెండో ర్యాంక్) జెఈఈ అడ్వాన్స్‌డ్‌లో సంచాన అజయ్‌కుమార్ ఆల్ ఇండియా ర్యాంక్ 151, బొడ్డేపల్లి ఉదిత ఆల్ ఇండియా 141 సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం గావించారు. దీంతో పాటు ప్రాథమిక స్థాయిలో జవహర్ నవోదయ ప్రవేశపరీక్షలో గుర్రాల మనస్విని, గుత్తావిల్లి నీరజ్‌కుమార్‌లను కూడా సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. అంతకంటే ముందు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు అంబేద్కర్ పూలే ఐక్యవేదిక సభ్యులు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ తోట నందకుమార్, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, సర్పంచ్ కె.రత్నంలతో పాటు అంబేద్కర్ పూలే ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు ఆర్.ఆనందరావు, అధ్యక్షులు జె.తిరుపతిరావు, ఉపాధ్యక్షులు కె.నాగభూషణరావు, ప్రధాన కార్యదర్శి తొగిరి రవి, విద్యార్థులు తల్లిదండ్రులు పారాపురం అంబేద్కర్ యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## నీటి నిల్వల కోసం రైతులకు డ్రమ్ములు పంపిణీ

కొత్తూరు, జూలై 6 ప్రభాతవార్త



కొత్తూరు, పాతపట్నం మండలాలకు చెందిన అల్తి శోభ పెద్దసున్నాపురం, ఆర్‌ఎల్‌పురం గ్రామపంచాయతీల పరిధిలోని పలు మారుమూల గిరిజన గ్రామాల్లో గడచిన రెండున్నరేళ్లుగా బ్రెడ్స్ సేవాసంస్థ హెచ్‌ఎస్‌బిసి ప్రాజెక్ట్ ద్వారా గిరిజన కుటుంబాల్లో సుస్థిర జీవనోపాదుల మెరుగుదలకు నిరంతర ఆదాయాన్ని పెంచాలన్న సంకల్పంతో జీడి మామిడి మొక్కలను ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్.హేమలత ద్వారా పంపిణీచేసిన సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు జీడి, మామిడి మొక్కల సంరక్షణ సేంద్రీయ ఎరువులు వాడకం తదితర అంశాలపై పలుమార్లు రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ప్రధానంగా వేసవిలో ఎండల తీవ్రతల నుంచి మొక్కలకు సంరక్షణ చేయడంలో భాగంగా పలువురు రైతులకు నీటి నిల్వలు చేసేందుకు ప్రాజెక్ట్ సాయంతో బ్రెడ్స్ సిబ్బంది గ్రామాల్లో డ్రమ్ములు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రాజెక్ట్ నుంచి మొక్కలు తీసుకున్న ప్రతి రైతు డ్రమ్ములను సద్వినియోగపర్చుకుని నీటిని నిల్వ చేస్తూ నాటిన మొక్కలకు పూర్తిస్థాయిలో నీటిని అందించాలని కోఆర్డినేటర్ ఆర్.హేమలత గిరిజన రైతులకు పలు సూచనలు అందించారు.అలాగే జీడి మామిడి తోటల్లో డ్రమ్ములను అందుబాటులో ఉంచి నీటిని నిల్వ చేయడం, వర్షపు నీటిని కూడా డ్రమ్ముల్లో నిల్వ చేయడం రైతులు చేయాలన్నారు. తోటల్లో డ్రమ్ములను నీడ ప్రాంతాల్లో భద్రపర్చాలని రైతులకు సూచించారు. మండు వేసవిలో మొక్కల సంరక్షణకు బ్రెడ్స్ హెచ్‌ఎస్ బిసి ప్రాజెక్ట్ నుంచి డ్రమ్ములు ఇవ్వడం ఎంతగానో ఉపయోగపడతాయని గిరిజన రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్రెడ్స్ కోఆర్డినేటర్ ఆర్.హేమలత ఆకులమ్మతల్లి ఎఫ్‌పిఓ సెక్రటరీ సవర వెంకటరావు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## వైద్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### అర్బన్ హెల్త్‌సెంటర్ ప్రారంభోత్సవంలో సభాపతి తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, జూలై 6 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతి సగటు పౌరుడు ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభిమతమని సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గురువారం మెట్టెక్కివలసలో రూ.1,03 కోట్ల అంచనాలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, విద్య, సంక్షేమం, వ్యవసాయం నాలుగు రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామాల్లో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తక్షణ ప్రాథమిక వైద్యం వీటిల్లో లభిస్తున్నాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా ప్రతి గ్రామంలో మొబైల్ వైద్యం కల్పించిన ఘనత వైసీపీ సర్కార్‌కే దక్కిందన్నారు. వీటి ద్వారా పలు వ్యాధులకు సంబంధించిన నిపుణులు వైద్య సేవలు అందిస్తున్నార న్నారు. కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాలలో ఓపి పెరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి సంకల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ బొడ్డేపల్లి శాంతి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ అనురాధ, మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్, ఈఓ సుగుణాకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, వైస్ ఫ్లోర్‌లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి అజంతాకుమారి, బొడ్డేపల్లి రాజు, కాంట్రాక్టర్ పి.వి.ఎస్ సూర్యనారాయణ, పొన్నాడ చిన్నారావు, బొడ్డేపల్లి రవి, మామిడి రమేష్, చింతాడ వెంకటరమణ, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చిన సిఎం వైఎస్ జగన్

సారవకోట, జూలై 6 ప్రభాతవార్త



ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మాజీ డిప్యూటీ సిఎం, ప్రస్తుత ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ స్పష్టం చేశారు. సారవకోట మండలం సారవకోట, గొర్రెబంద గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని కొనియాడారు. ఇచ్చిన హామీలను శతశాతం నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ధృవపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, పశుసంవర్ధకశాఖ ఏడి జయ రాజు, తహశీల్దార్ ఎన్.హనుమంతరావు, ఎంపీడీఓ డి.విశ్వేశ్వరరావు, ఈఓపిఆర్‌డి రేణుక, ఎంఈఓ ఎం.వి.రమణ, ఎపిఎం గోవిందరాజులు, విద్యుత్‌శాఖ రమేష్, సర్పంచ్‌లు బొమ్మాళి రూప, కే.శంకర్‌బాబు, ఎస్.దండాసి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు జి.రామారావు, ఎంపీటిసి పల్లి సావిత్రి, సచివాలయాల సిబ్బంది, పలువురు ఉద్యోగులు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం

కొత్తూరు, జూలై 6 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమని చింతాడ సూర్యనారాయణ కొనియాడారు. ఈ సందర్భంగా చింతాడ బుధవారం మీడియాతో మాట్లాడుతూ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. రైతులకు రైతు భరోసా కేంద్రాలు ద్వారా విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించడంతో పాటు పంట నమోదు మహిళలకు సున్నావడ్డీ రుణాలు,పంటల బీమా, రైతుభరోసా, యంత్రసేవా వంటి పథకాలు రైతులకు మేలు చేకూర్చే విధంగా రైతు పక్షపాతిగా రైతు బాందవుడుగా జగన్మోహన్‌రెడ్డి నిలుస్తారని కొనియాడారు. అలాగే పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధిలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి అహర్నిశలు కృషి చేస్తున్నారని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజల బాగోగులు తెలుసుకుంటూ సమస్యలు పరిష్కారంచేస్తూ మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పాటుపడుతున్నారన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా ముందస్తుగానే ఎరువులు విత్తనాలు అందించడంతో మండలంలో వున్న రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

## రుసుం లేకుండా 11 రకాల ధృవపత్రాలు అందజేత

కోటబొమ్మాళి,జూలై 6 ప్రభాతవార్త



ఎలాంటి రుసుం లేకుండా 11 రకాల ధృవపత్రాలు ఉచితంగా లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావులు అన్నారు. గురువారం మండలంలోని జర్జంగి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయాల వారీగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అర్హత కలిగిన లబ్ధిదారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ వైసీపీ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, సర్పంచ్ అన్నెపు సుశీల, ఎంపీటీసీ అన్నెపు తులసీబాయి, ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్, ఉపతహశీల్దార్ ఆర్.మధు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు లతాశ్రీ, కావ్యశ్రీ, గృహనిర్మాణశాఖ ఎఇ ఆర్ పాపినాయుడు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామపెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఒకే రాజ్యాంగం... ఒకే పాలకుడు

కోటబొమ్మాళి,జూలై 6 ప్రభాతవార్త



దేశం మొత్తం మీద ఒకే రాజ్యాంగం, ఒకే పాలకుడు ఉండాలని నినదించిన స్వర్గీయ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ కన్న కలలు నెరవేరనున్నాయని టెక్కలి నియోజకవర్గం బిజెపి నాయకులు డాక్టర్ హనుమంతు ఉదయభాస్కర్ అన్నారు. డాక్టర్ శ్యాంప్రసాద్‌ముఖర్జీ 122 జయంతి సందర్భంగా బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. 1951లో భారతీయ జన సంఘ్ సంస్థను స్థాపించారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ యూనిఫాం సివిల్ కోడ్ బిల్లు ప్రవేశపెట్టి ఆయన కలలు నెరవేర్చనున్నారని, ఆయనకు ఇదే ఘనమైన నివాళులు అని ఉదయ్‌భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, నడుపూరి అడవిరాజు, దుంపల ప్రభాకర్, మూల వేమన, దోల కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

7-7Pg10:Layout 1 7/7/23 11:55 PM Page 1



# ధోనీ బర్త్‌డేకు భారీ కటౌట్లు

**హైదరాబాద్:** మహేంద్రసింగ్‌ధోనీ అంటేనే మిస్టర్‌కూల్ అని అందరూ ఠక్కున చెపుతారు. ఈ కెప్టెన్సీ హీరో 42వ ఏట శుక్రవారం అడుగిడుతున్నాడు. ఈతనికి దేశవ్యాప్తంగా ఉన్న ఫ్యాన్స్ ఆతని బర్త్‌డే వేడుకలకు భారీ ఏర్పాట్లుచేస్తున్నారు. టీమిండియా జెర్సీ బ్యాట్‌పట్టుకుని ఉన్న ధోనీ ఉన్న కటౌట్‌లను భారీ ఎత్తున ఏర్పాటుచేస్తున్నారు. నగరంలోని ఆర్టీసీక్రాస్‌రోడ్స్‌ప్రాంతంలో 52 అడుగు లపొడవైన కటౌట్‌ను అభిమానులు ఏర్పాటుచేస్తున్నారు. ఇక అంధ్రప్రదేశ్‌లో కూడా 77 అడుగుల పొడవు ఉన్న ధోనీ కటౌట్‌ను ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది. ఏపిలోనినం దిగామలో ఈకటౌట్ పెట్టినట్లుసమాచారం. సినీ హీరోలకు తీసిపోనివిధంగా ధోనీకి కటౌట్ ఏర్పాటుచేయడం ఆతనికి క్రేజ్ ఏంటనేది తెలుపుతోంది. ఇక క్రికెటర్లకు ఇప్పటివరకూ ఏర్పాటుచేసిన వాటిలో ఇదే అదిపెద్ద కటౌట్ అంటూఫ్యాన్స్ చెబుతున్నారు. చెన్నై సూపర్‌కింగ్స్ డ్రెస్‌లో ధోనీ ఉన్నట్లుగా ఈకటౌట్ ఉంది. దీనికి సంబంధించిన సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధోనీ కటౌట్‌లకు సంబంధించిన ఫోటోలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ధోనీ క్రేజ్ మామూలుగా లేదంటూ నెటిజన్లు కామెంట్లుచేస్తున్నారు. ధోనీ అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా నిలిచాడు. మిస్టర్‌కూల్‌ధోనీ సారథ్యంలో టీమిండియా 2007 టి20 ప్రపంచకప్, 2011 వన్డేప్రపంచకప్, 2103 ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ టైటిళ్లు గెలిచింది. మూడు ఐసిసి టైటిళ్లను సాధించిన ఏకైక భారత కెప్టెన్‌గా ధోనీ కీర్తినార్జించాడు. 2004లో టీమిండియాలో కీపర్‌బ్యాటర్‌గా అరంగేట్రంచేసిన ధోనీ సుమారు 15ఏళ్లపాటుఅంతర్జాతీయ కెరీర్‌లో జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించాడు. ధోనీ కెరీర్‌లో 90 టెస్టుల్లో 4876 పరుగులు, 350 వన్డేల్లో 10,773 పరుగులు, 98 టి20ల్లో 1617 పరుగులుచేసాడు.




# 350వ విక్టరీతో నొవాక్‌జకోవిచ్

**వింబుల్డన్:** అగ్రశ్రేణి టెన్నిస్ ఆటగాడు నొవాక్ జకోవిచ్ అరుదైన ఘనత సాధించాడు. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో 350వ విజయం సాధించి రోజర్‌ఫెదరర్, సెరెనా విలియమ్స్‌కు సమం అయ్యాడు. వింబుల్డన్‌లో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో థాంప్సన్‌పై 6-3, 7-6, 7-5 సెట్ల తేడాతో జకోవిచ్ గెలిచాడు. దీనితోమూడో రౌండ్‌కు చేరాడు. ఇప్పటివరకూ గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో రోజర్ ఫెదరర్ 369 విజయాలతో అగ్రస్థానంలో ఉన్నాడు. మ్యాచ్ తర్వాత జకోవిచ్ మాట్లాడుతూ వయసు గురించి తానెప్పుడూ పట్టించుకోలేదని, ఎల్లవేళలా కుర్రాడిగానే భావిస్తానని, నాపిల్లలే అలాగుర్తుచేస్తారని అన్నాడు. వారితో గడిపే సమయం ఎంతో బాగుంటుందని, వారిప్రేమ కల్మషం లేనిదన్నాడు. ప్రతిసారి టోర్నీ బరిలోకి దిగితే ఇప్పటికీ కుర్రాడిగానే భావించి ఆడతానన్నాడు. అప్పుడే రిఫ్రెషింగ్‌గా అనిపించి మరింత ఉతానసహంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని జకోవిచ్ అన్నాడు.



# వందోటెస్టు రికార్డు సాధించిన స్టీవ్‌స్మిత్




**లండన్:** యాషెస్ సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తోజరుగుతున్న మూడో టెస్టులో ఆస్ట్రేలియా కష్టాల్లోపడింది. లంచ్‌విరామసమయానికి ఆసీస్ నాలుగు వికెట్లనష్టానికి 91 పరుగులేచేసింది. మిచెల్‌మార్ష్ ఐదు ట్రావిస్‌హెడ్‌పదిపరుగులతో ఉన్నారు. అంతకుముందు ఆసీస్ బ్యాటింగ్‌లో మార్నరస్‌లబుషేన్ 21, స్టీవ్‌స్మిత్ 22 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్‌బ్రాడ్ రెండు వికెట్లుతీస్తే మార్క్‌వుడ్, క్రిస్‌వోక్స్ చెరొక వికెట్‌తీసారు. ఆసీస్ స్టార్ స్టీవ్‌స్మీత్ ఇపుడు మంచి ఫామ్‌లో ఉన్నాడు. రెండో టెస్టులో సెంచరీతో మెరిసాడు. మూడో టెస్టులో మాత్రం 22 పరుగులకే ఔట్‌అయ్యాడు. స్మిత్ ఔట్ అయినా అరుదైన రికార్డుసాధించాడు. యాషెస్ చరిత్రలో అత్యధికపరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలో మూడోస్థానంలో నిలిచాడు. స్మిత్‌కంటేముందు ఆసీస్ దిగ్గజం అలెన్‌బోర్డర్ 3222 పరుగులు చేసిన రికార్డును స్మిత్ అధిగమించాడు. 3226 పరుగులు సాధించాడు. స్మిత్‌కంటేముందు జాక్‌హాబ్స్ 3636 రెండోస్థానంలో ఉంటే ప్రథమ స్థానంలో ఆస్ట్రేలియన్ దిగ్గజం సర్‌డాన్‌బ్రాడ్‌మన్ 5028 పరుగులు చేసి ఎవ్వరూ సాధించలేనిస్థాయిలో ఉన్నాడు. కాగా స్మిత్‌కు ఇది వందో టెస్ట్‌మానయచ్. ఆసీస్‌తరపున ఈమైలురాయిని గతంలో14 మందిచేరుకోగా స్మిత్ 15వ క్రికెటర్‌గా రికార్డుసాధించాడు. 100వ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి మరింత స్పెషల్‌గా మార్చుకోవాలని స్మిత్ ధీమాతో ఉన్నాడు. ఈమ్యాచ్‌లో ఆసీస్ గెలిస్తే సిరీస్‌నుసైతం సొంతంచేసుకుంటుంది. స్మిత్‌జట్టులోకి వచ్చాక ఆసీస్ ఇంగ్లండ్‌లోయాషెస్ సిరీస్ గెలిచిందిలేదు. దీనితో ఈమ్యాచ్‌లో ఎలాగైనాగెలిచి చిరకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని స్మిత్ భావిస్తున్నాడు. కెరీర్‌లో ఇప్పటివరకూ 99 టెస్టులు ఆడిన స్మిత్ 32 సెంచరీలు 37 అర్థసెంచరీల సాయంతో 59.56 సగటున 9113 పరుగులుచేసాడు.

# మార్క్‌వుడ్ షాట్‌కు ఖవాజా మైండ్ బ్లాంక్

## ఆసీస్ మూడో టెస్టులో ఆటతీరేవేరు

**లండన్:** ఇంగ్లండ్‌పేసర్ మార్క్‌వుడ్ షాట్‌కు ఉస్మాన్‌ఖవాజా మైండ్ బ్లాంక్ అయింది. యాషెస్ సిరీస్‌లోభాగంగా లీడ్స్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లు మూడో టెస్టు ఆడుతున్నాయి. తొలిరోజు ఆటలోభాగంగా టాస్‌గెలిచిన స్టోక్స్ ఆసీస్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. స్టోక్స్ నమ్మకాన్ని నిజంచేస్తూ ఇంగ్లండ్ బౌలర్లు తొలిసెషన్‌లోనే చెలరేగిపోయారు. లంచ్‌విరామసమయానికి నాలుగు వికెట్లు తీసి ఆసీస్‌ను దెబ్బతీసారు. స్టువర్ట్ బ్రాడ్ రెండు వికెట్లు తీసినప్పటికీ హైలైట్ అయిందిమాత్రం మార్క్‌వుడ్ అనిచెప్పాలి. యాషెస్‌సిరీస్‌లో మార్క్‌వుడ్‌కు ఇదే తొలిమ్యాచ్. తొలిమ్యాచ్‌లోనే గంటకు 90 మైళ్ల వేగంతో బంతులు విసురుతూ ఆసీస్‌కు ఛాలెంజ్ విరుసుతున్నాడుఈనేపథ్యంలోనే ఆసీస్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాను ఔట్‌చేసిన విధానం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఖవాజాను ఔట్‌చేసిన 13వ ఓవర్‌లో మార్క్‌వుడ్ ప్రతి బంతిని గంటకు 90 మైళ్ల వేగంతో విసిరాడు. గుడ్‌లైన్ అండ్ లెంగ్త్‌తో వేసిన మార్క్‌వుడ్ చివరి బంతిని ఇన్‌స్వింగర్‌చేసాడు. బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని ఖవాజా కాళ్ల సందుల్లోనుంచి వెళ్లి లెగ్‌స్టంప్‌ను గిరాటేసింది. 96.5 మైళ్ల వేగం అంటే గంటకు 152 కిలోమీటర్లవేగంతో వచ్చిన బంతి దెబ్బకు స్టంప్ ఎగిరి కిందపడింది. ఇక యాషెస్ సచరిత్రలో మార్క్‌వుడ్‌వేసిన బంతి రెండో ఫాస్టెస్ట్ డెలివరీగా నిలిచింది. అంతకుముందు ఆసీస్ స్టార్ మిచెల్ జాన్సన్ 2013 యాషెస్ సిరీస్‌లో గంటకు 97 మైళ్లవేగం అంటే 156.7 కిలోమీటర్లవేగంతో విసిరాడు. ఇప్పటికీ రికార్డు యాషెస్‌చరిత్రలో అలాగే ఉంది. అంతకుముందు స్టువర్ట్‌బ్రాడ్ వార్నర్‌ను నాలుగే నాలుగుపరుగులకు ఔట్‌చేసాడు. వందో టెస్టు ఆడుతున్న స్టీవ్‌స్మిత్ 22 పరుగులవద్ద ఔట్‌కాగా మార్నస్ లబుషేన్‌ను 21 పరుగులకు, క్రిస్‌వోక్స్ పెవిలియన్‌చేర్చాడు. లంచ్ అనంతరం బ్యాటింగ్ ఆరంభించిన ఆసీస్ మరో వికెట్ నష్టపోకుండా జాగ్రత్తగా ఆడుతోంది. ప్రస్తుతం 33 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 123 పరుగులుచేసింది మిచెల్‌మార్ష్ 30, ట్రావిస్‌హెడ్ 17పరుగులతో ఉన్నారు.



# అంతర్జాతీయ క్రికెట్‌కు బంగ్లా కెప్టెన్ గుడ్‌బై




**ఢాకా:** మూడునెలల్లో వన్డేప్రంచకప్‌జరగనుండగా అర్హతసాధించి, జట్లు ఆటగాళ్లను సమాయత్తం చేస్తుంటే కొన్ని జట్లు క్వాలిఫయర్స్‌తో తలపడుతున్నాయి. ఈసమయంలో బంగ్లాదేశ్ వన్డే జట్టు కెప్టెన్ తమిమ్ ఇక్బాల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌నుంచి వీడ్కోలుపలుకుతున్నట్లుప్రకటించాడు. దీనితో బంగ్లాక్రికెట్ అభిమానులు షాక్‌కు గురయ్యారు. ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి వన్డే మ్యాచ్‌లో డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిప్రకారం బంగ్లాదేశ్ 17 పరుగుల తేడాతో ఓడింది. మ్యాచ్ తర్వాత మీడియాతో తమిమ్ భావోద్వేగానికి గురయ్యాడు. తమ జట్టుకు కొత్తకెప్టెన్‌ను ఎంపికచేయాల్సిన తరుణం వచ్చిందన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. తమిమ్ ఇక్బాల్‌స్థానంలో కొత్తకెప్టెన్‌ను బంగ్లా క్రికెట్‌బోర్డు ఇంకా ప్రకటించలేదు. మళ్లీ షకిబ్ అల్‌హసన్‌కుగాని లిటన్‌దాస్‌కు కానీ కెప్టెన్సీ దక్కే ఛాన్స్ ఉంది. బంగ్లా ఆఫ్ఘనిస్తాన్ రెండోవన్డే మ్యాచ్ జులై 8న జరగనుంది. బంగ్లాదేశ్‌జట్టుకు 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించిన తమిమ్ ఇక్బాల్ అనతికాలంలో స్టార్‌గా ఎదిగాడు. అదే ఏడాదిజరిగిన వన్డే ప్రపంచకప్‌లో భారత్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించడంలో తమిమ్ కీలక పాత్రపోషించాడు. గత ఏడాది ఇదే సమయంలో అంతర్జాతీయ టి20 కెరీర్‌కు వీడ్కోలుపలికాడు. ఇప్పటివరకూ 70 టెస్టులు, 241 వన్డేలు, 78 టి20లను ఆడి మొత్తం 15వేలకుపైగా పరుగులుచేసాడు. అంతర్జాతీయంగా ప్రస్తుతం యాక్టివ్‌క్రికెటర్లలో వన్డేల్లో అత్యధికపరుగులుచేసిన మూడో ఆటగాడు తమిమ్‌ఇక్బాల్. కోహ్లీ 12,898, రోహిత్‌శర్మ 9825 పరుగులుమాత్రమేచేసారు.

# విండీస్ టి20 జట్టులోకి తిలక్‌వర్మ!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ సిరీస్‌కు వెళుతున్న భారత్ జట్టులో తొలిసారి తెలుగు కుర్రోడు తిలక్‌వర్మకు ఛాన్స్ లభించింది. బిసిసిఐ చీఫ్‌సెలక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే అజిత్ అగార్కర్‌జట్టు ఎంపికలో తనదైన మార్కుచూపించాడు. వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌కు యువ ఆటగాళ్లతోకూడిన జట్టును ఎంపికచేసారు. సీనియర్ బ్యాటర్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీలకు మరోసారి టి20లనుంచి విశ్రాంతి కల్పించగా టీమిండియాకు హార్దిక్ పాండ్య నాయకత్వం వహించనున్నాడు. ఐపిఎల్ 2023లో ఆకట్టుకునేప్రదర్శనచేసిన యువప్లేయర్లు తిలక్‌వర్మ, యశస్వి జైస్వాల్‌లను వెస్టిండీస్‌తో టెస్టులకు కూడ ఆఎంపికచేయగా తిలక్‌వర్మకు మాత్రం టీమిండియానుంచి పిలుపు అందడం ఇదే తొలిసారి. గత ఐపిఎల్‌సీజన్‌లో రాజస్థాన్‌రాయల్స్ తరపున ఓపెనర్‌గా జైస్వాల్ చెలరేగిపోయాడు. ముంబయి ఇండియన్స్ విజయాల్లో తిలక్‌వర్మకీలకంగా ఉన్నాడు. యువపేసర్లు ముకేష్‌కుమార్, ఉమ్రాన్ మాలిక్‌లకు కూడా సెలక్టర్లు విండీస్ టూర్‌కు అవకాశం కల్పించారు. ఐపిఎల్‌లో సత్తాచాటిన రుతురాజ్ గైక్వాడ్, రింకూసింగ్, జితేశ్‌శర్మ, నితీష్‌రాణాలకు మాత్రం నిరాశే ఎదురయింది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ట్రిడాడ్‌లోని బ్రియాన్ లారా క్రికెట్ స్టేడియంలో ఆగస్టు 3న ఇరుజట్ల మధ్య తొలి టి20 మ్యాచ్‌జరగనుంది. తర్వాత రెండు మ్యాచ్‌లు గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియంలోను, చివరి రెండుమ్యాచ్‌లె ఫ్లోరిడాలోజరగనున్నాయి.



# వాణిజ్యం

# లిక్విడిటీ కోసం అదానీ వాటాల కుదింపు

**ముంబై, జులై 6:** చాలా కాలంగా అదానీ గ్రూప్ నిధుల కోసం వేటాడుతూనే ఉంది. హిండెన్‌బర్గ్ నివేదికతో కొన్నిరుణాలను ముందస్తుగా చెల్లించడంతో నిధులు అత్యవసరంగా మారాయి. ఈ క్రమంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇతర వ్యాపార యూనిట్లలో పెట్టుబడి పెట్టడానికి లిక్విడిటీ బఫర్‌ను రూపొందించడానికి గ్రూప్ ప్రమోటర్లు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో అదానీ కంపెనీలో తమకు ఉన్న హోల్డింగ్‌లను తగ్గించడాన్ని కొనసాగించడంపై దృష్టి సారిస్తున్నారు. అదానీ ప్రమోటర్లు ఇప్పటికే దాదాపు 3 బిలియన్ డాలర్ల విలువైన హోల్డింగ్‌లను అమెరికాకు చెందిన జిక్యూజి భాగస్వాములకు విక్రయించారు. సెప్టెంబర్ నాటికి పూర్తి కావాల్సిన పశ్చిమాసియా ఆధారిత ఫండ్‌తో చర్చలతో సహా అదనపు వాటాల విక్రయం గురించి వారు ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లతో చర్చలు జరుపుతున్నారు. ప్రైమరీ అండ్‌సెకండరీ సేల్ ప్రాతిపదికన వాటాల విక్రయం చేయాలని ప్రమోటర్లు సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు అంతర్గత తెలిసిందే. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న అనిశ్చితపెట్టుబడి వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరాలకు తగిన నగదు నిల్వలు ఉండేలా చూసుకునే క్రమంలో ఈ చర్యలను ప్రారంభించినట్లు తెలుస్తోంది. తద్వారా లిక్విడిటీ బఫర్ కొత్త అవకాశాలను ఉపయోగించుకోవడానికి, వివిధ కంపెనీలలో ఈక్విటీని నింపడానికి, కంపెనీలు రుణంపై ఆధారపడడాన్ని తగ్గించడానికి ఉపయోగించపడుతుందని వారు భావిస్తున్నారు. అదానీ గ్రీన్ ఎనర్జీ, ఎసిసి లిమిటెడ్ మినహా అన్ని గ్రూప్ లిస్టెడ్‌కంపెనీల్లో అదానీ కుటుంబానికి 60శాతానికిపైగా వాటాలున్నాయి.



# టాటా గ్రూప్‌లో 38 మంది తొలగింపు

**ముంబై, జులై 6:** క్రమశిక్షణ విషయంలో అసలు రాజీపడని సంస్థ టాటా గ్రూప్. గత నెలలో ఉద్యోగాలు పొందేందుకు కొందరు తాయిలాలు తీసుకున్న విషయం బయటకు రావడంతో టిసిఎస్ చర్యలు చేపట్టింది. దేశీయ స్టీల్ దిగ్గజం టాటా స్టీల్ గత ఆర్థిక సంవత్సరంలో దుష్ప్రవర్తనకు పాల్పడిన 38 మంది ఉద్యోగులను తొలగించిందని టాటా గ్రూప్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కంపెనీ ఎజిఎంలో తెలిపారు.




వీరిలో 35 మంది సైతిక ప్రవర్తన కారణంగా తొలగించబడగా, మిగిలిన ముగ్గురిని లైంగిక దుష్ప్రవర్తన కారణంగా ఉద్యోగాల నుంచి టాటా స్టీల్ తొలగించిందని వెల్లడించారు. విజిల్‌బ్లోయర్ ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత లోపాలను కంపెనీ దృష్టికి తీసుకువెళ్లామని టాటా గ్రూప్ చైర్మన్ పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 875 ఫిర్యాదులు అందగా వాటిలో 158 విజిల్‌బ్లోయర్‌లకు సంబంధించినవి. 48 భద్రతకు, 669 హెచ్‌ఆర్ అండ్ ప్రవర్తన సంబంధమైనవిగా వెల్లడైంది. ఉద్యోగులు తాము ఎదుర్కొనే ఎలాంటి సమస్య గురించైనా ఫిర్యాదు చేసేందుకు తాము ప్రోత్సహిస్తున్నామని చంద్రశేఖరన్ ఈ సందర్భంగా వెల్లడించారు. గత కొన్ని వారాలుగా టాటా గ్రూప్ కంపెనీ అయిన టిసిఎస్‌లో 100 కోట్ల రూపాయలకుపైగా విలువైన ఉద్యోగాల కుంభకోణం బయటపడిన సంగతి విదితమే. ఆర్ఎంజి గ్లోబల్ హెడ్, ఇఎస్ చక్రవర్తి, ఇతర ఉన్నత హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్‌లు ఉద్యోగాలకు బదులుగా స్టాఫింగ్ సంస్థల నుంచి కమీషన్‌లను స్వీకరిస్తున్నట్లు కంపెనీలోని ఒక విజిల్‌బ్లోయర్ కంపెనీ సిఇఒ, సిఒఒకి లేఖ రాయడంతో అసలు విషయం బయటపడింది. దీంతో టిసిఎస్ ఆరు స్టాఫింగ్ సంస్థలపై వేటు వేసింది.

# 37% పెరిగిన పేటిఎం లాభాలు

**న్యూఢిల్లీ, జులై 6:** పేటిఎం బ్రాండ్ ఫిన్‌టెక్ దిగ్గజం వన్97 కమ్యూనికేషన్ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రోత్సాహక పనితీరు ప్రదర్శించింది. ఏప్రిల్-జూన్‌లో స్థూల వాణిజ్య విలువ (జిఎంవి) 37శాతం పెరిగి రూ.4.05 లక్షల కోట్లకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది మొదటి త్రైమాసికంలో రూ.2.96 లక్షల కోట్లుగా నమోదైంది. కంపెనీ ప్లాట్‌ఫామ్ ద్వారా వ్యాపారస్తులకు జరిగిన చెల్లింపుల విలువను జిఎంవిగా పేర్కొనే విషయం విదితమే. కాగా పేటిఎం ద్వారా పంపిణీ అయిన రుణాలు 2.5 రెట్లు పెరిగి 14,845 కోట్ల రూపాయలకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది మొదటి త్రైమాసికంలో 5,554 కోట్ల రూపాయలు రుణాలు పంపిణీ కాగా, వీటి పరిమాణం కూడా 85 లక్షల నుంచి 51శాతం పెరిగి 1.28 కోట్ల రూపాయలకు చేరినట్లు తెలియచేసింది.




# లక్షలు దాటుతున్న మెటా థ్రెడ్స్ యూజర్లు

**వాషింగ్టన్, జులై 6:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అధీనంలోని ప్రముఖ మైక్రోబ్లాగింగ్ సైట్ 'ట్విట్టర్'కి పోటీగా సోషల్ మీడియా దిగ్గజం మెటా ఓ కొత్త యాప్‌ను పరిచయం చేసిన విషయం విదితమే. థ్రెడ్స్ పేరుతో విడుదలైన ఈ యాప్ ఇటీవలే అందుబాటులోకి వచ్చింది. దీనిని ప్రస్తుతం ఐఒఎస్, ఆండ్రాయిడ్ వినియోగదారులు ఉపయోగించవచ్చు. నివేదికల ప్రకారం, థ్రెడ్స్ యాప్ విడుదలైన కేవలం 2 గంటల్లో 20 లక్షల మంది, 4 గంటల్లో 50 లక్షల మంది అకౌంట్స్ ఓపెన్ చేశారు. ఈ విషయాన్ని మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ స్వయంగా వెల్లడించారు. ట్విట్టర్ మాదిరిగా ఉండే ఫీచర్స్ కలిగిన మెటా కొత్త యాప్ ఇన్‌స్టాగ్రామ్‌ను అనుసంధానంగా ఉంటుంది. కావున ఇన్‌స్టాగ్రామ్ యూజర్లు తమ యూజర్ నేమ్ కొనసాగించొచ్చు. పరిస్థితులను చూస్తుంటే థ్రెడ్స్ యాప్ ఖాతాదారుల సంఖ్య త్వరలోనే ట్విట్టర్‌ను అధిగమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఇన్‌స్టాలో ఫాలో అవుతున్న అకౌంట్స్ కొత్త యాప్‌లోనూ అనుసరించే అవకాశం ఉంది.





# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. తాజాగా మరో సరికొత్త మైలురాయిని అందుకున్నాయి. రిలయన్స్, మహీంద్రాఅండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు ముందుకు నడిపించాయి. దీంతో బిఎస్‌ఇలో నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.300 లక్షల కోట్లు దాటింది. చివరికి సెన్సెక్స్ 339.60 పాయింట్లు పెరిగి 65,785.64 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 98.80 పాయింట్లు పెరిగి 19,497.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 25 పైసలు పెరిగి 82.50 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెంకో గోల్డ్ ఐపిఒకు అనూహ్య స్పందన లభించింది. చివరి రోజైన గురువారం మార్కెట్ ముగిసే సమయానికి 59 రెట్ల అధికంగా బిడ్లు దాఖలయ్యాయి. క్యూఐబి కేటగిరీలో 137 రెట్లు, ఎన్ఐఐ కోటాలో 62 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కోటాలో 14 రెట్లు చొప్పున బిడ్లు దాఖలయ్యాయి. ఈ ఐపిఒ ద్వారా రూ.405 కోట్లను సేకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. షేర్ల ధరల శ్రేణిని రూ.301-317గా కంపెనీ నిర్ణయించింది.




# ప్రభుత్వానికి బ్యాంకు ఆఫ్ ఇండియా డివిడెండ్

**న్యూఢిల్లీ, జులై 6:** గత ఆర్థిక సంవత్సరానికి గాను పిఎస్‌యు, బ్యాంకు ఆఫ్ ఇండియా (బిఒఐ) ప్రభుత్వానికి డివిడెండ్ చెల్లించింది. షేరుకి రూ.2 చొప్పున ప్రభుత్వానికి రూ.668 కోట్లకుపైగా అందించింది. బ్యాంకు ఎండి రజనీష్ కర్ణాటక ఆర్థిక సర్వీసుల కార్యదర్శి వివేక్ జోషి సమక్షంలో డివిడెండ్ చెక్కును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అందచేశారు. 2023 మే 30న బ్యాంకు డైరెక్టర్ల బోర్డు షేరుకి 20 శాతం చొప్పున డివిడెండ్ చెల్లించేందుకు అంగీకరించింది. గతేడాది బిఒఐ నికర లాభం 18శాతానికిపైగా పెరిగి 4,023 కోట్ల రూపాయలకు చేరింది. అంతకుముందు యేడాదిలో 3,405 కోట్ల రూపాయలు మాత్రమే ఆర్జించింది. మార్చితో ముగిసిన గతేడాది బ్యాంకు నిర్వహణ లాభం 34శాతం పెరిగి 9,988 కోట్ల రూపాయలకు చేరింది.




# ఫార్మసీ బిజినెస్‌లోకి రిలయన్స్!

**న్యూఢిల్లీ, జులై 6:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని భారీ వ్యాపార సమ్మేళనం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వివిధ రంగాలకు విస్తరిస్తోంది. పెద్ద పెద్ద అంతర్జాతీయ బ్రాండ్‌లను భారత్‌కు తీసుకొస్తోంది. వాటితో భాగస్వామ్యం చేసుకుని విభిన్న వ్యాపారాల్లోకి అడుగు పెడుతోంది. ఈ సారి యుకెకి చెందిన వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ అనే భారీ ఫార్మాస్యూటికల్ కంపెనీతో ఒప్పందాన్ని చేసుకుంటోంది. వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ అనేది యునైటెడ్ కింగ్‌డమ్ కేంద్రంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న మల్టీ బిలియన్ డాలర్ల కంపెనీ. దీన్ని కొనుగోలు చేసిన మెడికల్ స్టోర్‌లు, ఫార్మా వ్యాపారాన్ని భారతదేశానికి తీసుకురావడానికి ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎత్తుగడలు వేస్తోంది. ఈ మేరకు వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని దానికి సంబంధించిన అంతర్జాతీయ మెడిస్టోర్‌లను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంది. ఇందుకోసం యుకే కంపెనీకి అంబానీ భారీ మొత్తంలోనే ఆఫర్ చేసినట్లు ఒక నివేదిక వెల్లడించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ బ్రిటన్, యుఎస్‌లో ఉన్న ప్రముఖ ఫార్మాస్యూటికల్ చైన్ స్టోర్‌లను కొనుగోలు చేయడానికి యుఎస్ ఆధారిత ప్రైవేట్ ఈక్విటీ సంస్థ అపోలో గ్లోబల్ మేనేజ్‌మెంట్ ఐఎన్‌సి సంస్థతో ఒక కన్సార్టియంను ఏర్పాటు చేస్తోంది. ఫార్మా బ్రాండ్ స్టోర్‌లను కొనుగోలు చేయడానికి వాల్‌గ్రీన్స్‌తో భారీ ఒప్పందాన్ని కుదుర్చుకున్న రిలయన్స్, ఇందుకోసం భారీ మొత్తాన్ని ముట్టజెప్పేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వాల్‌గ్రీన్స్ కంపెనీ విలువ సుమారు 6.5 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే ఇది భారతీయ కరెన్సీలో దాదాపు రూ.53,600 కోట్లు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.